

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



శనివారం | 5-10-2024 | పేజీలు: 20 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 187 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: తదియ పూర్తి; నక్షత్రం: స్వాతి రా. 9.33 తదుపరి విశాఖ; వర్జ్యం: తె. 3.45-5.32; దుర్ముహూర్తం: ఉ. 6.09-7.43; అమృతఘడియలు: ఉ. 11.40-1.28; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.09; సూర్యాస్తమయం: 5.57 | ఒంగోలు సిటీ

Ongole | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Nallagonda | Nizamabad and Bengaluru




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయుచున్న మా యంగ్ & డైనమిక్ లీడర్
శ్రీ దామచర్ల సత్య గారికి
హార్దిక శుభాకాంక్షలు
గొర్రెపాటి రామయ్య చౌదరి
Ex.AMC - Kondepi
కొండ్రగుంట శ్రీనివాసరావు
Ex.MPP - Ponnalur
తానికొండ వెంకటేశ్వర్లు
Prop: Mahalakshmi Tobaco Tredars
Medaramitla
A.రాధాకృష్ణ
Auditor-HYD
బోయళ్ళ శ్రీనివాసరావు
Archean Granites - VJA

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHI

శనివారం | 5-10-2024

Ongole | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Nallagonda | Nizamabad and Bengaluru

ఒంగోలు సిటీ

ఫ్రీహోల్డ్‌తో చక్కబెట్టారు




- వైసీపీ అధికారం అండతో ప్రభుత్వ భూముల్లో దందా..
- యాజమాన్య హక్కు పేరుతో పట్టాలుగా మార్చుకున్న వైనం
- ఒక్కొక్కటిగా బయటపడుతున్న అక్రమాలు

3లో

రైతుకు నచ్చిన మిల్లుకే ధాన్యం రవాణా

రైసు మిల్లుల ర్యాండమైజేషన్ విధానం రద్దు

సంచులు, లేబర్, రవాణా సౌకర్యం ఏర్పాటు



- జీపీఎస్‌తో ధాన్యం రవాణా వాహనాల ట్రాకింగ్
- ధాన్యం సేకరణపై సీఎం చంద్రబాబు సమీక్ష
- మిల్లర్లు, రైతు సంఘాలతో మంత్రి నాదెండ్ల భేటీ



అమరావతి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ప్రతిబంధకంగా మారిన రైసు మిల్లుల ర్యాండమైజేషన్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఇకపై రైతులు సమీపంలోని తమకు ఇష్టమైన మిల్లులకే ధాన్యాన్ని తరలించుకునే వెసులుబాటు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వం అమలుచేసిన ఈ ర్యాండమైజేషన్ విధానం వల్ల రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వానికి అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. రైతులు విక్రయించిన ధాన్యాన్ని సమీపంలోని మిల్లులకు కాకుండా ర్యాండమైజేషన్ పేరుతో దూరప్రాంతాల్లో ఉన్న వైసీపీ నేతలకు చెందిన మిల్లులకు రవాణా చేసేవారు. కొన్ని సందర్భాల్లో జిల్లాలను దాటించి వంద కిలోమీటర్లకు పైగా దూరాన ఉన్న మిల్లులకు తరలించాల్సి వచ్చేది. దానికయ్యే లేబర్, రవాణా ఖర్చులను కూడా తమ నెత్తినే రుద్దడంతో రైతులు నలిగిపోయారు. కనీసం గోనె సంచులూ సరఫరా చేయలేని దుస్థితి నెలకొంది. అయితే.. ఈ ఖరీఫ్ సీజన్ నుంచి ధాన్యం సేకరణలో రైతులకు సాధ్యమైనంత వరకు ఇబ్బందుల్లేకుండా నిబంధనలను సరళతరం చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారమిక్కడ ఉండవల్లిలోని తన నివాసంలో ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. సేకరణ ప్రక్రియలో రైసు మిల్లుల ర్యాండమైజేషన్ విధానాన్ని రద్దు చేసి, రైతులు సమీపంలోని తమకు ఇష్టమైన మిల్లులకే ధాన్యాన్ని రవాణా చేసుకునే వెసులుబాటు కల్పించాలని ఆదేశించారు. అందుకు అవసరమైన రవాణా వాహనాలు, గోనె సంచులను సమకూర్చడంతోపాటు ధాన్యం ఎగుమతి, దిగుమతులకు అయ్యే లేబర్ చార్జీలను కూడా చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కౌలు రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వానికే విక్రయించేలా ప్రోత్సాహించాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు తావులేకుండా రైతుల బయోమెట్రిక్ ఆధారంగా ధాన్యాన్ని సేకరించాలని, ఆ ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేసే వాహనాలను జీపీఎస్ పరికరాల ద్వారా ట్రాక్ చేయాలని సూచించారు. మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ఆలస్యం కాకుండా తగినంత మంది హమాలీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. సమీక్ష అనంతరం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజయవాడలోని సివిల్ సప్లయిస్ భవన్‌లో రైసు మిల్లర్లు, రైతు సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ధాన్యం సేకరణకు సంబంధించి ప్రభుత్వం అమలు చేయనున్న విధివిధానాలపై వారికి అవగాహన కల్పించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) అభ్యర్థన మేరకు 2 లక్షల టన్నుల బాయిల్డ్ రైసు (ఉడికించిన బియ్యం)ను కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల రైసుమిల్లర్లు సరఫరా చేయాల్సి ఉంటుందని తెలిపారు. సివిల్ సప్లయిస్ కమిషనర్ జి.వీరపాండియన్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ అమూన్‌తోపాటు రైతు సంఘాల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.



ఉల్లి, టమాటా ధరలు పైపైకి

దసరాకు సెంచరీ దాటే అవకాశం

అమరావతి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మార్కెట్‌లో ఉల్లి, టమాటా ధరలు రోజురోజుకూ ఎగబాకుతున్నాయి. అధిక వర్షాలు, వరదలకు ఇతర రాష్ట్రాల్లో టమాటా, ఉల్లి దిగుమతులు తగ్గడంతో ఏపీలో ఈ రెండు ఉత్పత్తులకు డిమాండ్ ఏర్పడింది. దీంతో ఉల్లి, టమాటా సెంచరీకి సిద్ధంగా ఉన్నాయి. గత వారం కొత్త ఉల్లి కిలో రూ.40, పాత ఉల్లి రూ.60 ఉండగా, ఇప్పుడు పాత ఉల్లిపాయలు రూ.80పైనే పలుకుతున్నాయి. టమాటా గతవారం రూ.50లోపు ఉండగా, ఇప్పుడు రూ.80చేరింది. తాజాగా మదనపల్లె మార్కెట్‌లో 10కిలోల టమాటాలు రూ.880 పలికింది. దీంతో కిలో రిటైల్ ధర రూ.90కు చేరింది. మళ్లీ ధర పెరిగితే.. రవాణా ఖర్చులతో కలిపి, వ్యాపారుల చేతులు మారి నాణ్యమైన టమాటా కిలో రూ.100కు చేరే అవకాశం ఉందని రిటైల్ వ్యాపారులు చెప్తున్నారు. ఇక మహారాష్ట్రలో నాణ్యమైన ఉల్లి క్వింటా రూ.3,500 వరకు పలుకుతోంది. దీంతో ఏపీ మార్కెట్‌లో పాత ఉల్లిని కొందరు బయటకు తీయడం లేదు. ధర తక్కువగా ఉన్న కొత్త సరుకును రిటైల్ మార్కెట్‌లో రాశులు పోసి, అమ్మేస్తున్నారు. ఇవే రకం ఇంటి ముందు తోపుడు బండ్లపై రూ.100కు 2కిలోలు ఇస్తున్నారు. కానీ నిల్వ రకం ఉల్లి రూ.80కు ఏమాత్రం తగ్గడం లేదు. ఇక రైతుబజార్లలో టమాటా కిలో రూ.65, ఉల్లి రూ.40 చొప్పున విక్రయిస్తున్నా.. సరుకు నాణ్యత ఉండటం లేదని వినియోగదారులు చెప్తున్నారు. దసరా పండుగ లోపే ఉల్లి, టమాటా కిలో వందకు చేరే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

ప్రమాణస్వీకారోత్సవ పండగ

- కొండపిలో కదులుతున్న ఊరు వాడ
- భారీగా తరలిరానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- ప్రతిపక్షంలో రాణించి గుర్తింపు పొందిన సత్య



సత్య ప్రమాణ స్వీకారం చేయనున్న రాయల్ కన్వెన్షన్

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిబద్ధత, నిజాయితీ, సమర్థతతో ఎదిగిన రాజకీయ నేతల్లో దామచర్ల సత్యనారాయణ(సత్య) ఒకరు. అందుకు తొలి జాబితాలోనే కార్పొరేషన్ చైర్మెన్ పదవి పొందటం ఒక ఉదాహరణ. ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కొండపి నియోజకవర్గంలోని ఊరువాడలోని ప్రజలు కదలటమే కాక పార్టీలోని ప్రముఖులంతా హాజరుకానున్నారు. ప్రకాశం జిల్లాకు చెందిన దామచర్ల సత్య టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్ చైర్మన్ల తొలి జాబితాలోనే రాష్ట్రంలోని పోర్టులు, హార్బర్ల నిర్వహణ సంస్థ(మారిటైం బోర్డు) చైర్మన్‌గా నియమితులైన విషయం తెలిసిందే. తాడేపల్లిలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా కొండపి నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్న వయస్సులోనే కుటుంబ బాధ్యతలను నెత్తినేసుకున్న సత్య వెనువెంటనే రాజకీయ అరంగ్రేటం చేశారు. ఆస్టేలియాలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న సమయంలో ఆయన తాత దివంగత మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు మృతిచెందారు. ఆ దశలో ఇటు కుటుంబపరమైన, రాజకీయ వ్యవహారాలు చూడాల్సిన ఆవశ్యకతను అతను గుర్తించి సొం తూరికి చేరారు. 2009లో కొండపిలో టీడీపీ ఓటమి అనంత రం మరింత పట్టుదలతో నియోజకవర్గంపై దృష్టిసారించారు. కుటుంబ వారసులు దామచర్ల జనార్దన్ ఒంగోలు నియోజకవర్గానికి వచ్చిన తర్వాత 2012 ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం పనిచేశారు. 2014 ఎన్నికల్లో అటు కొండపిలోను ఇటు ఒంగోలులో కూడా టీడీపీ అభ్యర్థుల గెలుపునకు తనవంతు కృషిచేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొండపి నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్వామితోపాటు సేవా కార్యక్రమాలకు, కుటుంబ వ్యవహారాలకు పరిమితమై పనిచేశారు.

స్వామికి అండగా నిలిచి..

2019 ఎన్నికల్లో పార్టీ అధినేత చంద్రబాబు కొండపి టికెట్ స్వామికి ఇచ్చేందుకు నిరాకరించటంతో అనేక రూపాల్లో ప్రయత్నించారు. స్వామి విజయావకాశాలను వివరించి గెలిపించలేకపోతే తాము రాజకీయాల నుంచి వైదొలుగుతామని హామీ ఇచ్చి పూర్తి బాధ్యతలు నెత్తిన వేసుకున్నారు. దీంతో చంద్రబాబు నమ్మి టికెట్ ఇవ్వటం ఆ ఎన్నికలో కొండపిలో స్వామి గెలుపుతో దామచర్ల సత్యకు అధిష్టానం వద్ద గుర్తింపు తెచ్చింది. 29 రిజర్వు నియోజకవర్గాల్లో కొండపిలో మాత్రమే ఆ ఎన్నికల్లో టీడీపీ గెలుపొందింది. దానిపై టీడీపీ అధిష్టానం ప్రత్యేక సర్వే చేసి ఇటు సత్య ఇటు ఆయన తండ్రి పూర్ణచంద్రరావులు చేసిన కృషిని, ఆర్థిక సహకారాన్ని గుర్తించి అభినందించారు. ప్రతిపక్షంలో ఉండగా అనేక మంది నాయకులు పార్టీ కార్యక్రమాలకు వెనకడుగు వేయగా సత్య మాత్రం ముందుకు దూకారు. దానిని గుర్తించిన చంద్రబాబు, లోకేష్‌లు అనేక పరిచయ కార్యక్రమాలు ఆయనకు అప్పగించారు. తనకోసం తానేమి అడగకుండా వైసీపీ ప్రభుత్వం ఉన్న ఐదేళ్లల్లో పార్టీ కార్యక్రమాలకే ఆయన పరిమితమై భారీగా సొంత నిధులు వెచ్చించారు.

ఏ పని అప్పగించినా దిగ్విజయమే

యువగళం పాదయాత్ర నిర్వహణలో కీలక భూమిక పోషించారు. నమ్మకంతో చంద్రబాబు అప్పగించిన ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ పదవిలో దిగ్విజయంగా నడిచారు. అన్నింటికీ మించి ఇటు ప్రకాశం జిల్లాలోను అటు ఉత్తరాంధ్రలోను తరతమ భేదాలు లేకుండా పార్టీలోని చిన్నా పెద్దా నాయకులందరినీ ఏకతాటిపై నడిపేందుకు సత్య చేసిన ప్రయత్నాలు ఫలించడంతో అటు చంద్రబాబు, ఇటు లోకేష్‌లు చేరదీశారు. ఎన్నికల సమయంలో కొండపి నియోజకవర్గానికే పరిమితం కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల్లో అనేక ఎన్నికలపరమైన వ్యవహారాల నిర్వహణలో కీలక భూమిక పోషించారు. రాష్ట్రంలో కొద్దిమందికే అవకాశం ఇచ్చిన తొలి జాబితాలనే కార్పొరేషన్ చైర్మన్ పదవిని సత్యకు కట్టబెట్టారు. కొండపి ఎమ్మెల్యే స్వామి కేబినేట్ మంత్రిగా ఉన్నారు. ఉమ్మడి జిల్లాకు వస్తే మరోవైపు గొట్టిపాటి రవి మంత్రిగా ఉన్నారు. సొంత నియోజకవర్గంలో స్వామి, తన సామాజికవర్గం నుంచి రవి మంత్రిగా ఉన్న నేపథ్యంలో సత్యకు పదవి దక్కటం కష్టమేనని అందరూ ఊహించారు. కానీ నిబద్ధత, నిజాయితీ అన్నింటికీ మించి పాజిటివ్ మైండ్‌తో ముందుకు సాగే ఆయన మనస్తత్వం చూసిన చంద్రబాబు, లోకేష్‌లు తొలి జాబితాలోనే ప్రాధాన్యం గల చైర్మన్ పదవిని కట్టబెట్టారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి కొండపి నియోజకవర్గ ప్రజలేకాక సుమారు అరడజను మంది మంత్రులు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, 30 మందికిపైగా ఎమ్మెల్యేలు వారితో పాటు వివిధ హోదాల్లో పార్టీ పదవుల్లో ఉన్న అనేకమంది ప్రముఖులు హాజరుకానున్నారు.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

పీకే కొత్తపార్టీ

రాజకీయపక్షాలకు, నాయకులకు అద్దెబుర్రలుగా పనిచేస్తూ, ఎన్నికల్లో విజయానికి నానా సలహాలూ ఇచ్చే వ్యూహకర్తలే స్వయంగా ఎన్నికలరంగంలోకి దిగితే విజయం వరిస్తుందా? ప్రచారకర్తలుగా, సలహాదారులుగా తెరవెనుకే మిగిలిపోకుండా, తామే స్వయంగా ఏలికలు కావాలన్న ఆశతో వచ్చే ఆ వ్యూహాత్మక నిపుణులను ప్రజలు ఆదరిస్తారా? ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఒక రాజకీయపార్టీని ఆరంభించి బిహార్ ఎన్నికల బరిలోకి దిగారు. ఎన్నో రాజకీయపక్షాలను గద్దెనెక్కించిన తాను, ప్రజల హృదయాలను గెలవలేనా? అన్న విశ్వాసంతో అక్టోబర్ 2 గాంధీజయంతి నాడు 'జన్ సురాజ్' పార్టీని ప్రకటించారు. వచ్చే ఏడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, అన్ని స్థానాల్లోనూ పోటీచేసి, అధికం గెలిచి, అధికారాన్ని కైవసం చేసుకోగలనన్నది ఆయన విశ్వాసం. తనమీదతనకు అంత నమ్మకంతో పాటు, బిహార్ ప్రజలమీద ఆయనకు అంత విశ్వాసం ఉన్నందుకు సంతోషించాల్సిందే కానీ, పార్టీ ప్రభావంమీద మాత్రం భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.

గాంధీ జయంతినాడు ఆయన మద్యనిషేధం గురించి కాక, ఇప్పటికే ఉన్న నిషేధాన్ని తొలగించి మద్యాన్ని ప్రవహింపచేస్తానని ఆయన ప్రకటించాడు. బిహార్‌లో మద్యనిషేధం అమలు, విజయం మీద భిన్నాభిప్రాయాలున్నాయి. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన నిర్ణయం సూపర్ హిట్ అని ఎలాగూ చెప్పుకుంటారు. మహిళలు నితీశ్‌ఫోటోను ఆరాధిస్తున్నారని, నిరుపేదల కుటుంబాలు బాగుపడి, కాస్తంత దాచుకుంటున్నాయని ఆయన పార్టీ ప్రచారం చేసుకుంటుంది. మిగతా రాజకీయపక్షాలు ఏవో విమర్శలు చేస్తుంటాయి కానీ, నిషేధం అట్టర్‌ఫ్లాప్ అయినందున దానిని ఎత్తేయాలని అనడానికి మాత్రం సంకోచిస్తుంటాయి. ఈ పరిస్థితుల్లో, తాను బిహార్‌లో అధికారంలోకి వచ్చిన పావుగంటలో మద్యనిషేధాన్ని ఎత్తేస్తానని, రాష్ట్రంలో కుప్పకూలిన విద్యారంగాన్ని ఉద్ధరించడానికి ఆ సొమ్మును ఖర్చుచేస్తానని పీకే ప్రకటించారు. మద్యం అమ్మకాలద్వారా వచ్చే రాబడి ఎంత, విద్యారంగాన్ని బాగుచేయడానికి ఐదేళ్ళకాలంలో ఎంతకావాలన్న జమాఖర్చులు ఆయన ప్రజలకు విప్పి చెప్పారు.

బిహార్‌కు రావాల్సిన డబ్బును మోదీ తన గుజరాత్‌కు తరలించుకుపోతున్నాడని, కేంద్రం నుంచి బిహార్‌కు రావ్వాల్సినదాన్ని రాష్ట్రనేతలు సాధించడం లేదని కొన్ని రాజకీయవ్యాఖ్యలు విమర్శలు సైతం పీకే చేశారు. ప్రజాకర్షణ వ్యాఖ్యలు, మిగతాపక్షాలపై విమర్శలను అటుంచితే, పార్టీ నిర్మాణం, ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర ప్రజాప్రతినిధుల ఎంపిక ప్రక్రియల విషయంలో 'జన్ సురాజ్' అనుసరించబోయే విధానం భిన్నంగానైతే ఉంది. అమెరికా తరహాలో ఆర్నెల్లముందే అభ్యర్థులను ఎంపిక చేయడం, నెగ్గినవారు నచ్చకపోతే వెనక్కురమ్మనడం వంటి ఆసక్తికరమైన ప్రతిపాదనలున్నాయి. పార్టీ వ్యవస్థాగత నిర్మాణంలోనూ, రేపు ప్రభుత్వంలోనూ ఆయా కులాల జనాభా దామాషా ప్రాతిపదికన పదవుల పంపకాలు ఉంటాయని, ఇటీవలి కులగణనను అందుకు ఆధారంగా చేసుకుంటామని ఆయన ప్రకటించాడు. కమ్యూనిస్టులనుంచి ఆరెస్సెస్ కార్యకర్తలవరకూ అందరూ తనవారేనంటూ, గాంధీ, అంబేడ్కర్ ప్రవచించిన మానవత్వమే తన పార్టీ ఐడియాలజీ అనీ ఆయన చెప్పుకున్నాడు. తాను పదవులకు దూరంగా ఉండటం, పార్టీ అత్యున్నతస్థానాలకు దళితులు, ఓబీసీలు, మైనారిటీలు ఇత్యాది వర్గాలు నాయకత్వం వహించడం, నిర్ణయాలు, విధానాలన్నీ అట్టడుగుస్థాయిలో జరగడం వంటివి మాటలకు మాత్రమే పరిమితమా, రేపు ఆచరణలో కనిపిస్తాయా అన్నది వేరే విషయం.

మహాత్ముడు తొలి సత్యాగ్రహాన్ని ఆరంభించిన చంపారణ్‌నుంచి ప్రశాంత్ కిశోర్ రెండేళ్ళక్రితం తన పాదయాత్ర మొదలుపెట్టి, మూడువేల కిలోమీటర్ల ప్రయాణంలో ప్రజలతో మమేకం కావడమే కాక, పార్టీకి పునాదులు కూడా వేసుకున్నాడు. ప్రధానంగా వ్యవసాయ, భూసంస్కరణలకు కూడా హామీ పడ్డాడు. రాష్ట్రం నుంచి బ్యాంకులకు సమకూరుతున్నదానిలో నాలుగోవంతు మాత్రమే తిరిగి రుణంగా అందుతున్న తీరును మార్చి, రెట్టింపు వ్యాపార, వ్యవసాయ రుణాలు ఎలా తేగలనో కొన్ని లెక్కలు కూడా చెప్పాడు. కాస్తంత పేరున్న రాజకీయ నాయకులు, ఉన్నతస్థాయి మాజీ అధికారులు కొందరు ఇప్పటికైతే ఆయన చుట్టూచేరినమాట నిజం. దశాబ్దాలుగా వెనుకబడిన బిహార్‌ను ఒకటిరెండు దశాబ్దాల్లో ఉద్ధరించడానికి జెఎస్పీకి నిర్దిష్టమైన ఆచరణమార్గాలు ఉన్నాయని వారంతా చెబుతున్నారు. బిహార్ రాజకీయరంగంలో మరోపక్షానికి తగినంత జాగా ఉన్నమాట నిజమే కానీ, పీకే అధికారంలోకి రావడం మాత్రం కల్ల అని కొందరు తీసిపారేస్తున్నారు. ఓ పాతిక ముప్పై స్థానాలు రాకపోవా అని మరికొందరు లెక్కలు వేస్తున్నారు. ఇంత వరకూ ఎంతోమందికి అద్దెబుర్రగా వ్యవహరించిన ప్రశాంత్‌కిశోర్ ఆరంభించిన ఈ పొలిటికల్ స్టార్టప్ భవిష్యత్తు ఎలా ఉంటుందో చూడాలి.

స్వాతంత్ర్య శతాబ్దికి మన భాగ్య చక్రం

నేను ఒక బ్రేకింగ్ న్యూస్ ఇవ్వదలిచాను అయితే ఇది చాలా భిన్నమైనది. చట్టాన్ని ఉల్లంఘించడానికి సంబంధించినది కాదది. తలలు పగులగొట్టడం లేదా గృహాలను ధ్వంసం చేయడం గురించిన న్యూస్ కాదది. గతంలో అనేక పర్యాయాలు వీక్షకులను ఉత్కంఠభరితులను చేసిన బ్రేకింగ్ న్యూస్ కాదది.

హింసాత్మక నేరాల పెరుగుదలను జాతీయ నేరాల నమోదు బ్యూరో నమోదు చేసినప్పుడు అది చట్టాల ఉల్లంఘనకు సంబంధించిన న్యూస్ అవుతుంది. నిఘా బృందాలు ఒక యువ జంటను చావబాదినప్పుడో లేదా ఒక వ్యక్తిని చిత్రవధతో చంపివేసినప్పుడో అది తలలు పగులగొట్టడం, ఎముకలను విరిచివేయడానికి సంబంధించిన న్యూస్ అవుతుంది. కబ్జా చేసిన ప్రదేశాలలో నిర్మించిన గృహాలను కూల్చివేసేందుకు అధికారులు బుల్డోజర్లను వినియోగించినప్పుడు అది ఇళ్ల కూల్చివేత న్యూస్ అవుతుంది. గౌరవనీయ ప్రధానమంత్రి ప్రతిపక్షాన్ని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీని తుక్డే తుక్డే గ్యాంగ్ అనో లేదా అర్బన్ నక్సల్స్ అనో నిందించినప్పుడు ఆ బ్రేకింగ్ న్యూస్ ఒక పెద్ద ఆవలింతకు కారణమవుతుంది.



▪ పి. చిదంబరం

'పళని' పలుకు

నేను మీతో పంచుకోదల్చిన అత్యంత ముఖ్యమైన బ్రేకింగ్ న్యూస్ మీ నమ్మకాలను వమ్ము చేస్తుంది, మీ ఆశలను కూల్చివేస్తుంది. మీ హృదయాలను పగులగొడుతుంది. కె.వి. కామత్ ఒక ప్రముఖ బ్యాంకర్. భారతదేశ అగ్రగామి ప్రైవేట్ బ్యాంక్‌గా ఐసిఐసిఐను అభివృద్ధిపరిచింది ఆయనే. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (బ్రిక్స్ దేశాల బ్యాంక్) ప్రథమ ఛైర్మన్ కూడా ఆయనే. కె.వి. కామత్ ఇప్పుడు నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు.

ఇటీవల ఒక ప్రముఖ దినపత్రికలో ఒక పుస్తకాన్ని సమీక్షించారు. స్వాతంత్ర్య శతాబ్ది (2047) నాటికి మన దేశం 'వికసిత్ భారత్' హోదా పొందేందుకు అనుసరించాల్సిన బాట గురించి ఆయన పేర్కొన్నారు. ఇంతకూ కామత్ సమీక్షించిన పుస్తక రచయిత ఎవరో చెప్పలేదు కదూ? ప్రముఖ ఆర్థికవేత్త కృష్ణమూర్తి సుబ్రమణియన్. 2018 నుంచి 2021 దాకా భారత ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారుగా ఉన్నారు. స్థూల దేశీయోత్పత్తి 12.5 శాతం సగటు వార్షిక పెరుగుదలతో ప్రతి ఆరు సంవత్సరాలకు రెట్టింపు అవుతుందని, తద్వారా 2023లో 3.28 ట్రిలియన్ డాలర్ల నుంచి 2047లో 55 ట్రిలియన్ డాలర్లకు అంటే 16 రెట్లు పెరుగుతుందన్న కృష్ణమూర్తి అభిప్రాయంతో కామత్ ఏకీభవించారు. నేనూ హృదయపూర్వకంగా అంగీకరిస్తున్నాను. అటువంటి సుస్థిరాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకోవాలని నేనూ వాదించాను.

కామత్ సమీక్షలో చివరి పేరాలు అసంతృప్తి కలిగించాయి. ఆయన పేర్కొన్న అంశాలు సంతోషదాయకమైనవి కావు. స్వాతంత్ర్య శతాబ్ది నాటికి భారత్‌ను సమగ్ర అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించేందుకు దోహదం చేసే నాలుగు సుస్థిర ప్రాతిపదికలను పేర్కొన్నారు. అవి: స్థూల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం; సమ్మిళిత సామాజిక, ఆర్థిక పురోగతి; ప్రైవేట్ రంగంలో నైతిక పద్ధతులతో సంపద సృష్టి; ప్రైవేట్ పెట్టుబడులకు ప్రాధాన్యం. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఈ అంశాల స్థితిగతులు ఎలా ఉన్నాయో చూద్దాం.



12.5 శాతం సగటు వార్షిక వృద్ధిరేటుతో స్థూల దేశీయోత్పత్తి ప్రతి ఆరు సంవత్సరాలకు రెట్టింపు అవుతుందని, తద్వారా 2023లో 3.28 ట్రిలియన్ డాలర్ల నుంచి 2047లో 55 ట్రిలియన్ డాలర్లకు అంటే 16 రెట్లు పెరుగుతుందన్న కృష్ణమూర్తి సుబ్రమణియన్ అభిప్రాయంతో కామత్ ఏకీభవించారు. నేనూ హృదయ పూర్వకంగా అంగీకరిస్తున్నాను. అటువంటి సుస్థిరాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకోవాలని నేను వాదిస్తూ వస్తున్నాను.

ద్రవ్యలోటు, ద్రవ్యోల్బణం, వడ్డీరేట్లు, కరెంట్ ఖాతా లోటు, రుణాలు/ జీడీపీ నిష్పత్తి మొదలైనవి స్థూల ఆర్థికాభివృద్ధి గురించిన స్థూల చిత్రాన్ని అందిస్తాయి. ద్రవ్యలోటు జీడీపీలో 3 శాతంగా ఉండాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. అది ఇప్పుడు 5.6 శాతంగా ఉన్నది. ద్రవ్యలోటును 3 శాతానికి పరిమితం చేసేందుకు మనం ఇంకా చాలా దూరం పయనించవలసి ఉన్నది. ద్రవ్యోల్బణం ఇప్పటికీ 4 శాతానికి పైగా ఉన్నది. రిజర్వ్ బ్యాంక్ రెపో రేటు మే 2022 నుంచి 6.5 శాతంగా ఉన్నది. కరెంట్ ఖాతా లోటు 2023–24 ఆర్థిక సంవత్సరాంతానికి 23.2 బిలియన్ డాలర్లుగా ఉన్నది. అయితే ప్రవాస భారతీయులు పంపిస్తున్న నిధులు మనలను ఆదుకుంటున్నాయి. రుణాలు/ జీడీపీ నిష్పత్తి రేటు 18.7 శాతంగా ఉన్నది. ఇది భరించదగినదే.

సమ్మిళిత సామాజిక ఆర్థిక పురోగతి ఎలా సాధ్యమవుతుంది? అసమానతలను తగ్గించేందుకు మోదీ ప్రభుత్వం విఫల ప్రయత్నం మాత్రమే చేసింది. దీనివల్ల భారీ నష్టం సంభవించింది. ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం, పెట్టుబడి సాంద్ర పరిశ్రమల్లో ప్రభుత్వ మదుపులు, కార్పొరేట్ పన్నుల తగ్గింపు, వినియోగ వస్తువులపై పన్నులు, ఇంధన ధరల పెరుగుదల, చాలీచాలని కనీస వేతనాలు, కౌలు రైతులను నిర్లక్ష్యం చేయడం, తదితర విధానాలు ఎగువన ఉన్న ఒక శాతం మందికి, దిగువన ఉన్న 20 శాతం మందికి మధ్య ఆర్థిక అసమానతలను విపరీతంగా పెంచాయి. విద్వేష ప్రచారాలు, మతోన్మాద ఘర్షణలు సమ్మిళిత సామాజిక అభివృద్ధికి అవరోధమవుతున్నాయి. ప్రైవేట్ రంగ సంస్థలచే నైతిక పద్ధతుల్లో సంపద సృష్టి విషయాన్ని చూద్దాం. బ్యాంకుల్లో మోసాలు, కార్పొరేట్ కంపెనీల పతనాలు గత పదేళ్లలో గణనీయంగా పెరిగాయి. అనుచిత నిబంధనలు, నియంత్రణల ఎరుగుదల, పన్నుల పాలనా వ్యవస్థ మరింత కఠినంగా ఉండడం మొదలైనవి నైతిక విలువలను పాటించే వ్యాపారవేత్తలను తీవ్రంగా నిరుత్సాహపరుస్తున్నాయి. వారి వ్యాపార నిర్వహణలో క్రమశిక్షణకు భంగం కలిగిస్తున్నాయి. ఎంతో మంది యువ వ్యాపారవేత్తలు విదేశాలకు వలస వెళ్లేందుకు ఆరాటపడుతున్నారు. 4300 మంది భారతీయ మిలియనీర్లు భారత్ నుంచి నిష్క్రమించారు. కాంపిటీషన్ కమిషన్ వాస్తవానికి గుత్తాధిపత్యాలను మాత్రమే ప్రోత్సహిస్తోంది.

పౌర విమానయానం, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, టెలికమ్యూనికేషన్స్, చమురు శుద్ధి, సౌరశక్తి మొదలైన పరిశ్రమలలో పోటీ చాల స్వల్పస్థాయిలో మాత్రమే ఉంది. గుత్తాధిపత్యాలు పెరగడమే అందుకు కారణం. సిమెంట్, ఉక్కు, విద్యుత్, రిటైల్ మొదలైన పారిశ్రామిక, వ్యాపార రంగాలలో పోటీ పెరుగుతుందా లేక తగ్గిపోతుందా అనేది ఒక చర్చించదగిన అంశం. ఈ ధోరణులు పోటీ విపణి ఆర్థిక వ్యవస్థ పురోగతికి దోహదం చేసేవి కావు. కాల పరీక్షకు తట్టుకుని నిలిచిన పోటీ విపణి ఆర్థిక వ్యవస్థలో మాత్రమే ప్రైవేట్ రంగ సంస్థలు నైతిక పద్ధతులలో సంపదను సృష్టించగలుగుతాయి.

ప్రైవేట్ పెట్టుబడుల విషయాన్ని చూద్దాం. అవును, ప్రైవేట్ పెట్టుబడులతో మాత్రమే భాగ్యచక్రం తిరుగుతుంది. దురదృష్టవశాత్తు ప్రభుత్వ మదుపుల కంటే ప్రైవేట్ మదుపులు బాగా వెనకబడి ఉన్నాయి. ప్రభుత్వం ఎంతగా ప్రోత్సహిస్తున్నా, రాయితీలు ప్రకటిస్తున్నా నయాన భయాన చెబుతున్నా ప్రైవేట్ పెట్టుబడులు పెరగడం లేదు వ్యాపారవేత్తలను ప్రభుత్వం విశ్వసించడం లేదు. ప్రభుత్వ సమర్థత, ఉదారతలో వ్యాపారవేత్తలకు నమ్మకం కుదరడం లేదు. పలు వ్యాపార సంస్థలను సంశయాస్పద పద్ధతులలో స్వాధీనం చేసుకుంటున్న తీరుతెన్నులు కూడా వ్యాపార వాతావరణాన్ని సానుకూలంగా ఉంచడం లేదు. 2000 సంవత్సరం నుంచి ఇంతవరకు 8000 భారతీయ కంపెనీలు సింగపూర్‌లో నమోదు అయ్యాయి. దర్యాప్తు సంస్థలు ప్రతి విషయాన్నీ తరచి తరచి చూస్తున్న తీరు వ్యాపారవేత్తలలో భయాందోళనలకు బాగా ఆస్కారమిస్తోంది. భారత ఆర్థిక వ్యవస్థలో మదుపు చేయకుండా భారతీయ వ్యాపార సంస్థలను నిలువరిస్తున్నదేమిటి? సెప్టెంబర్ 2022లో గౌరవనీయ ఆర్థిక మంత్రి అడిగిన ప్రశ్న అది. ప్రస్తావిత అంశాలు అన్నిటిపైనా సాధికారంగా మాట్లాడేందుకు ఉత్కృష్ట అర్హతలు ఉన్న వ్యక్తి కామత్ మాత్రమే.

(వ్యాసకర్త కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు)

గాజా: నేరస్థులు, సహాపరాధులు

హమాస్ 7 అక్టోబర్ 2023న ఇజ్రాయిల్ పౌరులపై ఒక క్రూరమైన దాడికి పాల్పడింది. ఆ ఘాతుకానికి 1100 మందికి పైగా మరణించారు. వారిలో నాలుగింట మూడు వంతుల మంది పౌరులు. ఇజ్రాయిలీ రాజ్యవ్యవస్థ వెన్వెంటనే ప్రతీకార దాడులను ప్రారంభించింది. హమాస్ నియంత్రణలో ఉన్న పాలస్తీనా ప్రాంతం గాజాపై శతఘ్ని గుండ్ల వర్షాన్ని కురిపించింది. వందలాది క్షిపణులను ప్రయోగించింది. పట్టణాలు, పల్లెలు ఎన్నో నేలమట్టమై పోయాయి. ఈ ప్రతీకారాగ్నులు కొద్ది రోజులలో కాకపోయినా కొన్ని వారాలకు నిలిచిపోగలవని ఎవరైనా భావిస్తారు, ఆశిస్తారు. అయితే ఇజ్రాయిలీలు తమ అమానుష దాడులను కొనసాగించారు. అవి ఇప్పటికీ నిర్విరామంగా జరుగుతూనే ఉన్నాయి.

ఏడాది కాలంగా ఎడతెగకుండా జరుగుతున్న ఆ బీభత్సకాండలో 50 వేల మందికి పైగా పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ సేనలు నిర్దాక్షిణ్యంగా హతమార్చాయి. ఈ హతులలో 90 శాతం మంది పౌరులే. ఇజ్రాయిల్ కక్షకు పాలస్తీనియన్లు ఎదుర్కొంటున్న కష్టనష్టాలు, పడుతున్న యాతనలు అనంతమైనవి, మాటల్లో అభివర్ణించలేనివి. మానవత ఒక మృగతృష్ణగా మిగిలిపోయిన విషాద సందర్భమిది. గాజా జనాభాలో పది లక్షల మందికి పైగా సర్వం కోల్పోయి కట్టుబట్టలతో నిర్వాసితులయ్యారు. గాజాలో విధ్వంసం అనంతరం ఇజ్రాయిల్ ఇప్పుడు తన దృష్టిని లెబనాన్ పైకి సారించింది. గాజాలో మాదిరిగానే లెబనాన్‌లో కూడా ఉగ్రవాదులు, అమాయక పౌరుల మధ్య తేడాను పాటించకుండా ఇజ్రాయిల్ సేనలు మారణ హోమం చేస్తున్నాయి. నిర్దిష్ట వ్యక్తులను తుదముట్టించే ప్రయత్నంలో వందలాది లెబనీస్ పౌరులను ఇజ్రాయిల్ బలిగొన్నది. ఇంకా ఎన్నో వేల మంది నిరాశ్రయులైపోయారు.

ఇజ్రాయిల్ ప్రభుత్వమూ, హమాస్ రెండూ యుద్ధ నేరాలకు పాల్పడ్డాయని ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు (ఐసిసి) అభిశంసించింది. ఇది పూర్తిగా న్యాయసమ్మతమైన తీర్పు. ఈ యుద్ధం చారిత్రక ఘటనల పరంపరలో భాగంగా సంభవిస్తోందని వాదించేందుకు ఎంతగా ప్రయత్నించినా గత ఏడాది అక్టోబర్ 7న హమాస్ కిరాతక దాడులు సమర్థించలేనివి. ఇజ్రాయిల్ నేరాలు అంతకంటే తీవ్రమైనవి. ఇందులో ఎలాంటి సందేహం లేదు. హమాస్‌పై ప్రతీకారం తీర్చుకునే నెపంతో ఇజ్రాయిల్ విచక్షణారహితంగా అమానుష దాడులకు పాల్పడుతోంది. గాజాలోని పాఠశాలలు, ఆసుపత్రులను పూర్తిగా నేలమట్టం చేసింది. వేలాది పాలస్తీనియన్లను హతమార్చడంతో పాటు గాజా వాసులకు ఆహారం, మంచినీరు, విద్యుత్ సరఫరాలపై కఠిన ఆంక్షలు విధించింది. ఫలితంగా అసంఖ్యాకులు ఆకలిమంటల బారిన పడ్డారు.

గాజాలో ఘర్షణలపై వార్తా నివేదన ప్రధానంగా స్పర్థిస్తున్న పక్షాల (ఇజ్రాయిలీలు, హమాస్) పరంగా ఉంటోంది. అయితే ఆ ఘర్షణలకు కారకులవడంతో పాటు అవి నిరంతరాయంగా కొనసాగేలా చేస్తున్న ఇతర బృందాల, దేశాలపై ఈ కాలమ్‌లో నేను దృష్టి పెడుతున్నాను. సమస్త యుద్ధ నేరాలలో కానప్పటికీ చాలా వాటిలో నేరస్థులకు సహాపరాధులు ఉన్నారు. ఒక వైపు హమాస్‌కు, మరో వైపు ఇజ్రాయిల్‌కు తోడ్పడుతున్నది ఎవరు? హమాస్‌కు ప్రధానంగా తోడ్పడుతున్నది మత ప్రమేయ రాజ్యమైన ఇరాన్, లెబనాన్‌లోని ఉగ్రవాద సంస్థ హెజ్‌బొల్లా. పాశ్చాత్య దేశాల మీడియా ప్రతిరోజూ ఇరాన్, హెజ్‌బొల్లాను తప్పు



ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో మధ్యప్రాచ్య సంక్షోభంపై చర్చలో స్లోవేనియా ప్రధానమంత్రి పాల్గొంటూ గాజాలో యుద్ధాన్ని నిలిపివేయమని బెంజమిన్ నెతన్యాహుకు నిష్కర్షగా చెప్పారు. 'లెబనాన్ తదుపరి గాజా కాకూడదని' ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి చాలా దూరదృష్టితో హెచ్చరించారు. స్లోవేనియా, ఆస్ట్రేలియా రెండూ అమెరికాకు సన్నిహిత దేశాలే అయినప్పటికీ అవి తమ అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పాయి. ఆ ధైర్యం మన ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రిలో పూర్తిగా కొరవడింది!

పడుతున్నాయి. మధ్య ప్రాచ్యంలో యుద్ధాగ్నులు అంతకంతకూ ప్రజ్వరిల్లడానికి బాధ్యత ఇరాన్, హెజ్‌బొల్లాదేనని తెగేసి చెపుతుంటాయి. మరి ఇజ్రాయిల్‌కు తోడ్పడుతున్న దేశాలను గుర్తించి, ఆక్షేపించేందుకు పాశ్చాత్య మీడియా సంకోచిస్తోంది. అవి చెప్పని వాస్తవాలను మనం చెప్పి తీరాలి.

ఇజ్రాయిల్ నేరపూరిత చర్యలను సమర్థిస్తున్నదీ, ప్రోత్సహిస్తున్నదీ అమెరికాయే. ఈ అగ్రరాజ్యం ఇజ్రాయిల్‌కు ఎడతెగకుండా ఆయుధ సరఫరా చేస్తోంది. గాజాను (ఇప్పుడు లెబనాన్‌ను) అతలాకుతలం చేసేందుకు అవసరమైన సైనిక సామగ్రిని ఇజ్రాయిల్‌కు అమెరికానే సమకూరుస్తోంది. ఇజ్రాయిల్‌కు ఆయుధాలనే కాదు దౌత్యపరమైన అండ దండలు సైతం అమెరికా ఇస్తోంది. కాల్పుల విరమణ పాటించాలని, పాలస్తీనా పౌరుల కష్టనష్టాలను నివారించాలని ఐక్యరాజ్యసమితిలో వివిధ దేశాలు ప్రతిపాదించిన తీర్మానాలను అమెరికా వ్యతిరేకిస్తోంది. భద్రతా మండలిలో ఇజ్రాయిల్ వ్యతిరేక నిర్ణయాలను వీటో చేస్తోంది.



▪ రామచంద్ర గుహ

గతానుగతం

ఇజ్రాయిల్ ఘాతుకాలలో తన భాగస్వామ్యాన్ని గుర్తించేందుకు అమెరికా నిరాకరిస్తోంది. కొద్ది రోజుల క్రితం అమెరికా మాజీ ప్రథమ మహిళ, మాజీ సెనేటర్, మాజీ విదేశాంగ మంత్రి, గతంలో అధ్యక్ష పదవీ ఎన్నిక అభ్యర్థి అయిన హిల్లరీ క్లింటన్‌తో చేసిన ఒక ఇంటర్వ్యూను విన్న తరువాత ఆ వాస్తవం నాకు విశదమయింది. కొలంబియా విశ్వవిద్యాలయం (ఇప్పుడు ఆమె అక్కడ విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఉన్నారు)లో బోధనానుభవాల గురించి ఆమెను ప్రశ్నించారు. ఆమె అక్కడ విజిటింగ్ ప్రొఫెసర్‌గా చేరిన కొద్ది కాలానికే గాజాలో ఇజ్రాయిల్ మారణకాండకు నిరసనగా విద్యార్థులు ఆందోళనకు దిగారు (ఒక్క కొలంబియాలోనే కాదు, అమెరికా అంతటా పలు విశ్వవిద్యాలయాలలో ఇజ్రాయిల్ వ్యతిరేక నిరసనలు పోటెత్తాయి). హిల్లరీ క్లింటన్ ఆ నిరసనలను తూష్ణీభావంతో కొట్టి వేశారు. 'వెలుపల' నుంచి అందుతున్న మద్దతుతో అవి ప్రారంభమయ్యాయని ఆమె గట్టిగా అభిప్రాయపడ్డారు. విద్యార్థి నిరసనకారులలో పలువురు యూదు వ్యతిరేకులు కూడా ఉన్నారని ఆమె ఆరోపించారు. తన ఆరోపణకు ఆమె ఎటువంటి రుజువులు చూపలేదు. 'బయటి' నుంచి వచ్చి ఆందోళనలను రెచ్చగొట్టినవారు బహుశా ఉండవచ్చునేమో కానీ నిరసనకారులలో అత్యధికులు సంబంధిత విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులే ననడంలో సందేహం లేదు. తమ అంతరాత్మ ప్రేరణతోనే వారు ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా ఉద్యమించడం జరిగింది. మరో ముఖ్యమైన విషయమేమిటంటే ఆ నిరసనకారులలో యూదు విద్యార్థులు కూడా చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారన్నది ఎవరూ కొట్టివేయలేని వాస్తవం.

గాజాలో యుద్ధం ప్రారంభం కావడానికి చాలా కాలం ముందు నుంచే అంతర్జాతీయ న్యాయ నియమాలను ఇజ్రాయిల్ యథేచ్ఛగా ఉల్లంఘించేందుకు అవసరమైన మద్దతును అమెరికా అధ్యక్షులు, అమెరికా ప్రభుత్వాలు సంపూర్ణంగా సమకూరుస్తున్నాయి. పాలస్తీనా ప్రాంతాలలో యూదుల జనావాసాల విస్తరణకు అమెరికా మద్దతు నిచ్చింది. ఇజ్రాయిల్ దుందుడుకు చర్యలను అమెరికా మృదువుగా ఆక్షేపించినప్పటికీ ఆ యూదు దేశాన్ని నిలువరించేందుకు ఎటువంటి నిర్దిష్ట చర్యలు చేపట్టలేదు.

అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడంలో ఇజ్రాయిల్‌కు ప్రధానంగా తోడ్పడుతున్నది అమెరికాయే, సందేహం లేదు. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ సైతం ఇజ్రాయిల్ సహాపరాధులేనని చెప్పాలి. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే మన భారత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యం కూడా ఈ యుద్ధం విషయంలో నిర్దోషి కానే కాదు.. ఇజ్రాయిల్ దాడుల్లో మరణిస్తున్న పాలస్తీనియన్ల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇటువంటి విషమ సందర్భంలోనైనా మనం ఆత్మ పరిశీలనతో అమెరికన్లకు భిన్నంగా వ్యవహరించడం మన విలువలు, సంప్రదాయాలకు అనుగుణంగా ఉండదూ?

మన ప్రభుత్వం ఇజ్రాయిల్‌కు కనీసం రెండు విధాలుగా తోడ్పడుతోంది: (1) గాజాలో కాల్పుల విరమణ పాటించి, అంతర్జాతీయ చట్టాలకు ఇజ్రాయిల్ నిబద్ధమవాలని పిలుపునిస్తూ ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ ఆమోదించిన తీర్మానాలకు భారత్ మద్దతునివ్వలేదు; ఇజ్రాయిల్ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడేందుకై భారతీయ వలస కార్మికులను ఆ యూదు దేశానికి పంపడం. బీజేపీ పాలిత రాష్ట్రాలు ఈ వలసలను బాగా ప్రోత్సహించాయి.

ఇజ్రాయిల్‌కు ప్రస్తుత భారత ప్రభుత్వమిస్తున్న మద్దతుకు రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి వ్యక్తిగతమైనది. నరేంద్ర మోదీ, బెంజమిన్ నెతన్యాహుల మధ్య సుదీర్ఘకాలంగా ఉన్న స్నేహసంబంధాలు; రెండోది సైద్ధాంతిక సంబంధమైనది. మతాన్ని రాజ్యపాలనతో ఇజ్రాయిల్ మేళవించిన తీరుతెన్నులు హిందుత్వవాదులకు బాగా నచ్చింది. పైగా ముస్లింలను 'ఇతరులు'గా పరిగణించడంలో ఇజ్రాయిల్, భారత పాలకవర్గాలలో ఒక ఏకీభావమున్నది.

ఇజ్రాయిల్ పక్షం వహించి ఆ దేశం పాల్పడుతున్న హింసాకాండను మన్నించడం ద్వారా భారత్ అంతర్జాతీయంగా తన స్థాయిని తానే తగ్గించుకున్నది. గత నెల ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో మధ్యప్రాచ్య సంక్షోభంపై చర్చ జరిగినప్పుడు 'శాంతి' గురించి భారత్ నిరర్థక, చిత్తశుద్ధిలేని మాటలు మాట్లాడింది. అదే చర్చలో స్లోవేనియా ప్రధానమంత్రి పాల్గొంటూ గాజాలో యుద్ధాన్ని నిలిపివేయమని బెంజమిన్ నెతన్యాహుకు నిష్కర్షగా చెప్పారు. ఆ తరువాత ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మాట్లాడుతూ కాల్పుల విరమణ పాటించాలన్న ఐక్యరాజ్య సమితి పిలుపును పునరుద్ఘాటించారు. 'లెబనాన్ తదుపరి గాజా కాకూడదని' ఆయన చాలా దూరదృష్టితో హెచ్చరించారు. స్లోవేనియా, ఆస్ట్రేలియా రెండూ అమెరికాకు సన్నిహిత దేశాలు. అయినప్పటికీ అవి తమ అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పాయి. ఆ ధైర్యం మన ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రిలో పూర్తిగా కొరవడింది! మధ్య ప్రాచ్యంలో ఏకైక ప్రజాస్వామిక దేశంగా ఇజ్రాయిల్ వాసికెక్కింది. ప్రపంచంలో అత్యంత సంపద్వంత, శక్తిమంతమైన ప్రజాస్వామిక దేశం అమెరికా. ప్రపంచ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా భారత్ ఆత్మస్తుతి చేసుకోవడం పరిపాటి. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలు పెచ్చరిల్లిపోవడంలో ఈ దేశాలు అందిస్తున్న అండదండల నేపథ్యంలో ఆ ఘనతలు ప్రయోజనశూన్యమైనవి కావూ? ఆ స్వీయ ప్రశంసలు బోలు మాటలుగా మాత్రమే చరిత్రలో ప్రతిధ్వనిస్తాయి.

(వ్యాసకర్త చరిత్రకారుడు)

ఎయిడెడ్ విలీనం.. జగన్ రాజకీయం!

విద్యా రంగంలో గత ప్రభుత్వం తీసుకొన్న అనాలోచిత నిర్ణయాలలో ఎయిడెడ్ సంస్థల సిబ్బందిని ప్రభుత్వ సర్వీస్‌లో విలీనం చేయడం ఒకటి. ఎన్నో శతాబ్దాల చరిత్ర కలిగిన ఎయిడెడ్ విద్యా సంస్థలను నిర్వీర్యం చేసేలా ప్రభుత్వంలో కొనసాగుతున్న అధ్యాపకుల సర్వీస్‌కు సమానంగా ఎయిడెడ్ సిబ్బందిని కూడా విలీనం చేసేసి, తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్న చందాన వ్యవహరించింది. గత ప్రభుత్వం ఎయిడెడ్, ప్రభుత్వ సంస్థలలో పనిచేసే ఉద్యోగుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండానే శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ రత్నప్రభ ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ సూచనలతో, కొందరు అధికారుల సలహాలతో హడావుడిగా అనాలోచిత నిర్ణయం తీసేసుకొని ఎయిడెడ్‌లో పనిచేసే సిబ్బందిని రాత్రికి రాత్రే తక్షణం ప్రభుత్వ విద్యాసంస్థల్లో రిపోర్ట్ చేయమని ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం దాని పర్యవసానాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. కళాశాలల్లో విద్యాబుద్ధులు చెప్పాల్సిన గురువులు, అలాగే విద్యాసంస్థల కార్యాలయాలలో పరిపాలనను నిర్వహించే అధ్యాపకేతర సిబ్బందిలో ప్రమోషన్ల కొరకు పోట్లాడుకొనే పరిస్థితి వచ్చింది. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులకు మంచి విద్యాబోధన కల్పించి, వారు ముందుకు సాగేలా చూడాల్సిన ఉన్నత విద్యారంగ సిబ్బంది, విద్యాసంస్థల్లో రాజకీయ వాతావరణాన్ని కల్పించి ఎలాగైనా కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలనే పన్నాగాలకు నాంది పలికారు.

వాస్తవానికి ఎయిడెడ్ సిబ్బందికి గతంలో కూడా వేతనాలు ప్రభుత్వం ద్వారానే చెల్లిస్తున్నా వారిమీద నియంత్రణ ప్రభుత్వం చేతిలో గాకుండా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉండేది. దీనిని అవకాశంగా తీసుకొన్న కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు ఉద్యోగాలను అమ్ముకోవడం, తమ సంస్థల్లో విద్యార్థుల అడ్మిషన్లను ఎక్కువ చూపి, వారికి వచ్చే ఉపకార వేతనాలు తమ స్వంత ఖాతాల్లోకి మళ్లించుకోవడం, దాతల ద్వారా వచ్చిన ఆస్తులను కమిటీల పేరుతో అమ్మేసుకోవడం వంటివి జరిగేవి. వీటన్నింటికీ గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే స్వస్తి చెప్పే విధానానికి శ్రీకారం చుట్టి, ప్రైవేట్ ఎయిడెడ్ విద్యాసంస్థలను ఒక గాడిన పెట్టగలిగారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఈ ఎయిడెడ్ ఆస్తులపై కన్నేసి, వివిధ రకాలుగా విద్యాసంస్థల యాజమాన్యాన్ని భయపెట్టి, అందులో పనిచేసే సిబ్బందిని ఉన్నపళంగా ప్రభుత్వంలో విలీనం చేసి వారిని త్రిశంకుస్వర్గంలో నెట్టివేసింది. ఇప్పుడు కొంత మంది వారి అనుకూల సంఘాలలోని సిబ్బందితో ఈ విలీనాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలను రద్దుపరచి, ఎయిడెడ్ విద్యాసంస్థలకు పూర్వవైభవం తీసుకురావాలని ఆందోళనలకు శ్రీకారం చుట్టారు.

ప్రభుత్వ సర్వీస్‌లోని ఎయిడెడ్ సిబ్బందిని వెనుకకు పంపాలంటే అనేక కోర్టు కేసులు, సర్వీస్ నిబంధనలు ఉంటాయి. గత ప్రభుత్వం ఎయిడెడ్‌లో రద్దు చేసిన సుమారు 2000 ఉద్యోగులను ప్రస్తుత ప్రభుత్వం తిరిగి ఎయిడెడ్‌కు కేటాయించినా, అక్కడ వారికి విద్యార్థులు లేక ఎటువంటి బోధనాపని లేకున్నా, వారిని కూర్చోబెట్టి వేతనాలను చెల్లించాలి. ఇది ప్రస్తుత కూటమి ప్రభుత్వాన్ని ఆర్థికంగా ఇరుకున పెట్టడమే. ఉన్నత విద్యా కార్యాలయం, కాలేజియేట్ కమిషనర్ కార్యాలయంలోని అధికారులు... ఇంకా గత వైసీపీ ప్రభుత్వానికి మేలు కలిగేలా చేసిన కొంతమంది ప్రభుత్వ కళాశాలల్లో పనిచేసే సిబ్బందిని రెచ్చగొట్టి, ఆందోళనలకు మద్దతు ఇస్తూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో ఇప్పుడిప్పుడే విద్యారంగాన్ని గాడిన పెడుతున్నా, కొంతమంది అధికారుల అనాలోచిత నిర్ణయాలు దీనికి మేలు కన్నా కీడు చేసే ప్రమాదం ఉంది. ఏది ఏమైనా రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థలలో జరుగుతున్న పరిణామాల పట్ల నిఘా వుంచి, బడుగు బలహీన విద్యార్థులకు నాణ్యమైన, చక్కటి విద్యను ప్రభుత్వం అందించాలి.

– గోవిందు సురేంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు, ప్రభుత్వ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్

బాలగోపాల్ సంస్మరణ సదస్సు

సంక్లిష్టమైన భారత సామాజిక జీవితంలో అసమానతలు భిన్నపాయలుగా పెనవేసుకుపోయిన స్థితిలో, వాటిని రూపుమాపటానికి మనం చేయవలసిన కృషిని తన జీవితాచరణ ద్వారా మనకు మార్గదర్శనం చేశాడు బాలగోపాల్. అంతరాలు నిండిన, అసమానతలతో కూడుకున్న సమాజం మనుషులకు వైకల్యంతో కూడిన ప్రాపంచిక దృక్పథాన్ని మాత్రమే అందించగలదని, మనుషులను మనుషులుగా చూడగలిగే మానవీయ దృక్కోణాన్ని సంకల్పపూర్వకంగా అలవర్చుకోవలసినదిగా, దానికి వైయక్తిక సంకల్పమే కాదు, సామాజిక ఆచరణ కూడా అంతే అవసరం అని చెప్పినవాడు బాలగోపాల్. ఈ సమానత్వ ప్రాపంచిక దృక్కోణాన్ని, మానవ ఆచరణను, సామాజిక నీతి నియమాలు, నిబంధనలు ఎంతగా ప్రభావితం చేస్తాయో కూడా తన రచనల ద్వారా ఆయన వివరించాడు. ఒక్క మానవ తాత్వికతను మాత్రమే కాదు, దాని సామాజిక చలన సూత్రాలను, సామాజిక ఉద్యమాలలో దాని మూలాలను విశ్లేషించి విడదీయరాని సంబంధాన్ని నెలకొల్పిన ఉద్యమకారుడు కూడా ఆయనే. తన జీవితాన్ని ఈ సామాజిక తాత్విక దృక్పథానికి ఒక తిరుగులేని ప్రయోగశాలగా మార్చిన అతి అరుదైన వ్యక్తి ఆయన. మరణించి (8 అక్టోబర్, 2009) పదిహేనేళ్ళు గడుస్తున్నా అతని ప్రాసంగికత ఇప్పటికీ స్థిరంగా ఉన్నది. ఆయన ఈ రోజు లేకపోవచ్చు కానీ, అందించిన తాత్విక దృక్పథం రచనల ద్వారా అందుబాటులోనే ఉన్నది. తెలుగు సమాజం ఇప్పుడు ఎదుర్కొంటున్న అనేక సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ సమస్యలకు ఆయన రచనలలో పరిష్కారాలు లభిస్తాయి.



అక్టోబర్ 6, ఆదివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకూ బాలగోపాల్ 15వ సంస్మరణ సదస్సు జరుగుతుంది. ఈ సందర్భంగా మూడు ప్రసంగ కార్యక్రమాలు–పాలస్తీనాలో ఇజ్రాయిల్ నరమేధం మీద రచయిత అచిన్ వనైక్ ప్రసంగం, ప్రజా ఉద్యమాల్లో క్వీర్ భాగస్వామ్యంపై క్వీర్ రైట్స్ యాక్టివిస్ట్ తాషీ ఛోడెప్ ప్రసంగం, డిజిటల్ మీడియా సెన్సార్‌షిప్–నియంత్రణల మీద ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అపర్ గుప్తా ప్రసంగం– ఉంటాయి. అలాగే, హ్యూమన్‌రైట్స్ ఫోరమ్ ప్రచురించిన మూడు పుస్తకాలు– ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై బాలగోపాల్ తెలుగు–ఇంగ్లిష్ వ్యాసాల సంకలనం, బీలకోసం–బతుకుకోసం–సోంపేట ఉద్యమచరిత్ర, ఛత్తీస్‌గఢ్ బస్తర్ డివిజన్‌లో పరిస్థితులపై సిటిజన్ రిపోర్ట్–ఆవిష్కరణలు జరుగుతాయి. వీటితోపాటు ఉమర్ ఖాలీద్–ఇతర తోటి రాజకీయ ఖైదీలపై లలిత్ వచానీ రూపొందించిన డాక్యుమెంటరీ 'ప్రిజనర్ నం.626710 ఈజ్ ప్రెజెంట్' ప్రదర్శన ఉంటుంది.

– టి.హరికృష్ణ (మానవ హక్కుల వేదిక)

డిక్లరేషన్‌పై అనవసర రాద్ధాంతం!

హిందువుల మనోభావాలతో ఆడుకుంటూ డిక్లరేషన్‌పై మాజీ సీఎం జగన్‌రెడ్డి అనవసర రాద్ధాంతం చేసారు. ఆలయాలకు సంప్రదాయాలు, నిబంధనలు ఉంటాయి. అన్యమతస్తులు ఎవరైనా ఆలయంలోకి వెళ్లాలంటే ఆ నియమాలు పాటించి తీరాల్సిందే. ఈ నియమాలు కేవలం ఆంధ్రప్రదేశ్‌లోని ఆలయాలకు, హిందుమతానికే పరిమితం కాదు. దేశంలో అన్ని ఆలయాలలో నియమాలు పాటించాలి. పూరి జగన్నాథ్ ఆలయం, కేరళ గురువాయూర్ ఆలయం, వారణాసి కాశీ విశ్వనాథుని ఆలయం, భువనేశ్వర్‌లోని లింగరాజ్ ఆలయం, కేరళ అనంత పద్మనాభస్వామి ఆలయం, తమిళనాడు కామాక్షి అమ్మ ఆలయం, రాజస్థాన్ దిల్వారా ఆలయం... ఇలా ఎన్నో చోట్ల ఆలయాల్లోకి హిందువులకి మాత్రమే అనుమతి ఉంది. ఆఖరికి పొరుగు దేశం నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయంలోకి హిందువులకి మాత్రమే అనుమతి ఉంది. వేరే మతస్థులు హిందూ ఆలయాల్లోకి వెళ్లి, తెలిసో తెలియకో తమ మత పద్ధతుల ప్రకారం ప్రార్థన చేస్తే లోపల గొడవలు అయ్యే అవకాశముంటుంది. అందువల్ల ఆ గుడి ప్రార్థనా పద్ధతులు, నియమాల సమాచారం తెలుసుకుని, వాటికి అనుగుణంగా ఉంటానని డిక్లరేషన్ ఇవ్వాలి.

శ్రీవారిని దర్శించుకునేందుకు ముందుగా డిక్లరేషన్ ఫారంపై సంతకం చేసే సంప్రదాయం బ్రిటిష్ కాలం నుంచే అమల్లో ఉంది. ఇతర మతాలకు చెందిన వ్యక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తే కచ్చితంగా డిక్లరేషన్ ఇవ్వాలని 1990 ఏప్రిల్ 11న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ శాఖ చట్టం 30/1987ని అనుసరించి జీఓను విడుదల చేసింది. చేతిలో అధికారం ఉందని అన్యమతస్థుడైన జగన్‌రెడ్డి ఆలయంలోకి డిక్లరేషన్ లేకుండానే ప్రవేశించారు. గతంలో పని చేసిన టీటీడీ ఛైర్మన్ జగన్ సేవలో తరించారు కాబట్టి డిక్లరేషన్‌ను పక్కనబెట్టారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకొంటానని, తర్వాత రద్దు చేసుకోవడం ద్వారా జగన్ తన వికృత నైజాన్ని మరోసారి చాటుకొన్నారు. హిందూ ఆచారాలకు, సంప్రదాయాలకు తాను వ్యతిరేకినని బయటపెట్టుకొన్నాడు. దళితులు కూడా హిందువులేనని, వారికి తిరుమల శ్రీవారిని దర్శించుకొనే హక్కు వుందని జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. డిక్లరేషన్‌పై సంతకం చెయ్యడం ఇష్టం లేకనే కులాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. సీఎంగా పనిచేసిన జగన్‌రెడ్డికి టీటీడీ విధించిన నిబంధనలు మతానికో, కులానికో కాదని తెలియదా? తిరుమల శ్రీవారి ఆలయంలో డిక్లరేషన్ మీద సంతకం చేయాల్సి వస్తుందని, ఆ విషయాన్ని పక్కదారి పట్టించేందుకే జగన్‌రెడ్డి తిరుమల దర్శనాన్ని రద్దుచేసుకొని, పైగా తనను అడ్డుకొన్నారని సాకులు చెప్పారు.

దేశవ్యాప్తంగా ఇతర మతస్తులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నప్పుడు డిక్లరేషన్ ఇస్తారు. అంతమాత్రాన వారు తమ సొంత మతాన్ని వదులుకున్నట్లు కాదు, తమ ఆచారాలను వదిలేసినట్లూ కాదు. గతంలో అనేక మంది ప్రముఖులు ఎలాంటి భేషజాలకు పోకుండా డిక్లరేషన్‌పై సంతకం చేశాకే దర్శనానికి వెళ్లారు. వెంకటేశ్వరస్వామి దర్శనానికి తాను వెళ్లకుండా ఆంక్షల పేరిట అడ్డుకుందంటూ రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేసి, పర్యటనను రద్దు చేసుకొన్న జగన్‌రెడ్డి బెంగళూరు వెళ్లిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో పూజలు చేయాలంటూ వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఆయన కార్యక్రమం అమలు తీరునూ సమీక్షించలేదు. సాకులు చెబుతూ దైవదర్శనాన్ని రద్దు చేసుకుని అనవసర రాద్ధాంతం చెయ్యడమేమిటని ప్రజలు విస్తుపోతున్నారు.

– నీరుకొండ ప్రసాద్

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
ప్రకాశం

శనివారం 5,అక్టోబరు 2024


గిద్దలూరులో రూ.1.20 కోట్ల నోట్లతో అమ్మవారికి అలంకారం


ఒంగోలు అచలానందాశ్రమంలో...


ఒంగోలు చెన్నకేశవస్వామి గుడిలో ధాన్యలక్ష్మి అలంకారం..

ఓం గాయత్ర్యై నమః

దేవీ శరన్నవరాత్రులలో రెండవ రోజైన శుక్రవారం జిల్లాలోని పలు దేవాలయాలలో అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి విశేషమైన రోజు శుక్రవారం కావటంతో ఆలయాలు కిక్కిరిశాయి. గిద్దలూరులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ధనలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. రూ.1.20 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



ఫ్రీహోల్డ్‌తో చక్క బెట్టారు


వంద ఎకరాలు కొట్టేసిన వైసీపీ ప్రజాప్రతినిధి

రికార్డులు మార్చి కుటుంబసభ్యుల పేరున అసైన్డ్ భూములు

రిజిస్టర్ చేయించుకున్న రూ.కోటి విలువైన భూమి ఫ్రీహోల్డ్

20ఏళ్ల పాటు సాగులో ఉన్న అసైన్‌మెంటు భూములను గత ప్రభుత్వం భూ యాజమాన్య హక్కులు(ఫ్రీహోల్డింగ్) పేరుతో పట్టా చేసింది. దీంతో ఫ్రీహోల్డ్ అయిన భూములను క్రయవిక్రయాలు చేసుకోవచ్చు. కానీ తర్లుపాడు మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద 342/1ఎ సర్వే నంబర్‌లో ఉన్న 0.38 ఎకరాల భూమిని వైసీపీ నాయకుడు సూరెడ్డి రామసుబ్బారెడ్డి 2011లో రిజిస్టర్ ద్వారా పొందాడు. ఎఫ్ఎల్ఆర్‌లో ఆ భూమి గ్రామ ఈనాంకు చెందింది. రూ.కోటి విలువైనది కావడంతో అప్పట్లో దొంగ రిజిస్ట్రేషన్ ద్వారా ఆక్రమించాడు. ఆ భూమి విషయంలో పలు ఫిర్యాదులు అప్పట్లోనే రెవెన్యూ అధికారులకు అందాయి. కాగల కార్యం గంధర్వులు తీర్చినట్లు అధికారం చేతిలో ఉండటంతో ఎలాంటి పట్టాలు లేకపోయినా ఆ భూమిని రెవెన్యూ అధికారులు రామసుబ్బారెడ్డి పేరున ఫ్రీహోల్డ్ చేశారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి. స్వామిభక్తిని చాటుకున్నారు.

ఆయనో వైసీపీ నాయకుడు. భార్య మండల ప్రజాప్రతినిధి. ప్రభుత్వ భూములపై కన్నేశారు. అధికారం అండగా నిలిచింది. ఇంకేముంది గత ఐదేళ్లలో కుటుంబ సభ్యులు, బినామీల పేర్లతో వందల ఎకరాల అసైన్‌మెంటు భూములను కొట్టేశారు. వాటిల్లో విలువైనవి కొన్నింటిని ఫ్రీహోల్డ్ సహాయంతో పట్టా భూములుగా మార్చేసుకున్నారు. చివరికి కుటుంబంలోని ప్రభుత్వ ఉద్యోగులకు సైతం అసైన్‌మెంటు భూములు కట్టబెట్టాడు. భూమిలేని పేదలకే జీవనోపాధి కోసం అసైన్‌మెంటు భూములు ప్రభుత్వం ఇవ్వాలి. కానీ రెవెన్యూ అధికారులు నిబంధనలకు నీళ్లొదిలారు. మండల నాయకునికి జీహుజుర్ అనడంతో భూపందేరం నిర్విఘ్నంగా కొనసాగింది. అప్పట్లో నియోజకవర్గ ప్రజాప్రతినిధి అండదండలు పుష్కలంగా ఉండటంతోనే ప్రభుత్వ భూములను కాజేశాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. భూపందేరంపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించి విచారణ చేయిస్తే మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం ఉంది.




దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఈ భూమినే మళ్లీ ఫ్రీహోల్డ్‌తో క్రమబద్ధీకరణ

గత ప్రభుత్వ హయాంలో యాజమాన్య హక్కు పేరుతో పట్టాలుగా మార్చుకున్న వైనం

అధికారం అండ.. ప్రభుత్వ భూముల్లో దందా..

ఒక్కొక్కటిగా బయటపడుతున్న అక్రమాలు

మార్కాపురం, అక్టోబరు 4 : తర్లుపాడు మండల పరిషత్ అధ్యక్షురాలి స్వగ్రామం మండల కేంద్రమే. ఈ గ్రామంలోనే కుటుంబ సభ్యుల పేరున ఎక్కువ మొత్తంలో భూములను అక్రమంగా అసైన్‌మెంటు చేయించుకున్నారు. అంతేకాక వాటిల్లో చాలావరకు ఫ్రీహోల్డ్ కూడా అయ్యాయి. గ్రామంలోని సర్వే నంబర్ 124/3పి2లో 1.86 ఎకరాలు, 125/1పి2లో 3.00 ఎకరాలు ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి పేరున అసైన్డ్ చేశారు. ఎంపీపీ భర్త సూరెడ్డి రామసుబ్బారెడ్డి పేరున సర్వే నంబర్ 342/1ఎలో 0.30 ఎకరాలు, అత్త సూరెడ్డి మహాలక్ష్మమ్మ పేరున 123/3లో 5.11 ఎకరాలు, బాబాయి యేర్వ విజయభాస్కర్‌రెడ్డికి సర్వే నంబర్ 121/3లో 0.35 ఎకరాలు, 123/1లో 1.46 ఎకరాలు, మరో బాబాయి యేర్వ రామకృష్ణారెడ్డి 122/2లో 5 ఎకరాలు, ఎంపీపీ భర్త రామసుబ్బారెడ్డి తాత యేర్వ మల్లారెడ్డి పేరున 123/2లో 4.99 ఎకరాలు, ఆమె తోడికోడలు సూరెడ్డి సరోజినిరాణిపై సర్వే నంబర్ 124/3పి1లో 1.26 ఎకరాలు, 125/1పి1లో 3.00 ఎకరాలు, కుమారుడు సూరెడ్డి వెంకటకార్తీక్‌రెడ్డి పేరున మండలంలోని జగన్నాథపురం గ్రామంలో 48/1లో 2.88 ఎకరాలు అసైన్‌మెంటు భూములు అక్రమంగా పొందారు. ప్రధానంగా వీరిలో యేర్వ రామకృష్ణారెడ్డి రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. ఆయన పేరు మీద కూడా అసైన్‌మెంటు భూమిని సృష్టించారు. అంతేకాక తర్లుపాడు మండల కేంద్రానికి నాలుగు పర్యాయాల పాటు సర్పంచ్‌గా పనిచేసిన యేర్వ మల్లారెడ్డి చనిపోయి 10 సంవత్సరాలకుపైనే అవుతోంది. అయినా ఆయన పేరున కూడా 4.99 ఎకరాలు అసైన్‌మెంటు భూమి ఉండటం విశేషం. ఒక్క మండలకేంద్రమే కాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో బినామీల పేరుతో సుమారు వంద ఎకరాలకుపైగా అసైన్‌మెంటు భూములు పొందడమేకాక ఫ్రీహోల్డ్ చేయించుకున్నట్లు తెలుస్తోంది.

డీటీ, వీఆర్వోల సహకారంతోనే..

తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయానికి రెండేళ్ల క్రితం ఖలీల్ డిప్యూటీ తహసీల్దార్‌గా వచ్చారు. ఆయనకు పోస్టింగ్ వేయించింది ఎంపీపీ భూలక్ష్మి భర్త రామసుబ్బారెడ్డి. అంతేకాక వీఆర్వోను సైతం తనకు అనుకూలుడైన భాస్కర్‌రెడ్డిని నియమించుకున్నారు. మండలంలో జరిగిన అన్ని అక్రమాలకు వీరిద్దరే పథక రచన చేశారు. ముఖ్యంగా రికార్డులు మార్చడం, ఐదేళ్ల క్రితం ఆన్‌లైన్ నమోదు చేయించుకున్న అసైన్‌మెంటు భూములకు 20ఏళ్ల క్రితం ఇచ్చినట్లు దొంగ పట్టాలు వీరే సృష్టించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఫ్రీహోల్డింగ్ విషయంలో డిప్యూటీ తహసీల్దార్ ఎకరాకు రూ.30వేల చొప్పున లంచం తీసుకుని అనర్హుల భూములను కూడా క్రమబద్ధీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. నియోజకవర్గ ప్రజాప్రతినిధి సోదరునికి చెందిన బినామీలకు కలుజువ్వలపాడు సమీపంలోని ఓ గ్రామంలో వంద ఎకరాలకుపైగా అసైన్‌మెంటు భూములు ఉన్నాయి. వాటికి పదేళ్ల క్రితమే పట్టాలు ఇచ్చినా 20సంవత్సరాలకు పూర్వమే ఇచ్చినట్లు పత్రాలు సృష్టించి ఫ్రీహోల్డ్ చేసినట్లు సమాచారం. ఇదే విధంగా చెన్నారెడ్డిపల్లిలో కూడా వంద ఎకరాలకుపైగానే వైసీపీ నాయకులు అడ్డగోలుగా ఫ్రీహోల్డింగ్ ద్వారా భూములు క్రమబద్ధీకరించుకున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

విచారించి తప్పక చర్యలు తీసుకుంటాం

- జయవర్ధన్, తహసీల్దార్

మండలంలో ఇప్పటికే అన్ని గ్రామాల్లో ఫ్రీహోల్డ్ భూముల్లో జరిగిన రిజిస్ట్రేషన్లపై కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేస్తున్నాం. ప్రభుత్వ భూములను మండల ప్రజాప్రతినిధి బంధువుల పేరుతో అక్రమంగా పొందినట్లు మాకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. విచారించి అక్రమంగా ప్రభుత్వ భూములు పొందినట్లు తేలితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

మంగళగిరిలో భారీ ఏర్పాట్లు

పరిశీలించిన మంత్రి స్వామి

కొండపి నియోజకవర్గంతోపాటు జిల్లావ్యాప్తంగా తరలుతున్న శ్రేణులు

పలువురు మంత్రులు, ప్రముఖుల హాజరు

మారిటైం బోర్డు చైర్మన్‌గా నేడు సత్య ప్రమాణస్వీకారం

ఒంగోలు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్‌గా నియమితులైన జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ యువనేత దామచర్ల సత్యనారాయణ(సత్య) శనివారం బాధ్యతలు స్వీకరించనున్నారు. అందు కోసం మంగళగిరిలోని బోర్డు కార్యాలయ సమీపంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. శనివారం మధ్యాహ్నం 12.36కు తొలుత మారిటైం బోర్డు కార్యాలయంలో శాస్త్రోక్తంగా కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేసి బాధ్యతలు స్వీకరిస్తారు. అనంతరం అక్కడి సమీపంలోని కాలుల్ కన్వెన్షన్ హాలులో ప్రమాణస్వీకార సభ ఏర్పాటు చేశారు. రెండు రోజులుగా సత్య అనుచరులు అందుకు సంబంధించిన ఏర్పాట్లను భారీగా చేపట్టారు. కొండపి నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన శ్రేణులు పెద్దఎత్తున సత్యకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు, ఇతర అలంకరణతో కన్వెన్షన్ సెంటర్‌తోపాటు మంగళగిరి పట్టణం నిండిపోయింది. కొండపి నియోజకవర్గం నుంచి వేలాదిమంది తెలుగు తమ్ముళ్లు ప్రమాణస్వీకార కార్యక్రమానికి తరలివెళ్లేందుకు సిద్ధం కాగా జిల్లాలోని ఇతర నియోజకవర్గాలతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా పెద్దసంఖ్యలో నాయకులు రానున్నారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నారు. సత్యకు ఆత్మీయుడైన సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి స్వయంగా శుక్రవారం సాయంత్రం ఫంక్షన్ హాలుకు వెళ్లి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. తగు సూచనలు చేశారు. అందుతున్న సమాచారం మేరకు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అలాగే మిత్రపక్ష పార్టీల నేతలు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు.


మంగళగిరిలో సత్య ప్రమాణస్వీకారోత్సవ ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి డాక్టర్ స్వామి

'అక్కున చేర్చుకొని అమ్మలయ్యారు'

శిశుగృహం నుంచి నలుగురు చిన్నారులను దత్తత తీసుకున్న దంపతులు


శిశుగృహంలోని శిశువులను దత్తత తీసుకున్న దంపతులు

ఒంగోలు నగరం, అక్టోబరు 4: కంటేనే అమ్మ అంటే ఎలా? కరుణించే ప్రతి దేవత అమ్మే కదా అన్నట్లుగా నలుగురు గృహిణులు పేద చిన్నారులను అక్కున చేర్చుకుని అమ్మలయ్యారు. శుక్రవారం కలెక్టర్ అన్సారియా చేతులమీదుగా స్థానిక శిశుగృహలో ఉన్న నలుగురు చిన్నారులను దత్తత తీసుకున్నారు. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన దంపతులు వారిని పెంచుకునేందుకు ముందుకు వచ్చారు. ముగ్గురు చిన్నారులతోపాటు పొత్తిళ్లలో ఉన్న ఒక శిశువును కూడా దత్తత తీసుకున్నారు. దత్తతకు పోయిన చిన్నారులు నలుగురు అనాథలు కారు. కన్న తల్లిదండ్రులు తమకు బిడ్డలు వద్దంటూ ప్రభుత్వానికి అప్పగించారు. వారిని అధికారులు శిశుగృహకు చేర్చి పెంచుతున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన నలుగురు దంపతులు శిశుగృహలోని పిల్లలను దత్తత తీసుకుని తల్లిదండ్రుల ప్రేమను పంచుతున్నారు. సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ(కారా) కింద ఆన్‌లైన్ పోర్టల్‌లో పిల్లలను దత్తత తీసుకుంటామని మూడేళ్ల క్రితం ఈ దంపతులు దరఖాస్తు చేసుకున్నారు. వాటిని పరిశీలించిన ప్రభుత్వం వీరికి స్థానిక శిశుగృహలోని నలుగురు చిన్నారులను దత్తత ఇచ్చేందుకు అనుమతించింది. నిన్నటివరకు శిశుగృహ సంరక్షణలో ఉన్న చిన్నారులను కలెక్టర్ ద్వారా తమ చేతుల్లోకి తీసుకున్న దంపతుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి.

గ్రానైట్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం

పేర్నమిట్ట, మర్రిచెట్లపాలెం వద్ద చెక్‌పోస్టులు

రాళ్ల తరలింపు ముఠాలపై నిఘా

ఒంగోలు(క్రైం), అక్టోబరు 4: గ్రానైట్ స్లాబ్‌ల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాలకు కళ్లెం వేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. వారిపై నిఘా ఏర్పాటు చేయనుంది. అలాగే సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధమవుతోంది. గ్రానైట్ క్వారీలలో నుంచి ముడిరాయి, పాలిషింగ్ యూనిట్ల నుంచి గ్రానైట్ పలకలను కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. దీంతో కలెక్టర్ అధ్యక్షతన హైలెవల్ కమిటీ గురువారం సమావేశమై గ్రానైట్ అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకున్నారు. మైనింగ్, కమర్షియల్ ట్యాక్స్, పోలీసు శాఖలు సంయుక్తంగా అక్రమ రవాణాను అరికట్టాలని నిర్ణయించారు.


కంటైనర్లలో తరలుతున్న గ్రానైట్ రాళ్లు(ఫైల్)

రెండు ప్రాంతాలలో చెక్‌పోస్టులు

చీమకుర్తి నుంచి ఒంగోలు, పొదిలి వైపు వెళ్లే వాహనాలను నిరంతరం తనిఖీ చేసేందుకు రెండు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయనున్నారు. అందులో మైనింగ్, కమర్షియల్ ట్యాక్స్, పోలీసులు ఉంటారు. అక్కడ గ్రానైట్ రాయల్టీకి సంబంధించిన బిల్లులు ఉన్నాయా, లేదా? అనేది తనిఖీ చేస్తారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు రెండు మొబైల్ బృందాలు రహదారులపై నిత్యం తిరుగుతూ ఉంటాయి. ప్రతి వాహనంలో మైనింగ్, వాణిజ్య పన్నుల అధికారులు, పోలీసులు ఉంటారు. చీమకుర్తి నుంచి అక్రమంగా రవాణా చేసేందుకు ఉన్న డొంకదారులలో కూడా మొబైల్ బృందాలు నిరంతరం గస్తీ తిరుగుతుంటాయి.

చెన్నై, కృష్ణపట్నం పోర్టులో తనిఖీలు

చెన్నై, కృష్ణపట్నం పోర్టులకు రవాణా చేసిన గ్రానైట్‌కు సంబంధించి బిల్లులు ఉన్నాయా? ఎవరు తరలించారు అనేది పరిశీలించాలని నిర్ణయించారు. గత ఏడాదిగా జరిగిన లావాదేవీలను తనిఖీలు చేయాలని చూస్తున్నారు. ఇలా అక్రమంగా తరలించే వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని హైలెవల్ కమిటీ అభిప్రాయపడింది. అక్రమాలకు పాల్పడిన వారికి నోటీసులు ఇచ్చి ప్రభుత్వానికి చెల్లించాల్సిన సొమ్ము రాబట్టేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు ఆయా పోర్టులలో గ్రానైట్ తరలింపుపై తనిఖీలు చేయనున్నారు.

గ్రానైట్ అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు

కలెక్టర్ అధ్యక్షతన జరిగిన హైలెవల్ కమిటీలో గ్రానైట్ అక్రమ తరలింపును అరికట్టేందుకు తీసుకున్న చర్యల అమలుకు కసరత్తు చేస్తున్నాం. పేర్నమిట్ట, మర్రిచెట్లపాలెంలో చెక్‌పోస్టులతోపాటు రెండు మొబైల్ బృందాలు ఏర్పాటుకు అనుమతులు కోరుతున్నాం. వెంటనే అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నాం.

- రాజశేఖర్, మైనింగ్ శాఖ జిల్లా అధికారి

వాటర్‌ట్యాంకర్ బిల్లులకు మోక్షమెప్పుడు?

9 నెలలుగా రూ.2 కోట్లకు పైనే పెండింగ్

నిర్వహణకూ నానా అగచాట్లు పడుతున్న కాంట్రాక్టర్లు

ఒంగోలు(కార్పొరేషన్), అక్టోబరు 4: తాగునీటి నిర్వహణలో ఒంగోలు కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రజల తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాల్సి అధికారులు సక్రమంగా నిర్వహించే విషయాన్ని గాలికొదిలేశారు. ప్రత్యేకించి నగరంలో తాగునీటికి పైపులైన్లు ఉండగా, శివారుకాలనీల్లో కార్పొరేషన్ అయినా నేటికి పైపులైన్లు లేవు. గడిచిన ఐదేళ్ళలో వైసీపీ పాలనలో శివారు కాలనీల్లో తాగునీటి పైపులైనుల ఏర్పాటుపై ఏమాత్రం దృష్టి సారించలేదు. దీంతో శివారుకాలనీల్లో తాగునీటికి కష్టాలు సర్వసాధారణమయ్యాయి. ప్రతి 45 రోజులకు ఒకసారి టెండర్లు పిలిచి, ట్యాంకర్లు ద్వారా నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ వాటికి బిల్లులు చెల్లించే విషయలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై సంబంధిత ట్యాంకర్ల కాంట్రాక్టర్లు అప్పులతో నిర్వహణ చేపట్టలేమని ఉన్నవాటిని అమ్ముకున్న సందర్భాలు ఉన్నాయి. ఇప్పటికైనా తాగునీటి ట్యాంకర్లకు బిల్లులు రాకపోతే రాబోయే రోజుల్లో ట్యాంకర్లు నిలిపివేయక తప్పదని కాంట్రాక్టర్లు వెల్లడిస్తున్నారు.

రోజుకు 200ట్రిప్పులు

నగర పరిధిలో సుమారు 70కిపైగా శివారుకాలనీలు ఉండగా, ప్రతిరోజు 35 ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా సుమారు 200 ట్రిప్పులు నీటిని సరఫరా చేస్తుంటారు. ఇదిలా ఉండగా ఒక్కో ట్యాంకర్‌కు టెండరు ప్రకారం ట్రిప్పుకు రూ.336 చెల్లించనుండగా కార్పొరేషన్ అధికారులకు పర్సంటేజీల రూపంలో సుమారు 10శాతం చెల్లించాల్సి ఉంది. దీంతో కాంట్రాక్టర్‌కు ఒక ట్రిప్పుకు రూ.270 మాత్రమే చేతికి అందుతుండగా, అది కూడా తొమ్మిది నెలలుగా పైసా లభించలేదు. ఇప్పటి వరకు ఆరు బిల్లులకు సంబంధించి సుమారు రూ.2 కోట్లు బిల్లులు రావాల్సి ఉండగా ఉన్నాయి. అయితే పెండింగ్ బిల్లులు కూడా చేయకపోవడంతో ఇంజనీరింగ్ అధికారులు బిల్లులు చేసేదెప్పుడు.. అంటూ కాంట్రాక్టర్లు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి నిలిచిపోయిన బిల్లులు చెల్లిస్తేతప్ప తిరిగి వాటర్ ట్యాంకర్లను తిప్పలేమని వెల్లడిస్తున్నారు.

పట్టించుకోండి సారూ..!

● పోతురాజు కాలువపై ప్రయాణం భయం..భయం..

నగర పరిధిలు విస్తరించాయి. శివారు కాలనీల్లో నివాసాలు పెరిగాయి. నిరంతరం జనసంచారం పెరిగింది. అయితే ప్రయాణం ప్రమాదంలో పడుతోంది. ఒంగోలు నగర శివారు కాలనీలైన బలరాంకాలనీ, కేశవరాజుకుంట, భగత్‌సింగ్‌కాలనీ, మిలటరీ కాలనీ, ఇతర కాలనీలకు రాకపోకలు సాగించే ప్రజలు నిరంతరం ప్రమాదాల బారిన పడుతున్నారు. నగరంలోని మురుగు ప్రవహించేందుకు నిర్మించిన మెయిన్‌డ్రైన్ పోతురాజుకాలువ బ్రిడ్జిపై ప్రయాణం భయాందోళనగా మారింది. ఇరువైపులా ఎలాంటి రక్షణ గోడలు లేకపోవడంతో ఇప్పటికే ఓ ఆటో కాలువలో పడిపోగా, పలుమార్లు ద్విచక్రవాహనదారులు, వృద్ధులు, చిన్నారులు కాలువలో పడిన సందర్భాలు ఉన్నాయి. ఇక రాత్రిపూట ఆ వైపు ప్రయాణం చేయాలంటే వాహనదారులు భయపడిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి పోతురాజు కాలువ బ్రిడ్జికి రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

- ఒంగోలు (కార్పొరేషన్)





పోతురాజుకాలువపై రక్షణగోడలు లేని వంతెన


ప్రమాణస్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్‌గా
ప్రమాణ స్వీకారం చేస్తున్న యంగ్ & డైనమిక్ లీడర్,
మా ఆత్మీయుడు శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారికి
హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ...
డా॥ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి గారు
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు
గోనుగుంట పున్నయ్య చౌదరి
టీడీపీ నాయకులు,
నేతివారిపాలెం, కొండపి(మం)
ఏలూరి రాంబాబు
టీడీపీ సీనియర్ నాయకులు
మాజీ సర్పంచ్, కామేపల్లి
జరుగుమల్లి మండలం
జి.వి.యన్.చౌదరి
సుహాస్ గ్రానైట్స్
ఒంగోలు
శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారు
ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్


ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ మారిటైం
(పోర్టులు, హార్బర్లు) కార్పొరేషన్ చైర్మన్‌గా
నేడు మంగళగిరిలో ప్రమాణ స్వీకారం చేస్తున్న
యంగ్ & డైనమిక్ లీడర్
మా పెద్దాయన కీ॥శే॥ దివంగత మంత్రి
దామచర్ల ఆంజనేయులు గారి బాటలో నడుస్తున్న
శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారికి
ఇవే మా శుభాకాంక్షలు
పోటు శ్రీనివాసరావు - మధురవాణి
మాజీ సర్పంచ్ సర్పంచ్
చిన్నవెంకన్నపాలెం, కొండపి మండలం
మారెడ్డి సుబ్బారెడ్డి
మాజీ ఉప సర్పంచ్
గుర్రప్పడియ గ్రామం,
కొండపి మండలం
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం (పోర్టులు, హార్బర్లు)
కార్పొరేషన్ చైర్మన్
మారెడ్డి అబ్బిరెడ్డి
టీడీపీ నాయకులు
గుర్రప్పడియ గ్రామం, కొండపి మండలం
రావూరి కొండయ్య
మాజీ సర్పంచ్
మూగచింతల, కొండపి మండలం
శ్రీ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి గారు
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు
శ్రీ మాగుంట శ్రీనివాసులరెడ్డి గారు
పార్లమెంట్ సభ్యులు, ఒంగోలు

నిరుపయోగంగా చెత్త సేకరణ ఆటోలు

నాడు టీడీపీ హయాంలో కేటాయింపు

నిర్వీర్యం చేసిన వైసీపీ పాలకులు ● రూ.లక్షల ప్రజాధనం వృథా

నాగులుప్పలపాడు, అక్టోబరు 4 : గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచి స్వచ్ఛ భారత్‌ను సాధించేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో తడి, పొడి చెత్తసేకరణ ఆటోలను గ్రామాలకు మంజూరు చేశారు. అంతలోనే ఎన్నికలు రాగా అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలకులు అక్కసుతో ఆ ఆటోలను నిరుపయోగంగా మార్చి రూ.లక్షల ప్రజాధనాన్ని వృథా చేశారు. వివరాల్లోకి వెళితే.. 2019 ఎన్నికలకు ముందు అప్పుడు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం గ్రామాలలో స్వచ్ఛభారత్ నిర్వహణకు గానూ నివాస గృహాల వద్ద నుంచి తడి, పొడిచెత్తతో పాటు ప్లాస్టిక్, ఇనుము ఇతర వ్యర్థాలను సేకరించేందుకు కెనటిక్ కంపెనీకి చెందిన ఒక్కో ఆటో సుమారు రూ.2.50 లక్షలు కాగా నాగులుప్పలపాడు మండలానికి మొత్తం 11 ఎలక్ట్రిక్ ఆటోలను మండల పరిషత్‌కు అందించారు. మేజరు పంచాయతీలకు ప్రాధాన్యత కల్పించి మిగిలిన గ్రామ పంచాయతీలకు సైతం కేటాయించుకొనేలా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడకు మంజూరైన 11 ఎలక్ట్రిక్ ఆటోలు సైతం మండలానికి చేరాయి. గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ల ద్వారా ఇళ్ల వద్ద ఉన్న తడి,పొడి చెత్తతో పాటు ఇనుము, ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలను ఆ ఆటోలలో చెత్త సంపద తయారీ కేంద్రాల వద్దకు తరలించి వాటి ద్వారా అక్కడ సంపద సృష్టించుకొని గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూర్చుర్చుకోవడంతో పాటు గ్రామాలను స్వచ్ఛంగా ఉంచాలన్న ఉద్దేశ్యంతో టీడీపీ ప్రభుత్వం సంకల్పించింది. ఇంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో గ్రామ పంచాయతీలకు ఆటోల పంపిణీ నిలిచిపోయింది. ఎన్నికల అనంతరం అధికారం చేపట్టిన వైసీపీ చెత్త తరలించే ఆటోలను పంచాయతీలకు కేటాయించకుండా గాలికొదిలేసింది. టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిన చెత్త తరలించే ఎలక్ట్రిక్ ఆటోలకు డ్రైవర్లను నియమించి పంచాయతీలలో వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది. అదేమి పట్టదన్నట్లు వినియోగించకుండా మూలన పడేయడంతో బ్యాటరీ ఆటోలు దెబ్బతిని నిరుపయోగంగా మారాయి. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అందించిన విలువైన చెత్తసేకరణ ఆటోల వినియోగంపై నాడు పాలకులు, అధికారులు సైతం దృష్టి సారించిన పాపానపోలేదనే విమర్శలున్నాయి. గడచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో 11 ఎలక్ట్రిక్ ఆటోలను నాగులుప్పలపాడు గ్రామ పంచాయతీలో మూలన పడే ఉన్నాయి. గత కొద్ది రోజుల క్రితం మండల పరిషత్ కార్యాలయం వద్దకు చేర్చారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన వాహనాలు దిష్టి బొమ్మలుగా దర్శనమిస్తున్నాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎలక్ట్రిక్ ఆటోలు అందించిన నాటి నుంచి నేటి వరకు 14 మంది ఎంపీడీవోలు ఇక్కడ విధులు నిర్వహించగా ఏ ఒక్కరు కూడా రూ.లక్షల విలువ చేసే చెత్త సేకరణ ఆటోల నిర్వహణపై దృష్టి సారించిన దాఖలాలు లేకపోవడం గమనార్హం.


మండల పరిషత్‌కార్యాలయం వద్ద ఉన్న ఆటోలు



అటవీశాఖలో భారీగా బదిలీలు

● 41 మంది ఐఎఫ్ఎస్‌లకు పోస్టింగ్‌లు

అమరావతి, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అటవీ శాఖలో భారీగా ఐఎఫ్ఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. ఇందులో 1989 నుంచి 2020 బ్యాచ్ వరకు ఐఎఫ్ఎస్ అధికారులున్నారు. 41 మంది అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం.. వివాదస్పద అధికారులను పక్కన పెట్టింది. గత ప్రభుత్వంలో రుషికొండ వంటి అంశాల్లో తీవ్ర ఆరోపణలు వచ్చిన విశాఖపట్నం చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎస్ శ్రీకంఠనాథరెడ్డిని, చిత్తూరు డీఎఫ్‌వో చింతా చైతన్యకుమార్‌రెడ్డిని తదుపరి పోస్టింగ్ ఇచ్చే వరకు జీఏడీలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. మిగతా అందరికీ పోస్టింగ్‌లు ఇచ్చింది. పలువురు ఐఎఫ్ఎస్ అధికారులను ప్రభుత్వంలో వివిధ శాఖల్లో నియమించగా, పోస్టింగ్‌ల కోసం ఎదురుచూస్తున్న వారికీ పోస్టులు ఇచ్చింది. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్ర అటవీశాఖ ప్రధాన కార్యాలయంలో పీసీసీఎఫ్(రీసెర్చ్,ఐటీ) అజయ్ కుమార్ నాయక్‌ను వైల్డ్‌లైఫ్‌కు, పీసీసీఎఫ్(ప్రొడక్షన్) రాజేంద్ర ప్రసాద్ ఖజూరియాను ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, వీసీగా, పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఎస్ఎస్ శ్రీధర్‌ను పీసీసీఎఫ్(విజిలెన్స్, అడ్మినిస్ట్రేషన్)గా, జీ శేఖర్‌బాబును ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవోగా నియమించారు. పీసీసీఎఫ్(బడ్జెట్) రమేష్‌కుమార్ సుమన్‌ను ఎంఏయూడీ స్పెషల్ సెక్రటరీగా, ఏపీఈఎంసీ ఎండీ పీవీ చలపతిరావును పీసీసీఎఫ్(ప్రొడక్షన్, రెడ్ శాండల్)గా, ఏపీసీసీఎఫ్(రెడ్ శాండల్) ఎం రేవతిని ఏపీఎఫ్‌డీసీ చీఫ్ జనరల్ మేనేజర్‌గా, ఏపీసీసీఎఫ్(వైల్డ్‌లైఫ్) డాక్టర్ శాంతిప్రియాపాండేను ఏపీసీసీఎఫ్(వైల్డ్‌లైఫ్-హెచ్ఆర్డీ)గా, ఏపీసీసీఎఫ్(కంపా) రాహుల్‌పాండేనుఏపీసీసీఎఫ్(కంపా-ఎఫ్‌సీఏ) గా బదిలీ అయ్యారు. అటవీశాఖ స్పెషల్ సెక్రటరీ ఎస్ శరవణన్‌కు ఏపీఈఎంసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. తిరుపతి చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎస్ నాగేశ్వరరావుకు హెడ్‌ఆఫీస్‌లో (వర్కింగ్ ప్లాన్)గా పోస్టింగ్ ఇచ్చారు. మంగళగిరిలో ఎఫ్‌యూవోగా ఉన్న బీ విజయ్‌కుమార్‌ను రాజమండ్రిలోని ఏపీ ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్‌గా, ఏపీ సీడ్స్ ఎండీ ఎం శివప్రసాద్‌ను గ్రామ,వార్డు సచివాలయాల డైరెక్టర్‌గా నియమించారు. కర్నూలు సీసీఎఫ్ పీ రామకృష్ణను ఏపీ బయోడైవర్సిటీ బోర్డు మెంబర్‌సెక్రటరీగా నియమించారు. ఇప్పటి వరకు అక్కడనున్న బీఎస్ఎస్ మూర్తిని రాజమండ్రికి పంపి, అక్కడున్న సీసీఎఫ్ వై శ్రీనివాసరెడ్డిని హెడ్‌ఆఫీస్‌లో జ్యూపార్కుల విభాగానికి బదిలీ చేశారు. గృహ నిర్మాణశాఖలో ప్రత్యేక కార్యదర్శి మొహ్మద్ దివాన్ మైదీన్‌ను విశాఖపట్నం సీసీఎఫ్‌గా బదిలీ చేసి, వెయిటింగ్‌లో ఉన్న బీ సునీల్‌కుమార్‌రెడ్డిని టిడ్కో ఎండీగా నియమించారు. హెడ్‌ఆఫీస్‌లోని డీసీఎఫ్ ఐ కాశీవిశ్వనాధరాజుకు గుంటూరు కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. మంగళగిరి ఆర్అండ్‌డీ సర్కిల్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా ఉన్న ఆర్ యశోధాబాయిని అనంతపురం బదిలీ చేసి, కర్నూలు కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా, ఎస్వీ జూపార్క్ కేర్‌టేకర్ సీ సెల్వంకు తిరుపతి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాఖ జూపార్క్ కేర్ టేకర్ నందినీ సలారియాను ఏపీ ఎంఎస్ఎంఈడీసీ సీఈవోగా నియమించగా, బీవీఏ కృష్ణమూర్తిని శ్రీశైలం ప్రాజెక్ట్ టైగర్ ఫీల్డ్ డైరెక్టర్‌గా నియమించారు. అనకాపల్లి డీఎఫ్‌వో జగన్నాథసింగ్‌ను అన్నమయ్య జిల్లా డీఎఫ్‌వోగా, రంపచోడవరం డీఎఫ్‌వో నరేందరన్‌ను తిరుపతి స్టేట్ సిల్వికల్చరిస్ట్‌గా, నెల్లూరు ఎఫ్‌డీసీ రీజనల్ డైరెక్టర్ సందీప్‌కృపాకర్‌ను మార్కాపురం ప్రాజెక్ట్ టైగర్ డిప్యూటీ డైరెక్టర్‌గా, డీఎఫ్‌వో జీ కృష్ణప్రియను పల్నాడుకు, విజయనగరం డీఎఫ్‌వో ఎస్ వెంకటేష్‌ను శ్రీకాకుళం, గుంటూరు డీఎఫ్‌వో మహబూబ్ బాషాను నెల్లూరుకు, శ్రీసత్యసాయి జిల్లా డీఎఫ్‌వో డీ రవీంద్రనాథ్‌రెడ్డిని కాకినాడ, రాజమండ్రి ఎఫ్‌డీసీ ఆర్ఎం సచిన్‌గుప్తాను గిద్దలూరు ప్రాజెక్ట్ టైగర్ డిప్యూటీ డైరెక్టర్‌గా నియమించారు. ఏలూరు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ రవీంద్రధర్మను రంపచోడవరం, అనంతపురం డీఎఫ్‌వో వినీత్‌కుమార్‌ను కడప డీఎఫ్‌వోగా, విఘ్నేష్ అప్పావును అనంతపురం డీఎఫ్‌వో, కడప డీఎఫ్‌వో పతకంశెట్టి వెంకట సందీప్‌రెడ్డిని పాడేరు డీఎఫ్‌వోగా నియమించారు. అన్నమయ్య జిల్లా డీఎఫ్‌వో వివేక్‌ను తిరుపతి డీఎఫ్‌వోగా బదిలీ చేయగా, ఎస్ భరణిని చిత్తూరు డీఎఫ్‌వో, వెయిటింగ్‌లో ఉన్న షభంను ఏలూరు డీఎఫ్‌వోగా, అనురాగ్ మీనాను నంద్యాల టైగర్ ప్రాజెక్ట్ డిప్యూటీ డైరెక్టర్‌గా నియమించారు.





న్యాయంకోసం మృతదేహంతో ఆందోళన

వేటపాలెం(చీరాల), అక్టోబరు 4 : తమకు ప్రభుత్వ పరంగా న్యాయం చేయాలని కోరుతూ మృతదేహంతో బంధువులు ఆందోళనకు దిగారు. స్థానిక కొత్తకాలువ సెంటర్లో శుక్రవారం ఈ ఘటన జరిగింది. గంటా శేఖర్ (36) గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ శేషగిరిరావు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం శుక్రవారం సాయంత్రం కొత్తకాలువ సెంటర్లో శేఖర్ మృతదేహంతో ఆందోళనకు చేపట్టారు. విషయం తెలుసుకున్న వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడారు. వివాహేతర సంబంధం నేపథ్యంలో జరిగిన పరిణామాలను బంధువులు ఎస్సైకు వివరించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ప్రాథమికంగా ఆందోళన విరమించాలని, చట్టపరంగా దర్యాప్తు చేసి చర్యలు చేపడతామని, సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

ప్రజలతో మైత్రిని కొనసాగించాలి

● సిబ్బందికి డీఎస్పీ రామాంజనేయులు సూచన

బల్లికురవ, అక్టోబరు 4 : ప్రజలతో పోలీసులు మైత్రి భావాన్ని కొనసాగించి ప్రశాంత వాతావరణం ఉండేలా చేయాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని బాపట్ల డీఎస్పీ గోగినేని రామాంజనేయు లు పేర్కొన్నారు. శుక్రవారం బల్లికురవ పోలీసు స్టేషన్‌ను డీఎస్పీ తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో విజువల్ పోలీసు కార్యక్రమాన్ని కొనసాగించి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. కేసులతో కలిగే నష్టాలను వివరించాలన్నారు. చోరీల నియంత్రణపై అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తామన్నారు. గ్రామాలలో ఘర్షణలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రాత్రుళ్లు పోలీసు బీట్ పెంచేలా సిబ్బందిని నియమిస్తామని, ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీలో సంతమాగులూరు సర్కిల్ సీఐ కాకుమాని వెంకట్రావు, ఎస్ఐ జీవీ చౌదరి సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ

చీరాల, అక్టోబరు 4 : మున్సిపల్ కమిషనర్‌గా అబ్దుల్ రషీద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన వెంకటగిరి మున్సిపాల్టీ నుంచి బదిలీపై చీరాల మున్సిపల్ కమీషనర్‌గా వచ్చారు. ఇప్పటి వరకు కమీషనర్‌గా పనిచేసిన చక్రవర్తి వ్యవసాయశాఖకు విజయవాడ బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ అబ్దుల్ రషీద్‌కు కార్యాలయ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.





బైక్ పైనుంచి పడి మహిళ మృతి

సంతమాగులూరు, అక్టోబరు 4 : కొమ్మలపాడు నుంచి నరసరావుపేట వస్తుండగాగా బైక్ పై నుంచి పడి మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. అద్దంకి నార్కెట్‌పల్లి ప్రధాన రహదారిపై అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామానికి చెందిన భార్యాభర్తలు కరిముల్లా, భార్య షేక్ షాకినా తన కుమారుడికి బాగాలేదని నరసరావుపేట హాస్పిటల్లో చూపించి తిరిగి వస్తున్నారు. సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామం దాటిన తర్వాత జియో పెట్రోల్ బంక్ వద్దకు వచ్చేసరికి షేక్ షాహినా చున్నీ ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ వెనుక చక్రంలో చిక్కుకొని ఆమె బండి మీద నుంచి కిందపడి తలకు గాయమై అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు సంఘటనా ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.







శుభాకాంక్షలు
పెద్దాయన కీ॥శే॥ దివంగత మంత్రి
శ్రీ దామచర్ల ఆంజనేయులు గారి అడుగు జాడల్లో నడుస్తూ,
రాష్ట్ర టీడీపీలో కీలక నాయకుడిగా ఎదిగిన
యంగ్ డైనమిక్ లీడర్, యువకిషోరం
శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారు
నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం(పోర్టులు, హార్బర్లు) బోర్డు ఛైర్మన్‌గా
ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా వారికి
ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు...
భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు
పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం (పోర్టులు, హార్బర్లు) కార్పొరేషన్ ఛైర్మన్
పాతూరి కోటేశ్వరరావు (కోటు)
మాజీ సర్పంచ్, నర్సింగోలు గ్రామం, జరుగుమల్లి మండలం
బత్తిన పూర్ణ
పైడిపాడు గ్రామం, జరుగుమల్లి మండలం
కొమ్మాలపాటి కృష్ణ
టీడీపీ నాయకులు, అక్కచెరువుపాలెం గ్రామం, జరుగుమల్లి మండలం
రమణ తాటికొండ
పచ్చవ గ్రామం, జరుగుమల్లి మండలం
శ్రీ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి గారు
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు



రాష్ట్ర మారిటైం బోర్డ్ ఛైర్మన్‌గా
బాధ్యతలు చేపడుతున్న
యంగ్ అండ్ డైనమిక్ లీడర్
దామచర్ల సత్య గారికి
శుభాకాంక్షలు
డా॥ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి గారు
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు
వేల్పుల సింగయ్య
చీమకుర్తి కృష్ణ
మందలపు గాంధీచౌదరి
కూనపరెడ్డి సుబ్బారావు
సన్నెబోయిన శ్రీనివాసులు
చిగురుపాటి గిరి
కనిగిరి వెంకటేశ్వర్లు
మోటుపల్లి వెంకటేశ్వర్లు
సన్నెబోయిన శ్రీనివాసులు (దక్షిణం)
పులి మాలకొండయ్య
మించల బ్రహ్మయ్య
గాలి హరిబాబు
సుదర్శి ప్రసాద్‌రావు
భైరవనేని మోహన్‌రావు
మలినేని సింగయ్య
పులి ప్రసాద్
సన్నెబోయిన మాలకొండయ్య
బాయిరెడ్డి మురళి
కానాల బాలాజీ
నూతలపాటి కృష్ణచైతన్య
నక్కా బ్రహ్మేశ్వరరావు.
శీలం చంటి.
నర్రా రాంబాబు
సైకం చంద్రశేఖర్
బత్తుల రాజగోపాల్‌రెడ్డి
షేక్ రియాజ్
రేణుమాల పోతురాజు
గణిపినేని రవి
పసుపులేటి శేషారావు
కుంచాల ఏడుకొండలు
ఇమ్మిడిశెట్టి రామారావు
గర్నిపూడి సుబ్రమణ్యం
జమ్ము శంకర్
వల్లెపు రవి
మలినేని వెంకటనారాయణ
కోట శ్రీనివాసులు
చల్లా శ్రీను (బిల్డర్)
సవిడిబోయిన మురళి
పుడి రోశయ్య
లక్కంరాజు వర్మ
శీలం శేఖర్‌బాబు
పామర్తి మాధవరావు
కొల్లూరు అశోక్‌కుమార్
కుర్రా సుబ్బారావు
అంబటి శ్రీనివాసులు
అంబటి కోటేశ్వరరావు
కాకు రాంబాబు
కోడిపల్లి బాబురావు
కాకా శ్రీను
సాదం బ్రహ్మయ్య
చల్లా శ్రీనివాసులు
నక్కా ముసలయ్య
గంజి సుబ్బారావు
కొట్టే కోటేశ్వరరావు
భైరపనేని బలరామయ్య
మట్టే హజరత్‌బాబు
కిచ్చంశెట్టి బసవయ్య
పాశం శ్రీనివాసరావు
ఎస్కే ఫాజల్
ఎస్కే సుభానీ
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం (పోర్టులు, హార్బర్లు) కార్పొరేషన్ ఛైర్మన్
మండల తెలుగుదేశంపార్టీ సింగరాయకొండ


వాకింగ్ ట్రాక్ పరిశీలిస్తున్న కమిషనరు

వాకింగ్ ట్రాక్ పరిశీలన

ఒంగోలు (కార్పొరేషన్), అక్టోబరు 4 : నగరంలోని ఒకటవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుపై వాకింగ్ ట్రాక్ సమస్యల పరిష్కారం చేసేందుకు శుక్రవారం కమిషనర్ వెంకటేశ్వరరావుకు పరిశీలించారు. ఈ సందర్భంగా వాకర్స్ మాట్లాడుతూ ట్రాక్‌పై తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. కార్పొరేటర్ ఈదర వెంకటసురేష్‌బాబు మాట్లాడుతూ వాకర్స్ సేద తీర్చుకునేందుకు అక్కడక్కడ సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళ ట్రాక్‌పై అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షణకు వాచ్‌మెన్‌ను నియమించాలని, కరకట్టపై పిచ్చిమొక్కలు పెరిగి ఉన్నాయని, దీని ద్వారా వాకింగ్‌కు ఇబ్బందిగా ఉందన్నారు. పాములు ఇతర విష పురుగులు సంచరిస్తున్నాయని తెలిపారు. ట్రాక్‌పై మరిన్ని వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ తప్పనిసరిగా ఆయా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

రైల్వేస్టేషన్ల అభివృద్ధి, బ్రిడ్జీల పనులను పూర్తి చేయాలి

- ఎంపీ మాగుంట


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 4 : ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రైల్వే స్టేషన్ల అభివృద్ధి, బ్రిడ్జిల నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కోరారు. శుక్రవారం విజయవాడలో రైల్వే మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ ఆధ్వర్యంలో జరిగిన రైల్వేఅధికారుల సమావేశంలో మాగుంట మాట్లాడారు. ఒంగోలు-దొనకొండ రైలుమార్గంతో పాటు కంభం-పోరుమామిళ్ల నూతన రైలు మార్గం, నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులు సత్వరం పూర్తి చేయాలన్నారు. పొదిలి, మర్రిపూడి స్టేషన్లను రెండు పట్టణాలకు దూరంగా కాకుండా దగ్గరగా ఏర్పాటు చేయాలని కోరారు. ఒంగోలులో రైల్వే స్థలాల్లోని గుడిసెవాసుల స్థలాల సమస్యను పరిష్కరించాలని చెప్పారు. అలాగే ఒంగోలులో కేరళ ఎక్స్‌ప్రెస్, అయోధ్య-రామేశ్వరం స్పెషల్ రైలుతో పాటు టంగుటూరు, సింగరాయకొండ, దొనకొండ, కురిచేడు స్టేషన్లలో పలు రైళ్లు నిలపాలన్నారు. సేతు బంధన్, గతిశక్తి ప్రాజెక్టులలో నిర్మిస్తున్న పలు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జీలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయా అభివృద్ధి పనులపై రైల్వే జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని మాగుంట తెలిపారు.

7న అన్ని నియోజకవర్గాల్లో నిరసనలు

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 4: గాజాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని కోరుతూ పాలస్తీనాకు సంఘీభావంగా ఈనెల 7న జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వామపక్షాల నాయకులు తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎంఎల్.నారాయణ, సయ్యద్‌హనీఫ్, ఎంఎస్.సాయి మాట్లాడారు. కార్యక్రమంలో జీవీ.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, కె.వీరారెడ్డి, కొత్తకోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆ రోడ్‌లో ఆటోలది ఇష్టారాజ్యం..!

- వాహనాలను అడ్డంగా నిలుపుతున్న డ్రైవర్లు
- నిరంతరం ట్రాఫిక్ సమస్య


నడిరోడ్డుపై నిలిపిన ఆటోలు

ఒంగోలు(కార్పొరేషన్), అక్టోబరు 4: ఒంగోలు నుంచి వెంగముక్కలపాలెం వెళ్ళే రోడ్డు మార్గంలో ప్రయాణించాలంటేనే ప్రజలు వెనుకాడుతున్నారు. ఈ మార్గంలో ఇంజనీరింగ్ కాలేజీ ఉండటంతో ఉదయం, సాయంత్రం వందల సంఖ్యలో ఆటోలు అక్కడకు చేరుతాయి. అయితే సాయంత్రం కాలేజీ వదిలే సమయానికి ఆటోలు రోడ్డుపైనే నిలిపివేయడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రతరం అవుతుంది. కాగా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు కాలేజీ యాజమాన్యం పలుమార్లు దృష్టి సారించింది. ప్రత్యేక సెక్యూరిటీని ఏర్పాటు చేసింది. అయితే సెక్యూరిటీ మాటలను సైతం ఆటో డ్రైవర్లు లెక్కచేయడం లేదు. దీంతో అటువైపు వచ్చే బైక్‌లు, ఆర్టీసీ బస్సులు, కార్లు తదితర వాహనాలు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు.

సాయంత్రం కాలేజీ వదిలే సమయంలో గంటసేపు వాహనాలు రోడ్డుపైనే నిలిచి ట్రాఫిక్ స్తంభించిపోవడం నిత్యం జరుగుతోంది. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు స్పందించి వాహనదారులకు, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- కలెక్టర్ అన్సారియా ఆదేశం



ఎంపీడీవోలు, ఈవోఆర్‌డీలు, డీఎల్‌పీవోలతో కలెక్టర్

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 4 : పంచాయతీ రాజ్ చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. స్థానిక పోలీస్ శిక్షణా కేంద్రంలో శుక్రవారం డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, ఈవోఆర్‌డీల మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేర్చుకోవడం అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ శిక్షణలోని అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని క్షేత్రస్థాయిలో నిజాయితీగా, పారదర్శకంగా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రధానంగా పశ్చిమ ప్రకాశంలో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియజేయడంతో పాటు వాటిని పరిష్కారానికి కృషిచేయాలన్నారు. చెంచుల అభివృద్ధి కోసం పీఎం జన్‌మన్ కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వాటిని సక్రమంగా, త్వరితగతిన జరిగేలా కృషిచేయాలన్నారు. ప్రజలకు సేవలందించడంలో ఎవరు అలసత్వం వహించరాదన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జడ్పీ సీఈవో చిరంజీవి మాట్లాడుతూ గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ వ్యవస్థలను ఏ విధంగా బలోపేతం చేయవచ్చు, పంచాయతీరాజ్ వ్యవస్థల పనితీరు, శానిటేషన్, తాగునీరు కల్పన తదితర అంశాలపై మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీవో ఉషారాణి, జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఏజెంట్లకు న్యాయం చేయాలి

- నిరసనలో అసోసియేషన్ నాయకులు



ఎల్ఐసీ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఏజెంట్లు

ఒంగోలు(రూరల్), అక్టోబరు4: ఎల్ఐసీ ఏజెంట్లకు కేంద్రప్రభుత్వం అన్యాయం చేయటం ఏమాత్రం తగదని ఎల్ఐసీ ఏజెంట్ల అసోసియేషన్ నాయకుడు కె.బాలచందర్ పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలులోని ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ఏజెంట్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బాలచందర్ మాట్లాడుతూ పాలసీ ప్రీమియం ఒక ఏడాది కట్టిన తరువాత కూడా పాలసీదారుడు సరండర్ చేసుకునే సౌలభ్యం కల్పించారని, అయితే సరండర్ తరువాత ఏజెంట్‌కు ఇచ్చిన కమీషన్ తిరిగి ఎల్ఐసీ సంస్థ రికవరీ చేయటం దారుణంగా ఉందని విమర్శించారు. దీనిద్వారా ఏజెంట్లు ఆర్థికంగా దెబ్బతీంటారన్నారు. ఒకేసారి రూ.లక్ష ఉన్న పాలసీని రూ.2లక్షలకు మార్పు చేయటం పేదలను ఎల్ఐసీకి దూరం చేయటమేనని ఆరోపించారు. సంస్థ నిర్ణయాలు తీసుకునే సమయంలో సీనియర్ ఏజెంట్ల సలహాలు తీసుకోకపోవటం తగదని చెప్పారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం ఐఆర్‌డీఏఐ ద్వారా చేపట్టిన ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించాడు. కార్యక్రమంలో ఏజెంట్లు బి.వెంకట్రావు, రాయపాటి శ్రీనివాసరావు, పురుషోత్తం, బ్రహ్మానందం, ఆంజనేయులు, రమణారెడ్డి, మధుబాబు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న హనీఫ్

ఉచిత ఇసుక హామీని అమలు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదరి హనీఫ్ డిమాండ్

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 4: ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుకను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట నగరకార్యదర్శి జి.రమేష్ అధ్యక్షత ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక బంగారమైందని, ఎక్కడా దొరకని పరిస్థితి నెలకొందన్నారు. అధికార పార్టీ నాయకులు ట్రాక్టర్ ఇసుక రూ.1,500నుంచి రూ.2,500 వరకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఇసుక దొరకక బిల్డర్లు, గృహ యజమానులు ఇబ్బందులు పడుతుండగా ఇంకొక వైపు భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేక రోడ్డున పడుతున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను చేయవద్దని హితవు పలికారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు జాలా అంజయ్య మాట్లాడుతూ ఇసుక దొరకక ప్రజలు అల్లాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఉచిత ఇసుకను అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీవీ కొండారెడ్డి, షేక్ మాబు, కంకణాల ఆంజనేయులు, పూనపాటి వెంకట్రావు, మోజేష్, కేజీ.మస్తాన్, చీకటి శ్రీనివాసరావు, కల్పన, వి.బాలకోటయ్య, బీవీ.రావు, జి.శ్రీనివాసులు, బి.రఘురాం, తంబి శ్రీనివాసరావు, పి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


ఇసుక టిప్పర్‌ను పట్టుకున్న పోలీసులు

ఇసుక తరలిస్తున్న వాహనాల పట్టివేత

నాగులుప్పలపాడు, అక్టోబరు 4: అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను పోలీసులు దాడి చేసి పట్టుకొన్నారు. ఉప్పుగుండూరు వద్ద జాతీయ రహదారిపై కనపర్తి నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను అమ్మనబ్రోలు వద్ద ఎస్ఐ బి.శ్రీకాంత్ తన సిబ్బందితో గురువారం రాత్రి దాడి చేసి పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పెదగంజాం వైపు నుంచి ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను సీజ్ చేశారు. సదరు వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కొప్పోలు చెరువులో యువకుడి గల్లంతు

ఒంగోలు(రూరల్), అక్టోబరు4: ఒంగోలు నగరం కొప్పోలు పెద్దచెరువులో ప్రమాదవశాత్తు జారిపడి బిహార్ రాష్ట్రానికి చెందిన పంకజ్ సదా (29) గల్లంతయ్యాడు. చెరువు దగ్గర పశువులు కాస్తున్న ఆయన 20 అడుగల లోతుగా నీరు ఉన్న ఒడ్డు ప్రాంతంలో దిగగా ఒక్కసారిగి అందులో పడి బయటకు రాలేకపోయాడని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపకశాఖ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. అయితే చీకటి పడటంతో శనివారం ఉదయం మరోసారి గాలిస్తామని పోలీసులు పేర్కొన్నారు.


ఉప్పుగుండూరు బ్యాంక్ బజారులో పూజలందుకొంటున్న గాయత్రీదేవి అమ్మవారు

గాయత్రీదేవికి ప్రత్యేక పూజలు

నాగులుప్పలపాడు అక్టోబరు 4 : శరన్నవరాత్రి వేడుకలు మండల పరిధిలో వైభవంగా జరుగుతున్నాయి. ఉప్పుగుండూరు బ్యాంక్‌బజారులో ఈ ఏడాది ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు, మణికంఠ భక్త బృందం భజన కార్యక్రమం నిర్వహించారు. అమ్మనబ్రోలు చెన్నమల్లేశ్వర ఆలయం, చీర్వానుప్పలపాడులోని ఉమామహేశ్వరస్వామి ఆలయంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు

లెప్రసీ కేసులు లేని జిల్లాగా తయారుచేయాలి

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 4: లెప్రసీ కేసు లేని జిల్లాగా తయారు చేసేలా వైద్యాధికారులు పనిచేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సురేష్‌కుమార్ కోరారు. ఒంగోలులోని వైద్యశాఖ కార్యాలయంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు లెప్రసీ, టీబీ నివారణపై జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లెప్రసీ అంగవైకల్యాన్ని ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి తగిన నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో వైద్యులు శ్రీవాణి, రజిత తదితరులు పాల్గొన్నారు.


రాజకీయాలను వదిలేసిన అదృష్టవంతుడిని..

- మరోసారి స్పష్టం చేసిన దగ్గుబాటి వెంకటేశ్వరరావు


మాట్లాడుతున్న దగ్గుబాటి

కారంచేడు(పర్చూరు), అక్టోబరు 4: రాజకీయాలను వదిలేసిన తాను అదృష్టవంతుడినని మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. బాపట్ల జిల్లా కారంచేడులోని వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాలు డబ్బుతో కూడుకున్నాయని, కోట్లు ఖర్చుపెట్టి గెలిచిన తర్వాత కూడా ప్రజల నుంచి తిట్లు తప్పటం లేదన్నారు. ఓడరేవులో సముద్ర స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు పలువురు చనిపోతున్నారని పేర్కొన్నారు. ప్రమాదాలు జరగకుండా ఇటీవల చీరాల ఎమ్మెల్యే కొండయ్య గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి వారికి జీతాలు చెల్లించే విధంగా రిసార్ట్స్ వాళ్లతో మాట్లాడారన్నారు. అయితే కొండయ్య డబ్బులు వసూలు చేస్తున్నారని రిపోర్టర్లు వార్తలు రాశారని తెలిపారు. అదేవిధంగా విజయవాడ వరద బాధితులకు సాయం అందించేందుకు వైశ్య కమ్యూనిటీ వారి వద్ద నుంచి విరాళాలు సేకరించిన తరుణంలో కూడా ఆయనపై ఇలాంటి ఆరోపణలు చేశారన్నారు. డబ్బులు ఖర్చుపెట్టి రాజకీయంలోకి వచ్చి, ప్రజలకు సేవ చేద్దామన్నా ఇలాంటి ఆరోపణలు తప్పటం లేదన్నారు.


ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ మారిటైం (పోర్టులు, హార్బర్లు) కార్పొరేషన్ చైర్మన్‌గా
నేడు మంగళగిరిలో ప్రమాణ స్వీకారం చేయుచున్న
యువ నాయకుడు సోదర సమానులైన
శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారికి,
ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా
ప్రమాణ స్వీకారం చేయుచున్న
శ్రీ నూకసాని బాలాజి గారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ...
మీ...
మండవ మురళీకృష్ణ
ఒంగోలు
దుగ్గినేని వెంకట్రావు
ఒంగోలు
నంబూరి శ్రీరాములు
చిరికూరపాడు
మండవ సుబ్బారావు
ఉలిచి
శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం(పోర్టులు, హార్బర్లు)
కార్పొరేషన్ చైర్మన్
శ్రీ నూకసాని బాలాజీ గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్
కార్పొరేషన్ చైర్మన్
శ్రీ దామచర్ల జనార్ధన్‌రావు గారు
శాసనసభ్యులు, ఒంగోలు


శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్‌గా నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న
యంగ్ అండ్ డైనమిక్ లీడర్ శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారికి ఇవే మా శుభాకాంక్షలు
శ్రీ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి గారు
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు
బొడ్డపాటి యల్లమంద నాయుడు
TDP అధ్యక్షులు
కొండపి మండలం
బత్తుల నారాయణస్వామి
బిసి సెల్ రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి
ముప్పవరం, కొండపి మండలం
తిప్పారెడ్డి కృష్ణారెడ్డి
టీడీపీ నాయకులు
నెన్నూరుపాడు, కొండపి మండలం
చాగంరెడ్డి నరసారెడ్డి
టీడీపీ నాయకులు
తాటాకులపాలెం, కొండపి మండలం
కేవీబీ.వసంతరాయుడు
టీడీపీ నాయకులు
అనకర్లపూడి, కొండపి మండలం
దామా మురళీధర్
టీడీపీ నాయకులు
కట్టుబడివారిపాలెం, కొండపి మండలం
రావిపాటి సీతమ్మ
తెలుగు మహిళా నాయకురాలు
కొండపి గ్రామం, కొండపి మండలం
దామా శ్రీహరిరావు
టీడీపీ నాయకులు
కట్టుబడివారిపాలెం, కొండపి మండలం
రావెళ్ళ వెంకటరఘునాథ్‌బాబు
టీడీపీ నాయకులు
కట్టావారిపాలెం, కొండపి మండలం
నన్నూరి సుబ్బరామయ్య
టీడీపీ నాయకులు
కొండపి గ్రామం, కొండపి మండలం
ముప్పరాజు శ్రీనివాసరావు
ఎల్ & టి, వీరేంద్ర ట్రేడర్స్
ముప్పవరం గ్రామం, కొండపి మండలం
బూదవాటి సోమయ్య
టీడీపీ నాయకులు
కొండపి గ్రామం, కొండపి మండలం
చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు
టీడీపీ నాయకులు
పెరిదేపి గ్రామం, కొండపి మండలం
షేక్.ఖాయిూషా
తెలుగు యువత నాయకులు
కొండపి గ్రామం, కొండపి మండలం
రావిపాటి వెంకటరావు
టీడీపీ నాయకులు
పెరిదేపి గ్రామం, కొండపి మండలం
సోమేపల్లి కోటేశ్వరరావు
టీడీపీ నాయకులు
పెరిదేపి గ్రామం, కొండపి మండలం
కొత్తా మంగమ్మ
తెలుగు మహిళా నాయకురాలు
పోలిరెడ్డిపాలెం గ్రామం, కొండపి మండలం
ముక్కు ప్రసాద్
టీడీపీ నాయకులు
ముక్కోడిపాలెం గ్రామం, కొండపి మండలం
దేపూరి సుబ్బారావు
టీడీపీ నాయకులు
కొండపి గ్రామం, కొండపి మండలం
దేవరాల బ్రహ్మయ్య
టీడీపీ నాయకులు
కొండపి గ్రామం, కొండపి మండలం
గామత్రి మాస్తాన్(వీరమోసు)
టీడీపీ నాయకులు
కొండపి గ్రామం, కొండపి మండలం
మునగల జాన్
టీడీపీ నాయకులు
కొండపి గ్రామం, కొండపి మండలం
దేపూరి మస్తాన్
టీడీపీ నాయకులు
కొండపి గ్రామం, కొండపి మండలం
నేలపాటి శ్రీనివాసులు
టీడీపీ నాయకులు
కె.ఉప్పలపాడు గ్రామం, కొండపి మండలం
ఐనంపూడి రమేష్
టీడీపీ నాయకులు
మిట్టపాలెం, కొండపి మండలం
యనమద్ది వెంకటేశ్వర్లు(కోటా)
టీడీపీ నాయకులు
కొండపి గ్రామం, కొండపి మండలం
కందిమళ్ల లక్ష్మీనారాయణ
టీడీపీ నాయకులు
పెట్లూరు గ్రామం, కొండపి మండలం
చాగంటి శేషయ్య
టీడీపీ నాయకులు
మూగచింతల గ్రామం, కొండపి మండలం
మానికొండ వెంకటేశ్వర్లు
టీడీపీ నాయకులు
కట్టావారిపాలెం, కొండపి మండలం
చిన్నం వీరాస్వామి
టీడీపీ నాయకులు
మిట్టపాలెం గ్రామం, కొండపి మండలం
తానికొండ ఆంజనేయులు
టీడీపీ నాయకులు
చౌటపాలెం గ్రామం, కొండపి మండలం
వేముల మల్లిఖార్జునరావు
టీడీపీ నాయకులు
చౌటపాలెం గ్రామం, కొండపి మండలం
వేజెండ్ల రవీంద్రబాబు
టీడీపీ నాయకులు
ముప్పరాజుపాలెం గ్రామం, కొండపి మండలం
మన్నెం వెంకటేశ్వర్లు
టీడీపీ నాయకులు
ముప్పరాజుపాలెం గ్రామం, కొండపి మండలం
జిలుబుల కోటేశ్వరరావు
టీడీపీ నాయకులు
ముప్పరాజుపాలెం గ్రామం, కొండపి మండలం
వేజెండ్ల సుధాకర్‌రావు
టీడీపీ నాయకులు
పెరిదేపి గ్రామం, కొండపి మండలం
రాపూరి పెదనాగేశ్వరరావు
టీడీపీ నాయకులు
పెరిదేపి గ్రామం, కొండపి మండలం
పులిచర్ల రవిబాబు
టీడీపీ నాయకులు
చినకండ్లగుంట గ్రామం, కొండపి మండలం
తుళ్లూరి బాలచెన్నయ్య
టీడీపీ నాయకులు
చినకండ్లగుంట గ్రామం, కొండపి మండలం
బొల్లినేని కష్ణ
టీడీపీ నాయకులు
కోయవారిపాలెం గ్రామం, కొండపి మండలం
రావిపాటి బాలకృష్ణ
టీడీపీ నాయకులు
చోడవరం గ్రామం, కొండపి మండలం
మూలె రామిరెడ్డి
టీడీపీ నాయకులు
పెట్లూరు గ్రామం, కొండపి మండలం
మూలె కోటేశ్వరరావు
టీడీపీ నాయకులు
పెట్లూరు గ్రామం, కొండపి మండలం
వేముల శ్రీనివాసరావు
టీడీపీ నాయకులు
చౌటపాలెం గ్రామం, కొండపి మండలం
గుండపనేని రామ్మూర్తినాయుడు
టీడీపీ నాయకులు
కె.ఉప్పలపాడు గ్రామం, కొండపి మండలం
కొండాబత్తిన హరిబాబు
టీడీపీ నాయకులు
మిట్టపాలెం గ్రామం, కొండపి మండలం
దర్నాశి వసంతరావు
టీడీపీ నాయకులు
మిట్టపాలెం గ్రామం, కొండపి మండలం
ఈదర కిరణ్‌కుమార్
టీడీపీ నాయకులు
కొండపి గ్రామం, కొండపి మండలం
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం (పోర్టులు, హార్బర్లు)
కార్పొరేషన్ చైర్మన్



బాలాజీరావుపేటలో పార్వతీదేవి



లాయర్‌పేట సాయిబాబు మందిరంలో..



అచలానంద ఆశ్రమంలో జరిగిన పూజల్లో పాల్గొన్న భక్తులు



ఒంగోలులో నృత్యప్రదర్శన

గాయత్రీ మాతా కరుణించమ్మా!

రెండో రోజు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వేడుకగా శరన్నవరాత్రులు

ఒంగోలు(కల్చరల్), అక్టోబరు 4: దేవీ శరన్నవరాత్రులలో రెండవ రోజైన శుక్రవారం పలు దేవాలయాలలో అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి విశేషమైన రోజు శుక్రవారం కావటంతో దేవాలయాలకు భక్తులు, ముఖ్యంగా మహిళలు ఎక్కువగా రావటంతో కిక్కిరిసిపోయాయి. ఒంగోలు నగరం కేశవస్వామిపేటలోని శ్రీవిజయదుర్గా అమ్మవారి దేవస్థానంలో ప్రధానఅర్చకులు జొన్నలగడ్డ వేద సాయిశర్మ ఆధ్వర్యంలో గాయత్రి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అటు లాయర్‌పేట సాయిబాబా మందిరంలో శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి గాయత్రీ దేవిగా విశేష అలంకరణ చేసి శ్రీచక్రకుంకుమార్చన చేశారు. కుంకుమార్చనలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక కేశవస్వామిపేట శ్రీప్రసన్నచెన్నకేశవస్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. నళినీప్రియ కూచిపూడి నృత్యనికేతన్ చిన్నారులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఇక కొత్తపట్నం బస్టాండ్‌లోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం, బాలాజీరావుపేట పార్వతీదేవి ఆలయం, మంగమూరు రోడ్డు గాయత్రి మందిరం, అచలానందఆశ్రమం, గంటాపాలెం పోలేరమ్మదేవస్థానం, అంకమ్మపాలెం అంకమ్మ ఆలయం, నీలాయపాలెం కాళికా అమ్మవారి దేవస్థానం, అమలనాధుని వారి వీధిలోని శ్రీవాసవీకన్యకా పరమేశ్వరి దేవస్థానం మొదలైన పలు ఆలయాల్లో అమ్మవారికి గాయత్రీదేవిగా విశేష అలంకరణలు ప్రత్యేక పూజలు జరిగాయి. తీర్థప్రసాదాలను అందజేశారు.

సంతనూతలపాడులో..

సంతనూతలపాడు: దసరా పండుగను పురస్కరించుకుని నవరాత్రి ఉత్సవాలు మండలంలోని ఆలయాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సంతనూతలపాడులోని త్రిపురాంతకస్వామి ఆలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. శుక్రవారం దుర్గామాత అమ్మవారిని అర్చకులు ఎస్.బుచ్చిబాబు ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. దసరా ఉత్సవాలు ఈనెల 12వరకు జరుగుతాయని ఈవో నారాయణరెడ్డి తెలిపారు.

హరిహరక్షేత్రంలో..

చీమకుర్తి: దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శుక్రవారం చీమకుర్తిలోని హరిహరక్షేత్రంలో వేంచేసి ఉన్న వాసవీమాత భక్తులకు గాయత్రీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శిద్దా లక్ష్మీపద్మావతి, వాసవి, ఆర్యవైశ్య మహిళలు కుంకుమపూజ నిర్వహించారు.



ఎస్ఎన్‌పాడు త్రిపురాంతకస్వామి ఆలయానికి విద్యుద్దీపాలంకరణ



హరిహరక్షేత్రంలో శిద్దా లక్ష్మీపద్మావతి పూజలు



సంతనూతలపాడులో దుర్గామాతకు పూజలు

మెప్మాలో ఉలికిపాటు..!

స్పందించిన పీడీ • బోగస్ గ్రూపులపై విచారణ కమిటీ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఒంగోలు(కార్పొరేషన్), అక్టోబరు 4 : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, బోగస్ రుణాల పేరుతో రూ.కోట్లు దోపిడీపై అధికారులు కదిలారు. శుక్రవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'మెప్మాలో మళ్లీ రుణ గోల్‌మాల్' కథనంతో కొందరు ఆర్పీలు, కార్యాలయ సిబ్బందిలో కలవరం మొదలైంది. దీంతో ఈ వ్యవహారంలో భాగస్వాములు అయిన వారు ఎవరికి వారే భుజాలు తడుముకుంటున్నారు. ఇదిలా ఉండగా, మెప్మా పీడీ రవికుమార్ విచారణ చేపట్టారు. ఆర్పీలు, సీవోలు, అలాగే బ్యాంకు అధికారులతో మాట్లాడారు. కాగా ప్రచురితమైన కథనంపై వాస్తవాలు నిగ్గు తేల్చేందుకు ముగ్గురు సిబ్బందితో విచారణ కమిటీని నియమించినట్లు తెలిపారు. గతంలో జరిగిన రుణాల గోల్‌మాల్‌పై కొందరిని తొలగించామని, మరలా బోగస్ గ్రూపులు తయారై రుణాలు పొందడంపై విచారణ పూర్తయిన తర్వాత శాఖపరంగా తగిన చర్యలు తీసుకుంటామని పీడీ రవికుమార్ ఆంధ్రజ్యోతికి వెల్లడించారు.

బాలినేనిపై చర్యలు తీసుకోవాలి

• ఎస్పీని కలిసి విన్నవించిన ఆర్యవైశ్య నేత గుప్తా

ఒంగోలు(క్రైం), అక్టోబరు 4: తనపై దాడి చేయించిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆర్యవైశ్య సంఘం నాయకుడు సుబ్బారావుగుప్తా శుక్రవారం ఎస్పీ ఏఆర్.దామోదర్‌ను కలిసి విన్నవించారు. తనపై దాడి చేసేందుకు ప్రణాళిక రూపొందించిన బాలినేని, ఆయన తనయుడు ప్రణీత్‌రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్యక్షంగా దాడిచేసిన సుభానీ, సైదాలను అరెస్టు చేశారని, కానీ తనపై దాడికి కుట్రదారులుగా ఉన్న వారిపై మాత్రం చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి



మృతి చెందిన సామ్యేలు, సంఘటనా స్థలంలో ట్రాక్టర్

ఒంగోలు నగరం, అక్టోబరు 4: రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం ఒంగోలు-కొత్తపట్నం రహదారిలో జరిగింది. తాను నడుపుతున్న ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి చెందాడు. పేర్నమిట్టకు చెందిన సామ్యేలు(30) ట్రాక్టర్‌తో పశువుల ఎరువును తీసుకుని కొత్తపట్నం వెళుతున్నాడు. కొప్పోలు ఊరి చివర మలుపు వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న మట్టి దిబ్బను ఎక్కింది. ఈక్రమంలో టాక్టర్ ఒక పక్కకు ఒరిగిపోవటంతో డ్రైవర్ సామ్యేలు సీట్లో నుంచి కింద పడిపోయాడు. అదేసమయంలో డ్రైవర్‌పై నుంచి ట్రాక్టర్ పోవటంతో టైర్లు కింద పడి సామ్యేలు అక్కడికక్కడే మృతిచెందాడు. అదేదారిలో వెళుతున్న కొత్తపట్నం తహసీల్దార్ మధుసూదనరావు ప్రమాద స్థలం వద్ద ఆగి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

ఓటు దరఖాస్తులను పరిష్కరించాలి : డీఆర్వో

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 4: ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలకు సంబంధించి సెప్టెంబరు ఆఖరు వరకు వచ్చిన దరఖాస్తులను రెండు రోజుల్లో పరిష్కరించాలని డీఆర్వో ఆర్.శ్రీలత సూచించారు. ఈనెల 29న ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రచురించాల్సి ఉన్న నేపథ్యంలో అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పెండింగ్ దరఖాస్తులతో పాటు పాఠశాలల్లో నిర్మాణ పనులు చేపడుతున్నందున పోలింగ్ కేంద్రాల లోకేషన్, పేరు మార్పులపైనా,ఆయా కేంద్రాల్లో సౌకర్యాలపై చర్చించారు. జిల్లాలో ఎనిమిది పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్పు చేసినట్లు తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రం పేరు మార్చామని డీఆర్వో తెలిపారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్‌వెంకట్‌త్రివినాగ్ పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులకు సర్టిఫికెట్లను అందజేసిన ప్రిన్సిపాల్ కల్యాణి

ఒంగోలు(విద్య), అక్టోబరు 4: ఒంగోలులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫికెట్ కోర్సు ఆన్‌లైన్ పరీక్షలో తమ ప్రతిభను చాటారు. ఈ పరీక్షకు కళాశాల నుంచి 49 మంది హాజరు కాగా 48మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, జవహర్ నాలెడ్జి సెంటర్‌సంయుక్తంగా నిర్వహించిన స్పోకెన్ ట్యుటోరియల్ ఆన్‌లైన్ టెస్ట్ కోర్సులో విద్యార్థినులు జూలై 15న తమపేర్లు నమోదు చేసుకున్నారు. మూడు నెలల పాటు శిక్షణ పొందారు. గురువారం నిర్వహించిన ఐఐటీ ముంబైకి చెందిన స్పోకెన్ ట్యూటోరియల్ ఆన్‌లైన్ పరీక్షలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని ఉత్తీర్ణులయ్యారు. వారిని శుక్రవారం స్థానిక కళాశాలలో ప్రిన్సిపాల్ కల్యాణి అభినందించి మెరిట్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జేకేసీ పర్యవేక్షకురాలు ఏవీ.రాజ్యలక్ష్మి, జేఎస్.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

డీసీఎంఎస్‌లో నిధుల గోల్‌మాల్‌పై విచారణ

బాధ్యులుగా ముగ్గురు గుర్తింపు

వారిపై సివిల్, క్రిమినల్ చర్యలకు కలెక్టర్ ఆమోదం

ఒంగోలు(విద్య), అక్టోబరు 4: జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్)లో నిధుల గోల్‌మాల్ బాధ్యులపై విచారణ చేసేందుకు కలెక్టర్ తమీమ్ అన్సారియా పచ్చజెండా ఊపారు. నిధులు గోల్‌మాల్‌లో పీఐసీ చైర్‌పర్సన్ రావి పద్మావతి, సొసైటీ బిజినెస్ మేనేజర్ చుండూరి సతీష్, అకౌంటెంట్ బొమ్మరాజు రామచంద్రరావులను బాధ్యులుగా విచారణాధికారి గుర్తించారు. వారిపై సివిల్, క్రిమినల్ చర్యలు చేపడతారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదుకు ఒంగోలు సబ్ డివిజనల్ సహకారాధికారిని కలెక్టర్ ఆదేశించారు. నిధులు దుర్వినియోగానికి బాధ్యులుగా గుర్తించిన ముగ్గురిపై సివిల్ చర్యలు చేపట్టాలని కలెక్టర్ జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సొసైటీలో గోల్‌మాల్ అయిన రూ.52.95 లక్షలను వసూలు చేసేందుకు మార్గం సుగమం అయ్యింది. కాగా డీసీఎంఎస్‌లో నిధుల దుర్వినియోగమైనట్లు ఆంధ్రజ్యోతిలో వరుస కథనాలు రావడంతో దీనిపై డీసీవో రాజశేఖర్ విచారణకు ఆదేశించారు. ఈ క్రమంలో 11 దఫాలుగా రరూ.2.99 కోట్లు ఐపీఎల్‌కు జమచేయగా ఇంకా రూ.52.98లక్షలు వారి నుంచి వసూలు చేయాల్సి ఉందని విచారణాధికారి మాలకొండయ్య నివేదికలో పేర్కొన్నారు. కాగా బాధ్యులను విచారణ చేసి దుర్వినియోగమైన నిధులను రాబట్టేందుకు కలెక్టర్ అనుమతి ఇచ్చారు. ఈక్రమంలో విచారణకు హాజరుకావాలని వారికి నోటీసులు జారీ చేస్తున్నట్లు డీసీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు.

అట్టహాసంగా బూచేపల్లి బాధ్యతల స్వీకరణ

• నగరంలో వైసీపీ శ్రేణుల ర్యాలీ



బాధ్యతలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 4 : వైసీపీ జిల్లా అధ్యక్షుడుగా దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అట్టహాసంగా బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఉదయం స్థానిక లాయర్‌పేటలోని సాయిబాబా ఆలయంలో, అనంతరం మాతా శిశువైద్యశాల వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బయలు దేరి చర్చిసెంటర్‌లో దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెల్లూరు బస్టాండులోని వినాయక ఆలయంలో పూజలు చేసి వైసీపీ కార్యాలయానికి ర్యాలీగా బయలు దేరి వెళ్ళారు. అక్కడ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీమంత్రి పేర్ని నాని మాట్లాడుతూ నాయకులు వస్తుంటారు.. పోతుంటారని, అంతమాత్రన వైఎస్.జగన్‌కు ఎలాంటి నష్టం లేదన్నారు. అనంతరం అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, మాజీమంత్రులు మెరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, ఉడుముల శ్రీనివాసరెడ్డి, కసుకుర్తి అదెన్న, జంకె వెంకటరెడ్డి, కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ, నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, చుండూరి రవిబాబు, కేవీ.రమణారెడ్డి, వై.వెంకటేశ్వరరావు, కుప్పం ప్రసాద్, కేవీవీ.ప్రసాద్, వైఎం.ప్రసాద్‌రెడ్డి, లంకపోతు అంజిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వేమా శ్రీనివాసరావు, దుంపా చెంచిరెడ్డి, కఠారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మైక్రో ఇరిగేషన్ పరికరాలు

• కలెక్టర్ తమీమ్ అన్సారియా



మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 4: జిల్లాలో అర్హులైన రైతులందరికీ మైక్రో ఇరిగేషన్ పరికరాలు అందించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో శుక్రవారం సంబంధిత కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో సూక్ష్మసేద్యం తీరును ఏపీఎంఐపీ పీడీ రమణ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటి వరకు జిల్లాలో 24వేల మంది రైతులు మైక్రో ఇరిగేషన్ పరికరాల కోసం నమోదు చేసుకున్నారన్నారు. ప్రభుత్వ రాయితీ పోను తమ వాటా డబ్బులను చెల్లించిన రైతులకు సంబంధించిన 2,006హెక్టార్లకు పరికరాలు సమకూర్చేలా సంబంధిత కంపెనీలకు అనుమతులు ఇచ్చామని వివరించారు. అనంతరం కలెక్టర్ స్పందిస్తూ ఆసక్తి చూపుతున్న రైతులందరూ త్వరగా తమవాటా డబ్బులను చెల్లించేలా చూడాలని పీడీని ఆదేశించారు. ప్రధానంగా మైక్రో ఇరిగేషన్ సాగుకు ఎక్కువ అవకాశం ఉన్న పశ్చిమ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులకు నాణ్యమైన పరికరాలను సమకూర్చాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఆయా కంపెనీల ప్రతినిధులు, ఏపీఎంఐపీ అధికారులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిపై దృష్టి

జిల్లా సమ్మిళిత అభివృద్ధిపై దృష్టి సారించినట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్ రూపకల్పన నేపథ్యంలో స్థానిక కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో శుక్రవారం సాయంత్రం వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. విద్య, వైద్యం, కమ్యూనికేషన్, పర్యాటకం, నీటిపారుదల, పరిశ్రమలు, మార్కెట్ రంగాలు, సముద్రతీరం, గుండ్లకమ్మ, రామతీర్థం ప్రాజెక్టులతో పాటు పశ్చిమప్రాంతంలో ఏకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా పాడిపరిశ్రమకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజీని కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. ఆయా అంశాలపై కలెక్టర్ స్పందిస్తూ ప్రజల నుంచి వచ్చే సూచనలు, సలహాలను తప్పని సరిగా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సీపీవో వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను ప్రారంభించాలి

జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పథకం కింద మంజూరైన కొత్త పనులను ఈనెల 14 నుంచి 21లోపు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో శుక్రవారం డ్వామా, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పథకం కింద చేపట్టేందుకు 935 పనులు ఆమోదించినట్లు చెప్పారు. ఆయా పనులు పండుగ వాతావరణంలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు జోసఫ్‌కుమార్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు అభివృద్ధికి ఆద్యుడు 'పొనుగుపాటి'

• టీడీపీ నాయకుల నివాళి



కొప్పోలులో పొనుగుపాటి కోటేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పోతవరంలో కోటేశ్వరరావు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఒంగోలు(రూరల్), అక్టోబరు4: ఒంగోలు నగర అభివృద్ధికి పునాదులు వేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే పొనుగుపాటి కోటేశ్వరరావుదేనని కొప్పోలు పాలకేంద్రం అధ్యక్షుడు కాట్రగడ్డ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం కొప్పోలు గ్రామంలో ఒంగోలు మాజీ ఎమ్మెల్యే పొనుగుపాటి కోటేశ్వరరావు వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒంగోలులోని ఆర్టీసీ డిపో, వ్యవసాయ మార్కెట్ యార్డు, అందేవిధంగా ప్రముఖ వ్యాపారకేంద్రమైన బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ సముదాయం పొనుగుపాటి కోటేశ్వరరావు హయాంలో నిర్మించారని గుర్తు చేశారు. నాడు గ్రామాల అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ముందుగా పొనుగుపాటి కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మైనేని రాము, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, గోనుగుంట సుబ్బారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పోతవరంలో..

నాగులుప్పలపాడు: మాజీ ఎమ్మెల్యే పొనుగుపాటి కోటేశ్వరరావు వర్ధంతిని పోతవరం గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ స్థానిక బస్టాండ్‌సెంటర్‌లోని కోటేశ్వరరావు, ఎన్టీఆర్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. పొనుగుపాటి కోటేశ్వరారావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ నేత గుమ్మడి సాయిబాబా, దివి పున్నారావు, పొనుగుపాటి అమరనాథ్, నార్నె శరత్‌బాబు, నార్నె అంజయ్య, అవినాష్, పొనుపాటి సుబ్బరావమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

జడ్పీబదిలీల వ్యవహారంపై హైకోర్టు నోటీసులు

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 4 : జిల్లాపరిషత్ యాజమాన్య పరిధిలోని బదిలీల వ్యవహారంపై హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తన అనుమతి లేకుండా ఎంపీడీవోలు, ఉద్యోగుల బదిలీలు చేశారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ హైకోర్టును ఆశ్రయియించారు. ఈవ్యవహారంపై వాదనలు విన్న హైకోర్టు, చైర్‌పర్సన్ వెంకాయమ్మ ప్రతివాదులరందరికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. మరో వైపు బదిలీలపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో, డిప్యూటీ సీఈవోలు ప్రతివాదులుగా ఉండటంతో వారికి నోటీసులు జారీ చేశారు. కాగా ఇప్పటికే ఎంపీడీవోలు, ఉద్యోగులు విధుల్లో చేరారు. ఇప్పుడు హైకోర్టు నోటీసులు జారీ చేయడంతో ఏమి జరుగుతుందో వేచి చూడాల్సిందే.

8న ఒంగోలులో జాబ్‌మేళా

ఒంగోలు నగరం, అక్టోబరు 4: ఒంగోలులోని బాలికల ఐటీఐ కళాశాలలో ఈ నెల 8వ తేదీన జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.భరద్వాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళా ఉదయం 10గంటల నుంచి ప్రారంభం అవుతుందన్నారు. జయలక్ష్మి మారుతి, సెలెక్ట్ గాడ్జెట్స్, ఇన్నోవా సోర్స్ సర్వీసెస్ పీవీటీ, ఎల్టీటి కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూక్యూటివ్స్, మూల్యాంకనం చేసేవారు, మెకానిక్స్, టెలీకాలర్లు, సహాయకులు, స్టోరు మేనేజర్లు, క్యాషియర్లు, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, రిలేషన్‌షిప్పు ఎగ్జిక్యూటివ్స్ తదితర ఖాళీలను భర్తీ చేసేందుకు ఈ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏదైనా విభాగంలో డిప్లమా, ఐటీఐ, టెన్త్, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన వారు హాజరుకావచ్చన్నారు. నెలకు వేతనం రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు ఉంటుందని, పనితీరు ఆధారంగా తగిన ప్రోత్సాహకం అంజేస్తారని తెలిపారు. 18 నుంచి 30 సంవత్సరాలోపు వయస్సు అభ్యర్థులు ఆధార్‌కార్డు, విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని, వివరాలకు 9160797311 సెల్‌నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రైజ్‌లో ముగిసిన శిక్షణ

ఒంగోలు(విద్య), అక్టోబరు 4: ఒంగోలులోని రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ నాల్గవ సంవత్సరం విద్యార్థులకు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న లాట్ సాంకేతిక వర్క్‌షాపు శుక్రవారంతో ముగిసింది. నరేష్ టెక్నాలజీస్ టెక్నికల్ ట్రైనర్ ప్రభుకుమార్ లాట్ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన క్లౌడ్ ఆధారిత సేవలను అందించే వివిధ సాఫ్ట్‌వేర్‌లను, ప్రోగ్రామింగ్‌లను వివరించారు. వీటిలో వ్యవసాయం, గృహ, ఆటోమేషన్, ఆరోగ్యసంరక్షణ నిర్వహణను విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గౌరవ చైర్మన్ చినరంగమన్నార్, కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు, డైరెక్టర్ భాస్కరరావు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు(విద్య), అక్టోబరు 4 : ఏపీటీఎఫ్ 80 వసంతాల మహాసభలు, 20వ విద్యా వైజ్ఞానిక మహాసభల వాల్‌పోస్టర్లను శుక్రవారం ఒంగోలులో ఆవిష్కరించారు. మహాసభలు ఈనెల 6,7,8తేదీల్లో విజయనగరంలో జరుగుతాయి. కార్యక్రమంలో నాయకులు బి.అశోక్‌కుమార్, ఎ.అమ్మయ్య, లక్ష్మీనారాయణ, పి.ప్రభాకరరావు, కె.పెద్దన్న, ఎం.సురేష్‌బాబు, టి.వెంకట్, వై.సంజీవరావు, వైవీ.సుబ్బారావు, పి.ఆంజనేయులు, సీహెచ్.కృష్ణారావు తదితరులు ఉన్నారు.

డిగ్రీ స్పాట్ అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల

ఒంగోలు(విద్య), అక్టోబరు 4: 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లకు ఏపీ ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఒంగోలులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పొందేవారు రిజిస్ట్రేషన్‌కు తమ కళాశాలకు రావాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ డి.కళ్యాణి తెలిపారు. అన్ని కేటగిరిలకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.400, ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 7నుంచి 9వ తేదీ వరకు, రూ.100 రుసుంతో ఈనెల 10నుంచి 12వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా అన్ని ఒరిజనల్ సర్టిఫికెట్లు, మూడు సెట్ల జిరాక్స్ కాపీలతో కళాశాల పనివేళలు ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటలవరకు సంప్రదించవచ్చని కోరారు. వివరాలకు 9494088747 సెల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

రేపు వ్యవసాయశాఖ ఉద్యోగుల సేవా సంఘం ఎన్నికలు

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 4: జిల్లా వ్యవసాయశాఖ ఉద్యోగుల సేవాసంఘం ఎన్నికలు ఆదివారం ఉదయం పది గంటలకు కలెక్టరేట్‌లో జరుగుతాయని అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఎన్నికల అధికారిగా కర్నూలు జిల్లా అధ్యక్షుడు కె.రవిప్రకాష్, సహాయ ఎన్నికల అధికారిగా ఎంసీ.కాశన్న, పరిశీలకులుగా డీఎస్ఎన్ శ్రీనివాస్ వ్యవహరిస్తారన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు వీవీ.సాయికుమార్ హాజరవుతారని, సంఘ సభ్యులందరూ పాల్గొనాలని కోరారు.

రెండో రోజు టెట్ ప్రశాంతం

ఒంగోలు(విద్య), అక్టోబరు 4 : ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రెండో రోజు శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. ప్రతిరోజు రెండు సెషన్లలో ఉదయం, మధ్యాహ్నం జరగాల్సి ఉండగా శుక్రవారం మాత్రం మధ్యాహ్నం సెషన్‌లో మాత్రమే పరీక్ష జరిగింది. పరీక్షకు 520 మంది దరఖాస్తు చేసుకోగా 457 మంది హాజరయ్యారు. 63 మంది గైర్హాజరయ్యారు. ఒంగోలులోని ఎన్‌సీసీఎస్‌లో 240మందికి 216మంది, బ్రిలియంట్‌లో 90మందికి 79మంది, మార్కాపురం కిట్స్‌లో 60కి 48 మంది, శామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో 130 మందికి 114 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు.


ఎంపీడీవో సురేష్‌బాబు బాధ్యతలు

సంతనూతలపాడు, అక్టోబరు 4: సంతనూతలపాడు మండల ఎంపీడీవోగా డి.సురేష్‌బాబు శుక్రవారం స్థానిక మండల కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో కొరిశపాడు ఎంపీడీవోగా పనిచేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోకు బొకేలు అందజేసి స్వాగతం పలికారు.

స.హ.చట్టం గురించి తెలుసుకోవాలి

మద్దిపాడు, అక్టోబరు 4: ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం సేకరించే విధానంపై అందరూ అవగాహన కలిగివుండాలని ఏవో జి.రమేష్‌బాబు తెలిపారు. శుక్రవారం మద్దిపాడులోని వ్యవసాయ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలు సమాచారహక్కుచట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయంలో సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉందన్నారు. ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా దేశ సంరక్షణ కోసం ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు ఎస్ఐగా అజయ్‌బాబు



ఎస్ఐ అజయ్‌బాబు

సంతనూతలపాడు, అక్టోబరు 4: సంతనూతలపాడు ఎస్ఐగా వి.అజయ్‌బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ఎం.దేవకుమార్ వీఆర్‌కు వెళ్లారు. ఈ మేరకు ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.

మేస్త్రీ వ్యవస్థను కొనసాగించాలని నిరసన

ఒంగోలు (కార్పొరేషన్), అక్టోబరు 4 : నగరపాలక సంస్థలోని పారిశుధ్య విభాగంలో మేస్త్రీ వ్యవస్థను కొనసాగించాలని ఏపీ మునిసిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. కొన్నేళ్ళుగా పారిశుధ్యం మెరుగు కోసం తాము పనిచేస్తున్నామని, మేస్త్రీలుగా తొలగించి కార్మికులుగా పనిచేయలేమని వారు పేర్కొన్నారు. మేస్త్రీలను యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రెవెన్యూకాలనీలో చోరీ

ఒంగోలు(క్రైం), అక్టోబరు 4: ఒంగోలు నగరం రెవెన్యూకాలనీలో చోరీ జరిగింది. ఇంటి తాళం పగులకొట్టి సుమారు రూ.5లక్షల విలువైన సొత్తును అపహరించారు. స్థానిక కర్నూల్‌రోడ్డులోని రెవెన్యూకాలనీలో డి.శ్రీమన్నారాయణ తన భార్యతో కలిసి గత నెల 28న హైదరబాద్ వెళ్ళారు. ఆయన కుమారుడు చైత్యన ఈనెల 2న సాయంత్రం ఇంటికి తాళం వేసి నాయుడుపేట బయలుదేరి వెళ్లారు. అయితే శ్రీమన్నారాయణ హైదరాబాద్ నుంచి తిరిగి శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చారు. పనిమనిషి ఇల్లు శుభ్రం చేద్దామని వెళ్లే సరికి ఇంటి తలుపులు పగులగొట్టి ఉండటాని గుర్తించింది. వెంటనే యజమాని శ్రీమన్నారాయణకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చింది. దీంతో తాలుకా పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్‌షాపుల్లో విజిలెన్స్ మెరుపు దాడులు

• ఏడుగురిపై 6ఎ కేసుల నమోదు



మంచికలపాడులో తనిఖీ చేస్తున్న అధికారులు

చీమకుర్తి, అక్టోబరు 4 : చీమకుర్తితోపాటు మండలంలోని పలు గ్రామాల్లోని రేషన్‌షాపుల్లో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం వరకూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. చీమకుర్తిలోని రేషన్‌షాపు నెంబర్లు 3,13,52, 53లలో, మంచికలపాడు, నేకునంబాదు, అయ్యపురాజుపాలెం గ్రామాల్లో దాడులు నిర్వహించారు. స్టాకులో తేడాలుండటాన్ని గమనించి 6ఎ కేసులు నమోదు చేశారు. ఆయా దుకాణాలపై ఫిర్యాదులు ఉన్నట్లు వారు చెప్పారు. ఈ దాడుల్లో ఫుడ్‌ఇన్‌స్పెక్టర్స్ ప్రమోద్, రామానాయుడు, ఆర్ఐ శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు, వీఆర్వోలు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
సేవాతత్పరులు, డైనమిక్ లీడర్
శ్రీ నూకసాని బాలాజీ గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్
కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం
చేయుచున్న శుభతరుణంలో వారికి
మా హార్ధిక శుభాకాంక్షలు
మర్రిబోయిన శ్రీనివాసరావు H.M
నూకసాని వెంకటేశ్వర్లు టీచర్
దాసరి శ్రీనివాసులు టీచర్
కీర్తి శ్రీనివాసరావు టీచర్
అంబటి ప్రసాదరావు టీచర్
ఒగుబోయిన శ్రీనివాసులు P.D
పిగిలి శ్రీనివాసులు P.D
శాతల వెంకటేశ్వర్లు టీచర్
వేల్పుల రమేష్ టీచర్
ఎస్.డి.నాయబ్‌రసూల్ టీచర్
మద్దాల మల్లిఖార్జునరావు రిటైర్డ్ టీచర్
పెరుగు ప్రసాదరావు టీచర్
గాత్తుల శ్రీనివాసరావు రిటైర్డ్ టీచర్
ఎస్.కె.సుల్తాన్ భాష టీచర్
పిగిలి కోటేశ్వరరావు టీచర్
పనపాకల శ్రీనివాసరావు టీచర్
ఆవుల వెంకటేశ్వర్లు రిటైర్డ్ C.H.O
ఆవుల కోటేశ్వరరావు వర్క్ ఇన్‌స్పెక్టర్
కొల్లూరు మస్తానయ్య టీచర్
అర్రిబోయిన రాంబాబు టీచర్
కర్పూరపు వెంకట్రావు టీచర్
కొల్లిబోయిన శ్రీనివాసరావు టీచర్
గొల్లపోతు నాగేశ్వరరావు రిటైర్డ్ H.M
శ్రీ నూకసాని బాలాజీ గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్
కార్పొరేషన్ చైర్మన్



ప్రజానాయకుడికి
స్వాగతం.. సుస్వాగతం...
మా పెద్దాయన, దివంగత మంత్రి
కీ॥శే॥ శ్రీ దామచర్ల ఆంజనేయులు గారి
వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని
నియోజకవర్గ రథసారథిగా కొనసాగుతున్న
ఆయన మనుమడు
నేడు ప్రభుత్వంలో మొదటిసారిగా
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం
(పోర్టులు, హార్బర్లు)
కార్పొరేషన్ చైర్మన్‌గా
ప్రమాణ స్వీకారం
చేయుచున్న
శ్రీ దామచర్ల
సత్యనారాయణ(సత్య) గారికి
మా హార్ధిక
శుభాకాంక్షలు
గుమ్మళ్ల వెంకటరావు
మాజీ సర్పంచ్
నాగిరెడ్డిపాలెం, పొన్నలూరు మండలం
అనుమోలు రాజా రమేష్
టీడీపీ నాయకులు
పొన్నలూరు గ్రామం, పొన్నలూరు మండలం
శ్రీ దామచర్ల
సత్యనారాయణ(సత్య) గారు
ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్
శ్రీ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి గారు
రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ
మంత్రివర్యులు



ఆంధ్రప్రదేశ్ మారిటైం (పోర్టులు, హార్బర్లు)
బోర్డు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయుచున్న
యంగ్ అండ్ డైనమిక్ లీడర్, యువ నాయకులు
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య)
గారికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు...
పోకూరి రవీంద్రబాబు, చతుకుపాడు
పోటు శ్రీనివాస మురళీబాబు కామేపల్లి
గాలి సందీప్, వర్ధినేనివారి పాలెం
నల్లమోతు వెంకటేశ్వర్లు చింతపాలెం
పేముల విజయనిర్మల పైడిపాడు
కొమ్మాలపాటి ప్రవీణ్ నందనవనం
ఎనిమిరెడ్డి వెంకటేశ్వర్లు (నల్లయ్య) రెడ్డిపాలెం
ఇట్టే సుబ్బారావు రెడ్డిపాలెం
రావిపాటి శేషయ్య అక్కచెరువుపాలెం
కొమ్మాలపాటి కృష్ణ అక్కచెరువు పాలెం
వర్ధినేని కామాక్షయ్య వర్ధినేనివారి పాలెం
నరాల సోమయ్య వావిలేటిపాడు
తాటికొండ భీమయ్య పచ్చవ
చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు పచ్చవ
చదలవాడ బ్రహ్మేంద్రం దావగూడూరు
బత్తిన బ్రహ్మయ్య దావగూడూరు
బండ్లమూడి నరసింహారావు దావగూడూరు
దామచర్ల శ్రీనివాసరావు దావగూడూరు
కొరిమెళ్ల శ్రీనివాసరావు దావగూడూరు
కొరిమెళ్ల వెంకటస్వామి దావగూడూరు
కోటికలపూడి సుధాకర్ దావగూడూరు
పోతినేని అనిల్ దావగూడూరు
తోకల వెంకటేశ్వర్లు తూముడు
కోనూరి సుబ్బారావు నందనవనం
పొన్నగంటి వెంకటనర్సయ్య ఎడ్లూరుపాడు
గుండపనేని వెంకటేశ్వరరావు (జివి) చిర్రికూరపాడు
నదలదల రామారావు చిర్రకూరపాడు
పాతూరి శ్రీహరిబాబు నర్సింగోలు
కొమ్మాలపాటి సుధాకర్‌చౌదరి నందనవనం
స్వర్ణ సురేష్, నందనవనం
ఎనిమిరెడ్డి రమేష్‌రెడ్డి, రెడ్డిపాలెం
శ్రీ దామచర్ల సత్యనారాయణ (సత్య) గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం (పోర్టులు, హార్బర్లు)
కార్పొరేషన్ చైర్మన్
తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, జరుగుమల్లి మండలం



Printed and published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Private Limited., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey Nos : 206/2 206/3, Chirala Road, Throvagunta (Village), Ongole Rural (Mandal)-523262. Editor: K.Srinivas, Ph.Nos.246660, 246661, RNI No. APTEL/2004/12966. Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N. Prasad



www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



శనివారం | 5-10-2024 | పేజీలు: 20 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 187 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: తదియ పూర్తి; నక్షత్రం: స్వాతి రా. 9.33 తదుపరి విశాఖ; వర్జ్యం: తె. 3.45-5.32; దుర్ముహూర్తం: ఉ. 6.09-7.43; అమృతఘడియలు: ఉ. 11.40-1.28; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.09; సూర్యాస్తమయం: 5.57 | ఒంగోలు సిటీ


Ongole | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Nallagonda | Nizamabad and Bengaluru



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయుచున్న మా యంగ్ & డైనమిక్ లీడర్
శ్రీ దామచర్ల సత్య గారికి
హార్దిక శుభాకాంక్షలు
గొర్రెపాటి రామయ్య చౌదరి
Ex.AMC - Kondepi
కొండ్రగుంట శ్రీనివాసరావు
Ex.MPP - Ponnalur
తానికొండ వెంకటేశ్వర్లు
Prop: Mahalakshmi Tobaco Tredars
Medaramitla
A.రాధాకృష్ణ
Auditor-HYD
బోయళ్ళ శ్రీనివాసరావు
Archean Granites - VJA

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
శనివారం | 5-10-2024
Ongole | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Nallagonda | Nizamabad and Bengaluru
ఒంగోలు సిటీ

ఫ్రీహోల్డ్‌తో చక్కబెట్టారు



3లో


వైసీపీ అధికారం అండతో ప్రభుత్వ భూముల్లో దందా..
యాజమాన్య హక్కు పేరుతో పట్టాలుగా మార్చుకున్న వైనం
ఒక్కొక్కటిగా బయటపడుతున్న అక్రమాలు

రైతుకు నచ్చిన మిల్లుకే ధాన్యం రవాణా

రైసు మిల్లుల ర్యాండమైజేషన్ విధానం రద్దు

సంచులు, లేబర్, రవాణా సౌకర్యం ఏర్పాటు





జీపీఎస్‌తో ధాన్యం రవాణా వాహనాల ట్రాకింగ్
ధాన్యం సేకరణపై సీఎం చంద్రబాబు సమీక్ష
మిల్లర్లు, రైతు సంఘాలతో మంత్రి నాదెండ్ల భేటీ

అమరావతి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ప్రతిబంధకంగా మారిన రైసు మిల్లుల ర్యాండమైజేషన్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఇకపై రైతులు సమీపంలోని తమకు ఇష్టమైన మిల్లులకే ధాన్యాన్ని తరలించుకునే వెసులుబాటు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వం అమలుచేసిన ఈ ర్యాండమైజేషన్ విధానం వల్ల రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వానికి అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. రైతులు విక్రయించిన ధాన్యాన్ని సమీపంలోని మిల్లులకు కాకుండా ర్యాండమైజేషన్ పేరుతో దూరప్రాంతాల్లో ఉన్న వైసీపీ నేతలకు చెందిన మిల్లులకు రవాణా చేసేవారు. కొన్ని సందర్భాల్లో జిల్లాలను దాటించి వంద కిలోమీటర్లకు పైగా దూరాన ఉన్న మిల్లులకు తరలించాల్సి వచ్చేది. దానికయ్యే లేబర్, రవాణా ఖర్చులను కూడా తమ నెత్తినే రుద్దడంతో రైతులు నలిగిపోయారు. కనీసం గోనె సంచులూ సరఫరా చేయలేని దుస్థితి నెలకొంది. అయితే.. ఈ ఖరీఫ్ సీజన్ నుంచి ధాన్యం సేకరణలో రైతులకు సాధ్యమైనంత వరకు ఇబ్బందుల్లేకుండా నిబంధనలను సరళతరం చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారమిక్కడ ఉండవల్లిలోని తన నివాసంలో ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. సేకరణ ప్రక్రియలో రైసు మిల్లుల ర్యాండమైజేషన్ విధానాన్ని రద్దు చేసి, రైతులు సమీపంలోని తమకు ఇష్టమైన మిల్లులకే ధాన్యాన్ని రవాణా చేసుకునే వెసులుబాటు కల్పించాలని ఆదేశించారు. అందుకు అవసరమైన రవాణా వాహనాలు, గోనె సంచులను సమకూర్చడంతోపాటు ధాన్యం ఎగుమతి, దిగుమతులకు అయ్యే లేబర్ చార్జీలను కూడా చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కౌలు రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వానికే విక్రయించేలా ప్రోత్సాహించాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు తావులేకుండా రైతుల బయోమెట్రిక్ ఆధారంగా ధాన్యాన్ని సేకరించాలని, ఆ ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేసే వాహనాలను జీపీఎస్ పరికరాల ద్వారా ట్రాక్ చేయాలని సూచించారు. మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ఆలస్యం కాకుండా తగినంత మంది హమాలీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. సమీక్ష అనంతరం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజయవాడలోని సివిల్ సప్లయిస్ భవన్‌లో రైసు మిల్లర్లు, రైతు సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ధాన్యం సేకరణకు సంబంధించి ప్రభుత్వం అమలు చేయనున్న విధివిధానాలపై వారికి అవగాహన కల్పించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) అభ్యర్థన మేరకు 2 లక్షల టన్నుల బాయిల్డ్ రైసు (ఉడికించిన బియ్యం)ను కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల రైసుమిల్లర్లు సరఫరా చేయాల్సి ఉంటుందని తెలిపారు. సివిల్ సప్లయిస్ కమిషనర్ జి.వీరపాండియన్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ అమూన్‌తోపాటు రైతు సంఘాల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.



ఉల్లి, టమాటా ధరలు పైపైకి

దసరాకు సెంచరీ దాటే అవకాశం

అమరావతి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మార్కెట్‌లో ఉల్లి, టమాటా ధరలు రోజురోజుకూ ఎగబాకుతున్నాయి. అధిక వర్షాలు, వరదలకు ఇతర రాష్ట్రాల్లో టమాటా, ఉల్లి దిగుమతులు తగ్గడంతో ఏపీలో ఈ రెండు ఉత్పత్తులకు డిమాండ్ ఏర్పడింది. దీంతో ఉల్లి, టమాటా సెంచరీకి సిద్ధంగా ఉన్నాయి. గత వారం కొత్త ఉల్లి కిలో రూ.40, పాత ఉల్లి రూ.60 ఉండగా, ఇప్పుడు పాత ఉల్లిపాయలు రూ.80పైనే పలుకుతున్నాయి. టమాటా గతవారం రూ.50లోపు ఉండగా, ఇప్పుడు రూ.80చేరింది. తాజాగా మదనపల్లె మార్కెట్‌లో 10కిలోల టమాటాలు రూ.880 పలికింది. దీంతో కిలో రిటైల్ ధర రూ.90కు చేరింది. మళ్లీ ధర పెరిగితే.. రవాణా ఖర్చులతో కలిపి, వ్యాపారుల చేతులు మారి నాణ్యమైన టమాటా కిలో రూ.100కు చేరే అవకాశం ఉందని రిటైల్ వ్యాపారులు చెప్తున్నారు. ఇక మహారాష్ట్రలో నాణ్యమైన ఉల్లి క్వింటా రూ.3,500 వరకు పలుకుతోంది. దీంతో ఏపీ మార్కెట్‌లో పాత ఉల్లిని కొందరు బయటకు తీయడం లేదు. ధర తక్కువగా ఉన్న కొత్త సరుకును రిటైల్ మార్కెట్‌లో రాశులు పోసి, అమ్మేస్తున్నారు. ఇవే రకం ఇంటి ముందు తోపుడు బండ్లపై రూ.100కు 2కిలోలు ఇస్తున్నారు. కానీ నిల్వ రకం ఉల్లి రూ.80కు ఏమాత్రం తగ్గడం లేదు. ఇక రైతుబజార్లలో టమాటా కిలో రూ.65, ఉల్లి రూ.40 చొప్పున విక్రయిస్తున్నా.. సరుకు నాణ్యత ఉండటం లేదని వినియోగదారులు చెప్తున్నారు. దసరా పండుగ లోపే ఉల్లి, టమాటా కిలో వందకు చేరే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

ప్రమాణస్వీకారోత్సవ పండగ

కొండపిలో కదులుతున్న ఊరు వాడ
భారీగా తరలిరానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు
ప్రతిపక్షంలో రాణించి గుర్తింపు పొందిన సత్య



సత్య ప్రమాణ స్వీకారం చేయనున్న రాయల్ కన్వెన్షన్

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిబద్ధత, నిజాయితీ, సమర్థతతో ఎదిగిన రాజకీయ నేతల్లో దామచర్ల సత్యనారాయణ(సత్య) ఒకరు. అందుకు తొలి జాబితాలోనే కార్పొరేషన్ చైర్మన్ పదవి పొందటం ఒక ఉదాహరణ. ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కొండపి నియోజకవర్గంలోని ఊరువాడలోని ప్రజలు కదలటమే కాక పార్టీలోని ప్రముఖులంతా హాజరుకానున్నారు. ప్రకాశం జిల్లాకు చెందిన దామచర్ల సత్య టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్ చైర్మన్ల తొలి జాబితాలోనే రాష్ట్రంలోని పోర్టులు, హార్బర్ల నిర్వహణ సంస్థ(మారిటైం బోర్డు) చైర్మన్‌గా నియమితులైన విషయం తెలిసిందే. తాడేపల్లిలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా కొండపి నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్న వయస్సులోనే కుటుంబ బాధ్యతలను నెత్తినేసుకున్న సత్య వెనువెంటనే రాజకీయ అరంగ్రేటం చేశారు. ఆస్ట్రేలియాలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న సమయంలో ఆయన తాత దివంగత మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు మృతిచెందారు. ఆ దశలో ఇటు కుటుంబపరమైన, రాజకీయ వ్యవహారాలు చూడాల్సిన ఆవశ్యకతను అతను గుర్తించి సొం తూరికి చేరారు. 2009లో కొండపిలో టీడీపీ ఓటమి అనంత రం మరింత పట్టుదలతో నియోజకవర్గంపై దృష్టిసారించారు. కుటుంబ వారసులు దామచర్ల జనార్దన్ ఒంగోలు నియోజకవర్గానికి వచ్చిన తర్వాత 2012 ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం పనిచేశారు. 2014 ఎన్నికల్లో అటు కొండపిలోను ఇటు ఒంగోలులో కూడా టీడీపీ అభ్యర్థుల గెలుపునకు తనవంతు కృషిచేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొండపి నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్వామితోపాటు సేవా కార్యక్రమాలకు, కుటుంబ వ్యవహారాలకు పరిమితమై పనిచేశారు.

స్వామికి అండగా నిలిచి..

2019 ఎన్నికల్లో పార్టీ అధినేత చంద్రబాబు కొండపి టికెట్ స్వామికి ఇచ్చేందుకు నిరాకరించటంతో అనేక రూపాల్లో ప్రయత్నించారు. స్వామి విజయావకాశాలను వివరించి గెలిపించలేకపోతే తాము రాజకీయాల నుంచి వైదొలుగుతామని హామీ ఇచ్చి పూర్తి బాధ్యతలు నెత్తిన వేసుకున్నారు. దీంతో చంద్రబాబు నమ్మి టికెట్ ఇవ్వటం ఆ ఎన్నికలో కొండపిలో స్వామి గెలుపుతో దామచర్ల సత్యకు అధిష్ఠానం వద్ద గుర్తింపు తెచ్చింది. 29 రిజర్వు నియోజకవర్గాల్లో కొండపిలో మాత్రమే ఆ ఎన్నికల్లో టీడీపీ గెలుపొందింది. దానిపై టీడీపీ అధిష్ఠానం ప్రత్యేక సర్వే చేసి ఇటు సత్య ఇటు ఆయన తండ్రి పూర్ణచంద్రరావులు చేసిన కృషిని, ఆర్థిక సహకారాన్ని గుర్తించి అభినందించారు. ప్రతిపక్షంలో ఉండగా అనేక మంది నాయకులు పార్టీ కార్యక్రమాలకు వెనకడుగు వేయగా సత్య మాత్రం ముందుకు దూకారు. దానిని గుర్తించిన చంద్రబాబు, లోకేష్‌లు అనేక పరిచయ కార్యక్రమాలు ఆయనకు అప్పగించారు. తనకోసం తానేమి అడగకుండా వైసీపీ ప్రభుత్వం ఉన్న ఐదేళ్లల్లో పార్టీ కార్యక్రమాలకే ఆయన పరిమితమై భారీగా సొంత నిధులు వెచ్చించారు.

ఏ పని అప్పగించినా దిగ్విజయమే

యువగళం పాదయాత్ర నిర్వహణలో కీలక భూమిక పోషించారు. నమ్మకంతో చంద్రబాబు అప్పగించిన ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ పదవిలో దిగ్విజయంగా నడిచారు. అన్నింటికీ మించి ఇటు ప్రకాశం జిల్లాలోను అటు ఉత్తరాంధ్రలోను తరతమ భేదాలు లేకుండా పార్టీలోని చిన్నా పెద్దా నాయకులందరినీ ఏకతాటిపై నడిపేందుకు సత్య చేసిన ప్రయత్నాలు ఫలించడంతో అటు చంద్రబాబు, ఇటు లోకేష్‌లు చేరదీశారు. ఎన్నికల సమయంలో కొండపి నియోజకవర్గానికే పరిమితం కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల్లో అనేక ఎన్నికలపరమైన వ్యవహారాల నిర్వహణలో కీలక భూమిక పోషించారు. రాష్ట్రంలో కొద్దిమందికే అవకాశం ఇచ్చిన తొలి జాబితాలనే కార్పొరేషన్ చైర్మన్ పదవిని సత్యకు కట్టబెట్టారు. కొండపి ఎమ్మెల్యే స్వామి కేబినేట్ మంత్రిగా ఉన్నారు. ఉమ్మడి జిల్లాకు వస్తే మరోవైపు గొట్టిపాటి రవి మంత్రిగా ఉన్నారు. సొంత నియోజకవర్గంలో స్వామి, తన సామాజికవర్గం నుంచి రవి మంత్రిగా ఉన్న నేపథ్యంలో సత్యకు పదవి దక్కటం కష్టమేనని అందరూ ఊహించారు. కానీ నిబద్ధత, నిజాయితీ అన్నింటికీ మించి పాజిటివ్ మైండ్‌తో ముందుకు సాగే ఆయన మనస్తత్వం చూసిన చంద్రబాబు, లోకేష్‌లు తొలి జాబితాలోనే ప్రాధాన్యం గల చైర్మన్ పదవిని కట్టబెట్టారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి కొండపి నియోజకవర్గ ప్రజలేకాక సుమారు అరడజను మంది మంత్రులు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, 30 మందికిపైగా ఎమ్మెల్యేలు వారితో పాటు వివిధ హోదాల్లో పార్టీ పదవుల్లో ఉన్న అనేకమంది ప్రముఖులు హాజరుకానున్నారు.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

పీకే కొత్తపార్టీ

రాజకీయపక్షాలకు, నాయకులకు అద్దెబుర్రలుగా పనిచేస్తూ, ఎన్నికల్లో విజయానికి నానా సలహాలూ ఇచ్చే వ్యూహకర్తలే స్వయంగా ఎన్నికలరంగంలోకి దిగితే విజయం వరిస్తుందా? ప్రచారకర్తలుగా, సలహాదారులుగా తెరవెనుకే మిగిలిపోకుండా, తామే స్వయంగా ఏలికలు కావాలన్న ఆశతో వచ్చే ఆ వ్యూహాత్మక నిపుణులను ప్రజలు ఆదరిస్తారా? ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఒక రాజకీయపార్టీని ఆరంభించి బిహార్ ఎన్నికల బరిలోకి దిగారు. ఎన్నో రాజకీయపక్షాలను గద్దెనెక్కించిన తాను, ప్రజల హృదయాలను గెలవలేనా? అన్న విశ్వాసంతో అక్టోబర్ 2 గాంధీజయంతి నాడు 'జన్ సురాజ్' పార్టీని ప్రకటించారు. వచ్చే ఏడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, అన్ని స్థానాల్లోనూ పోటీచేసి, అధికం గెలిచి, అధికారాన్ని కైవసం చేసుకోగలనన్నది ఆయన విశ్వాసం. తనమీదతనకు అంత నమ్మకంతోపాటు, బిహార్ ప్రజలమీద ఆయనకు అంత విశ్వాసం ఉన్నందుకు సంతోషించాల్సిందే కానీ, పార్టీ ప్రభావంమీద మాత్రం భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.

గాంధీ జయంతినాడు ఆయన మద్యనిషేధం గురించి కాక, ఇప్పటికే ఉన్న నిషేధాన్ని తొలగించి మద్యాన్ని ప్రవహింపచేస్తానని ఆయన ప్రకటించాడు. బిహార్‌లో మద్యనిషేధం అమలు, విజయం మీద భిన్నాభిప్రాయాలున్నాయి. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన నిర్ణయం సూపర్ హిట్ అని ఎలాగూ చెప్పుకుంటారు. మహిళలు నితీశ్‌ఫోటోను ఆరాధిస్తున్నారని, నిరుపేదల కుటుంబాలు బాగుపడి, కాస్తంత దాచుకుంటున్నాయని ఆయన పార్టీ ప్రచారం చేసుకుంటుంది. మిగతా రాజకీయపక్షాలు ఏవో విమర్శలు చేస్తుంటాయి కానీ, నిషేధం అట్టర్‌ఫ్లాప్ అయినందున దానిని ఎత్తేయాలని అనడానికి మాత్రం సంకోచిస్తుంటాయి. ఈ పరిస్థితుల్లో, తాను బిహార్‌లో అధికారంలోకి వచ్చిన పావుగంటలో మద్యనిషేధాన్ని ఎత్తేస్తానని, రాష్ట్రంలో కుప్పకూలిన విద్యారంగాన్ని ఉద్ధరించడానికి ఆ సొమ్మును ఖర్చుచేస్తానని పీకే ప్రకటించారు. మద్యం అమ్మకాలద్వారా వచ్చే రాబడి ఎంత, విద్యారంగాన్ని బాగుచేయడానికి ఐదేళ్ళకాలంలో ఎంతకావాలన్న జమాఖర్చులు ఆయన ప్రజలకు విప్పి చెప్పారు.

బిహార్‌కు రావాల్సిన డబ్బును మోదీ తన గుజరాత్‌కు తరలించుకుపోతున్నాడని, కేంద్రం నుంచి బిహార్‌కు రావ్వాల్సినదాన్ని రాష్ట్రనేతలు సాధించడం లేదని కొన్ని రాజకీయవ్యాఖ్యలు విమర్శలు సైతం పీకే చేశారు. ప్రజాకర్షణ వ్యాఖ్యలు, మిగతాపక్షాలపై విమర్శలను అటుంచితే, పార్టీ నిర్మాణం, ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర ప్రజాప్రతినిధుల ఎంపిక ప్రక్రియల విషయంలో 'జన్ సురాజ్' అనుసరించబోయే విధానం భిన్నంగానైతే ఉంది. అమెరికా తరహాలో ఆర్నెల్లముందే అభ్యర్థులను ఎంపిక చేయడం, నెగ్గినవారు నచ్చకపోతే వెనక్కురమ్మనడం వంటి ఆసక్తికరమైన ప్రతిపాదనలున్నాయి. పార్టీ వ్యవస్థాగత నిర్మాణంలోనూ, రేపు ప్రభుత్వంలోనూ ఆయా కులాల జనాభా దామాషా ప్రాతిపదికన పదవుల పంపకాలు ఉంటాయని, ఇటీవలి కులగణనను అందుకు ఆధారంగా చేసుకుంటామని ఆయన ప్రకటించాడు. కమ్యూనిస్టులనుంచి ఆరెస్సెస్ కార్యకర్తలవరకూ అందరూ తనవారేనంటూ, గాంధీ, అంబేడ్కర్ ప్రవచించిన మానవత్వమే తన పార్టీ ఐడియాలజీ అనీ ఆయన చెప్పుకున్నాడు. తాను పదవులకు దూరంగా ఉండటం, పార్టీ అత్యున్నతస్థానాలకు దళితులు, ఓబీసీలు, మైనారిటీలు ఇత్యాది వర్గాలు నాయకత్వం వహించడం, నిర్ణయాలు, విధానాలన్నీ అట్టడుగుస్థాయిలో జరగడం వంటివి మాటలకు మాత్రమే పరిమితమా, రేపు ఆచరణలో కనిపిస్తాయా అన్నది వేరే విషయం.

మహాత్ముడు తొలి సత్యాగ్రహాన్ని ఆరంభించిన చంపారణ్‌నుంచి ప్రశాంత్ కిశోర్ రెండేళ్ళక్రితం తన పాదయాత్ర మొదలుపెట్టి, మూడువేల కిలోమీటర్ల ప్రయాణంలో ప్రజలతో మమేకం కావడమే కాక, పార్టీకి పునాదులు కూడా వేసుకున్నాడు. ప్రధానంగా వ్యవసాయ, భూసంస్కరణలకు కూడా హామీ పడ్డాడు. రాష్ట్రం నుంచి బ్యాంకులకు సమకూరుతున్నదానిలో నాలుగోవంతు మాత్రమే తిరిగి రుణంగా అందుతున్న తీరును మార్చి, రెట్టింపు వ్యాపార, వ్యవసాయ రుణాలు ఎలా తేగలనో కొన్ని లెక్కలు కూడా చెప్పాడు. కాస్తంత పేరున్న రాజకీయ నాయకులు, ఉన్నతస్థాయి మాజీ అధికారులు కొందరు ఇప్పటికైతే ఆయన చుట్టూచేరినమాట నిజం. దశాబ్దాలుగా వెనుకబడిన బిహార్‌ను ఒకటిరెండు దశాబ్దాల్లో ఉద్ధరించడానికి జెఎస్పీకి నిర్దిష్టమైన ఆచరణమార్గాలు ఉన్నాయని వారంతా చెబుతున్నారు. బిహార్ రాజకీయరంగంలో మరోపక్షానికి తగినంత జాగా ఉన్నమాట నిజమే కానీ, పీకే అధికారంలోకి రావడం మాత్రం కల్ల అని కొందరు తీసిపారేస్తున్నారు. ఓ పాతిక ముప్పై స్థానాలు రాకపోవా అని మరికొందరు లెక్కలు వేస్తున్నారు. ఇంతవరకూ ఎంతోమందికి అద్దెబుర్రగా వ్యవహరించిన ప్రశాంత్‌కిశోర్ ఆరంభించిన ఈ పొలిటికల్ స్టార్టప్ భవిష్యత్తు ఎలా ఉంటుందో చూడాలి.

స్వాతంత్ర్య శతాబ్దికి మన భాగ్య చక్రం

నేను ఒక బ్రేకింగ్ న్యూస్ ఇవ్వదలిచాను అయితే ఇది చాలా భిన్నమైనది. చట్టాన్ని ఉల్లంఘించడానికి సంబంధించినది కాదది. తలలు పగులగొట్టడం లేదా గృహాలను ధ్వంసం చేయడం గురించిన న్యూస్ కాదది. గతంలో అనేక పర్యాయాలు వీక్షకులను ఉత్కంఠభరితులను చేసిన బ్రేకింగ్ న్యూస్ కాదది.

హింసాత్మక నేరాల పెరుగుదలను జాతీయ నేరాల నమోదు బ్యూరో నమోదు చేసినప్పుడు అది చట్టాల ఉల్లంఘనకు సంబంధించిన న్యూస్ అవుతుంది. నిఘా బృందాలు ఒక యువ జంటను చావబాదినప్పుడో లేదా ఒక వ్యక్తిని చిత్రవధతో చంపివేసినప్పుడో అది తలలు పగులగొట్టడం, ఎముకలను విరిచివేయడానికి సంబంధించిన న్యూస్ అవుతుంది. కబ్జా చేసిన ప్రదేశాలలో నిర్మించిన గృహాలను కూల్చివేసేందుకు అధికారులు బుల్డోజర్లను వినియోగించినప్పుడు అది ఇళ్ల కూల్చివేత న్యూస్ అవుతుంది. గౌరవనీయ ప్రధానమంత్రి ప్రతిపక్షాన్ని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీని తుక్డే తుక్డే గ్యాంగ్ అనో లేదా అర్బన్ నక్సల్స్ అనో నిందించినప్పుడు ఆ బ్రేకింగ్ న్యూస్ ఒక పెద్ద ఆవలింతకు కారణమవుతుంది.



■ పి. చిదంబరం

'పళని' పలుకు

నేను మీతో పంచుకోదల్చిన అత్యంత ముఖ్యమైన బ్రేకింగ్ న్యూస్ మీ నమ్మకాలను వమ్ము చేస్తుంది, మీ ఆశలను కూల్చివేస్తుంది. మీ హృదయాలను పగులగొడుతుంది. కె.వి. కామత్ ఒక ప్రముఖ బ్యాంకర్. భారతదేశ అగ్రగామి ప్రైవేట్ బ్యాంక్‌గా ఐసిఐసిఐను అభివృద్ధిపరిచింది ఆయనే. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (బ్రిక్స్ దేశాల బ్యాంక్) ప్రథమ చైర్మన్ కూడా ఆయనే. కె.వి. కామత్ ఇప్పుడు నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్‌కు చైర్మన్‌గా ఉన్నారు.

ఇటీవల ఒక ప్రముఖ దినపత్రికలో ఒక పుస్తకాన్ని సమీక్షించారు. స్వాతంత్ర్య శతాబ్ది (2047) నాటికి మన దేశం 'వికసిత్ భారత్' హోదా పొందేందుకు అనుసరించాల్సిన బాట గురించి ఆయన పేర్కొన్నారు. ఇంతకూ కామత్ సమీక్షించిన పుస్తక రచయిత ఎవరో చెప్పలేదు కదూ? ప్రముఖ ఆర్థికవేత్త కృష్ణమూర్తి సుబ్రమణియన్. 2018 నుంచి 2021 దాకా భారత ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారుగా ఉన్నారు. స్థూల దేశీయోత్పత్తి 12.5 శాతం సగటు వార్షిక పెరుగుదలతో ప్రతి ఆరు సంవత్సరాలకు రెట్టింపు అవుతుందని, తద్వారా 2023లో 3.28 ట్రిలియన్ డాలర్ల నుంచి 2047లో 55 ట్రిలియన్ డాలర్లకు అంటే 16 రెట్లు పెరుగుతుందన్న కృష్ణమూర్తి అభిప్రాయంతో కామత్ ఏకీభవించారు. నేనూ హృదయపూర్వకంగా అంగీకరిస్తున్నాను. అటువంటి సుస్థిరాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకోవాలని నేనూ వాదించాను.

కామత్ సమీక్షలో చివరి పేరాలు అసంతృప్తి కలిగించాయి. ఆయన పేర్కొన్న అంశాలు సంతోషదాయకమైనవి కావు. స్వాతంత్ర్య శతాబ్ది నాటికి భారత్‌ను సమగ్ర అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించేందుకు దోహదం చేసే నాలుగు సుస్థిర ప్రాతిపదికలను పేర్కొన్నారు. అవి: స్థూల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం; సమ్మిళిత సామాజిక, ఆర్థిక పురోగతి; ప్రైవేట్ రంగంలో నైతిక పద్ధతులతో సంపద సృష్టి; ప్రైవేట్ పెట్టుబడులకు ప్రాధాన్యం. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఈ అంశాల స్థితిగతులు ఎలా ఉన్నాయో చూద్దాం.



12.5 శాతం సగటు వార్షిక వృద్ధిరేటుతో స్థూల దేశీయోత్పత్తి ప్రతి ఆరు సంవత్సరాలకు రెట్టింపు అవుతుందని, తద్వారా 2023లో 3.28 ట్రిలియన్ డాలర్ల నుంచి 2047లో 55 ట్రిలియన్ డాలర్లకు అంటే 16 రెట్లు పెరుగుతుందన్న కృష్ణమూర్తి సుబ్రమణియన్ అభిప్రాయంతో కామత్ ఏకీభవించారు. నేనూ హృదయ పూర్వకంగా అంగీకరిస్తున్నాను. అటువంటి సుస్థిరాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకోవాలని నేను వాదిస్తూ వస్తున్నాను.

ద్రవ్యలోటు, ద్రవ్యోల్బణం, వడ్డీరేటు, కరెంట్ ఖాతా లోటు, రుణాల/ జీడీపీ నిష్పత్తి మొదలైనవి స్థూల ఆర్థికాభివృద్ధి గురించిన స్థూల చిత్రాన్ని అందిస్తాయి. ద్రవ్యలోటు జీడీపీలో 3 శాతంగా ఉండాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. అది ఇప్పుడు 5.6 శాతంగా ఉన్నది. ద్రవ్యలోటును 3 శాతానికి పరిమితం చేసేందుకు మనం ఇంకా చాలా దూరం పయనించవలసి ఉన్నది. ద్రవ్యోల్బణం ఇప్పటికీ 4 శాతానికి పైగా ఉన్నది. రిజర్వ్ బ్యాంక్ రెపో రేటు మే 2022 నుంచి 6.5 శాతంగా ఉన్నది. కరెంట్ ఖాతా లోటు 2023–24 ఆర్థిక సంవత్సరాంతానికి 23.2 బిలియన్ డాలర్లుగా ఉన్నది. అయితే ప్రవాస భారతీయులు పంపిస్తున్న నిధులు మనలను ఆదుకుంటున్నాయి. రుణాలు/ జీడీపీ నిష్పత్తి రేటు 18.7 శాతంగా ఉన్నది. ఇది భరించదగినదే.

సమ్మిళిత సామాజిక ఆర్థిక పురోగతి ఎలా సాధ్యమవుతుంది? అసమానతలను తగ్గించేందుకు మోదీ ప్రభుత్వం విఫల ప్రయత్నం మాత్రమే చేసింది. దీనివల్ల భారీ నష్టం సంభవించింది. ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం, పెట్టుబడి సాంద్ర పరిశ్రమల్లో ప్రభుత్వ మదుపులు, కార్పొరేట్ పన్నుల తగ్గింపు, వినియోగ వస్తువులపై పన్నులు, ఇంధన ధరల పెరుగుదల, చాలీచాలని కనీస వేతనాలు, కౌలు రైతులను నిర్లక్ష్యం చేయడం, తదితర విధానాలు ఎగువన ఉన్న ఒక శాతం మందికి, దిగువన ఉన్న 20 శాతం మందికి మధ్య ఆర్థిక అసమానతలను విపరీతంగా పెంచాయి. విద్వేష ప్రచారాలు, మతోన్మాద ఘర్షణలు సమ్మిళిత సామాజిక అభివృద్ధికి అవరోధమవుతున్నాయి. ప్రైవేట్ రంగ సంస్థలచే నైతిక పద్ధతుల్లో సంపద సృష్టి విషయాన్ని చూద్దాం. బ్యాంకుల్లో మోసాలు, కార్పొరేట్ కంపెనీల పతనాలు గత పదేళ్లలో గణనీయంగా పెరిగాయి. అనుచిత నిబంధనలు, నియంత్రణల ఎరుగుదల, పన్నుల పాలనా వ్యవస్థ మరింత కఠినంగా ఉండడం మొదలైనవి నైతిక విలువలను పాటించే వ్యాపారవేత్తలను తీవ్రంగా నిరుత్సాహపరుస్తున్నాయి. వారి వ్యాపార నిర్వహణలో క్రమశిక్షణకు భంగం కలిగిస్తున్నాయి. ఎంతో మంది యువ వ్యాపారవేత్తలు విదేశాలకు వలస వెళ్లేందుకు ఆరాటపడుతున్నారు. 4300 మంది భారతీయ మిలియనీర్లు భారత్ నుంచి నిష్క్రమించారు. కాంపిటీషన్ కమిషన్ వాస్తవానికి గుత్తాధిపత్యాలను మాత్రమే ప్రోత్సహిస్తోంది.

పౌర విమానయానం, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, టెలికమ్యూనికేషన్స్, చమురు శుద్ధి, సౌరశక్తి మొదలైన పరిశ్రమలలో పోటీ చాల స్వల్పస్థాయిలో మాత్రమే ఉంది. గుత్తాధిపత్యాలు పెరగడమే అందుకు కారణం. సిమెంట్, ఉక్కు, విద్యుత్, రిటైల్ మొదలైన పారిశ్రామిక, వ్యాపార రంగాలలో పోటీ పెరుగుతుందా లేక తగ్గిపోతుందా అనేది ఒక చర్చించదగిన అంశం. ఈ ధోరణులు పోటీ విపణి ఆర్థిక వ్యవస్థ పురోగతికి దోహదం చేసేవి కావు. కాల పరీక్షకు తట్టుకుని నిలిచిన పోటీ విపణి ఆర్థిక వ్యవస్థలో మాత్రమే ప్రైవేట్ రంగ సంస్థలు నైతిక పద్ధతులలో సంపదను సృష్టించగలుగుతాయి.

ప్రైవేట్ పెట్టుబడుల విషయాన్ని చూద్దాం. అవును, ప్రైవేట్ పెట్టుబడులతో మాత్రమే భాగ్యచక్రం తిరుగుతుంది. దురదృష్టవశాత్తు ప్రభుత్వ మదుపుల కంటే ప్రైవేట్ మదుపులు బాగా వెనకబడి ఉన్నాయి. ప్రభుత్వం ఎంతగా ప్రోత్సహిస్తున్నా, రాయితీలు ప్రకటిస్తున్నా నయాన భయాన చెబుతున్నా ప్రైవేట్ పెట్టుబడులు పెరగడం లేదు వ్యాపారవేత్తలను ప్రభుత్వం విశ్వసించడం లేదు. ప్రభుత్వ సమర్థత, ఉదారతలో వ్యాపారవేత్తలకు నమ్మకం కుదరడం లేదు. పలు వ్యాపార సంస్థలను సంశయాస్పద పద్ధతులలో స్వాధీనం చేసుకుంటున్న తీరుతెన్నులు కూడా వ్యాపార వాతావరణాన్ని సానుకూలంగా ఉంచడం లేదు. 2000 సంవత్సరం నుంచి ఇంతవరకు 8000 భారతీయ కంపెనీలు సింగపూర్‌లో నమోదు అయ్యాయి. దర్యాప్తు సంస్థలు ప్రతి విషయాన్నీ తరచి తరచి చూస్తున్న తీరు వ్యాపారవేత్తలలో భయాందోళనలకు బాగా ఆస్కారమిస్తోంది. భారత ఆర్థిక వ్యవస్థలో మదుపు చేయకుండా భారతీయ వ్యాపార సంస్థలను నిలువరిస్తున్నదేమిటి? సెప్టెంబర్ 2022లో గౌరవనీయ ఆర్థిక మంత్రి అడిగిన ప్రశ్న అది. ప్రస్తావిత అంశాలు అన్నిటిపైనా సాధికారంగా మాట్లాడేందుకు ఉత్కృష్ట అర్హతలు ఉన్న వ్యక్తి కామత్ మాత్రమే.

(వ్యాసకర్త కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు)

గాజా: నేరస్థులు, సహాపరాధులు

హమాస్ 7 అక్టోబర్ 2023న ఇజ్రాయిల్ పౌరులపై ఒక క్రూరమైన దాడికి పాల్పడింది. ఆ ఘాతుకానికి 1100 మందికి పైగా మరణించారు. వారిలో నాలుగింట మూడు వంతుల మంది పౌరులు. ఇజ్రాయిలీ రాజ్యవ్యవస్థ వెన్వెంటనే ప్రతీకార దాడులను ప్రారంభించింది. హమాస్ నియంత్రణలో ఉన్న పాలస్తీనా ప్రాంతం గాజాపై శతఘ్ని గుండ్ల వర్షాన్ని కురిపించింది. వందలాది క్షిపణులను ప్రయోగించింది. పట్టణాలు, పల్లెలు ఎన్నో నేలమట్టమైపోయాయి. ఈ ప్రతీకారాగ్నులు కొద్ది రోజులలో కాకపోయినా కొన్ని వారాలకు నిలిచిపోగలవని ఎవరైనా భావిస్తారు, ఆశిస్తారు. అయితే ఇజ్రాయిలీలు తమ అమానుష దాడులను కొనసాగించారు. అవి ఇప్పటికీ నిర్విరామంగా జరుగుతూనే ఉన్నాయి.

ఏడాది కాలంగా ఎడతెగకుండా జరుగుతున్న ఆ బీభత్సకాండలో 50 వేల మందికి పైగా పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ సేనలు నిర్దాక్షిణ్యంగా హతమార్చాయి. ఈ హతులలో 90 శాతం మంది పౌరులే. ఇజ్రాయిల్ కక్షకు పాలస్తీనియన్లు ఎదుర్కొంటున్న కష్టనష్టాలు, పడుతున్న యాతనలు అనంతమైనవి, మాటల్లో అభివర్ణించలేనివి. మానవత ఒక మృగతృష్ణగా మిగిలిపోయిన విషాద సందర్భమిది. గాజా జనాభాలో పది లక్షల మందికి పైగా సర్వం కోల్పోయి కట్టుబట్టలతో నిర్వాసితులయ్యారు. గాజాలో విధ్వంసం అనంతరం ఇజ్రాయిల్ ఇప్పుడు తన దృష్టిని లెబనాన్ పైకి సారించింది. గాజాలో మాదిరిగానే లెబనాన్‌లో కూడా ఉగ్రవాదులు, అమాయక పౌరుల మధ్య తేడాను పాటించకుండా ఇజ్రాయిల్ సేనలు మారణ హోమం చేస్తున్నాయి. నిర్దిష్ట వ్యక్తులను తుదముట్టించే ప్రయత్నంలో వందలాది లెబనీస్ పౌరులను ఇజ్రాయిల్ బలిగొన్నది. ఇంకా ఎన్నో వేల మంది నిరాశ్రయులైపోయారు.

ఇజ్రాయిల్ ప్రభుత్వమూ, హమాస్ రెండూ యుద్ధ నేరాలకు పాల్పడ్డాయని ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు (ఐసిసి) అభిశంసించింది. ఇది పూర్తిగా న్యాయసమ్మతమైన తీర్పు. ఈ యుద్ధం చారిత్రక ఘటనల పరంపరలో భాగంగా సంభవిస్తోందని వాదించేందుకు ఎంతగా ప్రయత్నించినా గత ఏడాది అక్టోబర్ 7న హమాస్ కిరాతక దాడులు సమర్థించలేనివి. ఇజ్రాయిల్ నేరాలు అంతకంటే తీవ్రమైనవి. ఇందులో ఎలాంటి సందేహం లేదు. హమాస్‌పై ప్రతీకారం తీర్చుకునే నెపంతో ఇజ్రాయిల్ విచక్షణారహితంగా అమానుష దాడులకు పాల్పడుతోంది. గాజాలోని పాఠశాలలు, ఆసుపత్రులను పూర్తిగా నేలమట్టం చేసింది. వేలాది పాలస్తీనియన్లను హతమార్చడంతో పాటు గాజా వాసులకు ఆహారం, మంచినీరు, విద్యుత్ సరఫరాలపై కఠిన ఆంక్షలు విధించింది. ఫలితంగా అసంఖ్యాకులు ఆకలిమంటల బారిన పడ్డారు.

గాజాలో ఘర్షణలపై వార్తా నివేదన ప్రధానంగా స్పర్ధిస్తున్న పక్షాల (ఇజ్రాయిలీలు, హమాస్) పరంగా ఉంటోంది. అయితే ఆ ఘర్షణలకు కారకులవడంతో పాటు అవి నిరంతరాయంగా కొనసాగేలా చేస్తున్న ఇతర బృందాల, దేశాలపై ఈ కాలమ్‌లో నేను దృష్టి పెడుతున్నాను. సమస్త యుద్ధ నేరాలలో కానప్పటికీ చాలా వాటిలో నేరస్థులకు సహాపరాధులు ఉన్నారు. ఒక వైపు హమాస్‌కు, మరో వైపు ఇజ్రాయిల్‌కు తోడ్పడుతున్నది ఎవరు? హమాస్‌కు ప్రధానంగా తోడ్పడుతున్నది మత ప్రమేయ రాజ్యమైన ఇరాన్, లెబనాన్‌లోని ఉగ్రవాద సంస్థ హెజ్‌బొల్లా. పాశ్చాత్య దేశాల మీడియా ప్రతిరోజూ ఇరాన్, హెజ్‌బొల్లాను తప్పుపడుతున్నాయి. మధ్య ప్రాచ్యంలో యుద్ధాగ్నులు అంతకంతకూ ప్రజ్వరిల్లడానికి బాధ్యత ఇరాన్, హెజ్‌బొల్లాదేనని తెగేసి చెపుతుంటాయి. మరి ఇజ్రాయిల్‌కు తోడ్పడుతున్న దేశాలను గుర్తించి, ఆక్షేపించేందుకు పాశ్చాత్య మీడియా సంకోచిస్తోంది. అవి చెప్పని వాస్తవాలను మనం చెప్పి తీరాలి.



ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో మధ్యప్రాచ్య సంక్షోభంపై చర్చలో స్లోవేనియా ప్రధానమంత్రి పాల్గొంటూ గాజాలో యుద్ధాన్ని నిలిపివేయమని బెంజమిన్ నెతన్యాహుకు నిష్కర్షగా చెప్పారు. 'లెబనాన్ తదుపరి గాజా కాకూడదని' ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి చాలా దూరదృష్టితో హెచ్చరించారు. స్లోవేనియా, ఆస్ట్రేలియా రెండూ అమెరికాకు సన్నిహిత దేశాలే అయినప్పటికీ అవి తమ అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పాయి. ఆ ధైర్యం మన ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రిలో పూర్తిగా కొరవడింది!

ఇజ్రాయిల్ నేరపూరిత చర్యలను సమర్థిస్తున్నదీ, ప్రోత్సహిస్తున్నదీ అమెరికాయే. ఈ అగ్రరాజ్యం ఇజ్రాయిల్‌కు ఎడతెగకుండా ఆయుధ సరఫరా చేస్తోంది. గాజాను (ఇప్పుడు లెబనాన్‌ను) అతలాకుతలం చేసేందుకు అవసరమైన సైనిక సామగ్రిని ఇజ్రాయిల్‌కు అమెరికానే సమకూరుస్తోంది. ఇజ్రాయిల్‌కు ఆయుధాలనే కాదు దౌత్యపరమైన అండదండలు సైతం అమెరికా ఇస్తోంది. కాల్పుల విరమణ పాటించాలని, పాలస్తీనా పౌరుల కష్టనష్టాలను నివారించాలని ఐక్యరాజ్యసమితిలో వివిధ దేశాలు ప్రతిపాదించిన తీర్మానాలను అమెరికా వ్యతిరేకిస్తోంది. భద్రతా మండలిలో ఇజ్రాయిల్ వ్యతిరేక నిర్ణయాలను వీటో చేస్తోంది.

ఇజ్రాయిల్ ఘాతుకాలలో తన భాగస్వామ్యాన్ని గుర్తించేందుకు అమెరికా నిరాకరిస్తోంది. కొద్ది రోజుల క్రితం అమెరికా మాజీ ప్రథమ మహిళ, మాజీ సెనేటర్, మాజీ విదేశాంగ మంత్రి, గతంలో అధ్యక్ష పదవీ ఎన్నిక అభ్యర్థి అయిన హిల్లరీ క్లింటన్‌తో చేసిన ఒక ఇంటర్వ్యూను విన్న తరువాత ఆ వాస్తవం నాకు విశదమయింది. కొలంబియా విశ్వవిద్యాలయం (ఇప్పుడు ఆమె అక్కడ విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఉన్నారు)లో బోధనానుభవాల గురించి ఆమెను ప్రశ్నించారు. ఆమె అక్కడ విజిటింగ్ ప్రొఫెసర్‌గా చేరిన కొద్ది కాలానికే గాజాలో ఇజ్రాయిల్ మారణకాండకు నిరసనగా విద్యార్థులు ఆందోళనకు దిగారు (ఒక్క కొలంబియాలోనే కాదు, అమెరికా అంతటా పలు విశ్వవిద్యాలయాలలో ఇజ్రాయిల్ వ్యతిరేక నిరసనలు పోటెత్తాయి). హిల్లరీ క్లింటన్ ఆ నిరసనలను తూష్ణీభావంతో కొట్టి వేశారు. 'వెలుపల' నుంచి అందుతున్న మద్దతుతో అవి ప్రారంభమయ్యాయని ఆమె గట్టిగా అభిప్రాయపడ్డారు. విద్యార్థి నిరసనకారులలో పలువురు యూదు వ్యతిరేకులు కూడా ఉన్నారని ఆమె ఆరోపించారు. తన ఆరోపణకు ఆమె ఎటువంటి రుజువులు చూపలేదు. 'బయటి' నుంచి వచ్చి ఆందోళనలను రెచ్చగొట్టినవారు బహుశా ఉండవచ్చునేమో కానీ నిరసనకారులలో అత్యధికులు సంబంధిత విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులే ననడంలో సందేహం లేదు. తమ అంతరాత్మ ప్రేరణతోనే వారు ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా ఉద్యమించడం జరిగింది. మరో ముఖ్యమైన విషయమేమిటంటే ఆ నిరసనకారులలో యూదు విద్యార్థులు కూడా చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారన్నది ఎవరూ కొట్టివేయలేని వాస్తవం.

గాజాలో యుద్ధం ప్రారంభం కావడానికి చాలా కాలం ముందు నుంచే అంతర్జాతీయ న్యాయ నియమాలను ఇజ్రాయిల్ యథేచ్ఛగా ఉల్లంఘించేందుకు అవసరమైన మద్దతును అమెరికా అధ్యక్షులు, అమెరికా ప్రభుత్వాలు సంపూర్ణంగా సమకూరుస్తున్నాయి. పాలస్తీనా ప్రాంతాలలో యూదుల జనావాసాల విస్తరణకు అమెరికా మద్దతునిచ్చింది. ఇజ్రాయిల్ దుందుడుకు చర్యలను అమెరికా మృదువుగా ఆక్షేపించినప్పటికీ ఆ యూదు దేశాన్ని నిలువరించేందుకు ఎటువంటి నిర్దిష్ట చర్యలు చేపట్టలేదు.

అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడంలో ఇజ్రాయిల్‌కు ప్రధానంగా తోడ్పడుతున్నది అమెరికాయే, సందేహం లేదు. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ సైతం ఇజ్రాయిల్ సహాపరాధులేనని చెప్పాలి. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే మన భారత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యం కూడా ఈ యుద్ధం విషయంలో నిర్దోషి కానే కాదు.. ఇజ్రాయిల్ దాడుల్లో మరణిస్తున్న పాలస్తీనియన్ల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇటువంటి విషమ సందర్భంలోనైనా మనం ఆత్మ పరిశీలనతో అమెరికన్లకు భిన్నంగా వ్యవహరించడం మన విలువలు, సంప్రదాయాలకు అనుగుణంగా ఉండదూ?



■ రామచంద్ర గుహ

గతానుగతం

మన ప్రభుత్వం ఇజ్రాయిల్‌కు కనీసం రెండు విధాలుగా తోడ్పడుతోంది: (1) గాజాలో కాల్పుల విరమణ పాటించి, అంతర్జాతీయ చట్టాలకు ఇజ్రాయిల్ నిబద్ధమవాలని పిలుపునిస్తూ ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ ఆమోదించిన తీర్మానాలకు భారత్ మద్దతునివ్వలేదు; ఇజ్రాయిల్ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడేందుకై భారతీయ వలస కార్మికులను ఆ యూదు దేశానికి పంపడం. బీజేపీ పాలిత రాష్ట్రాలు ఈ వలసలను బాగా ప్రోత్సహించాయి.

ఇజ్రాయిల్‌కు ప్రస్తుత భారత ప్రభుత్వమిస్తున్న మద్దతుకు రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి వ్యక్తిగతమైనది. నరేంద్ర మోదీ, బెంజమిన్ నెతన్యాహుల మధ్య సుదీర్ఘకాలంగా ఉన్న స్నేహసంబంధాలు; రెండోది సైద్ధాంతిక సంబంధమైనది. మతాన్ని రాజ్యపాలనతో ఇజ్రాయిల్ మేళవించిన తీరుతెన్నులు హిందూత్వవాదులకు బాగా నచ్చింది. పైగా ముస్లింలను 'ఇతరులు'గా పరిగణించడంలో ఇజ్రాయిల్, భారత పాలకవర్గాలలో ఒక ఏకీభావమున్నది.

ఇజ్రాయిల్ పక్షం వహించి ఆ దేశం పాల్పడుతున్న హింసాకాండను మన్నించడం ద్వారా భారత్ అంతర్జాతీయంగా తన స్థాయిని తానే తగ్గించుకున్నది. గత నెల ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో మధ్యప్రాచ్య సంక్షోభంపై చర్చ జరిగినప్పుడు 'శాంతి' గురించి భారత్ నిరర్థక, చిత్తశుద్ధిలేని మాటలు మాట్లాడింది. అదే చర్చలో స్లోవేనియా ప్రధానమంత్రి పాల్గొంటూ గాజాలో యుద్ధాన్ని నిలిపివేయమని బెంజమిన్ నెతన్యాహుకు నిష్కర్షగా చెప్పారు. ఆ తరువాత ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మాట్లాడుతూ కాల్పుల విరమణ పాటించాలన్న ఐక్యరాజ్య సమితి పిలుపును పునరుద్ఘాటించారు. 'లెబనాన్ తదుపరి గాజా కాకూడదని' ఆయన చాలా దూరదృష్టితో హెచ్చరించారు. స్లోవేనియా, ఆస్ట్రేలియా రెండూ అమెరికాకు సన్నిహిత దేశాలు. అయినప్పటికీ అవి తమ అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పాయి. ఆ ధైర్యం మన ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రిలో పూర్తిగా కొరవడింది! మధ్య ప్రాచ్యంలో ఏకైక ప్రజాస్వామిక దేశంగా ఇజ్రాయిల్ వాసికెక్కింది. ప్రపంచంలో అత్యంత సంపద్వంత, శక్తిమంతమైన ప్రజాస్వామిక దేశం అమెరికా. ప్రపంచ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా భారత్ ఆత్మస్తుతి చేసుకోవడం పరిపాటి. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలు పెచ్చరిల్లిపోవడంలో ఈ దేశాలు అందిస్తున్న అండదండల నేపథ్యంలో ఆ ఘనతలు ప్రయోజనశూన్యమైనవి కావూ? ఆ స్వీయ ప్రశంసలు బోలు మాటలుగా మాత్రమే చరిత్రలో ప్రతిధ్వనిస్తాయి.

(వ్యాసకర్త చరిత్రకారుడు)

ఎయిడెడ్ విలీనం.. జగన్ రాజకీయం!

విద్యా రంగంలో గత ప్రభుత్వం తీసుకొన్న అనాలోచిత నిర్ణయాలలో ఎయిడెడ్ సంస్థల సిబ్బందిని ప్రభుత్వ సర్వీస్‌లో విలీనం చేయడం ఒకటి. ఎన్నో శతాబ్దాల చరిత్ర కలిగిన ఎయిడెడ్ విద్యా సంస్థలను నిర్వీర్యం చేసేలా ప్రభుత్వంలో కొనసాగుతున్న అధ్యాపకుల సర్వీస్‌కు సమానంగా ఎయిడెడ్ సిబ్బందిని కూడా విలీనం చేసేసి, తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్న చందాన వ్యవహరించింది. గత ప్రభుత్వం ఎయిడెడ్, ప్రభుత్వ సంస్థలలో పనిచేసే ఉద్యోగుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండానే శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ రత్నప్రభ ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ సూచనలతో, కొందరు అధికారుల సలహాలతో హడావుడిగా అనాలోచిత నిర్ణయం తీసేసుకొని ఎయిడెడ్‌లో పనిచేసే సిబ్బందిని రాత్రికి రాత్రే తక్షణం ప్రభుత్వ విద్యాసంస్థల్లో రిపోర్ట్ చేయమని ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం దాని పర్యవసానాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. కళాశాలల్లో విద్యాబుద్ధులు చెప్పాల్సిన గురువులు, అలాగే విద్యాసంస్థల కార్యాలయాలలో పరిపాలనను నిర్వహించే అధ్యాపకేతర సిబ్బందిలో ప్రమోషన్ల కొరకు పోట్లాడుకొనే పరిస్థితి వచ్చింది. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులకు మంచి విద్యాబోధన కల్పించి, వారు ముందుకు సాగేలా చూడాల్సిన ఉన్నత విద్యారంగ సిబ్బంది, విద్యాసంస్థల్లో రాజకీయ వాతావరణాన్ని కల్పించి ఎలాగైనా కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలనే పన్నాగాలకు నాంది పలికారు.

వాస్తవానికి ఎయిడెడ్ సిబ్బందికి గతంలో కూడా వేతనాలు ప్రభుత్వం ద్వారానే చెల్లిస్తున్నా వారిమీద నియంత్రణ ప్రభుత్వం చేతిలో గాకుండా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉండేది. దీనిని అవకాశంగా తీసుకొన్న కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు ఉద్యోగాలను అమ్ముకోవడం, తమ సంస్థల్లో విద్యార్థుల అడ్మిషన్లను ఎక్కువ చూపి, వారికి వచ్చే ఉపకార వేతనాలు తమ స్వంత ఖాతాల్లోకి మళ్లించుకోవడం, దాతల ద్వారా వచ్చిన ఆస్తులను కమిటీల పేరుతో అమ్మేసుకోవడం వంటివి జరిగేవి. వీటన్నింటికీ గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే స్వస్తి చెప్పే విధానానికి శ్రీకారం చుట్టి, ప్రైవేట్ ఎయిడెడ్ విద్యాసంస్థలను ఒక గాడిన పెట్టగలిగారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఈ ఎయిడెడ్ ఆస్తులపై కన్నేసి, వివిధ రకాలుగా విద్యాసంస్థల యాజమాన్యాన్ని భయపెట్టి, అందులో పనిచేసే సిబ్బందిని ఉన్నపళంగా ప్రభుత్వంలో విలీనం చేసి వారిని త్రిశంకుస్వర్గంలో నెట్టివేసింది. ఇప్పుడు కొంత మంది వారి అనుకూల సంఘాలలోని సిబ్బందితో ఈ విలీనాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలను రద్దుపరచి, ఎయిడెడ్ విద్యాసంస్థలకు పూర్వవైభవం తీసుకురావాలని ఆందోళనలకు శ్రీకారం చుట్టారు.

ప్రభుత్వ సర్వీస్‌లోని ఎయిడెడ్ సిబ్బందిని వెనుకకు పంపాలంటే అనేక కోర్టు కేసులు, సర్వీస్ నిబంధనలు ఉంటాయి. గత ప్రభుత్వం ఎయిడెడ్‌లో రద్దు చేసిన సుమారు 2000 ఉద్యోగులను ప్రస్తుత ప్రభుత్వం తిరిగి ఎయిడెడ్‌కు కేటాయించినా, అక్కడ వారికి విద్యార్థులు లేక ఎటువంటి బోధనాపని లేకున్నా, వారిని కూర్చోబెట్టి వేతనాలను చెల్లించాలి. ఇది ప్రస్తుత కూటమి ప్రభుత్వాన్ని ఆర్థికంగా ఇరుకున పెట్టడమే. ఉన్నత విద్యా కార్యాలయం, కాలేజియేట్ కమిషనర్ కార్యాలయంలోని అధికారులు... ఇంకా గత వైసీపీ ప్రభుత్వానికి మేలు కలిగేలా చేసిన కొంతమంది ప్రభుత్వ కళాశాలల్లో పనిచేసే సిబ్బందిని రెచ్చగొట్టి, ఆందోళనలకు మద్దతు ఇస్తూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో ఇప్పుడిప్పుడే విద్యారంగాన్ని గాడిని పెడుతున్నా, కొంతమంది అధికారుల అనాలోచిత నిర్ణయాలు దీనికి మేలు కన్నా కీడు చేసే ప్రమాదం ఉంది. ఏది ఏమైనా రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థలలో జరుగుతున్న పరిణామాల పట్ల నిఘా వుంచి, బడుగు బలహీన విద్యార్థులకు నాణ్యమైన, చక్కటి విద్యను ప్రభుత్వం అందించాలి.

– **గోవిందు సురేంద్ర,** రాష్ట్ర అధ్యక్షుడు, ప్రభుత్వ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్

బాలగోపాల్ సంస్మరణ సదస్సు

సంక్లిష్టమైన భారత సామాజిక జీవితంలో అసమానతలు భిన్నపాయలుగా పెనవేసుకుపోయిన స్థితిలో, వాటిని రూపుమాపటానికి మనం చేయవలసిన కృషిని తన జీవితాచరణ ద్వారా మనకు మార్గదర్శనం చేశాడు బాలగోపాల్. అంతరాలు నిండిన, అసమానతలతో కూడుకున్న సమాజం మనుషులకు వైకల్యంతో కూడిన ప్రాపంచిక దృక్పథాన్ని మాత్రమే అందించగలదని, మనుషులను మనుషులుగా చూడగలిగే మానవీయ దృక్కోణాన్ని సంకల్పపూర్వకంగా అలవర్చుకోవలసినదిగా, దానికి వైయక్తిక సంకల్పమే కాదు, సామాజిక ఆచరణ కూడా అంతే అవసరం అని చెప్పినవాడు బాలగోపాల్. ఈ సమానత్వ ప్రాపంచిక దృక్కోణాన్ని, మానవ ఆచరణను, సామాజిక నీతి నియమాలు, నిబంధనలు ఎంతగా ప్రభావితం చేస్తాయో కూడా తన రచనల ద్వారా ఆయన వివరించాడు. ఒక్క మానవ తాత్వికతను మాత్రమే కాదు, దాని సామాజిక చలన సూత్రాలను, సామాజిక ఉద్యమాలలో దాని మూలాలను విశ్లేషించి విడదీయరాని సంబంధాన్ని నెలకొల్పిన ఉద్యమకారుడు కూడా ఆయనే. తన జీవితాన్ని ఈ సామాజిక తాత్విక దృక్పథానికి ఒక తిరుగులేని ప్రయోగశాలగా మార్చిన అతి అరుదైన వ్యక్తి ఆయన. మరణించి (8 అక్టోబర్, 2009) పదిహేనేళ్ళు గడుస్తున్నా అతని ప్రాసంగికత ఇప్పటికీ స్థిరంగా ఉన్నది. ఆయన ఈ రోజు లేకపోవచ్చు కానీ, అందించిన తాత్విక దృక్పథం రచనల ద్వారా అందుబాటులోనే ఉన్నది. తెలుగు సమాజం ఇప్పుడు ఎదుర్కొంటున్న అనేక సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ సమస్యలకు ఆయన రచనలలో పరిష్కారాలు లభిస్తాయి.



అక్టోబర్ 6, ఆదివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకూ బాలగోపాల్ 15వ సంస్మరణ సదస్సు జరుగుతుంది. ఈ సందర్భంగా మూడు ప్రసంగ కార్యక్రమాలు–పాలస్తీనాలో ఇజ్రాయిల్ నరమేధం మీద రచయిత అచిన్ వనైక్ ప్రసంగం, ప్రజా ఉద్యమాల్లో క్వీర్ భాగస్వామ్యంపై క్వీర్ రైట్స్ యాక్టివిస్ట్ తాషీ ఖోడెప్ ప్రసంగం, డిజిటల్ మీడియా సెన్సార్‌షిప్–నియంత్రణల మీద ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అపర్ గుప్తా ప్రసంగం– ఉంటాయి. అలాగే, హ్యూమన్‌రైట్స్ ఫోరమ్ ప్రచురించిన మూడు పుస్తకాలు– ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై బాలగోపాల్ తెలుగు –ఇంగ్లిష్ వ్యాసాల సంకలనం, బీలకోసం–బతుకుకోసం–సోంపేట ఉద్యమచరిత్ర, ఛత్తీస్‌గఢ్ బస్తర్ డివిజన్‌లో పరిస్థితులపై సిటిజన్ రిపోర్ట్–ఆవిష్కరణలు జరుగుతాయి. వీటితోపాటు ఉమర్ ఖాలీద్–ఇతర తోటి రాజకీయ ఖైదీలపై లలిత్ వచానీ రూపొందించిన డాక్యుమెంటరీ 'ప్రిజనర్ నం.626710 ఈజ్ ప్రెజెంట్' ప్రదర్శన ఉంటుంది.

– **టి.హరికృష్ణ** (మానవ హక్కుల వేదిక)

డిక్లరేషన్‌పై అనవసర రాద్ధాంతం!

హిందువుల మనోభావాలతో ఆడుకుంటూ డిక్లరేషన్‌పై మాజీ సీఎం జగన్‌రెడ్డి అనవసర రాద్ధాంతం చేసారు. ఆలయాలకు సంప్రదాయాలు, నిబంధనలు ఉంటాయి. అన్యమతస్తులు ఎవరైనా ఆలయంలోకి వెళ్లాలంటే ఆ నియమాలు పాటించి తీరాల్సిందే. ఈ నియమాలు కేవలం ఆంధ్రప్రదేశ్‌లోని ఆలయాలకు, హిందుమతానికే పరిమితం కాదు. దేశంలో అన్ని ఆలయాలలో నియమాలు పాటించాలి. పూరి జగన్నాథ్ ఆలయం, కేరళ గురువాయూర్ ఆలయం, వారణాసి కాశీ విశ్వనాథుని ఆలయం, భువనేశ్వర్‌లోని లింగరాజ్ ఆలయం, కేరళ అనంత పద్మనాభస్వామి ఆలయం, తమిళనాడు కామాక్షి అమ్మ ఆలయం, రాజస్థాన్ దిల్వారా ఆలయం... ఇలా ఎన్నో చోట్ల ఆలయాల్లోకి హిందువులకి మాత్రమే అనుమతి ఉంది. ఆఖరికి పొరుగు దేశం నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయంలోకి హిందువులకి మాత్రమే అనుమతి ఉంది. వేరే మతస్థులు హిందూ ఆలయాల్లోకి వెళ్లి, తెలిసో తెలియకో తమ మత పద్ధతుల ప్రకారం ప్రార్థన చేస్తే లోపల గొడవలు అయ్యే అవకాశముంటుంది. అందువల్ల ఆ గుడి ప్రార్థనా పద్ధతులు, నియమాల సమాచారం తెలుసుకుని, వాటికి అనుగుణంగా ఉంటానని డిక్లరేషన్ ఇవ్వాలి.

శ్రీవారిని దర్శించుకునేందుకు ముందుగా డిక్లరేషన్ ఫారంపై సంతకం చేసే సంప్రదాయం బ్రిటిష్ కాలం నుంచే అమల్లో ఉంది. ఇతర మతాలకు చెందిన వ్యక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తే కచ్చితంగా డిక్లరేషన్ ఇవ్వాలని 1990 ఏప్రిల్ 11న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ శాఖ చట్టం 30/1987ని అనుసరించి జీఓను విడుదల చేసింది. చేతిలో అధికారం ఉందని అన్యమతస్తుడైన జగన్‌రెడ్డి ఆలయంలోకి డిక్లరేషన్ లేకుండానే ప్రవేశించారు. గతంలో పని చేసిన టీటీడీ చైర్మన్ జగన్ సేవలో తరించారు కాబట్టి డిక్లరేషన్‌ను పక్కనబెట్టారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకొంటానని, తర్వాత రద్దు చేసుకోవడం ద్వారా జగన్ తన వికృత నైజాన్ని మరోసారి చాటుకొన్నారు. హిందూ ఆచారాలకు, సంప్రదాయాలకు తాను వ్యతిరేకినని బయటపెట్టుకొన్నాడు. దళితులు కూడా హిందువులేనని, వారికి తిరుమల శ్రీవారిని దర్శించుకొనే హక్కు వుందని జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. డిక్లరేషన్‌పై సంతకం చెయ్యడం ఇష్టం లేకనే కులాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. సీఎంగా పనిచేసిన జగన్‌రెడ్డికి టీటీడీ విధించిన నిబంధనలు మతానికో, కులానికో కాదని తెలియదా? తిరుమల శ్రీవారి ఆలయంలో డిక్లరేషన్ మీద సంతకం చేయాల్సి వస్తుందని, ఆ విషయాన్ని పక్కదారి పట్టించేందుకే జగన్‌రెడ్డి తిరుమల దర్శనాన్ని రద్దుచేసుకొని, పైగా తనను అడ్డుకొన్నారని సాకులు చెప్పారు.

దేశవ్యాప్తంగా ఇతర మతస్తులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నప్పుడు డిక్లరేషన్ ఇస్తారు. అంతమాత్రాన వారు తమ సొంత మతాన్ని వదులుకున్నట్లు కాదు, తమ ఆచారాలను వదిలేసినట్లూ కాదు. గతంలో అనేక మంది ప్రముఖులు ఎలాంటి భేషజాలకు పోకుండా డిక్లరేషన్‌పై సంతకం చేశాకే దర్శనానికి వెళ్లారు. వెంకటేశ్వరస్వామి దర్శనానికి తాను వెళ్లకుండా ఆంక్షల పేరిట అడ్డుకుందంటూ రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేసి, పర్యటనను రద్దు చేసుకొన్న జగన్‌రెడ్డి బెంగళూరు వెళ్లిపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో పూజలు చేయాలంటూ వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఆయన కార్యక్రమం అమలు తీరునూ సమీక్షించలేదు. సాకులు చెబుతూ దైవదర్శనాన్ని రద్దు చేసుకుని అనవసర రాద్ధాంతం చెయ్యడమేమిటని ప్రజలు విస్తుపోతున్నారు.

– నీరుకొండ ప్రసాద్

Printed and published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Private Limited., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey Nos : 206/2 206/3, Chirala Road, Throvagunta (Village), Ongole Rural (Mandal)-523262. Editor: K.Srinivas, Ph.Nos.246660, 246661, RNI No. APTEL/2004/12966. Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N. Prasad

చేయి తడిపితేనే సంతకం!


అల్లాబాషాతో వాగ్వాదం చేస్తున్న తహసీల్దార్ జయవర్ధన్

- రెసిడెన్స్ సర్టిఫికెట్‌కు రూ.500 డిమాండ్
- తహసీల్దార్‌తో బాధితుడి వాగ్వాదం
- ఫైల్ విసిరికొట్టిన తహసీల్దార్
- ధర్నా చేసిన టీడీపీ నాయకులు
- అనక వారి సమక్షంలోనే సంతకం
- సబ్‌కలెక్టర్‌కు, ఎమ్మెల్యేకు ఫిర్యాదు

తర్లుపాడు, అక్టోబరు 4: తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. ప్రతిపనికి ఒకరేటు నిర్ణయించి ప్రజలను జలగల్లాగా పీక్కుతింటున్నారు. విద్యార్థులు చదువుకునేందుకు కావాల్సిన క్యాస్ట్, నేటివిటీ, ఇన్‌కమ్ సర్టిఫికెట్లకు కూడా పైసలిస్తేనే సంతకం పెడతామని భీష్మించుకు కూర్చుంటున్నారు. మండలంలో గత ప్రభుత్వంలో జరిగిన ఫ్రీహోల్డ్ భూములకు కూడా ఎకరాకు రూ.30వేల చొప్పున వసూలు చేశారు. విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలకు రూ.500చొప్పున, ప్రాపర్టీ సర్టిఫికెట్‌లకు రూ.5000, ఫ్యామిలీ సర్టిఫికెట్‌కు రూ.2000, పట్టాదారు పాసుపుస్తకానికి రూ.10వేలు వసూలు చేస్తున్నారు. కొందరు విద్యార్థుల సర్టిఫికెట్‌లకు వీఆర్‌వోలు, డిప్యూటీ తహసీల్దార్‌లు సంతకాలు పెట్టినప్పటికీ తన వాట తనకు ఇవ్వంది సంతకం పెట్టేది లేదంటూ తహసీల్దార్ డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు న్నాయి. తహసీల్దార్ కార్యాలయంలో ఒక చిన్నపాటి ఉద్యోగి చేత డబ్బులు వసూలు చేయిస్తున్నారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద బాధితుడి ధర్నా

తర్లుపాడు గ్రామానికి చెందిన సయ్యద్ అల్లాబాషా కుమార్తె రహేమాన్ డీఎస్సీ పరీక్షలు రాసేందుకు రెసిడెన్సీ సర్టిఫికెట్‌కు ఈ నెల 1న దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తును పరిశీలించిన వీఆర్‌వో విజయ్‌భాస్కర్‌రెడ్డి నివేదికను తహసీల్దార్ కార్యాలయానికి అందజేశారు. జూనియర్ అసిస్టెంట్ వీఆర్‌వో పంపిన సర్టిఫికెట్‌ను పరిశీలించి 3న సంతకం చేసి డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్‌కు ఫైల్ పంపారు. ఈయన పరిశీలించి సంతకం చేసి తహసీల్దార్‌కు పంపించారు. తహసీల్దార్ జయవర్ధన్ తన వద్దనే ఫైల్ నిలిపివేశాడు. దీంతో అల్లాబాషా తహసీల్దార్‌ను కలిసి సంతకం పెట్టాలని కోరారు. రూ.500 ఇస్తేనే సంతకం చేస్తానంటూ చెప్పాడు. విద్యార్థులు చదువుకునేందుకు కూడా ఎందుకు రూ.500 ఇవ్వాలని అల్లాబాషా తహసీల్దార్‌తో వాగ్వివాదానికి దిగాడు. దీంతో తహసీల్దార్ సంతకం పెట్టేది లేదంటూ ఫైల్ విసిరికొట్టి 'నీ ఇష్టం వచ్చిన చోట చెప్పుకో' అంటూ హెచ్చరించాడు. ఈ విషయం తెలుసుకున్న అధికార పార్టీ నాయకులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. 'అవినీతి తహసీల్దార్ డౌన్ డౌన్' అంటూ పెద్దఎత్తున ఆందోళన చేశారు. ఎట్టకేలకు తహసీల్దార్ ధర్నా చేస్తున్న టీడీపీ నాయకులకు వద్దకు వచ్చి తొలత ఆవేశంలో సంతకం చేయను అని అన్నాను.. అనంతరం సంతకం చేసి ఇస్తానంటూ నాయకులతో చర్చించారు. నాయకుల సమక్షంలోనే సంతకం చేసి అల్లాభాషాకు అందజేశారు. ధర్నా చేసే క్రమంలోనే టీడీపీ నాయకులు తహసీల్దార్‌పై సబ్‌కలెక్టర్ వెంకట త్రివినాగ్‌కు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే విషయం ఉన్నతాధికారులకు చేరిందని తెలియడంతో 3వ తేదీనే సంతకం చేసి ఇచ్చినట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రం డేట్ మార్చి ఇవ్వడం గమనార్హం. తాను ఈ సీటులోకి రావడానికి చేతి చమురు వదిలించుకున్నట్లు తహసీల్దార్ చెప్పడం కొసమెరుపు. ఈ ధర్నాలో టీడీపీ మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపురెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పి.గోపినాథ్‌చౌదరి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అఫ్రోజ్, సయ్యద్ పీరా, పొదిలి కృష్ణ, జనసేన నాయకులు ముప్పా సురేష్, జి.బాలరాజు, సిద్ధం భాస్కర్‌తో పాటు మరో 20 మంది టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయనో బాధ్యతాయుతమైన అధికారి. కిందివారు తప్పుచేస్తే మందలించాల్సిన బాధ్యత ఆయనదే. అయితే విద్యార్థుల రెసిడెన్స్ సర్టిఫికెట్‌పై సంతకం పెట్టడానికి చిల్లర రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేయడం వివాదస్పదమైంది. చివరకు ఆయన కార్యాలయం వద్దే ధర్నాచేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో కొద్దిసేపు వాగ్వాదం అనంతరం నిరసనకారుల సమక్షంలోనే ఆయన ఫైల్‌పై పాతడేట్‌తో సంతకం చేయడం గమనార్హం. ఈ హైడ్రామా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద చోటుచేసుకొంది.


నిరసనకారులతో మాట్లాడుతున్న తహసీల్దార్

నవరాత్రి వేడుకల్లో అశ్లీల నృత్యాలు

కంభం, అక్టోబరు 4 : దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం కంభం అమ్మవారిశాల ఆవరణలో గతంలో ఎన్నడూలేని విధంగా అశ్లీల నృత్యాల రికార్డింగ్ డ్యాన్సులు కలకలం సృష్టించాయి. దసరా సందర్భంగా నవరాత్రులు అమ్మవారిశాల ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథ, బుర్రకథలు వంటివి ఏర్పాటు చేస్తుంటారు. కానీ గురువారం రాత్రి అశ్లీల నృత్యాల రికార్డింగ్ డ్యాన్సులు ఏర్పాటు చేశారు. దీంతో కుర్రకారు కేరింతలు కొట్టినా గ్రామపెద్దలు మాత్రం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఎలా అనుమతి ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు. దసరా నవరాత్రులలో భక్తిభావంతో కూడిన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలే గాని ఇలాంటివి చేయడం తగదని భావిస్తున్నారు.

పత్తి వ్యాపారిపై కేసు నమోదు

గిద్దలూరు, అక్టోబరు 4 : తూకాలలో అవకతవకలకు పాల్పడుతూ పత్తి కొనుగోలు సమయంలో మోసం చేస్తున్నాడని కొమరోలు మండలం వెంకటయ్య అనే పత్తి వ్యాపారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. రాచర్ల మండలం చోళ్లవీడు గ్రామానికి చెందిన పలువురు రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తూకంలో మోసానికి పాల్పడుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాలం చెల్లిన ఔషధాల అమ్మకంపై ఫిర్యాదు


కాలం చెల్లిన ఔషధాన్ని చూపుతున్న బాధితుడు

కంభం, అక్టోబరు 4 : కంభంలోని పలు మెడికల్ దుకాణాల్లో కాలం చెల్లిన మందులను విక్రయిస్తున్నారు. డాక్టర్ చీటిలేని వారికి కూడా ఏ మందులు అడిగినా ఇస్తున్నారు. ఎవరైనా మెడికల్ షాపులలో టానిక్, మాత్రలు తీసుకుంటే తప్పనిసరిగా వాటి తయారీ తేదీ, గడువు ముగింపు తేదీ గమనించుకోవాలి. అయితే కంభంలో మాత్రం కాలం చెల్లిన వాటిని కూడా అమ్ముతున్నారని పలువురు బాధితులు వాపోతున్నారు. కంభంకు చెందిన షేక్ నదీమ్ తన కుమార్తెకు జ్వరం, దగ్గు రావడంతో బస్టాండ్ సమీపంలోకి ఓ మెడికల్ దుకాణానికి వెళ్లి సిరప్ తెచ్చాడు. ఆ మందును కుమార్తెకు వేసే ముందు డేట్‌ను పరిశీలించాడు. 4 నెలలక్రితమే కాలం చెల్లినట్లు గుర్తించి, వెంటనే షాపు యజమానిని ప్రశ్నించాడు. నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో డ్రగ్స్ కంట్రోల్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. పట్టణంలోని పలు మెడికల్ దుకాణాల్లో ఇష్టానురీతిన నకిలీ మందులు విక్రయిస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా డ్రగ్స్ అధికారులు దుకాణాల్లో తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్సై అనిల్‌కుమార్

మార్కాపురం, అక్టోబరు 4: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పెద్దారవీడు ఎస్సై పి.అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై అనిల్‌కుమార్ మాట్లాడుతూ ర్యాగింగ్‌లాంటి విష క్రీడలకు దూరంగా ఉండాలన్నారు. ఒక్కసారి ఇలాంటి కేసుల్లో ఇరుక్కుంటే జీవితాన్ని సర్వనాశనం చేసుకున్నట్లే అన్నారు. అంతేకాక డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రంగనాయకులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ వీవీ అనిల్‌కుమార్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూముల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

పొదిలి, అక్టోబరు 4 : పంటకాలువలు, వాగులు ప్రభుత్వ స్థలాల ఆక్రణదారులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రమేష్ కోరారు. నాలుగు రోజులుగా ట్రాఫిక్ సమస్యల్లో భాగంగా ఆక్రమణ తొలగింపులో పలువురు వ్యాపారులు పూర్తిగా జీవనోపాధి కోల్పోయారన్నారు. ఆక్రమణల తొలగింపులో జీవనోపాధి కొల్పోయిన చిరువ్యాపారులకు ఉపాధి కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నగపంచాయతీ కమిషనర్ శ్రీనివాసరావును కోరారు. రోడ్డు అంచుల ఆక్రమణలతోపాటు ప్రభుత్వ స్థలాలను యథేచ్ఛగా ఆక్రమించుకున్నవారిపై కూడా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

చెరువు అలుగు వద్ద ఆక్రమణల తొలగింపు


అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న రెవెన్యూ, పోలీసు అధికారులు

మార్కాపురం, అక్టోబరు 4: మార్కాపురం చెరువు అలుగు సమీపంలో నీటి పారుదలశాఖకు చెందిన స్థలాలను అక్రమించి తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న నివాసాలను రెవిన్యూ అధికారులు శుక్రవారం తొలగించారు. నెల రోజులుగా ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చినా పట్టించుకోకపోవడంతో అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు తహసీల్దార్ చిరంజీవి తెలిపారు. స్థానికుల నుంచి ప్రతిఘటన ఎదురు కావడంతో రెవెన్యూ, నీటిపారుదలశాఖ అధికారులు పోలీసుల సహాయం తీసుకున్నారు. ఎక్సకవేటర్‌తో తాత్కాలిక రేకుల షెడ్లను తొలగించారు. ప్రభుత్వ స్థలాల్లో ఇష్టారీతిన నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తహసిల్దార్ చిరంజీవి తెలిపారు.

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తాం

- ఎమ్మెల్యే నారాయణరెడ్డి
- రెండు ఇంద్ర బస్సులు ప్రారంభం


బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం, అక్టోబరు 4: ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో మార్కాపురం డిపోకు కేటాయించిన రెండు ఇంద్ర ఏసీ బస్సులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రెండు నూతన ఇంద్ర బస్సులను హైదరాబాద్‌కు నడుపుతారన్నారు. మార్కాపురం నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను కేటాయించామన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం ఏఎస్ నరసింహులు, టీడీపీ నాయకులు, ఆర్టీసీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ

ఎక్సైజ్ ఏఈఎస్ బాలయ్య


మాట్లాడుతున్న బాలయ్య

మార్కాపురం, అక్టోబరు 4: మార్కాపురం డివిజన్ పరిధిలో 68 మద్యం దుకాణాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ దాసరి బాలయ్య తెలిపారు. స్థానిక ఏఈఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మార్కాపురం సర్కిల్ పరిధిలో 13, ఎర్రగొండపాలెం పరిధిలో 13, గిద్దలూరులో 13, కంభం 10, కనిగిరిలో 19 దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. వాటిల్లో రూ.55 లక్షల శ్లాబులో 24, రూ.65 లక్షల శ్లాబులో 44 దుకాణాలు న్నాయన్నారు. ఈ నెల 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 11వ తేదీన లాటరీ తీస్తామన్నారు. 12 నుంచి దుకాణాలు ప్రారంభించ వచ్చన్నారు. రెండేళ్ల కాలపరిమితికి దుకాణాలను నడుపుకోవచ్చన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రిడ్ మోడ్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. బడి, గుడి, వైద్యశాలలకు 100 మీటర్ల దూరంలో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు. దుకాణాల నిర్వాహకులు నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం ఎక్సైజ్ సీఐ ముక్కు వెంకటరెడ్డి, స్క్వాడ్ సీఐ గౌస్‌బాషాలు పాల్గొన్నారు.

మంచినీటి కోసం రోడ్డెక్కిన ప్రజలు


నిరసన తెలుపుతున్న బీసీ కాలనీ వాసులు

తర్లుపాడు, అక్టోబరు 4: తర్లుపాడులోని రైల్వేగేటు వద్దనున్న బీసీ కాలనీకి గత 10 రోజుల నుంచి మంచినీరు రావడం లేదు. దీంతో ప్రజలు నానా అవస్థలకు గురవుతున్నారు. కాలనీకి నీటి సరఫరా చేసే డీప్‌బోరు మరమ్మతులకు గురికావడంతో కాలనీ వాసులకు మంచినీటి ఇక్కట్లు తప్పడంలేదు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో విధిలేని పరిస్థితుల్లో తర్లుపాడు వద్దనున్న ట్యాంకు వద్దకు వచ్చి తోపుడు బండ్లు, ఆటోలు, రిక్షాలలో నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ కాలనీ వాసులు రెక్కాడితే డొక్కాడని వారు. నీటి కోసం పనులు మానుకొని నీరు తెచ్చుకోవాల్సి వస్తోందని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నాయుడుపల్లె కాలనీకి మంచినీటి సరఫరా చేయాలని కోరుతున్నారు.

పిడుగు పాటుకు ఎద్దు మృతి

- రైతు కూలికి గాయాలు


ప్రమాదంలో మృతి చెందిన ఎద్దు

పెద్దదోర్నాల, అక్టోబరు 4: పిడుగుపాటుకు గురై సేద్యపు ఎద్దు మృతి చెందగా, రైతు కూలి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన మండలంలోని పెద్దబొమ్మలాపురం గ్రామం పొలాల్లో గురువారం సాయంత్రం చోటు చేసుకోగా, శుక్రవారం వెలుగు చూసింది. ఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బొమ్మలాపురం గ్రామానికి చెందిన గాలి నారాయణరెడ్డి ఎద్దులను రైతుకూలి రామానాయుడు పొలంలో సేద్యం చేసిన అనంతరం మధ్యాహ్నం మేతకు వదిలాడు. ఆ సమయంలో మబ్బులు పట్టి వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఎద్దు సమీపంలో ఉన్నపళంగా పిడుగు పడింది. దీంతో ఆ ఎద్దు అక్కడికక్కడే మృతి చెందగా కొంత దూరంలో ఉన్న రామానాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. పొరుగున ఉన్న రైతులు గమనించి 108కి సమాచారం ఇచ్చారు. క్షతగాత్రున్ని వైద్య చికిత్సల కోసం అంబులెన్స్ వాహనంలో కర్నూలుకు తరలించినట్లు తెలిపారు. ఎద్దు విలువ రూ..80,000లు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

ఆకట్టుకున్న అమ్మవారి అలంకరణలు



మార్కాపురంలో ఆదిలక్ష్మిగా రాజ్యలక్ష్మి అమ్మవారు, బ్రహ్మచారిణిగా జగదాంబ

మార్కాపురం వన్‌టౌన్, అక్టోబరు 4 : దసరా శరన్నవరాత్రులు మార్కాపురం పట్టణంలో వైభవంగా భక్తజన రంజకంగా నిర్వహిస్తున్నారు. స్థానిక లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మీ అమ్మవారు ఆదిలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శివాలయంలో జగదాంబ బ్రహ్మచారిణి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. వాసవి కాన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.

కౌమారీదేవి అలంకరణలో

పొదిలి : దసర శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవరోజు శుక్రవారం అమ్మవారు కౌమారీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవమూర్తులను పూలతో ప్రత్యేకంగా అంకరించారు. మూలవిరాట్‌ను వెండి చీరతో అలంకరించారు. మహాలక్ష్మమ్మ దేవాలయంలో, నిర్మామహేశ్వర దేవాలయంలో, పొదిలమ్మ దేవాలయంలో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారు.

శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అమ్మవారు

పెద్ద దోర్నాల : స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం, మోట్ల మల్లికార్జున పురం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో, తిమ్మాపురం చౌడేశ్వరీ దేవాలయంలో శుక్రవారం అమ్మవారు శ్రీరాజరాజేశ్వరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా పండుగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న దేవి నవరాత్రుల్లో భాగంగా రెండవరోజు ఆయా ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీ బ్రహ్మచారిణిగా

త్రిపురాంతకం : దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీబాలాత్రిపురసుందరీదేవి అమ్మవారు రెండోరోజు శ్రీబ్రహ్మచారిణి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారికి, చిన్నమస్తాదేవికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. రాత్రికి అమ్మవారికి హంసవాహనంపై ఆలయ ఉత్సవం నిర్వహించారు. శనివారం చంద్రఘంట అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

కంభం : స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కోటసత్యమాంబదేవి అమ్మవారు అంబా భవానిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామిని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హంస వాహనంపై గోవిందుడు

కొమరోలు : కొమరోలులోని శ్రీ భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో దసరా బ్రహోత్సవాల ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం హంసవానంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ధర్మకర్త దేవర రమేష్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. స్థానిక శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారిశాలలో శుక్రవారం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారికి పోలెపల్లి రామారావు, సుబ్బరత్నమ్మ, పోలెపల్లి ప్రవీణ్ కుమార్, సౌజన్యలు పట్టువస్త్రాలు పూలు సమర్పించారు.




కొమరోలులో హంసవాహనంపై వేంకటేశ్వరుడు, కంభంలో అన్నపూర్ణగా, త్రిపురాంతకంలో బ్రహ్మచారినిగా అమ్మవారు

అవీ..ఇవీ..

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కొమరోలు, అక్టోబరు 4 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10.30 గంటలకు సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ కామూరి అమూల్య అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి తెలిపారు. సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు తగు సమాచారంతో హాజరుకావాలన్నారు.

అనాథలకు అన్నదానం

గిద్దలూరు, అక్టోబరు 4 : పట్టణంలోని సంజీవిని అనాథ వృద్ధాశ్రమంలో శ్రీ వివేకానంద కళాశాలకు చెందిన 1983-85-88 పూర్వ విద్యార్థులు అన్నదానం చేశారు. అలాగే దాత పువ్వాడి ప్రసాద్ ద్వారా 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు శోభన్‌బాబు, హనుమంతరెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ


సూపర్ మార్కెట్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు

గిద్దలూరు, అక్టోబరు 4 : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వృత్తివిద్య శిక్షణ నైపుణ్యాల్లో భాగంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వర సూపర్ మార్కెట్‌లో పది, ఇంటర్ విద్యార్థులకు స్టోర్ మేనేజ్‌మెంట్, వ్యాపార లక్షణాలు, బాధ్యతలు, ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లు తదితర విషయాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షణ విభాగం సమన్వయకర్త శ్రీనివాసరావు, సూపర్ మార్కెట్ అధినేత శ్రీదేవి, వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

కొమరోలు ఎంపీడీవోగా మస్తాన్‌వలి

కొమరోలు, అక్టోబరు 4 : కొమరోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సయ్యద్ మస్తాన్‌వలిని ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా నియమించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో దేవండ్ల నరసయ్య అర్ధవీడుకు బదిలీపై వెళ్లడంతో కార్యాలయానికి బదిలీపై వచ్చిన ఏవోను ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా నియమించారు.

పంచాయతీరాజ్ నూతన ఏఈగా రామకృష్ణ



బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ, షాజీదా

పొదిలి, అక్టోబరు 4 : పొదిలి నూతన పంచాయతీరాజ్ ఏఈఈగా వై.రామకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ రాజ్‌లో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలను కోరారు. అదే విధంగా నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా షేక్ షాజీదా బాధ్యతలు చేపట్టారు. గతంలో కొనకనమిట్ల డీటీగా, ఎఫ్ఏసీలో మండల తహసీల్దార్‌గా ఆమె పని చేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా పొదిలికి వచ్చారు.

ఎంపీడీవోను కలిసిన టీడీపీ నాయకులు


ఎంపీడీవోను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

ఎర్రగొండపాలెం(పుల్లలచెరువు), అక్టోబరు 4: ఎర్రగొండపాలెం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన బి శ్రీనివాసరావును టీడీపీ మండల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కలిసి మండలంలో చేపట్ట వలసిన అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య, టీడీపీ మండల నాయకులు బాల కోటయ్య, మహేష్‌నాయుడు, కొత్తమాసు సుబ్రహ్మణ్యం శ్రీశైలం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి


మంత్రి లోకేష్‌తో అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, అక్టోబరు 4 : రాష్ట్రమంత్రి నారాలోకేష్‌ను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని లోకేష్ కార్యాలయం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి చర్చించారు. నియోజక వర్గంలోని గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనిపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పిల్లి మాణిక్యాలరావుకు అభినందనలు

గిద్దలూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీడ్ క్యాప్ ఛైర్మన్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన పిల్లి మాణిక్యాలరావుకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తాడేపల్లిలోని లీడ్ క్యాప్ కార్యాల యంలో బాధ్యతలు స్వీకరించిన మాణిక్యాలరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

యాప్ సేవలు సద్వినియోగం చేసుకోండి

మార్కాపురం రూరల్ : రైతులు సాగు చేస్తున్న పంటలకు సోకేతెగుళ్ల నివారణకు ప్రభుత్వం యాప్ ద్వారా అందించే సలహాలు, సూచనలను తప్పనిసరిగా పాటించాలని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ బృందం డైరెక్టర్ సన్ని శేఖర్ ఆనంద్ రైతులను కోరారు. మండలంలోని తిప్పాయిపాలెం గ్రామ రైతుసేవా కేంద్రంలో శుక్రవారం ఉద్యానవన శాఖ అధికారి రమేష్ అధ్యక్షతన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల సాగులో రైతులు ఆచరిస్తున్న సస్యరక్షణ చర్యల గురించి, మిరప పంటలో రైతులు ఎదుర్కొం టున్న సమస్యల గురించి అడిగి తెలుసుకు న్నారు. ప్రభుత్వం పంటలలో తెగుళ్ల, పురుగుల నివారణ సంబంధించి ఎన్‌పీఎస్ఎస్ యాప్ రూపొందించిందని దానిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ప్రత్యేకమైన యాప్‌లో రైతులు పంటలలో సమస్యలను పోటోలు తీసి పంపడం ద్వారా వాటికి నివారణ చర్యలను తెలియజేస్తారన్నారు. ఆ సూచనల ప్రకారం పంటలకు పురుగు, బలం మందులను ఉపయోగించుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో కేంద్ర బృందం ప్రతినిధులు సంయుక్త, మేఘన, రైతుసేవా కేంద్రం సిబ్బంది శివశంకర నాయక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

- గిద్దలూరు : మండలంలోని గడికోట, చట్రెడ్డిపల్లి రైతుసేవా కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న (విత్తనోత్పత్తి) సాగుచేసే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుంచి ఒప్పందాలు చేసుకోవాలన్నారు. ఎకరాకు ఎంత దిగుబడి, క్వింటా ఎంత ధరకు కొనుగోలు అనే అంశాలపై రైతులు రాతపూర్వకంగా కంపెనీల నుంచి ఒప్పందాలు తీసుకోవాలని, సూచించారు. ఉద్యానశాఖ అధికారి విష్ణుప్రియ, మాజీ సర్పంచ్ రామసుబ్బయ్య, రంగస్వామి, గ్రామ వ్యవసాయ సహాయకులు రాణాప్రతాప్‌నాయక్, పశుసంవర్ధక సహాయకులు రఘు తదితరులు పాల్గొన్నారు.

పైర్లకు ఈకేవైసీ తప్పనిసరి

కొనకనమిట్ల : ఈక్రాప్ నమోదు చేసుకున్న రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని దర్శి వ్యవసాయ సహాయసంచాలకులు కె.బాలజీనాయక్ అన్నారు. మండలంలోని పెదారికట్ల, వాగుమడుగులో శుక్రవారం పర్యటించారు. గత నెలలో చేసిన ఈక్రాప్ బుకింగ్ రైతులు సరిగా చేయించుకున్నారా?, లేదా? అని ఆయన గ్రామాలలో పర్యటించి పంటలను పరిశీలించారు. ఈకేవైసీ చేయించుకోని రైతులు ఈ నెల 7వ తేదీ లోపు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఈయన వెంట ఏవో ప్రసన్నరంగలక్ష్మి పాల్గొన్నారు.

కూరగాయల సాగుపై దృష్టి సారించాలి

దొనకొండ, అక్టోబరు 4: పండ్ల తోటలు, కూరగాయలు, ఆకుకూరలు సాగుపై రైతులు దృష్టి సారించాలని జిల్లా రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏపీఎం జె.నారాయణరావు సూచించారు. శుక్రవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో మండల రైతు ఉత్పత్తిదారుల సంస్థ సర్వసభ్య సమావేశం ఏపీఎం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. నారాయణరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతు ఉత్పత్తిదారుల సంస్థ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెమ్మసాని రాములు, ఉపాధ్యక్షుడిగా కిలారి లక్ష్మీనర సింహ, కార్యదర్శిగా ఫణిదపు వీరాంజనేయులు, ఉపకార్యదర్శిగా కాటే చెన్నకేశవులు, కోశాధికా రిగా బి.నాగేశ్వరరావు మరో పదిమంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీసీ ప్రసన్నకుమార్, రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

పామూరు, అక్టోబరు 4: వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక కందుకూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన ఏఆర్‌కే మోటార్ సైకిల్ షోరూంను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. షోరూం నిర్వాహకులైన సయ్యద్ అమీర్‌బాబు, ఇర్రి కోటిరెడ్డి, గోళ్ల వీరబాబును అభినందించారు.

నేడు పడమర గంగవరంలో వైద్యశిబిరం

కురిచేడు, అక్టోబరు 4: మండలంలోని పడమర గంగవరం గ్రామంలో శనివారం వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వైద్య శిబిరం ఏర్పాటుచేయాలని సభ్యులు కోరినట్టు తెలిపారు. ఎంపీడీవో ఆదేశాల మేరకు వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాచైతన్యంతోనే సమాజంలో మార్పు

సీఎస్‌పురం(పామూరు), అక్టోబరు 4: ప్రజల్లో చైతన్యంతోనే సమాజంలో మార్పు వస్తుందని ఐక్యవేదిక కన్వీనర్ ఈర్ల కొండయ్య అన్నారు. శుక్రవారం స్థానిక నారాయణస్వామి కాంప్లెక్స్‌లో జరిగిన ప్రజాసంఘాల ఐక్య వేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత, మహిళలు సామాజిక స్పృహ కోల్పోతున్నారని, వారిలో చైతన్యం రావాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అవినీతిని నిరోధించాలన్నారు. కార్యక్రమంలో ఊసా వెంకటేశ్వర్లు, ఎం.రత్నారెడ్డి, ఏసురత్నం, ఏ.వెంకటేశ్వర్లు, బి.యేసు, థామస్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సుమన్‌ను కలిసి గ్రామాల్లో జూదంను అరికట్టాలని కోరారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

పామూరు అక్టోబరు 4 : మండలంలోని తిరగళదిన్నె బీసీ కాలనీలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్టు టీడీపీ బూత్ ఇన్‌చార్జ్ ఆవుల రమణమ్మ అన్నారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, టీడీపీ మండల నాయకుల సహకారంతో బోరు వేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆవుల సుబ్బయ్య, మండ్ల మల్లికార్జున, మల్లేబోయిన శివయ్య, పాడే విజయ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలి

పామూరు, అక్టోబరు 4: ఉచిత ఇసుకను సరఫరా చేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి కె.మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఉచిత ఇసుక విధానం అమలు చేయాలని శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక మున్నిడాడి సెంటర్‌లో జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులకు పైగా కావస్తున్న ఉచిత ఇసుక విధానం అమలు కాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీహెచ్ వెంకటేశ్వర్లు, కె.శంకర్, ఖాశీంసాహెబ్, వై.వీర నారాయణ, పి.రామయ్య, షేక్ మహబూబ్‌పీరా, తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల పని కల్పనకు చర్యలు

వెలిగండ్ల, అక్టోబరు 4: గ్రామాల్లోనే పనులు కల్పించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఏపీవో శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మండలంలోని మొగళ్ళూరు, మరపగుంట్ల పంచాయతీలలో శుక్రవారం జరిగిన గ్రామ సభలలో ఆయన మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 'ఉపాధి' కింద వంద రోజుల పని కల్పిస్తున్నట్టు చెప్పారు. గ్రామాల్లో చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు, మొక్కల పెంపకం వంటి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ముత్తిరెడ్డి, కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, బాస్కర్ రెడ్డి, ఒంగోలు శ్రీను, సర్పంచ్ యడ్ల కొండా రెడ్డి, సాన జయపాల్ రెడ్డి, నరేంద్ర ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

లిడ్‌క్యాప్ చైర్మన్‌ను కలిసిన ప్రతాప్‌కుమార్

వెలిగండ్ల, అక్టోబరు 4: లిడ్‌క్యాప్ చైర్మన్‌గా పిల్లి మాణిక్యరావు శుక్రవారం తాడేపల్లిలో బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మండలంలోని గుడిపాటిపల్లికి చెందిన టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్‌కుమార్ మాణిక్యరావును మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువ కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

షెడ్ల నిర్మాణంపై రైతులకు అవగాహన

తాళ్లూరు, అక్టోబరు 4: మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మంజూరై నిర్మించనున్న గోకులం షెడ్ల నిర్మాణాలపై శుక్రవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏపీవో మురళీ మాట్లాడుతూ మండలంలో 25 షెడ్లు మంజూరయ్యాయని చెప్పారు. ఒక్కో షెడ్డుకు రూ.2.30 లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఈసీ ప్రసాద్, టీఏలు రమేష్, గురుబాబు, కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఏజెంట్ల నిరసన

కనిగిరి, అక్టోబరు 4: ఏఆర్డీఏ ఏకపక్ష నిర్ణయాలు వ్యతిరేకించాలని ఎల్ఐసీ జోనల్ కమిటీ సభ్యులు కొండయ్య పిలుపునిచ్చారు. యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎల్ఐసీ శాటిలైట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెంట్ల యూనియన్‌తో సంప్రదింపులు జరుపకుండా ఐఆర్డీఏ అక్టోబర్ 1నుంచి నూతన ఎల్ఐసీ పాలసీ విధానాలను తీసుకొచ్చిందన్నారు. వీటితో ఏజెంట్లకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. అఖిలభారత ఎల్ఐసీ యూనియన్ కమిటీ పిలుపు మేరకు ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. ఐఆర్డీఏ విధానాల్ని వెనక్కి తీసుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏజెంట్ల యూనియన్ నాయకులు వీకే రావు, అనూక్, కైపు వెంకటేశ్వర్లు, మీనిగ మధుసూదన్‌రావు, నీరుకట్టు శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లకే దెబ్బతిన్న రోడ్లు

- గత ప్రభుత్వంలో నాసిరకంగా నిర్మాణం
- సిమెంట్ లేచి కంకర బయటపడిన వైనం
- గుంతలమయం కావటంతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



కంకరలేచిన అంతర్గత రోడ్డు



గుంతలు పడటంతో పూతపూసిన రోడ్డు

దర్శి, అక్టోబరు 4: గత వైసీపీ ప్రభుత్వంలో సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. దీంతో నాలుగు సంవత్సరాలకే దెబ్బతిన్నాయి. కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైంది. దర్శి-కురిచేడు ప్రధాన రహదారిలో సుమారు రూ.3 కోట్ల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మించారు నాలుగు సంవత్సరాలు పూర్తికాకముందే ఆ రోడ్డు అనేకచోట్ల గుంతలు పడ్డాయి. పలుచోట్ల నెర్రలిచ్చాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు తమ తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు గుంతలకు సిమెంట్ పూతలు వేశారు. నెర్రలిచ్చిన చోట తారుతో పూత పూశారు.



దర్శి-కురిచేడు మార్గంలో దెబ్బతిన్న సీసీ రోడ్డు

దర్శి పట్టణంలో నిర్మించిన అంతర్గత రోడ్లు కూడా దెబ్బతిన్నాయి. పలుచోట్ల అంతర్గత రోడ్లు సిమెంట్ పూర్తిగా లేచిపోయి కంకర బయటపడింది. గత వైసీపీ హయాంలో పట్టణంలో సుమారు రూ.6 కోట్లతో అంతర్గత రోడ్లు వేశారు. ఆసమయంలో వేసిన రోడ్లన్నీ అధ్వానంగా మారటంతో ప్రజలు ఆ వీధుల్లో తిరిగేందుకు వీలులేక ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 20 సంవత్సరాలు పటిష్టంగా ఉండాల్సిన సీసీ రోడ్లు నాలుగు సంవత్సరాలకే దెబ్బతినటం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీ పాలనలో జరిగిన సీసీ రోడ్ల నాసిరకం నిర్మాణాలపై ప్రజలు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

వైభవంగా సాగుతున్న శరన్నవరాత్రులు


- గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



దర్శిలో గాయత్రీదేవిగా పూజలందుకుంటున్న అమ్మవారు



పామూరు: గాయత్రిదేవి అలంకరణలో పార్వతీదేవి



దొనకొండ: గాయత్రిదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



పీసీపల్లి: భ్రమరాంభికా దేవీగా అమ్మవారు

దర్శి, అక్టోబరు 4: మండలంలో శరన్నవరాత్రులు వైభవంగా సాగుతున్నాయి. అందులోభాగంగా శుక్రవారం దర్శి పట్టణంలోని కనకదుర్గమ్మ ఆలయం, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, పోలేరమ్మ గుడి, దద్దాలమ్మ తదితర ఆలయాల్లో అమ్మవారు గాయత్రీదేవిగా దర్శనమిచ్చి భక్తుల పూజలందుకు న్నారు. మహిళలు అధికసంఖ్యలో ఆలయాలకు వెళ్లి పొంగళ్లు పొంగించి మొక్కులు తీర్చుకున్నారు.

పామూరులో

పామూరు: దసరా నవరాత్రుల వేడుకల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం స్థానిక శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానంలో గణపతి, కలశపూజ, హోమాలు నిర్వహించారు. అమ్మవారిని శ్రీలక్ష్మీదేవిగా అలంకరించారు. శ్రీవల్లీదేవి సమేత భుజంగేశ్వరస్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాలు సందర్భంగా పార్వతీ అమ్మవా రు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా భక్తులు ప్రత్యేకంగా దీపాలు వెలిగించి పూజలు చేశారు.

దొనకొండలో..

దొనకొండ, అక్టోబరు 4: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో శ్రీ ఈశ్వరాంబ అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శత నామవాళి కుంకుమ పూజలు, శ్రీగాయత్రి మహామంత్రాన్ని పఠించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

భ్రమరాంభికాదేవిగా అమ్మవారు

పీసీపల్లి, అక్టోబరు 4: మండలంలోని పెదయిర్లపాడు మల్లేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం అమ్మవారు భ్రమరాంబికాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అష్టోత్తర పూజ, లలితసహస్రనామ పూజ, శ్రీచక్ర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

తాగునీటికి తప్పని పాట్లు

- పలుగ్రామాలకు నిలిచిపోయిన ఎన్ఏపీ నీరు
- పట్టించుకోని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు



తమ్మలూరులో కుళాయి వద్ద నీటి కోసం ఉంచిన బిందెలు


ముండ్లమూరు, అక్టోబరు 4: మండలంలోని పలు గ్రామాలకు దర్శి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి సరఫరా అవుతున్న ఎన్ఏపీ (నెదర్లాండ్) నీరు 15 రోజులుగా నిలిచిపోయింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు గొంతు తడుపుకొనేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. ఆర్థిక స్థోమత ఉన్నవారు మాత్రం మినరల్ వాటర్ కొనుగోలు చేసి దప్పిక తీర్చుకుంటున్నారు. స్థోమత లేనివారు మాత్రం ఆయా గ్రామాల్లో ఉన్న బోరింగ్‌ల వద్దకు వెళ్ళి దాహం తీర్చుకుంటున్నారు. పట్టించుకోవాల్సిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఆవైపు కూడా కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ ఏడాది ఎగువ ప్రాంతమైన కర్నాటకలో వర్షాలు పడి నాగార్జున సాగర్ నిండిపోయింది. దర్శిలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పూర్తి స్థాయిలో నింపారు. ముండ్లమూరు మండల ప్రజలు మాత్రం తాగునీటికి పడరానిపాట్లు పడుతున్నారు. మండలంలో దాదాపు 21 పంచాయతీలు ఉండగా, 53 గ్రామాలు ఉన్నాయి. అందులో కేవలం 15 గ్రామాలు తప్ప మిగతా గ్రామాలకు ఎన్ఏపీ నీరు సక్రమంగా సరఫరాలో చేయటంలో అధికారులు విఫలమయ్యారు. తమ్మలూరు, నాయుడుపాలెం, ఉమా మహేశ్వర అగ్రహారం, పూరిమెట్ల, భీమవరం, ఈదర, సింగనపాలెం, శంకరాపురం, పోలవరం, నూజెండ్లపల్లి, భట్లపల్లి గ్రామాలకు సక్రమంగా సరఫరా కావడం లేదు. సింగనపాలెంలో మాత్రం ఏడాదిన్నరగా ఎన్ఏపీ నీరు రావడంలేదు. గ్రామానికి సరఫరా అయ్యే పైపులైన్‌లు పగిలిపోవడంతో ఈపరిస్థితి ఏర్పడింది. దోర్నపువాగులో ఉన్న పైపులైన్‌లు ఇసుక అక్రమార్కులు తవ్వకాలు జరపటంతో అవి పగిలిపోయాయి. ఏడాదిన్నర కాలమైనా ఇంతవరకు మరమ్మతులకు నోచుకోక పోవటంతో గ్రామానికి ఎన్ఏపీ నీరు సరఫరా కావడం లేదు. శంకరాపురం, నూజెండ్లపల్లి, పోలవరం గ్రామాలకు ఎన్ఏపీ నీరు వదలటమే మరచిపోయారు. కేవలం పులిపాడు, ఉల్లగల్లు, పసుపుగల్లు, ముండ్లమూరు, వేంపాడు గ్రామాలకు మాత్రమే ఎన్ఏపీ నీరు సరఫరా అవుతుంది. అది కూడా రెండు మూడు రోజులు మాత్రమే సరఫరా అవుతోంది.

పైపులైన్‌లు పగిలి వృధాగా పోతున్న నీరు

పైపులైన్‌లు పగిలిపోవడంతో మండలంలోని పలు గ్రామాలకు ఎన్ఏపీ నీరు సక్రమంగా రావడంలేదు. సంబంధిత అధికారులు పట్టించుకోక పోవటంతో ఎగువ ప్రాంత గ్రామాలకు నీరు చేరటం లేదు. పలు చోట్ల వాగుల మీదుగా పైపులైన్‌లు వెళ్ళటం, అక్కడ పైపులైన్ పగిలి కలుషిత నీరు సరఫరా అవుతుంది. దీంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు.

కొరవడిన అధికారుల పర్యవేక్షణ



సింగనపాలెంలో అలంకారప్రాయంగా మారిన రక్షిత మంచినీటి ట్యాంక్

మండలంలోని సరఫరా అవుతున్న ఎన్ఏపీ నీరు సక్రమంగా ఆయా గ్రామాలకు చేరుతున్నాయా? లేదా? అనేది ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పర్యవేక్షించాలి. అయితే, వారు ఆ సంగతే మరచిపోయారు. ఎక్కడైనా లీకు పడిందని ఆయా గ్రామాల ప్రజలు చెబితే గాని వర్కర్స్ అక్కడకు వచ్చి పనులు చేయటం లేదు. ఎయిర్ వాల్వ్ దెబ్బతినటం, శిథిలావస్థకు చేరిన పైపులైన్‌లు ఉండటంవల్ల తాగునీరు సక్రమంగా గ్రామాలకు చేరుకోవటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

ఉన్నత విద్య చదివి.. చెడు వ్యసనాలకు బానిసలై..



స్వాధీనం చేసుకున్న గంజాయి

- గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకుల అరెస్టు

అద్దంకి, అక్టోబరు 4: గంజాయి అమ్మకాలు చేస్తున్న నలుగురిని అద్దంకి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.7,200 విలువైన కిలో 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇందుకుసంబంధించిన వివరాలను అద్దంకిటౌన్ సీఐ కృష్ణయ్య శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో వెల్లడించారు. తాళ్లూరుకు చెందిన చేజర్ల ఫణిధర్ అద్దంకి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన హన్విక పెట్ స్పా అండ్ క్లినిక్ నిర్వహిస్తున్నాడు. అద్దంకి పట్టణంలోని భవానీ సెంటర్‌కు చెందిన దేవరకొండ బాలహరీష్ కృష్ణ కూడా హన్విక స్పా క్లినిక్ పక్కనే టాటూ షాప్ నిర్వహిస్తున్నాడు. గంజాయి వ్యాపారం ద్వారా అధికంగా లాభాలు పొందవచ్చని మార్టూరుకు చెందిన బిళ్లా ప్రకాష్, అద్దంకి పట్టణంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన పరుచూరి చందు ద్వారా కొనుగోలు చేసి స్థానికంగా 13 మందికి అమ్మకాలు చేస్తున్నారు. మార్టూరుకు చెందిన ప్రకాష్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంకు చెందిన యువతితో వివాహమైంది. తరచూ నర్సీపట్నం వెళ్లి వస్తూ గంజాయిని తీసుకువచ్చి అద్దంకిలో ఉన్న ఫణిధర్, బాలహరికృష్ణకు అమ్ముతున్నాడు.

అదే సమయంలో అద్దంకి పట్టణంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన పరుచూరి రాజచందు పోతురాజుగండి వద్ద మోటార్‌సైకిల్ మెకానిక్‌గా పనిచేస్తూ గంజాయికి అలవాటు పడ్డాడు. బొగ్గులకొండ వద్ద ఉండే ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడి అక్కడ నుంచి కొనుగోలు చేసి అద్దంకిలో ఫణిధర్, బాలహరిష్ కృష్ణకు, మరికొంతమందికి అమ్ముతున్నాడు. హరిష్‌కృష్ణ, ప్రకాష్‌పై వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో అరెస్ట్ అయి బెయిల్‌పై ఉన్నారు.

గురువారం అర్ధరాత్రి సమయంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన హన్విక పెట్ స్పా క్లినిక్ సమీపంలో గంజాయితో ఉండగా వారిని సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్సైలు ఖాదర్‌బాషా, ప్రవీణ, ఎస్‌బీ హెడ్‌కానిస్టేబుల్ ఇంటూరి శ్రీనివాసరావు, అంకమ్మరావు, సాయికృష్ణారెడ్డి, గోపి, నాగరాజు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ కృష్ణయ్య

చెడు వ్యసనాలకు బానిసలై..

గంజాయి అమ్మకాలు చేస్తూ పట్టుబడిన వారిలో తాళ్లూరుకు చెందిన చేజర్ల ఫణిధర్ బీటెక్ చదివాడు. హన్విక పెట్ స్పా అండ్ క్లినిక్ నిర్వహిస్తున్నాడు. అద్దంకి పట్టణంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన పరుచూరి రాజచందు ఎంబీఏ చదివాడు. మోటార్‌సైకిల్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. చెడు వ్యసనాలకు బానిసలుగా మారడంతో పాటు సులువుగా సంపాదనకు అలవాటు పడి గంజాయి అమ్మకాలు చేస్తున్నారు.

తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

తమ పిల్లల అలవాట్లు పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సీఐ కృష్ణయ్య తెలిపారు. అనుమానం వస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమచారం ఇస్తే గోప్యంగా ఉంచడంతో పాటు కౌన్సెలింగ్ ఇస్తామన్నారు. డ్రగ్స్ రహిత ఏపీగా మార్చడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

రైల్వేస్టేషన్ల అభివృద్ధి, బ్రిడ్జిల పనులను పూర్తి చేయాలి

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 4: ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రైల్వే స్టేషన్ల అభివృద్ధి, బ్రిడ్జిల నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. శుక్రవారం విజయవాడలో రైల్వే మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్ ఆధ్వర్యంలో జరిగిన రైల్వేఅధికారుల సమావేశంలో మాగుంట మాట్లాడారు. ఒంగోలు-దొనకొండ రైలుమార్గంతో పాటు కంభం-పోరుమామిళ్ల నూతన రైలు మార్గం, నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులు సత్వరం పూర్తి చేయాలన్నారు. పొదిలి, మద్రిపూడి స్టేషన్లను రెండు పట్టణాలకు దూరంగా కాకుండా దగ్గరగా ఏర్పాటు చేయాలని కోరారు. ఒంగోలులో రైల్వే స్థలాల్లోని గుడి సెవాసుల స్థలాల సమస్యను పరిష్కరించాలని చెప్పారు.

అలాగే ఒంగోలులో కేరళ ఎక్స్‌ప్రెస్, అయోధ్య-రామేశ్వరం స్పెషల్ రైలుతో పాటు టంగుటూరు, సింగరాయకొండ, దొనకొండ, కురిచేడు స్టేషన్లలో పలు రైళ్ల నిలపాలన్నారు. సేతుబంధన్, గతిశక్తి ప్రాజెక్టులలో నిర్మిస్తున్న పలు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జిలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయా అభివృద్ధి పనులపై రైల్వే జనరల్ సానుకూలంగా స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

'సేవలతో ప్రజల మన్ననలు పొందాలి'

దొనకొండ, అక్టోబరు 4: విధుల నిర్వహణలో అటు ప్రభుత్వం, ఇటు ప్రజలకు వారధిగా ఉండి బాధ్యతగల ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొందాలని తహసీల్దార్ రమాదేవి పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళుతున్న రీసర్వే డిప్యూటీ తహసీల్దార్, శివరామకృష్ణ, వీఆర్వోలు సౌజన్య, షేక్ అమీర్‌లను శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సన్మానించారు. ఈసందర్భంగా తహసీల్దార్ రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి విధి నిర్వహణలో బదిలీ తప్పనిసరి అని అన్నారు. ఎక్కడ పనిచేసినా గుర్తింపు తెచ్చుకునేలా ఉద్యోగం నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, లైసెన్స్ సర్వేయర్ చెన్నంశెట్టి వెంకటరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను పరిష్కరించినప్పుడే గుర్తింపు

ముండ్లమూరు, అక్టోబరు 4: ఉద్యోగిగా ప్రజలకు సేవ చేసినప్పుడే గుర్తింపు పొందుతారని తహసీల్దార్ లక్ష్మీనారాయణ అన్నారు. బదిలీపై వెళుతున్న డిప్యూటీ తహసీల్దార్ జి.పుల్లారెడ్డి, మారెళ్ళ వీఆర్వో గురవయ్య, నూజెండ్లపల్లి వీఆర్వో పున్నారావు, కెల్లంపల్లి వీఆర్వో పెద్దన్న, సింగనపాలెం వీఆర్వో నాగేశ్వరరావులను శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బదిలీపై వివిధ ప్రాంతాలకు వెళ్తున్న రెవెన్యూ అధికారులు తాము పనిచేసిన కాలంలో మంచి పేరు తెచ్చుకున్నారని చెప్పారు. ఇతర ప్రాంతాల్లో కూడా ప్రజలకు సేవచేసి గుర్తింపు పొందాలన్నారు. ప్రధానంగా పేద రైతుల సమస్యలను పరిష్కరించినప్పుడు ఆ అధికారులకు తప్పక గుర్తింపు ఉంటుందన్నారు.

బూచేపల్లిని సత్కరించిన వైసీపీ నేతలు



బూచేపల్లిని గజమాలతో సత్కరిస్తున్న వైసీపీ శ్రేణులు

తాళ్లూరు, అక్టోబరు 4: వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని శుక్రవారం వైసీపీ నియోజకవర్గ నేతలు గజమాలతో ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డి, దుర్గారెడ్డిల ఆధ్వర్యంలో 40 వాహనాల్లో ఒంగోలు తరలివెళ్లి శివప్రసాద్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గొల్లపాటి మోషే, దుర్గారెడ్డి, గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, వి.వెంకటరెడ్డి (మహేష్), మోహన్‌రెడ్డి, కేసరి రాంభూపాల్‌రెడ్డి, మారం ఇంద్రసేనా రెడ్డి, టి.సుబ్బారెడ్డి, పులి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి


ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 4: పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. స్థానిక పోలీస్ శిక్షణ కేంద్రంలో శుక్రవారం డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, ఈవోఆర్డీల మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేర్చుకోవడం అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ శిక్షణలోని అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని క్షేత్రస్థాయిలో నిజాయితీగా, పారదర్శకంగా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రధానంగా పశ్చిమ ప్రకాశంలో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియజేయడంతో పాటు వాటిని పరిష్కారానికి కృషిచేయాలన్నారు. చెంచుల అభివృద్ధి కోసం పీఎం జన్‌మన్ కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వాటిని సక్రమంగా, త్వరితగతిన జరిగేలా కృషిచేయాలన్నారు. ప్రజలకు సేవలందించడంలో ఎవరు అలసత్వం వహించరాదన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జడ్పీ సీఈవో చిరంజీవి మాట్లాడుతూ గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ వ్యవస్థలను ఏవిధంగా బలోపేతం చేయవచ్చు, పంచాయతీరాజ్ వ్యవస్థల పనితీరు, తదితర అంశాలపై మూడు రోజులపాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీవో ఉషారాణి, జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మైక్రో ఇరిగేషన్ పరికరాలు అందజేయాలి

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 4: జిల్లాలో అర్హులైన రైతులందరికీ మైక్రో ఇరిగేషన్ పరికరాలు అందించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో శుక్రవారం సంబంధిత కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో సూక్ష్మసేద్యం తీరును ఏపీఎంఐపీ పీడీ రమణ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటివరకు జిల్లాలో 24వేల మంది రైతులు మైక్రో ఇరిగేషన్ పరికరాల కోసం నమోదు చేసుకున్నారన్నారు. ప్రభుత్వ రాయితీ పోను తమ వాటా డబ్బులను చెల్లించిన రైతులకు సంబంధించిన 2,006 హెక్టార్లకు పరికరాలు సమకూర్చేలా సంబంధిత కంపెనీలకు అనుమతులు ఇచ్చామని వివరించారు. అనంతరం కలెక్టర్ స్పందిస్తూ ఆసక్తి చూపుతున్న రైతులందరూ త్వరగా తమవాటా డబ్బులను చెల్లించేలా చూడాలని పీడీని ఆదేశించారు. ప్రధానంగా మైక్రో ఇరిగేషన్ సాగుకు ఎక్కువ అవకాశం ఉన్న పశ్చిమ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులకు నాణ్యమైన పరికరాలను సమకూర్చాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఆయా కంపెనీల ప్రతినిధులు, ఏపీఎంఐపీ అధికారులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు(విద్య), అక్టోబరు 4: ఏపీటీఎఫ్ 80 వసంతాల మహాసభలు, 20వ విద్యా వైజ్ఞానిక మహాసభల వాల్‌పోస్టర్లను శుక్రవారం ఒంగోలులో ఆవిష్కరించారు. మహాసభలు ఈనెల 6,7,8తేదీల్లో విజయనగరంలో జరుగుతాయి. కార్యక్రమంలో నాయకులు బి.అశోక్‌కుమార్, ఎ.అమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.





రూ.కోటి చెక్‌ను అందజేస్తున్న హితేష్ చెంచురామ్

వ్యాక్సినేషన్.. విఫలం



క్షయ నివారణకు శిశువులకు పుట్టిన వెంటనే బీసీజీ టీకా వేస్తారు. అయితే పెద్దల్లో కూడా ఈ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రభుత్వం వ్యాక్సినేషన్ చేపట్టింది. నొప్పి.. పుండు.. తదితరాలతో పెద్దలు ఈ టీకా వేయించుకునేందుకు వెనుకంజ వేస్తున్నారు. వీరిని చైతన్యవంతం చేసి నొప్పి, పుండులకు సంబంధించి అవగాహన కల్పించి టీకా వేయించడంలో వైద్యఆరోగ్యశాఖ విఫలమైంది. దీంతో వ్యాక్సినేషన్ లక్ష్యాలకు దూరంగా ఉంది. ఆరు విభాగాలకు చెందిన వారిని ఎంపిక చేసి బీసీజీ టీకా వేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. గత ఏడాది మేలో ఈ కార్యక్రమాన్ని వైద్యఆరోగ్యశాఖ ప్రారంభించింది. గుంటూరు, పల్నాడు ఇలా 12 జిల్లాల్లో వ్యాక్సినేషన్ ముమ్మరంగా చేపట్టింది. అయితే వ్యాక్సినేషన్ లక్ష్యాలకు దూరంగా ఉండటంతో గడువును ఈ నెల 20 వరకు ప్రభుత్వం పొడిగించింది.

- ముందుకు సాగని మంచి ప్రయత్నం
- లక్ష్యానికి దూరంగా అడల్ట్ బీసీజీ టీకా
- ఆరు నెలలైనా నేటికీ 45 శాతమే అమలు
- మరో మూడు వారాల్లో ముగియనున్న గడువు

గుంటూరు(మెడికల్), అక్టోబరు 4: ఊపిరితిత్తుల క్షయ నివారణకు పెద్దలకు బీసీజీ వ్యాక్సినేషన్ ఇవ్వాలని గత మేలో వైద్య ఆరోగ్య శాఖ మంచి ప్రయత్నం చేపట్టింది. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు, ధూమపాన ప్రియులు, మధుమేహ రోగులు, గతంలో టీబీ నుంచి కోలుకున్న, 60 ఏళ్లు పైబడిన వృద్ధులు ఇలా... మొత్తం ఆరు విభాగాల్లో లబ్ధిదారులను ఎంపిక చేసింది. తొలి విడతగా రాష్ట్రంలో 12 జిల్లాల్లో 50 లక్షల మందికి బీసీజీ వ్యాక్సిన్ ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించింది. మూడు నెలల వ్యవధిలో టీకాల కార్యక్రమం పూర్తి చేయాలని నిర్దేశించింది. మే 16న లాంఛనంగా అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ ప్రారంభించారు. ఐదు నెలలు అవుతున్నా నేటికీ కనీసం 50శాతం లక్ష్యాలను కూడా చేరలేకపోయారు. పెద్దలకు క్షయ నివారణకు టీకా మందు ఇవ్వాలనే లక్ష్యం మంచిదైనా బీసీజీ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలపై తగిన అవగాహన కల్పించడంలో ఆరోగ్య శాఖ విఫలమైందనే వాదన వినిపిస్తోంది. టీకా ముగింపు కార్యక్రమానికి ఈ నెల 20వ తేదీ లోపే గడువు ఉంది.

బీసీజీ మచ్చలకు భయపడే ఇలా..

క్షయ వ్యాధి నివారణకు వందేళ్ల కిందటే బ్యాసిల్లస్ కామ్లెట్ గ్యురిన్(బీసీజీ) టీకా మందును ప్రవేశపెట్టారు. శిశువు పుట్టిన వెంటనే ఈ టీకాను వేస్తారు. కాగా 2025 నాటికి రాష్ట్రంలో క్షయ కేసులను బాగా తగ్గించాలనే లక్ష్యంతో పెద్దలకు కూడా బీసీజీ వ్యాక్సినేషన్ చేయాలని వైద్య ఆరోగ్య శాఖ బృహత్ ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది. జిల్లా క్షయ నియంత్రణ శాఖ, జిల్లా ఇమ్యునైజేషన్ శాఖ సంయుక్తంగా బీసీజీ టీకాల కార్యక్రమ నిర్వహణ చేపట్టాయి. క్షేత్రస్థాయిలో టీకాల అమలులో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, టీబీ చాంపియన్లు(టీబీ వ్యాధి నుంచి పూర్తిగా కోలుకున్న వారు) పాల్గొంటున్నారు. ముఖ్యంగా పెద్ద వారిలో బీసీజీ వ్యాక్సినేషన్ చేసినప్పుడు చేతిపై పుండు (స్కార్) ఏర్పడుంది. దీని నుంచి శరీర ద్రవాలు స్రవిస్తాయి. ఇది కొద్ది రోజుల్లో తగ్గిపోతుంది. టీకా పని చేస్తుంది అని చెప్పేందుకు ఇది చక్కటి సంకేతం. కొందరు మధుమేహ రోగుల్లో ఈ పుండు నాలుగు వారాల పాటు ఇబ్బంది పెడుతోంది. ఈ వ్యవధిలో వారు దైనందిన కార్యక్రమాలు చేసుకోలేకపోతున్నట్లు వాపోతున్నారు. కొందరిలో ఇది మరీ నొప్పిగా మారుతోంది. ఈ విషయంపై లబ్ధిదారులకు తగిన అవగాహన కల్పించడంలో ఆరోగ్య సిబ్బంది విఫలమయ్యాయరనే వాదన ఉంది. ఈ విషయం ఆలస్యంగా గుర్తించిన ఆరోగ్య సిబ్బంది ప్రస్తుతం కౌన్సెలింగ్ చేసి కొంత మేర అవగాహన కల్పిస్తున్నా, బీసీజీ టీకా వేస్తే చేతికి పుండు పడి ఇబ్బంది పడతామనే ప్రచారం బాగా ప్రబలిపోయింది. ఫలితంగా లబ్ధిదారులు టీకాలు వేయించుకునేందుకు ఆసక్తి చూపడం లేదు.

ఏడు జిల్లాల్లో లక్ష్య సాధన మరీ దూరం...

మూడు నెలల స్పెషల్ డ్రైవ్‌లో 50,420,86 మందికి బీసీజీ టీకాలు ఇవ్వాలని నిర్ణయించగా, సెప్టెంబరు 30వ తేదీ నాటికి 22,624,55 మందికి (45 శాతం) మాత్రమే వ్యాక్సినేషన్ పూర్తి చేశారు. మరో 28 లక్షల మందికి టీకాలు ఇవ్వాల్సి ఉంది. అక్టోబరు 20 వరకు గడువు పొడిగించారు. ఈ స్వల్ప వ్యవధిలో వంద శాతం లక్ష్యం సాధించడం దాదాపు అసాధ్యమే. అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ఏడు జిల్లాలు బాగా వెనుక బడ్డాయి. ఇందులో స్వయంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీసత్యసాయి జిల్లా కూడా ఉండటం విశేషం. పల్నాడు(28 శాతం), గుంటూరు(29 శాతం), విశాఖపట్నం(28 శాతం), కృష్ణా(42 శాతం), నంద్యాల(44 శాతం), విజయనగరం(44 శాతం) జిల్లాలు లక్ష్య సాధనకు దూరంగా ఉన్నాయి.

టీకా వేయించుకోవాల్సిన వారు..

- వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు
- ధూమపాన ప్రియులు
- మధుమేహ రోగులు
- గతంలో టీబీ నుంచి కోలుకున్న వారు
- 60 ఏళ్లు పైబడిన వృద్ధులు



వ్యాక్సినేషన్ తర్వాత చేతిపై ఏర్పడ్డ పుండ్లు (నమూనా చిత్రాలు)

ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

- వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవంలో మంత్రి గొట్టిపాటి
- ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే ఏలూరితో కలిసి కారంచేడులో మంత్రి పర్యటన

పర్చూరు, అక్టోబరు 4: తమ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శుక్రవారం కారంచేడు లైబ్రరీ చెరువు ప్రాంగణంలో ఓఎన్‌జీసీ, రామ్‌కీ గ్రూప్ సంస్థల సహకారంతో రూ.75 లక్షలతో నిర్మించిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. గ్రామంలోని జయ ప్రకాష్ చెరువు ప్రాంగణంలో నిర్మించనున్న వాటర్ ప్లాంట్‌కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపీ పురందేశ్వరిల తన యుడు హితేష్ చెంచురాం రూ.కోటి విరాళాన్ని చెక్కుగా మంత్రికి అందజేశారు. అనం తరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ కారంచేడువాసు లకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్న లక్ష్యంతో భారీ నీటి సరఫరా పథకం ఏర్పా టుకు దగ్గుబాటి కుటుంబ సభ్యులు తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. మాతృ భూమికి సేవ చేసే అవకాశం దక్కిందని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అ న్నారు. కలుషిత నీటిని ప్రజలు తాగుతున్నట్లు గుర్తించి పరిశుభ్రమైన నీటిని అందిం చాలని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుం దని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. పరిశుభ్రమైన తాగునీటిని అందించేం దుకు గ్రామంలో మరో మంచినీటి చెరువును ఏర్పాటు చేస్తామన్నారు. పుట్టిన ఊరు ను, కన్న తల్లిని మరువకుండా అందరూ సహాయం చేయాలని కలెక్టర్ వెంకటమురళి తెలిపారు.

బూదవాడలో విషాదం

- నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారుల దుర్మరణం
- దసరా సెలవులకు వచ్చిన మరుసటి రోజే దుర్ఘటన



బ్రహ్మారెడ్డి, సిద్ధార్థరెడ్డి మృతదేహాలు

పంగులూరు, అక్టోబరు 4: ఆడుకునే ఆనందంలో ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి సోదరులు దుర్మరణం చెందిన దుర్ఘటన పంగులూరు మండలం బూదవాడలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. బూదవాడ గ్రామం కురపుపాలే నికి చెందిన కందుల భాస్కరరెడ్డి, వెంకటరమణ దం పతులకు మణిశ్రీబ్రహ్మారెడ్డి(8), సిద్ధారెడ్డి(6) సంతా నం. భాస్కరరెడ్డి రెండేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకోగా ఇద్దరు పిల్లలతో కలిసి వెంకటరమణ బాపట్ల మండ లం బేతపూడిలోని పుట్టింట్లో తల్లిదండ్రులతో కలిసి ఉంటుంది. వెదుళ్లపల్లిలోని వివేక పాఠశాలలో పిల్లలు ఇద్దరూ చదువుకుంటున్నారు. పాఠశాలలకు దసరా సెలవులు కావడంతో తాత అంజిరెడ్డి మనవళ్లను బుధవారం సాయంత్రం బూదవాడకు తీసుకువచ్చారు. శుక్రవారం సాయంత్రం ఇంటి వెనుక పొలంలో వారిద్దరూ ఆడుకుంటున్నారు. ఈ క్రమంలో ఓ కుక్క పిల్ల వెంట పరుగుపెడుతూ తొలుత సిద్ధారెడ్డి పొలంలోని నీటి కుంటలో పడిపోయాడు. తమ్ముడిని కాపాడే ప్రయత్నంలో అన్న కూడా కుంటలో పడిపోయాడు. ఈ ఘటనను సమీపంలోని పశువుల కాపరి గమనించి వారిని బయటకు తీశారు. అయినా అప్పటికే పిల్లలిద్దరూ విగతజీవులుగా మారారు. సీఐ మల్లికా ర్జునరావు, ఎస్ఐ వినోద్‌బాబులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించి కేసు నమోదు చేశారు. సెలవులకు తమ ఇంటికి వచ్చిన మనవళ్లను నీటికుంట కబళించిందని తాత అంజిరెడ్డి, నానమ్మ విజయలక్ష్మి కన్నీటి పర్యంత మయ్యారు. ఈ ఘటనతో బూదవాడలో తీవ్ర విషాదం నెలకుంది.

దేవాలయాలకు.. దసరా కానుక

- ఆదాయం లేని వాటికి రెండింతల చేయూత
- ఎన్నికల హామీ నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- డీడీఎన్ పథకం కింద 575 ఆలయాలకు నెలకు రూ.10 వేలు
- అన్ని ఆలయాల్లో పూజలు విశేషంగా జరగాలని ప్రభుత్వ ఉత్తర్వులు



గుంటూరు(కార్పొరేషన్), అక్టోబరు 4: ఆదాయం లేకుండా.. దూపదీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలకు కూటమి ప్రభుత్వం దసరా కానుక ప్రకటించింది. అన్ని ఆలయాల్లో పూజలు విశేషంగా జరిగేలా.. పూజారులకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం రూ.10 వేలు చొప్పున అందించేందుకు సిద్ధమైంది. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలయాలకు చేయూతను రెండింతలు చేస్తూ జీవో 216 జారీ చేశారు. ఈ జీవోతో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలోని 575 ఆలయాలకు లబ్ధి చేకూరనున్నది. రూ.50 వేల లోపు ఆదాయం కలిగిన ఆలయాలకు అందించే పథకాన్ని ప్రభుత్వం రెండు రెట్లు చేసింది. గత ప్రభుత్వం నెలకు రూ.5000 చెల్లించగా, చంద్రబాబు దానిని రూ.10 వేలకు పెంచారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెలలోనే ఆయా మొత్తాలను ఆలయాలకు విడుదల చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఆదాయం లేని 6(సీ) దేవాలయాలకు డీడీఎన్(దూప దీప నైవేద్యం) పథకం కింద ప్రతి నెల మూడు జిల్లాల్లోని 575 ఆలయాలకు రూ.10 వేలు చెల్లించనున్నారు. గుంటూరు జిల్లాలో 128 ఆలయాలకు గత ప్రభుత్వంలో రూ.6.40 లక్షలు మాత్రమే చెల్లించేవారు. కూటమి ప్రభుత్వం దానిని రూ.12.80 లక్షలకు పెంచింది. పల్నాడు జిల్లాలో 202 ఆలయాలకు గత ప్రభుత్వం రూ.10.10 లక్షల చెల్లించగా, ఈ ప్రభుత్వం రూ.20.20 లక్షలు కేటాయించింది. బాపట్ల జిల్లాలో 245 ఆలయాలకు గత ప్రభుత్వం రూ.12.25 లక్షలు చెల్లించగా, ఈ ప్రభుత్వం రూ.24.50 లక్షలు చెల్లిస్తుంది. ఆయా ఆలయాల్లో పూజారికి గత ప్రభుత్వం నెలకు 3000 చెల్లించగా ఈ ప్రభుత్వం 7000కు, పూజా సామగ్రి(పడితరం)కి రూ.2000 చెల్లించగా, ఈ ప్రభుత్వం దానిని రూ.3000కు పెంచింది. ఆదాయ మార్గాలు లేని ఆలయాల్లో కూడా విశేషంగా పూజలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. అందులో భాగంగానే మూడు జిల్లాల్లో 575 ఆలయాలకు డీడీఎన్ పథకం కింద చెల్లించే మొత్తాలను రెండింతలు చేసింది. ఆదాయం లేదని ఏ ఆలయంలో కూడా నిత్య కైంకర్యాలు జరగకుండా ఉండకూడదని, ఆలయాన్ని నమ్ముకుని ఉండే అర్చకులు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని డీడీఎన్, గౌరవ వేతనాలను పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

ఆనందంగా ఉంది



డీడీఎన్ పథకం కింద రూ.10 వేలు పెంచడం ఆనందంగా ఉంది. ప్రభుత్వ చేయూతతో ఆలయాల్లో నిర్విరామంగా నిత్య పూజలు, కైంకర్యాలు నిర్వహించుకోవచ్చు. ఆదాయం లేని ఆలయాలకు డీడీఎన్ పథకాన్ని వర్తింపజేసి అర్చకుల్లో ఆనందాన్ని నింపారు. ఆదాయం లేకుండా ఉన్న ఆలయాలకు ప్రభుత్వం ఈ విధంగా చేయూత అందించడం సంతోషకరం.

విష్ణు, కోదండరామస్వామి దేవస్థానం, ఇంకొల్లు



సమావేశంలో పాల్గొన్న ఎంపీలు పెమ్మసాని, లావు, తెన్నేటి తదితరులు

పరిశీలిస్తాం.. సాధ్యం కాదు

- ఎంపీల ప్రశ్నలకు రైల్వే శాఖ సమాధానాలు
- ఎప్పటిలానే మొక్కుబడిగా రైల్వే జీఎంతో సమావేశం
- మచిలీపట్నం- నిజాంపట్నం రైలుమార్గంపై తెన్నేటి ప్రతిపాదన
- పల్నాడు జిల్లాకు కొత్త రైళ్లు, స్టాపేజీలపై ఎంపీ శ్రీకృష్ణదేవరాయల వినతి

గుంటూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): పరిశీలిస్తాం.., సాధ్యం కాదు.., అది రైల్వేబోర్డు పరిధిలో ఉంది.. అనే సమాధానాలతో పార్లమెంట్ సభ్యులతో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సమావేశం మొక్కుబడి తంతుని తల పించింది. శుక్రవారం విజయవాడలోని రైల్వే ఎలక్ట్రికల్ ట్రాక్షన్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశానికి ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు (నరస రావుపేట), తెన్నేటి కృష్ణప్రసాద్ (బాపట్ల), ఆళ్ల అయోధ్య రామిరెడ్డి(రాజ్యసభ సభ్యుడు) హాజరయ్యారు. వీరిలో కేంద్ర మంత్రి చంద్రశేఖర్ మినహా ముగ్గురు ఎంపీలు సమావేశం అజెండాకు ప్రశ్నలు, ప్రతిపాదనలు ముందుగానే సమర్పించ డంతో వాటికి రైల్వే శాఖ సమాధానాలు ఇచ్చింది. ఈ సమా వేశం వల్ల గుంటూరు రైల్వే డివిజన్‌కు, ఉమ్మడి జిల్లాకు ఒరి గింది ఏమీ లేదు. ఎంపీలతో రైల్వే జీఎం సమావేశంలో అజెం డా నెంబరు.10లో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ సమ ర్పించిన ప్రశ్నలు, ప్రతిపాదనపై కొంతసేపు చర్చ జరిగింది. మచిలీపట్నం-బాపట్ల వయా నిజాంపట్నం పోర్టు కొత్త రైలు మార్గం గురించి ఎంపీ చేసిన ప్రతిపాదనకు రైల్వే శాఖ సమాధానం ఇస్తూ 45.30 కిలోమీటర్ల పొడవునా ఈ రైలు మార్గం కోసం ఫైనల్ లొకేషన్ సర్వే మంజూరైందని పేర్కొన్నది. రేపల్లె - బాపట్ల వయా నిజాంపట్నం నూతన రైలు మార్గం సర్వే పూర్తైందని, ఈ ప్రాజెక్టు కోసం రూ.792.33 కోట్లు అవసరమౌతాయని రైల్వేబోర్డుకు నివేదించగా రేట్ ఆఫ్ రిటర్న్స్ అంతగా వచ్చే అవకాశం లేదని తెలిపింది. తెనాలి - రేపల్లె మధ్య రెండో రైలుమార్గం నిర్మించాలని చేసిన ప్రతిపాదనపై రైల్వేవర్గాలు సమాధానం ఇస్తూ ఈ ప్రాజెక్టు కోసం రూ.259.91కోట్లు అవసరమౌతాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50శాతం చొప్పున భరించేలా ప్రతిపాదించగా రైల్వేబోర్డు ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. విజయవాడ- గూడూరు మధ్య నాల్గో రైలుమార్గం నిర్మాణానికి ఫైనల్ లొకేషన్ సర్వే మంజూరైందన్నారు. సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కి బాపట్లలో నిలుపుదల కోరగా సాధ్యపడదని సమాధానం ఇచ్చారు. అలాగే మరికొన్ని ప్రతిపాదనలకు కూడా రైల్వే అధికారులు సాధ్యం కాదని, ఇప్పటికే బాపట్ల, చీరాలకు రైలు కనెక్టివిటీ బాగా ఉందని సమాధానాలతో సరిపుచ్చారు.

2029 మార్చికి బీబీనగర్ డబ్లింగ్ పూర్తి

అజెండా నెం.12లో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రతిపాదించిన ప్రశ్నలకు రైల్వే అధికారులు సమాధానాలు ఇచ్చారు. గుంటూరు - బీబీనగర్ డబ్లింగ్ ప్రాజెక్టుకి సంబంధించి నాలుగు జిల్లాల(గుంటూరు, పల్నాడు, నల్గొండ, యాదాద్రి)లో భూసేకరణ జరుగుతున్నదని, ఈ ప్రాజెక్టుని 2029 మార్చినాటికి పూర్తిచేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలుమార్గంలో కొత్తగా రైళ్లను ప్రవేశపెట్టేందుకు పరిశీలిస్తామన్నారు. పేరేచర్ల నుంచి గన్నవరం/ పెదఅవుటుపల్లి వరకు ఎంఎంటీఎస్/వందేభారత్ మెట్రో సర్వీసులను నడపాలని ఎంపీ కోరగా అది రైల్వే బోర్డు పరిధిలో ఉందని చెప్పారు. గతంలో మంజూరు చేసిన మాచర్ల - నల్గొండ రైలుమార్గం సాధ్యపడదన్నారు. పల్నాడు జిల్లాకు కొత్త రైళ్లను నడపాలన్నా, స్టాపేజ్‌లు కల్పించాలన్నా నల్లపాడు-పగిడిపల్లి డబ్లింగ్ పూర్తికావాలన్నారు. డెమూ, మెమూ బోగీల కొరత తీవ్రంగా ఉందని, ఈ నేపథ్యంలో కొత్తగా డెమూ, మెమూ రైళ్లను ప్రవేశపెట్టలేమన్నారు. మాచర్ల - గద్వాల్ రైలు మార్గం విషయంలో తెలంగాణ ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. గుంటూరు - న్యూఢిల్లీ కొత్త రైలు ప్రతిపాదన ఇప్పట్లో సాధ్యం కాదని, నల్లపాడులో పిట్‌లైన్ వినియోగంలోకి వస్తే అప్పుడు పరిశీలిస్తామన్నారు. గుంటూరు - వారణాసి నూతన రైలుని ఐఆర్‌టీటీసీ-2024లో ప్రతిపాదించామని, అయితే మార్గమధ్యలో ఉన్న రైల్వే జోన్లు అభ్యంతరం పెట్టడం వల్ల ఇది నిలిచిపోయిందన్నారు. సింహాద్రి ఎక్స్‌ప్రెస్ నరసరావుపేట వరకు పొడిగింపు సాధ్యపడదన్నారు. అలానే పల్నాడు ఎక్స్‌ప్రెస్‌కి సత్తెనపల్లిలో నిలుపుదల ఉన్నందున పెదకూరపాడులో హాల్టింగ్ వీలు కాదని చెప్పారు. గుంటూరు - నంద్యాల మధ్య న్యూ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ సాధ్యం కాదన్నారు. విజయవాడ - లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌కి నడికుడిలో నిలుపుదల కోసం రైల్వేబోర్డుకు నివేదించామన్నారు.

ఆళ్లకు మొక్కుబడి సమాధానాలు

రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి చేసిన ప్రతిపాదనలకు రైల్వే అధికారుల నుంచి మొక్కుబడిగానే సమాధానాలు వచ్చాయి. శంకర్‌విలాస్ నూతన ఆర్‌వోబీ గురించి వేసిన ప్రశ్నకు సేతబంధన్ స్కీమ్ కింద మంజూరైందని, అయితే ఆర్‌అండ్‌బీ శాఖ పరంగా జాప్యం జరుగుతుందన్నారు. ఇన్నర్ రింగురోడ్డులో ఆర్‌వోబీకి సంబంధించి డీపీఆర్ రూపొందించి, ప్రతిపాదన రైల్వేబోర్డుకి పంపుతున్నామన్నారు. శ్యామలానగర్ వద్ద ఆర్‌వోబీ, సంజీవయ్యనగర్ వద్ద ఆర్‌వోబీ, నెహ్రూనగర్ ఎల్‌సీ గేటు తొలగించేందుకు ప్రత్యామ్నాయ ఆలోచన చేస్తున్నామన్నారు. జిల్లాలోని మరికొన్ని నియోజకవర్గాలతో పాటు కృష్ణా జిల్లాలోనూ ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ పనులను ఎంపీ అయోధ్య రామిరెడ్డి ప్రతిపాదించగా వాటికి రైల్వే అధికారులు సమాధానాలు ఇచ్చారు.

మద్యం షాపుల కోసం పరుగులు

- క్యూ కడుతున్న తెలుగు తమ్ముళ్లు, రియల్ వ్యాపారులు

అద్దంకి, అక్టోబరు 4: మద్యం షాపులను దక్కించుకునేందుకు తెలుగు తమ్ముళ్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు పరుగులు తీస్తున్నారు. అద్దంకి నియోజకవర్గం పరిధిలో మొత్తం 23 మద్యం షాపులు ఏర్పాటు కానున్నాయి. వీటిలో అద్దంకి పట్టణంలో 5, రూరల్ పరిధిలో 2, బల్లికురవ మండలంలో 4, సంతమాగులూరు మండలంలో 5, కొరిశపాడు మండలంలో 4, పంగులూరు మండలంలో 3 మద్యం షాపులు ఏర్పాటు కానున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్కడికక్కడ స్థానిక టీడీపీ నాయకులు మద్యం షాపులు దక్కించుకునేందుకు సిద్ధమవుతున్నారు. పలువురు గ్రూపుగా ఏర్పడి మద్యంషాపుల కోసం టెండర్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. టీడీపీ నాయకులతో కలిసి పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా భాగస్వాములు అయ్యేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. అద్దంకిలో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించడంతో మద్యం వ్యాపారంలో దిగేందుకు పలువురు సిద్ధమవుతున్నారు. ప్రధానంగా పట్టణంలో షాపుల ఏర్పాటుకు ఎక్కువమంది ముందుకొస్తున్నారు. 10 నుంచి 15షాపులకు దరఖాస్తులు చేసుకుంటే లాటరీలో కనీసం ఒక్క దుకాణమైనా దక్కకపోతుందా అన్న ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తుంది. రూ.20లక్షలతో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. బల్లికురవ, సంతమాగులూరు మండలాల పరిధిలోని షాపులకు సంవత్సరానికి రూ.65లక్షలు చొప్పున, అద్దంకి పట్టణంతో పాటు మిగిలిన మండలాలలో షాపులకు రూ.55 లక్షల చొప్పున ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. మరుసటి సంవత్సరానికి 10శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. మద్యంషాపులు కోసం దరఖాస్తు చేసుకునేందుకు 9వరకు సమయం ఉండడంతో మంచి ముహూర్తం కోసం పలువు రు వేచి చూస్తున్నట్లు తెలుస్తుంది. 11న బాపట్లలో కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ తీయనున్నారు. దరఖాస్తులు పూర్తి చేసేందుకు అద్దంకి ఎక్సైజ్‌స్టేషన్‌లో ఓ బ్యాంక్ ఉద్యోగి, ఇద్దరు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లను కేటాయించినట్లు ఎక్సైజ్ సీఐ భవాని తెలిపారు.

అద్దంకి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్



రేచుక్క..పగటి చుక్క

- ఇసుక అక్రమ దందాలో ఆర్‌ఆర్ మార్క్
- రాత్రి వేళ ఇసుక దందా
- పగటి పూట ప్రైవేటు పంచాయతీలు
- ఎక్స్‌కవేటర్‌తో తవ్వకాలు, ట్రాక్టర్లతో రవాణా
- కప్పం కడుతున్నామని చెప్తున్న అక్రమార్కులు
- ఆ నెపంతో అధిక ధరకు విక్రయం
- రాజకీయ అండ లేకుండా సాధ్యమేనా
- ఉచిత ఇసుక విధానానికి తూట్లు
- వినియోగదారుల్లో తీవ్ర అసంతృప్తి



కొత్తపాలెం పంచాయతీ పరిధిలో ఇసుక అక్రమ తవ్వకాలతో భారీగా ఏర్పడిన గోతులు

చీరాల, అక్టోబరు 4 : చీరాల నియోజకవర్గంలో ఇసుక అక్రమ దందా యథేచ్ఛగా సాగుతోంది. ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడుస్తున్నారు. అరికట్టాల్సిన అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. అది ఆర్‌ఆర్ మార్క్ దందా అని అక్రమార్కులు బహిరంగంగానే చెప్తున్నారు. అతనే రేచుక్క .. పగటి చుక్క అని చమత్కరిస్తున్నారు. రాత్రిళ్లు ఇసుక అక్రమ తవ్వ కాలు, పగలు ప్రైవేటు పంచాయితీలు చేస్తుండడం అందుకు నిదర్శనమని చెప్తున్నారు. కప్పం కడుతున్నామనే నెపంతో అక్రమార్కులు ట్రాక్టరు ఇసుక ధర గతంలో రూ.4,500 ఉండగా, ప్రస్తుతం రూ.7వేలకు పెంచి విక్రయిస్తున్నారు. ఈ దందా రాజకీయ అండ లేకుండా సాధ్యమా అని రాజకీయ వర్గాలతో పాటు సామాన్య ప్రజలు విమర్శిస్తున్నారు. ఇదిలావుంటే పట్టా భూముల్లో ఇసుక తవ్వుకోవచ్చని ప్రభుత్వమే చెప్తోంది మనకు ఇబ్బంది లేదని చెప్పడం అక్రమార్కుల తెంపరితానికి నిదర్శం. అయితే పట్టా భూముల్లో తవ్వాలంటే సంబంధిత ప్రభుత్వ శాఖల నుంచి నిర్ధిష్టమైన అనుమతులు పొందాలి. ఇప్పటికి ఎవరికీ ఎలాంటి అనుతులు లేవు.

చీరాల నియోజకవర్గంలో ఎక్కడా అధికారిక ఇసుక రీచ్‌లు లేవు. వేటపాలెం మండల పరిధిలో ఏర్పాటు చేసిన ఉచిత ఇసుక డంప్‌ను ప్రారంభించిన నాలుగు రోజులకే నిండుకుంది. ఈ క్రమంలో భారీగా అక్రమార్కులు తెరపైకి వచ్చారు. ఆ క్రమంలో ఇసుక దందాలో ఆర్‌ఆర్ తనదైన మార్క్‌తో అడుగులు వేశారు. తనకు రాజకీయ అండ పూర్తి స్థాయిలో ఉందని చెప్పుకుంటూ నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణాపై పట్టుసాధించేందుకు పావులు కదిపారు. ముందుగా వేటపాలెం మండలం పందిళ్లపల్లి పరిధిలో దందా ప్రారంభించారు. ఓ దశలో పత్రికల్లో వచ్చిన కథనాలతో కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక దృష్టి సారించడంతో మధ్యలో కొన్ని రోజులు ఆపారు. సుమారు 15 రోజుల నుంచి చీరాల మండలం కొత్తపాలెం పంచాయతీ పరిధిలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా ప్రారంభించారు. కొత్తపాలెం గ్రామ సచివాలయం వెనుక కూత వేటు దూరంలో అక్రమ తవ్వకాలు జరుపుతున్న ప్రదేశం ఉంది.

పగలు వద్దు..రాత్రి ముద్దు

రాత్రి వేళల్లో సుమారు 10 గంటల నుంచి మరుసటి తెల్లవారుజామున 4 గంటల వరకు ఎక్స్‌కవేటర్‌తో తవ్వకాలు సాగిస్తున్నారు. ట్రాక్టర్లతో వినియోగదారులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. పగటి పూట అక్కడ ఎక్స్‌కవేటర్ లేకుండా దూరంగా తరలిస్తారు. రాత్రి వేళకు మరలా ఎక్స్‌కవేటర్‌ను తెచ్చి తవ్వకాలు, రవాణా జరుపుతున్నారు. మనకు పగలు వద్దు .. రాత్రిళ్లు ముద్దు అంటూ సెటైర్‌గా చెప్తారని విషయం తెలిసిన వారు చెప్తున్నారు.

ఒకపక్క దందా..మరోపక్క పంచాయితీలు

రాత్రిళ్లు అక్రమ ఇసుక దందాలో భాగంగా ఎన్ని ట్రాక్టర్లకు లోడ్ చేశారు. ఎంత మంది డబ్బు చెల్లించారు. ఎక్కడన్నా పోలీస్ బీట్‌కు పట్టుబడితే సిఫార్సులు చేయడం చేస్తారు. ఇక పగలు తమకు పోటీగా ఎక్కడైనా వేరేవారు అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా చేస్తే వారిని అనుకూలమైన అధికారులతో పట్టించడం. వారు కూడా తమ గొడుగు కిందికి వస్తే సరేసరి, లేదంటే ఇబ్బంది పెట్టి ప్రైవేటు పంచాయితీలను నిర్వహిస్తారని బహిరంగంగానే విమర్శలున్నాయి.

ఉచిత ఇసుక విధానం అంటే ఇదేనా

గతంలో ట్రాక్టర్ ఇసుక రూ.4వేల నుంచి రూ.4,500 ఉండేది. అది కూడా అక్రమమే. ఈ క్రమంలో ప్రస్తుతం తాము కప్పం కడుతున్నామని చెప్తూ అక్రమార్కులు ట్రాక్టర్ ఇసుకకు రూ.7వేలకు విక్రయిస్తున్నారు. దీంతో కొనుగోలు దారులు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే నిర్మాణ రంగంలో ఇనుము, సిమెంట్ ధరలు భారీగా పెరిగాయి. స్థానిక ప్రభుత్వ డంప్‌లో ఇసుక లేదు. దీంతో అక్రమార్కులకు అది వరంగా మారింది. తాము చెప్పిందే ధర అవుతుంది.

రాజకీయ అండపై చర్చ

ఇసుక అక్రమ రవాణాకు, ఒకే గొడుగు కిందికి తెచ్చి ఆర్‌ఆర్ మార్క్ దందా సాగించడం రాజకీయ అండ లేకుండా సాధ్యమేనా అనే విషయమై అటు రాజకీయవర్గాల్లోనూ, ఇటు ప్రజల్లోనూ జోరుగా చర్చ సాగుతోంది. సంబంధిత శాఖల అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ఎందుకనేది బేతాళ ప్రశ్న. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోకుంటే ప్రభుత్వంపై ఇసుక వినియోగదారుల నుంచి తీవ్ర నిరసన ఎదురవుతుందనడంలో సందేహం లేదు.

పక్కా నిఘా

కొత్తపాలెం పరిధిలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై నిఘా పెడతాం. అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతుంటే తగిన చర్యలు చేపడతాం. ఒక్క కొత్తపాలెంలోనే కాదు మండల పరిధిలో ఎక్కడ కూడా నిర్ధిష్ట అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తవ్వకాలు జరిపితే చర్యలు తప్పవు.

- గోపీ కృష్ణ, తహసీల్దార్, చీరాల మండలం

చర్యలు చేపడతాం

వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడ కూడా అనుమతులు లేని అక్రమ ఇసుక తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు చేపడతాం. అందుకు తగిన విధంగా కార్యాచరణతో కట్టడి చేస్తాం.

- శ్రీనివాసరావు, వన్ టౌన్ సీఐ, చీరాల

ప్రజలతో మైత్రిని కొనసాగించాలి

సిబ్బందికి డీఎస్పీ రామాంజనేయులు సూచన



రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎస్పీ

బల్లికురవ, అక్టోబరు 4 : ప్రజలతో పోలీసులు మైత్రి భావాన్ని కొనసాగించి ప్రశాంత వాతావరణం ఉండేలా చేయాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని బాపట్ల డీఎస్పీ గోగినేని రామాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం బల్లికురవ పోలీసు స్టేషన్‌ను డీఎస్పీ తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో విజువల్ పోలీసు కార్యక్రమాన్ని కొనసాగించి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. కేసులతో కలిగే నష్టాలను వివరించాలన్నారు. చోరీల నియంత్రణపై అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తామన్నారు. గ్రామాలలో ఘర్షణలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రాత్రుళ్లు పోలీసు బీట్ పెంచేలా సిబ్బందిని నియమిస్తామని, ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీలో సంతమాగులూరు సర్కిల్ సీఐ కాకుమాని వెంకట్రావు, ఎస్ఐ జీవీ చౌదరి సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్ మండల ఏఈగా మాధవరెడ్డి

బల్లికురవ, అక్టోబరు 4 : పంచాయతీ రాజ్ మండల ఏఈగా మాధవరెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా బల్లికురవలో పనిచేస్తున్న హనుమంతురావు పంగులూరు మండలానికి బదిలీ కాగా అయన స్థానంలో కె.మాధవరెడ్డిని అధికారులు ఇక్కడకు బదిలీ చేశారు. ఏఈ మాధవరెడ్డిని సర్పంచ్‌లు, అధికారులు కలిసి అభినందనలు తెలిపారు.

నెలవారీ సమావేశాలను నిర్వహించాలి

బల్లికురవ, అక్టోబరు 4 : గ్రామ సంఘాలు నెలవారీ సమావేశాలను నిర్వహించి, పొదుపు మహిళలకు అవగాహన కల్పించాలని వెలుగు ఏపీఎం రాజారావు తెలిపారు. శుక్రవారం వెలుగు కార్యాలయంలో మహిళా సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఏపీఎం రాజారావు మాట్లాడుతూ సీఐఎఫ్, స్త్రీనిధి, ఉన్నతి, లక్‌పతి వంటి కార్యక్రమాలను పొదుపు సంఘాలకు సకాలంలో అందించి వారితో రికవరీ చేయించాలన్నారు. బ్యాంకుల ద్వారా సకాలంలో రుణాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. సమావేశంలో ఎల్‌సీ భాస్కర్, సీసీ పేరయ్య, సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి పాల్గొన్నారు.

ఎంపీడీవోగా సింగయ్య



అద్దంకిటౌన్, అక్టోబరు 4 : ఎంపీడీవోగా బి.సింగయ్య శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఈవోఆర్‌డీ ఆర్‌వీఎస్ ప్రసాద్ నుంచి ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఎంపీడీవో సింగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో జె.పంగులూరు, మార్టూరు, అద్దంకి మండలాల్లో ఎంపీడీవోగాను, మెప్మా పీడీగా, దివ్యాంగ సమాఖ్య అదనపు సంచాలకునిగా పనిచేసినట్టు చెప్పారు.

100 మద్యం సీసాలు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ సురేష్

వేటపాలెం(చీరాల), అక్టోబరు 4 : మండల పరిధిలోని కొణిజేటి చేనేతపురిలో శుక్రవారం వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బందితో కలసి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బొడ్డు వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 100 క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై చెప్పారు.

బైక్ పైనుంచి పడి మహిళ మృతి

సంతమాగులూరు, అక్టోబరు 4 : కొమ్మలపాడు నుంచి నరసరావుపేట వస్తుండగాగా బైక్ పై నుంచి పడి మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. అద్దంకి నార్కెట్‌పల్లి ప్రధాన రహదారిపై అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామానికి చెందిన భార్యాభర్తలు కరిముల్లా, భార్య షేక్ షాకినా తన కుమారుడికి బాగాలేదని నరసరావుపేట హాస్పిటల్లో చూపించి తిరిగి వస్తున్నారు. సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామం దాటిన తర్వాత జియో పెట్రోల్ బంక్ వద్దకు వచ్చేసరికి షేక్ షాహినా చున్నీ ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ వెనుక చక్రంలో చిక్కుకొని ఆమె బండి మీద నుంచి కిందపడి తలకు గాయమై అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు సంఘటనా ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

న్యాయంకోసం మృతదేహంతో ఆందోళన



ఆందోళన చేస్తున్న బంధువులు

వేటపాలెం(చీరాల), అక్టోబరు 4 : తమకు ప్రభుత్వ పరంగా న్యాయం చేయాలని కోరుతూ మృతదేహంతో బంధువులు ఆందోళనకు దిగారు. స్థానిక కొత్తకాలువ సెంటర్లో శుక్రవారం ఈ ఘటన జరిగింది. గంటా శేఖర్ (36) గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ శేషగిరిరావు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం శుక్రవారం సాయంత్రం కొత్తకాలువ సెంటర్లో శేఖర్ మృతదేహంతో ఆందోళనకు చేపట్టారు. విషయం తెలుసుకున్న వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడారు. వివాహేతర సంబంధం నేపథ్యంలో జరిగిన పరిణామాలను బంధువులు ఎస్సైకు వివరించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ప్రాథమికంగా ఆందోళన విరమించాలని, చట్టపరంగా దర్యాప్తు చేసి చర్యలు చేపడతామని, సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

అద్దంకి, అక్టోబరు4: మండలంలోని చక్రాయపాలెం లో శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు రాయుడు నరేంద్ర, రాజశేఖర్, శ్రీనివాసరావు, నరసింహారావు, కోటేశ్వరరావు, రాఘవ, రామకృష్ణ, హనుమంతరావు, రాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దివ్య, సర్వేయర్ వంశీ పాల్గొన్నారు.



చక్రాయపాలెంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న టీడీపీ నేతలు

కొళాయిలో కలుషిత నీరు



చీరాల, అక్టోబరు 4 : మున్సిపల్ పరిధిలోని శ్రీనివాసనగర్‌లో కొళాయిల నుంచి వచ్చే మంచి నీరు కొన్ని సందర్భాల్లో కలుషితంగా వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని కోరుతున్నారు.

రెండు సార్లు చూసి వెళ్లారు

కొద్ది రోజులుగా కొళాయి నుంచి కలుషిత నీరు వస్తోంది. దీనిపై మున్సిపల్ అధికారులకు చెప్పాం. రెండు సార్లు వచ్చి చూసి వెళ్లారు. కానీ సమస్య పరిష్కారం కాలేదు. పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలి.

- సాంబయ్య, స్థానికుడు

మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ



చీరాల, అక్టోబరు 4 : మున్సిపల్ కమిషనర్‌గా అబ్దుల్ రషీద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన వెంకటగిరి మున్సిపాల్టీ నుంచి బదిలీపై చీరాల మున్సిపల్ కమీషనర్‌గా వచ్చారు. ఇప్పటి వరకు కమీషనర్‌గా పనిచేసిన చక్రవర్తి వ్యవసాయశాఖకు విజయవాడ బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ అబ్దుల్ రషీద్‌కు కార్యాలయ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ డీఈ ఏసయ్యకు సన్మానం



ఏసయ్యను సన్మానిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

చీరాల, అక్టోబరు 4 : మున్సిపల్ డీఈ ఏసయ్య బదిలీపై వెళుతున్న నేపథ్యంలో శుక్రవారం ఎన్‌ఆర్‌పీఎం హైస్కూల్ ప్రాంగణంలో ఆయనను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఈగా ఏసయ్య అందించిన సేవలను మననం చేశారు. పార్కుల అభివృద్ధి, జిమ్‌ల నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ చూపారని కొనియాడారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు

అద్దంకి, అక్టోబరు 4 : బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఖాదర్‌బాషా అన్నారు. పట్టణంలోని దర్శి రోడ్డులో శుక్రవారం రాత్రి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వ్యక్తులకు ఎస్ఐ కౌన్సెలింగ్ ఇచ్చారు.

కక్షలు వీడి ప్రశాంతంగా ఉండాలి - సీఐ కృష్ణయ్య

కక్షలు వీడి ప్రశాంతంగా ఉండాలని సీఐ కృష్ణయ్య అన్నారు. పల్లెనిద్రలో భాగంగా శుక్రవారం రాత్రి సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో మండలంలోని కలవకూరులో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. కేసులు నమోదైతే కుటుంబాలు ఎలా నాశనం అవుతాయో వివరించారు. సచివాలయంలో అధికారులు నిద్రించారు.

భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి పూజలు

అద్దంకి, అక్టోబరు 4 : దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఆయా దేవాలయాలలో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. అద్దంకి పట్టణంలోని చక్ర సహిత వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో కలశపూజ, లలిత సహస్రనామ స్తోత్రం, అష్టోత్తర పూజ, హోమం నిర్వహించారు. అమ్మవారిని భువనేశ్వరి దేవిగా అలంకరించారు. దత్తపాదుకాక్షేత్రంలో అనఘాలక్ష్మి అమ్మవారికి ప్రదోషకాలార్చన, షోడశోపచార పూజ, లలితా సహస్ర నామం, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. శింగరకొండలోని గాయత్రీ పరమేశ్వరి దేవాలయం గాయత్రీ మాతగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో భువనేశ్వరి అలంకరణలో అమ్మవారు



గాయత్రీ అలంకరణలో అమ్మవారు

మేదరమెట్ల : దసరా నవరాత్రి ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. అమ్మవారు గాయత్రీదేవిగా [illegible] కన్యకాపరమేశ్వరి, వేమిడిపాడులోని [illegible] చ్చారు. మేదరమెట్లలోని శ్రీ కనకదుర్గాదేవి, దైవాలరావూరులోని ఉమామహేశ్వర, రావినూ [illegible] మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కుటుంబ సభ్యులతో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

శ్రీశైలం మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు

కుటుంబ సభ్యులతో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల : శ్రీశైలం మల్లికార్జునస్వామిని శుక్రవారం ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారిని ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఎమ్మెల్యే కొండయ్య, ఆయన సతీమణి బాలకొండమ్మ, టీడీపీ చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాథ్, స్పందన దంపతులు పూజల్లో పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో వెంకటకృష్ణ

రైతులను శాస్త్రవేత్తలను చేయడమే లక్ష్యం

అద్దంకిటౌన్, అక్టోబరు 4 : రైతులను సాగులో శాస్త్రవేత్తలుగా తయారు చేయడమే పొలంపిలుస్తోంది కార్యక్రమ లక్ష్యమని వ్యవసాయాధికారి కొత్రపాటి వెంకటకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని కలవకూరు గ్రామంలో వరి పంటలో వచ్చే తెగుళ్లు, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. తెగుళ్లు, నివారణ చర్యలపై ఫొటో ప్రదర్శన నిర్వహించారు. వరిలో చీడపీడలు తక్కువగా ఉన్నాయని, అనవసరంగా పురుగుమందు వాడొద్దన్నారు. కార్యక్రమంలో ఏఈవో కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్‌రావు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ఇంకొల్లు, అక్టోంబరు 4 : పుచ్చకాయల సామ్రాజ్యం, శేషాద్రి చారిటబుల్ ట్రస్టు మద్దిరాల వారు విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేసారు. 2016 నుంచి 2024లో పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఇంకొల్లు ఆదర్శ హైస్కూల్‌కు చెందిన సోహైల్, కరీం, సంయుక్త, సుష్మ, అపర్ణసాహూ, గీతా మాధురి, మేఘన, సౌమ్య, స్నేహిత, కౌషిక్, అనీషా, షబానా, అభిజిత్, మారుతికి రూ.1000 చొప్పున అందజేశారు.



బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న నాయకులు

బాధిత కుటుంబానికి ఏలూరి సాయం

ఇంకొల్లు, అక్టోబరు 4 : ఇటీవల ఇంకొల్లు ముస్లింకాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావురూ.25వేల ఆర్థిక సాయాన్ని అందజేసారు. టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు ఎమ్మెల్యే అందజేసిన చెక్కును బాధితులు షేక్ బాబుకు శుక్రవారం అందజేసారు. కార్యక్రమంలో పాలేరు రామకృష్ణ, వలేరు మార్క్, కరి శ్రీనివాసరావు, రఫీ, మాబాషా, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్రికెట్ కోచింగ్

పర్చూరు, అక్టోబరు 4 : పర్చూరులోని ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ ఆదేశాల మేరకు పర్చూరులోని సబ్ సెంటర్‌లో ఈనెల 6 నుంచి 13 వరకు ఉచిత క్రికెట్ కోచింగ్‌ను నిర్వహిస్తున్నట్లు కోచ్ తులసి శివనాగేశ్వరరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 8143214124 నెంబరును సంప్రదించాలని కోరారు.

గ్రామాలకు పూర్వవైభవం తెస్తాం

- అపరిష్కృత సమస్యలపై దృష్టి
- రోడ్లు, డ్రైన్లు, విద్యుత్, మంచినీటికి ప్రాధాన్యం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మార్టూరు, అక్టోబరు 4 : గ్రామాలకు పూర్వవైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్, రెవెన్యూ అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రజల అపరిష్కృత సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యతను ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అనేక సమస్యలు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్నాయని గత ఐదేళ్ల వాటి ఊసే లేదని, ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ మెచ్చేలా అందరూ పనిచేయాలని కోరారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి రహదారి సౌకర్యం ప్రధానమని, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. గ్రామాలలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. కాలనీలలో అత్యవసరమైన ప్రధాన రహదారులను మొదటి విడత నిర్మాణం చేస్తున్నట్లు ఏలూరి తెలిపారు. ప్రతి ఇంటికీ మంచినీరు అందించేలా ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. సురక్షితమైన మంచి నీరు అందించేలా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ వ్యవస్థను మెరుగుపరిచేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రధానంగా విద్యుత్ నూతన స్తంభాలు, లైన్లు వేసేలా ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ యంత్రాంగం ప్రధాన సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రధాన్యతాక్రమంలో రైతుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. ప్రజలందరూ మెచ్చేలా, వారు ఆశించిన విధంగా పాలన సాగిస్తామన్నారు.

ఈ సందర్భంగా నూతన ఆర్డీవో గ్లోరియా, పలువురు రెవెన్యూ అధికారులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ఏలూరిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పలువురు ఆర్‌డబ్ల్యూఎస్, ట్రాన్స్‌కో అధికారులు ఎమ్మెల్యేను కలిశారు. అంతకముందు ఏలూరి ప్రజల నుంచి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి అధికారులకు సూచించారు.



ఏలూరికి చెక్కును అందజేస్తున్న గ్రానైట్ అసోసియేషన్ నేతలు

వరద బాధితులకు సాయం

● ఎమ్మెల్యే ఏలూరికి చెక్కుల అందజేత

చినగంజాం, అక్టోబరు 4 : విజయవాడ వరద బాధితులకు మండలంలోని కడవ కుదురు గ్రామానికి చెందిన వీవోఏలు, సంతరావూరు గ్రామానికి చెందిన పలువురు సాయం అందించారు. మార్టూరు మండలం ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు శుక్రవారం పలువురు చెక్కులను అందజేశారు. సంతరావూరు గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకురాలు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మి, ముద్దన శివరామకృష్ణ రూ.లక్ష చెక్కును, కడవకుదురు గ్రామానికి చెందిన వీవోఏలు తోట ఇందిర, ఉప్పురెట్ల రాణి రూ.1,23,000 చెక్కును ఎమ్మెల్యే ఏలూరికి అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకురాలు జరుబుల సంధ్యారాణి, కావూరి శారద, దేవతోటి నాగరాజు, వీవోఏలు గంటా శ్రీలక్ష్మి, బాలిగ నాగేంద్రం పాల్గొన్నారు.

రూ.15లక్షల చెక్కు అందజేత

మార్టూరు :మార్టూరు గ్రానైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.15లక్షల చెక్కును ఎమ్మెల్యే ఏలూరికి అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పత్తిపాటి సురేష్, చెరుకూరి అంజిబాబు, తాటి నాగేశ్వరరావు, ఇంటూరి ఆంజనేయులు, కామినేని జనార్దన్, షేక్ రజాక్ తేరా, పులి శ్రీనివాసరావు, కన్నిగంటి శ్రీనివాసరావు, తాటి నాగార్జున పాల్గొన్నారు.

ఇంకొల్లు : విజయవాడ వరదబాధితుల సహాయార్థం రూ.50వేల చెక్కును ఎమ్మెల్యే ఏలూరికి అందజేశారు. ఇంకొల్లుకు చెందిన ఎంఆర్ఆర్ ప్రకాశం స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు సేకరించిన రూ.50వేల చెక్కును ఏలూరి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధి అప్పారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్రీహోల్డ్‌తో చక్కబెట్టారు



అధికారం అండ..

ప్రభుత్వ భూముల్లో దందా..

వంద ఎకరాలు కొట్టేసిన

వైసీపీ ప్రజాప్రతినిధి

రికార్డులు మార్చి కుటుంబసభ్యుల

పేరున అసైన్డ్ భూములు

యాజమాన్య హక్కు పేరుతో పట్టాలుగా

మార్చుకున్న వైనం

ఒక్కొక్కటిగా బయటపడుతున్న

అక్రమాలు

ఆయనో వైసీపీ నాయకుడు. భార్య మండల ప్రజాప్రతినిధి. ప్రభుత్వ భూములపై కన్నేశారు. అధికారం అండగా నిలిచింది. ఇంకేముంది గత ఐదేళ్లలో కుటుంబ సభ్యులు, బినామీల పేర్లతో వందల ఎకరాల అసైన్‌మెంటు భూములను కొట్టేశారు. వాటిల్లో విలువైనవి కొన్నింటిని ఫ్రీహోల్డ్ సహాయంతో పట్టా భూములుగా మార్చేసుకున్నారు. చివరికి కుటుంబంలోని ప్రభుత్వ ఉద్యోగులకు సైతం అసైన్‌మెంటు భూములు కట్టబెట్టాడు. భూమిలేని పేదలకే జీవనోపాధి కోసం అసైన్‌మెంటు భూములు ప్రభుత్వం ఇవ్వాలి. కానీ రెవెన్యూ అధికారులు నిబంధనలకు నీళ్లొదిలారు. మండల నాయకునికి జీహుజూర్ అనడంతో భూపందేరం నిర్విఘ్నంగా కొనసాగింది. అప్పట్లో నియోజకవర్గ ప్రజాప్రతినిధి అండదండలు పుష్కలంగా ఉండటంతోనే ప్రభుత్వ భూములను కాజేశాడని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం భూపందేరంపై దృష్టిసారించి విచారణ చేయిస్తే మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం ఉంది.

మార్కాపురం, అక్టోబరు 4 : తర్లుపాడు మండల పరిషత్ అధ్యక్షురాలి స్వగ్రామం మండల కేంద్రమే. ఈ గ్రామంలోనే కుటుంబ సభ్యుల పేరున ఎక్కువ మొత్తంలో భూములను అక్రమంగా అసైన్‌మెంటు చేయించుకున్నారు. అంతేకాక వాటిల్లో చాలావరకు ఫ్రీహోల్డ్ కూడా అయ్యాయి. గ్రామంలోని సర్వే నంబర్ 124/3పి2లో 1.86 ఎకరాలు, 125/1పి2లో 3.00 ఎకరాలు ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి పేరున అసైన్డ్ చేశారు. ఎంపీపీ భర్త సూరెడ్డి రామసుబ్బారెడ్డి పేరున సర్వే నంబర్ 342/1ఎలో 0.30 ఎకరాలు, అత్త సూరెడ్డి మహాలక్ష్మమ్మ పేరున 123/3లో 5.11 ఎకరాలు, బాబాయి యేర్వ విజయభాస్కర్‌రెడ్డికి సర్వే నంబర్ 121/3లో 0.35 ఎకరాలు, 123/1లో 1.46 ఎకరాలు, మరో బాబాయి యేర్వ రామకృష్ణారెడ్డి 122/2లో 5.00 ఎకరాలు, ఎంపీపీ భర్త రామసుబ్బారెడ్డి తాతగారు యేర్వ మల్లారెడ్డి పేరున 123/2లో 4.99 ఎకరాలు, ఆమె తోడికోడలు సూరెడ్డి సరోజినిరాణిపై సర్వే నంబర్ 124/3పి1లో 1.26 ఎకరాలు, 125/1పి1లో 3.00 ఎకరాలు, కుమారుడు సూరెడ్డి వెంకటకార్తీక్‌రెడ్డి పేరున మండలంలోని జగన్నాథపురం గ్రామంలో 48/1లో 2.88 ఎకరాలు అసైన్‌మెంటు భూములు అక్రమంగా పొందారు. ప్రధానంగా వీరిలో యేర్వ రామకృష్ణారెడ్డి రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. ఆయన పేరున కూడా అసైన్‌మెంటు భూమిని సృష్టించారు. అంతేకాక తర్లుపాడు మండల కేంద్రానికి నాలుగు పర్యాయాల పాటు సర్పంచ్‌గా పనిచేసిన యేర్వ మల్లారెడ్డి చనిపోయి 10 సంవత్సరాలకుపైనే అవుతోంది. అయినా ఆయన పేరున కూడా 4.99 ఎకరాలు అసైన్‌మెంటు భూమి ఉండటం విశేషం. ఒక్క మండలకేంద్రమే కాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో బినామీల పేరుతో సుమారు వంద ఎకరాలకు పైగా అసైన్‌మెంటు భూములు పొందడమేకాక ఫ్రీహోల్డ్ చేయించుకున్నట్లు తెలుస్తోంది.

రిజిస్టర్ చేయించుకున్న రూ.కోటి విలువైన భూమి ఫ్రీహోల్డ్

20ఏళ్ల పాటు సాగులో ఉన్న అసైన్‌మెంటు భూములను గత ప్రభుత్వం భూ యాజమాన్య హక్కులు(ఫ్రీహోల్డింగ్) పేరుతో పట్టా చేసింది. దీంతో ఫ్రీహోల్డ్ అయిన భూములను క్రయవిక్రయాలు చేసుకోవచ్చు. కానీ తర్లుపాడు మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద 342/1ఎ సర్వే నంబర్‌లో ఉన్న 0.38 ఎకరాల భూమిని వైసీపీ నాయకుడు సూరెడ్డి రామసుబ్బారెడ్డి 2011లో రిజిష్టర్ ద్వారా పొందాడు. ఎఫ్ఎల్ఆర్‌లో ఆ భూమి గ్రామ ఈనాంకు చెందింది. రూ.కోటి విలువైనది కావడంతో అప్పట్లో దొంగ రిజిస్ట్రేషన్ ద్వారా ఆక్రమించాడు. ఆ భూమి విషయంలో పలు ఫిర్యాదులు అప్పట్లోనే రెవెన్యూ అధికారులకు అందాయి. కాగల కార్యం గంధర్వులు తీర్చినట్లు అధికారం చేతిలో ఉండటంతో ఎలాంటి పట్టాలు లేకపోయినా ఆ భూమిని రెవెన్యూ అధికారులు రామసుబ్బారెడ్డి పేరున ఫ్రీహోల్డ్ చేశారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి స్వామిభక్తిని చాటుకున్నారు.

డిప్యూటీ తహసీల్దార్, వీఆర్వోల సహకారంతోనే

తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయానికి రెండేళ్ల క్రితం ఖలీల్ డిప్యూటీ తహసీల్దార్‌గా వచ్చారు. ఆయనకు పోస్టింగ్ వేయించింది ఎంపీపీ భూలక్ష్మి భర్త రామసుబ్బారెడ్డి. అంతేకాక వీఆర్వోను సైతం తనకు అనుకూలమైన భాస్కర్‌రెడ్డిని నియమించుకున్నారు. మండలంలో జరిగిన అన్ని అక్రమాలకు వీరిద్దరే పథక రచన చేశారు. ముఖ్యంగా రికార్డులు మార్చడం, ఐదేళ్ల క్రితం ఆన్‌లైన్ నమోదు చేయించుకున్న అసైన్‌మెంటు భూములకు 20ఏళ్ల క్రితం ఇచ్చినట్లు దొంగ పట్టాలు వీరే సృష్టించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఫ్రీహోల్డింగ్ విషయంలో డిప్యూటీ తహసీల్దార్ ఎకరాకు రూ.30వేల చొప్పున లంచం తీసుకుని అనర్హుల భూములను కూడా క్రమబద్ధీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. నియోజకవర్గ ప్రజాప్రతినిధి సోదరునికి చెందిన బినామీలకు కలుజువ్వలపాడు సమీపంలోని ఓ గ్రామంలో వంద ఎకరాలకుపైగా అసైన్‌మెంటు భూములు ఉన్నాయి. వాటికి పదేళ్ల క్రితమే పట్టాలు ఇచ్చినా 20సంవత్సరాలకు పూర్వమే ఇచ్చినట్లు పత్రాలు సృష్టించి ఫ్రీహోల్డ్ చేసినట్లు సమాచారం. ఇదేవిధంగా చెన్నారెడ్డిపల్లిలో కూడా వంద ఎకరాలకుపైగానే వైసీపీ నాయకులు అడ్డగోలుగా ఫ్రీహోల్డింగ్ ద్వారా భూములు క్రమబద్ధీకరించుకున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

విచారించి చర్యలు తీసుకుంటాం

- జయవర్ధన్, తహసీల్దార్

మండలంలో ఇప్పటికే అన్ని గ్రామాల్లో ఫ్రీహోల్డ్ భూముల్లో జరిగిన రిజిస్ట్రేషన్లపై కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేస్తున్నాం. ప్రభుత్వ భూములను మండల ప్రజాప్రతినిధి బంధువుల పేరుతో అక్రమంగా పొందినట్లు మాకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. విచారించి అక్రమంగా ప్రభుత్వ భూములు పొందినట్లు తేలితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

ఆర్డీవోగా అఖిల బాధ్యతల స్వీకరణ



చీరాల, అక్టోబరు 4 : ఆర్డీవోగా దేవరకొండ అఖిల శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఆమె వైజాగ్‌లో ఎస్‌హెచ్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తూ బదిలీపై చీరాల ఆర్డీవోగా వచ్చారు. ఇక్కడి ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి జీఏడీలో రిపోర్ట్ చేసేందుకు రిలీవ్ అయ్యారు. ఈ నేపథ్యంలో ఆర్డీవో అఖిల మాట్లాడుతూ ప్రజల సమస్యలకు సంబంధించి సత్వర పరిష్కారం అందేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

రాజకీయాలను వదిలేసిన అదృష్టవంతుడిని..

● మరోసారి స్పష్టం చేసిన దగ్గుబాటి వెంకటేశ్వరరావు

కారంచేడు(పర్చూరు), అక్టోబరు 4: రాజకీయాలను వదిలేసిన తాను అదృష్టవంతుడినని మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. బాపట్ల జిల్లా కారంచేడులోని వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాలు డబ్బుతో కూడుకున్నాయని, కోట్లు ఖర్చుపెట్టి గెలిచిన తర్వాత కూడా ప్రజల నుంచి తిట్లు తప్పటం లేదన్నారు. ఓడరేవులో సముద్ర స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు పలువురు చనిపోతున్నారని పేర్కొన్నారు. ప్రమాదాలు జరగకుండా ఇటీవల చీరాల ఎమ్మెల్యే కొండయ్య గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి వారికి జీతాలు చెల్లించే విధంగా రిసార్ట్స్ వాళ్లతో మాట్లాడారన్నారు. అయితే కొండయ్య డబ్బులు వసూలు చేస్తున్నారని రిపోర్టర్లు వార్తలు రాశారని తెలిపారు. అదేవిధంగా విజయవాడ వరద బాధితులకు సాయం అందించేందుకు వైశ్య కమ్యూనిటీ వారి వద్ద నుంచి విరాళాలు సేకరించిన తరుణంలో కూడా ఆయనపై ఇలాంటి ఆరోపణలు చేశారన్నారు. డబ్బులు ఖర్చుపెట్టి రాజకీయంలోకి వచ్చి, ప్రజలకు సేవ చేద్దామన్నా ఇలాంటి ఆరోపణలు తప్పటం లేదన్నారు.

బాలినేనిపై చర్యలు తీసుకోవాలి

● ఎస్పీని కలిసి విన్నవించిన ఆర్యవైశ్య నేత గుప్తా

ఒంగోలు(క్రైం), అక్టోబరు 4: తనపై దాడి చేయించిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆర్యవైశ్య సంఘం నాయకుడు సుబ్బారావుగుప్తా ఎస్పీ ఏఆర్. దామోదర్‌ను కలిసి విన్నవించారు. తనపై దాడి చేసేందుకు ప్రణాళిక రూపొందించిన బాలినేని, ఆయన తనయుడు ప్రణీత్‌రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్యక్షంగా దాడిచేసిన సుభానీ, సైదాలను అరెస్టు చేశారని, కానీ తనపై దాడికి కుట్రదారులుగా ఉన్న వారిపై మాత్రం చర్యలు తీసుకోలేదని ఎస్పీ దగ్గర ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు.



శిశుగృహాలోని శిశువులను దత్తత తీసుకున్న దంపతులు

అక్కున చేర్చుకుని అమ్మలయ్యారు

● శిశుగృహ నుంచి నలుగురు చిన్నారులను దత్తత తీసుకున్న దంపతులు

ఒంగోలు నగరం, అక్టోబరు 4: కంటేనే అమ్మ అంటే ఎలా? కరుణించే ప్రతి దేవత అమ్మే కదా అన్నట్లుగా నలుగురు తల్లులు పేద చిన్నారులను అక్కున చేర్చుకుని అమ్మలయ్యారు. శుక్రవారం కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతులమీదుగా స్థానిక శిశుగృహాలో ఉన్న నలుగురు చిన్నారులను దత్తత తీసుకున్నారు. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన దంపతులు వారిని పెంచుకునేందుకు ముందుకు వచ్చారు. ముగ్గురు చిన్నారులతోపాటు పొత్తిళ్లలో ఉన్న ఒక శిశువును కూడా వీరు దత్తత తీసుకున్నారు. ఈ నలుగురు దత్తతకు పోయిన చిన్నారులు అనాథలు కారు. కన్న తల్లిదండ్రులు తమకు బిడ్డలు వద్దంటూ ప్రభుత్వానికి అప్పగించారు. వారిని అధికారులు శిశుగృహాకు చేర్చి పెంచుతున్నారు. కానీ వివిధ రంగాల్లో స్థిరపడిన నలుగురు దంపతులు శిశుగృహాలోని పిల్లలను దత్తత తీసుకుని తల్లిదండ్రుల ప్రేమను పంచుతున్నారు.

సెంట్రల్ అడాప్షన్ రి సోర్సు అథారిటీ(కారా) కింద ఆన్‌లైన్ పోర్టల్‌లో పిల్లలను దత్తత తీసుకుంటామని మూడేళ్ల క్రితం ఈ దంపతులు దరఖాస్తు చేసుకున్నారు. వాటిని పరిశీలించిన ప్రభుత్వం వీరికి స్థానిక శిశుగృహాలోని నలుగురు చిన్నారులను దత్తత ఇచ్చేందుకు అనుమతించింది. కన్నవారు కాదని ప్రభుత్వానికి ఇచ్చేసినా వీరికి అన్నీ తామై తమ బిడ్డల్లాగానే చూసుకుంటామని దత్తత తీసుకున్న దంపతులు కలెక్టర్ అన్సారియాకు తెలిపారు. నిన్నటివరకు శిశుగృహ సంరక్షణలో ఉన్న చిన్నారులను కలెక్టర్ ద్వారా తమ చేతుల్లోకి తీసుకున్న దంపతుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి.

గ్రానైట్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం

పేర్నమిట్ట, మర్రిచెట్లపాలెం వద్ద

చెక్‌పోస్టులు

అక్రమ తరలింపు

ముఠాలపై నిఘా



అక్రమంగా తరలిపోతున్న గ్రానైట్ లారీలు (ఫైల్)

ఒంగోలు(క్రైం), అక్టోబరు 4: గ్రానైట్ స్లాబ్‌ల అక్రమ రవాణకు పాల్పడుతున్న ముఠాలకు కళ్లెం వేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. వారిపై నిఘా ఏర్పాటు చేయనున్నారు. అలాగే సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధమవుతోంది. గ్రానైట్ క్వారీలలో నుంచి ముడిరాయి, పాలిషింగ్ యూనిట్ల నుంచి గ్రానైట్ పలకలను కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. దీనిపై ఆంధ్రజ్యోతిలో కథనం వెలువడింది. దీంతో కలెక్టర్ అధ్యక్షతన హైలెవల్ కమిటీ గురువారం సమావేశమై గ్రానైట్ అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకున్నారు. మైనింగ్, కమర్షియల్ ట్యాక్స్, పోలీసు శాఖలు సంయుక్తంగా అక్రమ రవాణాను అరికట్టడానికి నిర్ణయించారు.

రెండు ప్రాంతాలలో చెక్‌పోస్టులు

చీమకుర్తి నుంచి ఒంగోలు వైపు, పొదిలివైపు వెళ్లే వాహనాలను నిరంతరం తనిఖీ చేసేందుకు రెండు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయనున్నారు. అందులో మైనింగ్, కమర్షియల్ ట్యాక్స్, పోలీసులు ఉంటారు. అక్కడ గ్రానైట్ రాయల్టీకి సంబంధించిన బిల్లులు ఉన్నాయా లేదా? అనేది తనిఖీ చేస్తారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు రెండు మొబైల్ బృందాలు రహదారులపై నిత్యం తిరుగుతూ ఉంటాయి. ప్రతి వాహనంలో మైనింగ్, వాణిజ్య పన్నులు అధికారులు, పోలీసులు ఉంటారు. చీమకుర్తి నుంచి అక్రమంగా రవాణా చేసేందుకు ఉన్న డొంక దారులలో కూడా మొబైల్ బృందాలు నిరంతరం గస్తీ తిరుగుతుంటాయి.

చెన్నై, కృష్ణపట్నం పోర్టులో తనిఖీలు

చెన్నై, కృష్ణపట్నం పోర్టులకు రవాణా చేసిన గ్రానైట్‌కు సంబంధించి బిల్లులు ఉన్నాయా? ఎవరు తరలించారు అనేది పరిశీలించాలని నిర్ణయించారు. గత ఏడాదిగా జరిగిన లావాదేవిలను తనిఖీలు చేయాలని చూస్తున్నారు. ఇలా అక్రమంగా తరలించే వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని హైలెవల్ కమిటీ అభిప్రాయపడింది. అక్రమాలకు పాల్పడిన వారికి నోటీసులు ఇచ్చి ప్రభుత్వానికి చెల్లించాల్సిన సొమ్ము రాబట్టేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు ఆయా పోర్టులలో గ్రానైట్ తరలింపుపై తనిఖీలు చేయనున్నారు.

గ్రానైట్ అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు

- రాజశేఖర్, మైనింగ్ శాఖ జిల్లా అధికారి

కలెక్టర్ అధ్యక్షతన జరిగిన హైలెవల్ కమిటీలో గ్రానైట్ అక్రమ తరలింపు అరికట్టేందుకు తీసుకున్న చర్యల అమలుకు కసరత్తు చేస్తున్నాము. పేర్నమిట్ట, మర్రిచెట్లపాలెంలో చెక్‌పోస్టులతోపాటు రెండు మొబైల్ బృందాలు ఏర్పాటుకు అనుమతులు కోరుతున్నాము. వెంటనే అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నాం.

మారిటైం బోర్డు చైర్మన్‌గా సత్య

నేడు ప్రమాణస్వీకారం

మంగళగిరిలో భారీ ఏర్పాట్లు

పరిశీలించిన మంత్రి స్వామి

హాజరుకానున్న పలువురు

మంత్రులు, ప్రముఖులు



మంగళగిరిలో సత్య ప్రమాణస్వీకారోత్సవ సభజరిగే ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి డాక్టర్ స్వామి

ఒంగోలు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్‌గా నియమితులైన జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ యువనేత దామచర్ల సత్యనారాయణ(సత్య) శనివారం బాధ్యతలు స్వీకరించనున్నారు. అందుకోసం మంగళగిరిలోని బోర్డు కార్యాలయ సమీపంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. శనివారం మధ్యాహ్నం 12.36 కు తొలుత మారిటైం బోర్డు కార్యాలయంలో శాస్త్రోక్తంగా కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేసి బాధ్యతలు స్వీకరిస్తారు. అనంతరం అక్కడి సమీపంలోని కాలుల్ కన్వెన్షన్ హాలులో ప్రమాణస్వీకార సభ ఏర్పాటు చేశారు. రెండు రోజులుగా సత్య అనుచరులు అందుకు సంబంధించిన ఏర్పాట్లను భారీగా చేపట్టారు. కొండపి నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన శ్రేణులు పెద్దఎత్తున సత్యకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు, ఇతర అలంకరణతో కన్వెన్షన్ సెంటర్‌తోపాటు మంగళగిరి పట్టణం నిండిపోయింది. కొండపి నియోజకవర్గం నుంచి వేలాదిమంది తెలుగు తమ్ముళ్లు ప్రమాణస్వీకార కార్యక్రమానికి తరలివెళ్లేందుకు సిద్ధం కాగా జిల్లాలోని ఇతర నియోజకవర్గాలతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా పెద్దసంఖ్యలో నాయకులు రానున్నారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నారు. సత్యకు ఆత్మీయుడైన సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి స్వయంగా శుక్రవారం సాయంత్రం ఫంక్షన్ హాలుకు వెళ్లి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. తగు సూచనలు చేశారు. అందుతున్న సమాచారం మేరకు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అలాగే మిత్రపక్ష పార్టీల నేతలు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు సమాచారం.

గంజాయి స్వాధీనం / నలుగురు యువకుల అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న అద్దంకి సీఐ కృష్ణయ్య

అద్దంకి, అక్టోబరు 4 : గంజాయి అమ్మకాలు చేస్తున్న నలుగురుని అద్దంకి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.7,200 విలువైన కిలో 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆ వివరాలను అద్దంకిటౌన్ సీఐ కృష్ణయ్య శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో వెల్లడించారు. ప్రకాశం జిల్లా తాళ్లూరుకు చెందిన చేజర్ల ఫణిదర్ అద్దంకి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన హన్విక పెట్ స్పా అండ్ క్లినిక్ నిర్వహిస్తున్నాడు. అద్దంకి పట్టణంలోని భవానీ సెంటర్‌కు చెందిన దేవరకొండ బాలహరీష్ కృష్ణ కూడా హన్విక స్పా క్లినిక్ పక్కనే టాటూ షాప్ నిర్వహిస్తున్నాడు. గంజాయి వ్యాపారం ద్వారా అధికంగా లాభాలు పొందవచ్చని మార్టూరుకు చెందిన బిళ్లా ప్రకాష్, అద్దంకి పట్టణంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన పరుచూరి చందు ద్వారా కొనుగోలు చేసి స్థానికంగా 13 మందికి అమ్మకాలు చేస్తున్నారు. మార్టూరుకు చెందిన ప్రకాష్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి అనకాపల్లి జిల్లా నర్సీపట్నంకు చెందిన యువతితో వివాహం జరిగింది. తరచూ నర్సీపట్నం వెళ్లి వస్తూ గంజాయిని తీసుకువచ్చి అద్దంకిలో ఉన్న ఫణిదర్, బాలహరికృష్ణకు అమ్ముతున్నాడు. అదే సమయంలో అద్దంకి పట్టణంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన పరుచూరి చందు పోతురాజుగండి వద్ద మోటార్‌సైకిల్ మెకానిక్‌గా పనిచేస్తూ గంజాయికి అలవాటు పడ్డాడు. బొగ్గులకొండ వద్ద ఉండే ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడి అక్కడ నుంచి కొనుగోలు చేసి అద్దంకిలో ఫణిదర్, బాలహరిష్ కృష్ణకు, మరికొంతమందికి అమ్ముతున్నాడు.

హరిష్‌కృష్ణ, ప్రకాష్‌పై వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో అరెస్ట్ అయి బెయిల్‌పై ఉన్నారు. గురువారం అర్ధరాత్రి సమయంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన హన్విక పెట్ స్పా క్లినిక్ సమీపంలో గంజాయితో ఉండగా వారిని సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు. ఎస్సైలు ఖాదర్‌బా షా, ప్రవీణ, ఎస్‌బీ హెడ్‌కానిస్టేబుల్ ఇంటూరి శ్రీనివాసరావు, అంకమ్మరావు, సాయికృష్ణారెడ్డి, గోపి, నాగరాజులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు బానిసలై..

గంజాయి అమ్మకాలు చేస్తూ పట్టుబడిన వారిలో తాళ్లూరుకు చెందిన చేజర్ల ఫణిదర్ బీటెక్ చదివాడు. హన్విక పెట్ స్పా అండ్ క్లినిక్ నిర్వహిస్తున్నాడు. అద్దంకి పట్టణంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన పరుచూరి రాజచందు ఎంబీఏ చదివాడు. మోటార్‌సైకిల్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. చెడు వ్యసనాలకు బానిసలుగా మారడంతో పాటు సులువుగా సంపాదనకు అలవాటు పడి గంజాయి అమ్మకాలు చేస్తున్నారు.

పిల్లల అలవాట్లపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

- సీఐ కృష్ణయ్య

తమ పిల్లల అలవాట్లు పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సీఐ కృష్ణయ్య తెలిపారు. అనుమానం వస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇస్తే గోప్యంగా ఉంచడంతో పాటు కౌన్సెలింగ్ ఇస్తామన్నారు. డ్రగ్స్ రహిత ఏపీగా మార్చడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిస్తే సమాచారం అందించాలన్నారు.

రైల్వేస్టేషన్ల అభివృద్ధి, బ్రిడ్జీల పనులను పూర్తి చేయాలి

● ఎంపీ మాగుంట



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

ఒంగోలు(కలెక్టరేట్), అక్టోబరు 4 : ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రైల్వే స్టేషన్ల అభివృద్ధి, బ్రిడ్జిల నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. శుక్రవారం విజయవాడలో రైల్వే మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ ఆధ్వర్యంలో జరిగిన రైల్వేఅధికారుల సమావేశంలో మాగుంట మాట్లాడారు. ఒంగోలు-దొనకొండ రైలుమార్గంతో పాటు కంభం-పోరుమామిళ్ల నూతన రైలు మార్గం, నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులు సత్వరం పూర్తి చేయాలన్నారు. పొదిలి, మర్రిపూడి స్టేషన్లను రెండు పట్టణాలకు దూరంగా కాకుండా దగ్గరగా ఏర్పాటు చేయాలని కోరారు. ఒంగోలులో రైల్వే స్థలాల్లోని గుడి సెవాసుల స్థలాల సమస్యను పరిష్కరించాలని చెప్పారు. అలాగే ఒంగోలులో కేరళ ఎక్స్‌ప్రెస్, అయోధ్య-రామేశ్వరం స్పెషల్ రైలుతో పాటు టంగుటూరు, సింగరాయకొండ, దొనకొండ, కురిచేడు స్టేషన్లలో పలు రైళ్లు నిలపాలన్నారు. సేతుబంధన్, గతిశక్తి ప్రాజెక్టులలో నిర్మిస్తున్న పలు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జీలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయా అభివృద్ధి పనులపై రైల్వే జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని మాగుంట తెలిపారు.

ఎల్ఐసీ ఏజెంట్లకు న్యాయం చేయాలి

ఒంగోలు(రూరల్), అక్టోబరు4: ఎల్ఐసీ ఏజెంట్లకు కేంద్రప్రభుత్వం అన్యాయం చేయటం ఏమాత్రం తగదని ఎల్ఐసీ ఏజెంట్ల అసోసియేషన్ నాయకుడు కె.బాలచందర్ పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలులోని ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ఏజెంట్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బాలచందర్ మాట్లాడుతూ పాలసీ ప్రీమియం ఒక ఏడాది కట్టిన తరువాత కూడా పాలసీదారుడు సరండర్ చేసుకునే సౌలభ్యం కల్పించారని, అయితే సరండర్ తరువాత ఏజెంట్‌కు ఇచ్చిన కమీషన్ తిరిగి ఎల్ఐసీ సంస్థ రికవరీ చేయటం దారుణంగా ఉందని విమర్శించారు. దీనిద్వారా ఏజెంట్లు ఆర్థికంగా దెబ్బతింటారన్నారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

త్రినయనీ.. కాత్యాయనీ

వైభవంగా నవరాత్రులు

విశేష అలంకరణలో అమ్మవార్ల వైభోగం



నెల్లూరు (సాంస్కృతికం), అక్టోబరు 4 : జిల్లాలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. జగన్మాత ఒక్కో ఆలయంలో ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనమిస్తోంది. విశేష అభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలు, హోమాలు, పూలంగి, పల్లకీ సేవలు జరుగుతున్నాయి. దసరా ఉత్సవాల్లో రెండో రోజు శుక్రవారం నెల్లూరులోని రాజరాజేశ్వరి అమ్మవారు భవానీ అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. భక్తుల భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కన్యకాపరమేశ్వరి ఆలయంలో బాలత్రిపుర సుందరి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తుల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. నెల్లూరు గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి అన్నపూర్ణాదేవిగా కటాక్షించింది. మూలస్థానేశ్వరాలయం లోని భువనేశ్వరీదేవికి నవావరణ పూజ, త్రిపుర సుందరీదేవి అలంకారం జరిగాయి. పెనుశిల కోనలోని ఆదిలక్ష్మీ, జొన్నవాడ కామాక్షమ్మ, కావలి కలుగోళ శాంభవి అమ్మవార్లు విశేష అలంకరణల్లో భక్తుల పూజలందుకున్నారు.


కావలి : బాలాత్రిపురసుందరీదేవిగా కలుగోళశాంభవి


నెల్లూరు : అన్నపూర్ణాదేవిగా ఇరుకళల పరమేశ్వరి


నెల్లూరు : భవానీగా రాజరాజేశ్వరి అమ్మవారు


బుచ్చిరెడ్డిపాళెం : త్రిపురాంబికాదేవిగా కామాక్షితాయి


రాపూరు : పెంచలకోనలో ఆదిలక్ష్మి అలంకరణలో ఆదిలక్ష్మి

డీఎఫ్‌వోగా మహబూబ్‌బాషా

నెల్లూరు(వెంకటేశ్వరపురం), అక్టోబరు 4: జిల్లా అటవీశాఖ అధికారి (డీఎఫ్‌వో)గా కే.మహబూబ్‌బాషా(ఐఎఫ్‌ఎస్)ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. ఇక్కడ డీఎఫ్‌వోగా ఉన్న చంద్రశేఖర్‌ను ఇప్పటికే అనంతపురం సోషల్ ఫారెస్ట్ డీఎఫ్‌వోగా బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో గుంటూరు డీఎఫ్‌వోగా ఉన్న ఆయనను నెల్లూరుకు బదిలీ చేశారు. రెండు రోజుల్లో ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

టెట్ పరీక్షలకు 953 మంది హాజరు

నెల్లూరు (విద్య) : ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్షకు (టెట్) రెండవరోజు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 953 మంది అభ్యర్థులు హాజరయ్యారు. నెల్లూరు, కావలిలో ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా జరుగుతున్న పరీక్షలకు 1,980 మంది అభ్యర్థులకు 953 మంది హాజరయ్యారు. 136 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలను జిల్లా పరిశీలకుడు, రాష్ట్ర ఓపెన్‌స్కూల్ డైరెక్టర్ కె.నాగేశ్వరరావు, డీఈఓ రామారావు, విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించారు.

పరిశోధనల అభివృద్ధికి రూ.6 కోట్లతో కార్పస్ ఫండ్

● రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ రామ్మోహన్‌రావు



వర్సిటీ అధికారులతో మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

వెంకటాచలం : విద్యార్థుల ప్రయోజనాల కోసం వచ్చే విద్యా సంవత్సరం నుంచి విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు అభివృద్ధి చేయడానికి రూ.6 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ కే రామ్మోహన్‌రావు తెలిపారు. కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయాన్ని శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి వై.నజీర్ అహ్మద్‌తో కలిసి ఆయన సందర్శించారు. వర్సిటీ బోధన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ సమష్టి కృషితో వీఎస్‌యూ న్యాక్‌లో మంచి ర్యాంక్ సాధించిందని, ఎన్ఐఆర్ఎఫ్‌లో కూడా మంచి ర్యాంకు సాధించేందుకు వర్సిటీ యంత్రాంగం కృషి చేయాలన్నారు. బోధన సిబ్బంది నైపుణ్యాలను పెంపొందించేందుకు వర్సిటీ స్థాయిలో ఒక్కో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రూ.2.5 లక్షలు మంజూరు చేస్తున్నామని, ఇందుకోసం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వీఎస్‌యూ వీసీ సారంగం విజయభాస్కర్‌రావు, అన్ని విభాగాల అధిపతులతో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కే.సునీత, కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ విజయ తదితరులు పాల్గొన్నారు.

3,500 ఎకరాల విస్తీర్ణంలో 1,500 ఎకరాలు కబ్జా

అధికారుల విచారణలో విస్తుపోయే నిజాలు

నెల్లూరు చెరువును చెరబట్టారు!





నెల్లూరు చెరువు.. దీనినే స్వర్ణాల చెరువు అని కూడా అంటారు. ఒకప్పుడు నెల్లూరు పరిసర ప్రాంతాల్లో వేల ఎకరాలకు సాగునీరు అందించిన ఈ చెరువు ఇప్పటికీ నగరవాసుల దాహం తీరుస్తోంది. భూగర్భ జలాలను పెంపొందిస్తోంది. ప్రతిష్ఠాత్మకమైన బారాషాహీద్ దర్గా ఆవరణలో జరిగే రొట్టెల పండుగకు వేదికగా నిలుస్తోంది. ఆహ్లాదపరంగానూ నగరవాసులకు ఓ వరంలా ఉంది. అంతటి ప్రాముఖ్యత కలిగిన నెల్లూరు చెరువు కబ్జారాయుళ్ల చేతిలో బక్కచిక్కిపోతోంది. ఓ వైపు పొలాలుగా మారిపోయి పంటలు సాగవుతున్నాయి. మరోవైపు లేఅవుట్లు వేసి, అంకణాలు చొప్పున విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఉమ్మడి సర్వే చేసి, 1500 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు నిర్ధారించారు. కానీ ఆక్రమణదారులపై తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం. దీనివెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

- నెల్లూరు, ఆంధ్రజ్యోతి


లేక్‌వ్యూ కాలనీ దిగువున చెరువును ఆక్రమించి వెలసిన ఇళ్లు

నెల్లూరు నగరానికి పడమర వైపు ఉన్న నెల్లూరు చెరువుకు ఎంతో విశిష్టత ఉంది. సహజ వనరులతో ఏర్పాటైన ఈ చెరువు విస్తీర్ణం 3500 ఎకరాలు. నీటి నిల్వ సామర్థ్యం 0.80 టీఎంసీలు. నగరంలో దాదాపు పది లక్షల మంది ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేది ఈ చెరువే. అలాంటి ప్రధాన జలవనరు కొంతకాలంగా ఆక్రమణల పాలవుతోంది. తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో నెల్లూరు నగరం ఉండగా, అక్కడ కొంచెం కొంచెంగా చెరువును పూడుస్తూ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఈ చెరువును ఆక్రమించి కొన్ని లేఅవుట్లు కూడా వేయడం గమనార్హం. ఇక పడమర భాగాన కొండ్లపూడి గ్రామం ఉంది. అక్కడ వందల ఎకరాల చెరువును ఆక్రమించి సాగు చేస్తున్నారు. కొంత భూమిలో వరి సాగు, మరికొంత చెరువులో చేపల గుంతలు ఉన్నాయి. ఈ ఆక్రమణల పర్వం ఏటికేడు పెరుగుతూ వస్తోంది. ఉత్తర భాగాన జొన్నవాడ రోడ్డు ఉంది కాబట్టి సరిపోయింది లేకుంటే.. ఆ వైపు కూడా ఆక్రమణలు జరిగేవనడంలో సందేహం లేదు.

● 1500 ఎకరాలు ఆక్రమణ

నెల్లూరు చెరువు ఆక్రమణలకు గురవుతూ ప్రమాదంలో పడింది. ఆ ప్రమాదం నగరానికీ పొంచి ఉంది. అందులోనూ గడిచిన నాలుగైదేళ్లుగా ఆక్రమణల జోరు పెరిగింది. దీంతో ప్రజల నుంచి ఫిర్యాదులు, ఆందోళనలు ఎక్కువయ్యాయి. ఇటీవల ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఉమ్మడి సర్వే నిర్వహించారు. దాదాపు 1500 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు నిర్ధారించారు. ఇంత భారీస్థాయిలో ఆక్రమణలు జరగడంతో అధికారులు కూడా విస్తుపోయారు. లేక్‌వ్యూకాలనీ, వెంగళరావు నగర్, టైలర్స్ కాలనీ వంటి ప్రాంతాల్లో కొన్ని వేల ఇళ్లు చెరువులో నిర్మితమయ్యాయి. అలానే టైలర్స్ కాలనీ, అక్కచెరువుపాడు ప్రాంతాల్లో చెరువును ఆక్రమించి కొన్ని లేఅవుట్లు కూడా వేశారు. తొమ్మిది అంకణాల చొప్పున విభజించి ఒక్కో ప్లాటును రూ.రెండు, మూడు లక్షలకు అమ్మేస్తున్నారు. ఇక పడమర ప్రాంతాల్లో ఏకంగా చెరువులో సాగు చేస్తున్నారు. కొండ్లపూడి-అక్కచెరువుపాడు రోడ్డుపై నిలబడి చూస్తే ఆక్రమణలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతుంది.

● అడ్డుకోవడంలో వైఫల్యం

నెల్లూరు చెరువులో ఆక్రమణలను అడ్డుకోవడంలో అధికార యంత్రాంగం పలమైందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇరిగేషన్ శాఖ పర్యవేక్షణలో ఈ చెరువు ఉండగా, వారు తమకేమీ పట్టదన్నట్లు వ్యవహరిస్తారు. ఆక్రమణలపై ఎవరైనా ఫిర్యాదు చేస్తేగానీ స్పందించరు. ఆ తర్వాత రెవెన్యూ అధికారులకు లేఖ రాయడం, వారు ఆ లేఖకు స్పందించేసరికి చెరువులో ఇంటి నిర్మాణం కూడా పూర్తవుతుంది. ఒకవేళ అధికారులు వేగంగా స్పందించి ఆక్రమణలు అడ్డుకునేందుకు వెళ్లిన సందర్భంలో ఎవరో ఒక రాజకీయ నాయకుడి నుంచి ఫోన్ వస్తుంది. దీని మూలంగానే ఆక్రమణలకు బ్రేక్ పడడం లేదు. పడమర వైపు చేపల చెరువులు సాగు చేస్తూ ఆ హానికరమైన నీటిని నెల్లూరు చెరువులోకి వదులుతున్నా పట్టించుకోవడం లేదు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు ఉమ్మడి సర్వే చేసి ఆక్రమణలు గుర్తించినా వాటిని తొలగించే సాహసం చేయలేకపోతున్నారు. అందుకు రాజకీయ ఒత్తిళ్లే ప్రధాన కారణమని అధికారులు చెబుతున్నారు.

మోస్తరు వర్షానికే నరకం!

● నగర రోడ్లన్నీ జలమయం

● అండర్‌బ్రిడ్జీల వద్ద ప్రజల అవస్థలు


ఆత్మకూరు బస్టాండు వద్ద అండర్ బ్రిడ్జిలో వర్షపునీరు, మురుగునీరు


రాధా సినిమా హాలు వీధిలో వర్షపునీరు

భారీ వర్షాలు ఇంకా ప్రారంభం కాలేదు. తుపాన్ల ప్రభావం ఇంకా జిల్లాపై పడలేదు. అయితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి కురిసిన తేలికపాటి వర్షానికే రోడ్లు జలమయం అయ్యాయి. ఆత్మకూరు బస్టాండు, వీఆర్‌సీ కూడలి వద్ద ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జీలలో వర్షపునీటితోపాటు మురుగునీరు ప్రవహించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అలాగే పలు ప్రాంతాల్లోని అనేక వీధుల్లోనూ మోకాలిలోతు నీళ్లు నిలబడ్డాయి. దీంతో ప్రజలు, వాహన దారులు తీవ్ర అవస్థలు పడ్డారు. మోస్తరు వర్షానికే ఇలా అయితే ఇక భారీ వర్షాలు వస్తే పరిస్థితి ఏమిటంటూ నిట్టూర్చారు. అలాగే వరి కుంటపాడు, కావలి, జలదంకి తదితర ప్రాంతాల్లోనూ ఈదురుగాలులతో కూలిన వర్షం కురిసింది.

- నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట)

టెండర్లు త్వరగా వేసేయండి.. లేకుంటే టెక్నికల్ ఇబ్బందులు రావొచ్చు!

● వ్యాపారులకు ఎక్సైజ్ అధికారుల ఫోన్లు?

● 4 రోజుల్లో వేసింది పదిలోపు టెండర్లే!

నెల్లూరు (క్రైం), అక్టోబరు 4 : నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రైవేటు వైన్‌షాపుల ఏర్పాటు కోసం టెండర్ల ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. దీంతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారులే కొంత మంది వ్యాపారులకు ఫోన్లు చేసి టెండర్లు త్వరగా వేయాలని, గడువు సమీపించే తరుణంలో టెక్నికల్ సమస్యలు తలెత్తే అవకాశం ఉండొచ్చని చెబుతున్నట్లు సమాచారం. కాగా, వైన్‌షాపుల ఏర్పాటుకు ఈ నెల 1వ తేదీన నోటిఫికేషన్ విడుదలైంది. జిల్లావ్యాప్తంగా 182 షాపులకు ఈ నెల 1 నుంచి 9వ తేదీ సాయంత్రం వరకు టెండర్లు దాఖలు చేయాలని వ్యాపారులకు పిలుపునిచ్చారు. ఇప్పటికి 4 రోజులు పూర్తయినా 10 లోపు టెండర్లు వేసినట్లు తెలుస్తోంది. ఇక మిగిలింది ఐదు రోజులే కావడంతో ఎన్ని దుకాణాలకు ఎన్ని టెండర్లు దాఖలు అవుతాయోనని ఎక్సైజ్ అధికారుల్లో ఉత్కంఠ నెలకొంది.

ఒక స్టేషన్.. 9 మంది బదిలీ

● జిల్లా పోలీస్ శాఖలో అరుదైన రికార్డు ● ఆరోపణల నేపథ్యంలో ఎస్పీ నిర్ణయం

● తెరవెనుక హెడ్‌కానిస్టేబుల్ పాత్రపై విమర్శలు

నెల్లూరురూరల్, అక్టోబరు 4 : జిల్లా పోలీసు శాఖలో ఎన్నడూ జరగని సంఘటన ఇకటి నెల్లూరురూరల్ పోలీసు స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఒకరు కాదు.. ఇద్దరు కాదు... ఏకంగా 9 మంది పోలీసు సిబ్బందిని ఒకేసారి బదిలీ చేస్తూ ఎస్పీ కృష్ణకాంత్ తీసుకున్న నిర్ణయం ఆ శాఖలో గుప్పుమంది. ఇద్దరు ఏఎస్సైలు, మరో నలుగురు హెడ్‌కానిస్టేబుళ్లు, ముగ్గురు కానిస్టేబుళ్లను బదిలీ చేశారు. ఇది జరిగి నాలుగు రోజులు గడుస్తున్నా తాజాగా పోలీసు శాఖలో చర్చకు తీసింది. బదిలీలకు గురైన కొందరిపై అవినీతి ఆరోపణలు బలంగా ఉండగా, మరికొందరు వివిధ కేసుల్లో ముద్దాయిలతో కుమ్మక్కయ్యారన్న విమర్శలు ఉన్నాయి. గతంలో పని చేసిన ఓ పోలీస్ అధికారి హయాంలో ఈ ఆరోపణలను మూటగట్టుకున్న వీరంతా కూటమి ప్రభుత్వం వచ్చాక బదిలీ వేటుకు గురయ్యారు. ఈ వ్యవహారం వెనుక రూరల్ డీఎస్పీ కార్యాలయంలో పని చేస్తున్న ఓ హెడ్‌కానిస్టేబుల్ కీలకంగా వ్యవహరించాడన్న విమర్శలూ ఉన్నాయి. ఆయన ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇవ్వడంతో అవినీతిరహిత అధికారులు కూడా బదిలీ వేటుకు గురయ్యారని తెలుస్తోంది.

'సోమశిల'లో 52.389 టీఎంసీల నిల్వ

అనంతసాగరం, : సోమశిల జలాశయంలో నీటినిల్వ 52.389 టీఎంసీలకు చేరింది. ఎగువ నుంచి 7,234 క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. దిగువ డెల్టాకు 1500, కండలేరుకు 10,000, ఉత్తర 540, దక్షిణ కాలువలకు 5 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.



'రాళ్లపాడు' నీటిమట్టం

● లింగసముద్రం : ఇటీవల కురిసిన వర్షాలకు రాళ్లపాడు ప్రాజెక్టులోకి 1.6 అడుగుల నీరు చేరింది. దీంతో నీటిమట్టం 8 అడుగులకు చేరింది. సోమశిల నుంచి రాళ్లపాడుకు ఇటీవల విడుదల చేసిన 540 క్యూసెక్కుల నీరు ఉత్తర కాలువ 80వ కి.మీ వరకు చేరిందని ప్రాజెక్టు ఏఈ జి చంద్రమౌళి తెలిపారు. మూడు, నాలుగు రోజుల్లో ఆ నీరు మన్నేరులోకి చేరి, ప్రాజెక్టులోకి వస్తుందని చెప్పారు. ఈ నీరు వస్తే తాగు నీటి సమస్య తీరే అవకాశం ఉంది.


ఆత్మకూరు: బాలాత్రిపుర సుందరీదేవి అలంకరణలో జ్వాలాముఖి అమ్మవారు


దుత్తలూరు గుంతబజార్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు


వరికుంటపాడు : బ్రహ్మచారిణి అలంకరణలో మానసాదేవి

దేవీ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

ప్రత్యేక అలంకరణలో అమ్మవార్ల దర్శనం

ఆత్మకూరు, అక్టోబరు 4: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వివిధ రూ పాల్లో ఆదిమాత దర్శనం ఇవ్వడంతో భక్త జనం పరవశించి పోయారు. దేవీ నామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఆత్మకూరు పట్టణం లోని శివాలయంలో చండీ దేవి అలంకారంలో ఆదిమాత భక్తులకు దర్శనమిచ్చారు. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆల యం, తిరునాళ్ళతిప్పలోని కాశీ నాయన ఆశ్రమ ఆవరణలో కనకదుర్గాదేవి, గాయత్రీ దేవీలు అన్నపూర్ణాదేవి అలంక రణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్తర బలిజవీధిలో జ్వాలా ముఖి ఆలయంలో శ్రీబాలత్రిపురసుందరీదేవి అలంకరణలో అమ్మ వారు శోభిల్లారు.


కావలి టౌన్: ఆదిలక్ష్మి అలంకరణలో రాజ్యలక్ష్మి

●**ఉదయగిరి రూరల్:** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని పార్వతీ పరమేశ్వరా లయం, శ్రీసంతానలక్ష్మీదేవి ఆలయాల్లో అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దుత్తలూరులో: దుత్తలూరు గుంతబజార్‌లో ఎస్‌ఎస్‌యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారు శుక్రవారం భ్రమరాంబదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

●**వరికుంటపాడు:** మండలంలోని తూర్పురొంపిదొడ్లలో మానసాదేవి ఆలయంలో అమ్మవారు శుక్రవారం బ్రహ్మచారిణి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే వరికుంటపాడులోని నాగరప్పమ్మ ఆలయంలోను అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

●**సీతారామపురం:** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి శాలలో రాజరాజేశ్వరిదేవి అలంకరణలో అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు. నారాయణంపేటలోని విజయ కనకదుర్గాదేవి ఆలయంలో గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

●**వింజమూరు :** పట్టణంలోని కొండమీద వెలిసి వున్న విద్యా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారు రాజరాజేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా రాందేవ్ స్వీట్స్ స్టాల్ వారు వ్యవహరించారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

●**లింగసముద్రం:** వాకమళ్లవారిపాలెం అయ్యప్ప స్వామి గుడిలోని కామాక్షిదేవి అమ్మవారు శుక్రవారం గాయత్రీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సం దర్భంగా నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. లింగసముద్రం ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలోని అమ్మవారిని బాలత్రిపుర సుందరి దేవిగా అలంకరణ చేపట్టి పూజలు నిర్వహించారు.

●**బిట్రగుంట:** విశ్వనాథరావుపేట రాజరాజేశ్వరి దేవి గాయత్రిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. గంగతిప్పపై వెలసి ఉన్న గంగమ్మకు నూకసాని శ్రీనివాసులు యాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు చేసి పొంగళ్లను నైవేద్యంగా సమర్పించారు. రామస్వామిపాలెంలోని జ్ఞానప్రసూనాంబ సమేత రామలింగేశ్వర ఆలయంలో పూజలు చేశారు.

●**కలిగిరి:** తెల్లపాడు గ్రామంలో భద్రకాళి అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉభయదాతలు ఉమ్మడిశెట్టి రామారావు-రాధమ్మ, శేషయ్య- లావణ్య, నాగభూషణం-లక్ష్మి, నాగేశ్వరరావు-చెంచమ్మ దంపతులు కుంకుమార్చన, పూజలు చేయించారు.

●**కావలి టౌన్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆలయాల్లో అమ్మవారు వివిధ అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. గ్రామదేవత కలుగోళశాంభవి బాలత్రిపురసుందరి దేవి దర్శన మిచ్చి యళివాహన సేవలందుకున్నారు. పాతూరు శివాలయ దుర్గాభ్రమ రాంబ బ్రహ్మచారిణి అలంకరణలో, విష్ణాలయంలో రాజ్యలక్ష్మీ.. ఆదిలక్ష్మీగా, వడ్డెపాలెం కనకదుర్గాదేవి బాలత్రిపురసుందరిదేవిగా, ముసునూరు మహా లక్ష్మమ్మ బాలత్రిపురసుదరిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ముసునూరు హనుమత్ క్షేత్రంలో దుర్గాదేవి బాలత్రిపుర సుందరిదేవిగా కన్పించారు.

●**అల్లూరు:** పట్టణంలోని కన్యకాపరమేశ్వరి సాయంత్రం ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అలాగే కలుగోళమ్మ, వేణుగోపాల స్వామి ఆలయంలోని పార్వతి అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు చేసి పల్లకీసేవ నిర్వహించారు.

కందుకూరు ఎంపీడీఓగా రత్నజ్యోతి

కందుకూరు, అక్టోబరు 4: మండల ఎంపీడీఓ రత్న జ్యోతి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఈఓఆర్డీగా బాధ్యతలు నిర్వహించిన ఆమె ప్రస్తుతం ఎంపీడీఓగా నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఏపీఓ సుజాత, టీఏలు హరి నారాయణ, బ్రహ్మనాయుడు, వీరయ్య ఇతర ఉపాధి సిబ్బంది ఆమెను కలిసి అభినందనలు తెలిపారు.

కావలి నూతన ఆర్డీవోగా వంశీకృష్ణ

కావలి, అక్టోబరు 4: కావలి నూతన ఆర్డీవోగా ఎం.వంశీ కృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురం జిల్లా కదిరి ఆర్డీవోగా పని చేసిన ఇక్కడకి బదిలీపై వచ్చారు. బాధ్యతల స్వీకరణ అనంతరం మాట్లా డారు. గ్రీవెన్స్ అర్జీలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ వాటి సత్వర పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పట్టణంలోని ప్రధాన సమస్యలపై మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్‌తో చర్చించారు.

ఉప తహసీల్దారుకు సన్మానం

జలదంకి: బదిలీపై వెళుతున్న మండల ఉప తహసీ ల్దారు భరత్‌ను కార్యాలయం సిబ్బంది, వీఆర్వోలు సన్మానిం చారు. ఈయన స్థానంలో బోగోలులో డీటీ జూలీబాయ్, రీ సర్వే డీటీగా శ్యాంసన్ బాధ్యతలు తీసుకున్నారు.

ఎంపీడీవో, ఏఈ బాధ్యతల స్వీకరణ

సంగం, అక్టోబరు 4: సంగం మండల పరిషత్ అధి కారిగా కె షాలెట్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అదేక్రమంలో స్థానిక విద్యుత్‌శాఖ ఏఈగా ఉడత మన్న. దరావు బాధ్యతలు చేపట్టారు.

సీనియర్ అసిస్టెంట్..

వరికుంటపాడు: మండల పరిషత్ కార్యాలయ సీని యర్ అసిస్టెంట్‌గా కొల్లు వెంకటాద్రి బాధ్యతలు స్వీక రించారు. వెంకటగిరిలో విధులు నిర్వర్తిస్తున్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ బాధ్యతలు చేపట్టారు.

సీతారామపురం ఎంపీడీవోగా భాస్కర్

సీతారామపురం: స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీడీవో ఎం భాస్కర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు.

13 మంది ఉద్యోగుల బదిలీ

అనంతసాగరం, అక్టోబరు 4: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న 13 మంది ఉద్యో గులు సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర మండ లాలకు వెళ్లారు. బదిలీ అయిన వారిలో సీనియర్ అసిస్టెంట్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంతి, పంచాయతీ కార్యదర్శులు రమేష్, మోహన్‌కిషోర్, మనోహర్, హేమ లత, వినోద్, శ్రావణి, అటెండర్లు కాశయ్య ఆదెమ్మ ఉన్నారు. వారి స్థానాల్లో కొత్త సిబ్బంది రావల్సివుంది.

బేబి ఒలింపిక్స్ విజేతలకు ప్రశంసల వెల్లువ


తోషన్, తోషిణి (కవలలు)

కావలి టౌన్, అక్టోబరు 4: బేబి ఒలింపిక్స్‌లో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధిం చిన కావలి కవలలు తోషన్, తోషిణిలకు తల్లిదండ్రులు సిద్ధార్థ్ మణికంఠ రూపశ్రీలకు పలువురు నుంచి ప్రశంసలు అందుతున్నాయి. ఇటీవల విజయవాడ చెన్నుపాటి రామకోటయ్య ఇండో ర్ స్టేడియంలో ఇంటర్ నేషనల్ సంస్థ డెక్లాథన్ సహకారంతో న్యూ ఇండియా బేబీ గేమ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన బేబీ ఒలింపిక్స్‌లో 6నెలల నుంచి ఏడాదిలోపు వయసున్న పిల్లల విభాగంలో దోగాడే అంశంలో 9నెలల కవలలు తోషన్ ప్రథమ, తోషిణి ద్వితీయ స్థానాల్లో నిలవడం విశేషం. కావలి చెందిన కవలలు రాష్ట్రస్థాయి బేబి పోటీల్లో పాల్గొని గెలుపొందడం పట్టణానికే కాకుండా జిల్లాకే గర్వకారణమని పట్టణ వైద్యులు, రెడ్‌క్రాస్, రోటరీ, పలువురు ప్రముఖులు తల్లితండ్రులను కొనియాడుతున్నారు.

శిక్షణ అందిపుచ్చుకున్నారు : తల్లి రూపశ్రీ

8నెలల గర్భిణిగా ఉన్నప్పటినుంచే హైద్రాబాద్ సంస్థ నుంచి ఆన్‌లైన్‌లో పుట్టిన బిడ్డల సంరక్షణ, పోషణపై పేరంటింగ్ ట్రైనింగ్ తీసుకున్నా. పుట్టిన శిశువుల్లో క్రియేటివిటీని పెంచేందుకు 3నెలల వరకు ఫ్లాష్ కార్డ్స్ అంశంలో అనంతరం తమ్మింగ్ టైమ్ (వాటర్ బెడ్‌పై బోర్ల పడుకోబెట్టి ఆడించడం) తదితర అంశాల్లో అందించిన శిక్షణ చిన్నారులు అందిపుచ్చుకోవడంతో ఈ విజయం సాధ్యపడిందన్నారు.

తహసీల్దారుకు సన్మానం

వరికుంటపాడు, అక్టోబరు 4: మండల నూతన తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన హేమంత్‌కుమార్‌ను శుక్రవారం వరికుంటపాడు పంచాయతీ పరిధిలోని టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. రెవెన్యూ పరమైన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. అనంతరం శాలువాలు, పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ పొద మాధవరావు, మాజీ సొసైటీ వైస్ చైర్మన్, ఉప సర్పంచులు ఆంద్ర శివరామిరెడ్డి, సుంకర రాధాకృష్ణ, లింగం మాలకొండయ్య, నల్లగొర్ల వెంగళరావు, షేక్ పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉద్యోగులకు సన్మానం

ఉదయగిరి రూరల్: స్థానిక స్త్రీశక్తి భవనంలో శుక్రవారం బదిలీ ఉద్యోగులను పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈవోపీఆర్డీ మల్లికార్జున, మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గోపి, పంచాయతీ కార్యదర్శులు గాజులపల్లి అమర్నాథ్‌రెడ్డి, శిల్ప, కార్యాలయ అటెండర్ షేక్ ఖాజాలు వేర్వేరు ప్రాంతాలకు బదిలీ కావడంతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసరాజు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు జీ ఓబులరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అటవీ శాఖాధికారి బాధ్యతల స్వీకరణ

ఉదయగిరి రూరల్, అక్టోబరు 4: ఉదయగిరి అటవీ శాఖాధికారిగా శుక్రవారం బీఎస్ కుమారరాజా బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది, ప్రజల సహకారంతో అడవుల సంరక్షణకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. అలాగే స్థానిక తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా షాజియా, ఆర్‌ఐగా సురేంద్రలు బాధ్యతలు స్వీకరించారు.

ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలి

సీపీఎం నేతల ఆందోళన



కావలి టౌన్: ధర్నా చేస్తున్న సీపీఎం శ్రేణులు

కావలి టౌన్, అక్టోబరు 4: ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే అమలు చేయాలని సీపీఎం శ్రేణులు శుక్రవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వ హించి ఆర్డీవో వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచు లయ్య మాట్లాడారు. కూటమి ప్రభు త్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చి న ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. చాలా మందికి ఇప్పటికీ ఇసుక లభించక ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేదన్నారు. ఇ ప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే భవన నిర్మాణ కార్మికులతో ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో నేతలు మధుసూదన్‌రావు, తిరుపాలు, కృష్ణయ్య, మేడ వెంకళ్వర్లు, శ్రీను, వి బాబురావు పాల్గొన్నారు.

●**కందుకూరు:** కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీమేరకు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని సీపీఎం నాయకులు శుక్రవారం కందుకూరు సబ్ కలెక్టరు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం కందుకూరు డివిజన్ కమిటీ నాయకులు జీ. వెంకటేశ్వర్లు, ఎస్ఏ గౌస్ మాట్లాడారు. ఉచిత ఇసుక విధానం ఇప్పటికీ అమలు కావడం లేదని మండిపడ్డారు. ట్రక్కు ఇసుక రూ.4వేలకు కొనుగోలు చేయాల్సి వస్తుందని వాపోయారు. ఈ సమస్యతో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పో తున్నారని చెప్పారు. అనంతరం సబ్ కలెక్టరు శ్రీపూజకు వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో జీవీబీ కుమార్, టి. వెంకటరావు, ఎస్కే మల్లిక, ఎం. పద్మ, దామా కృష్ణయ్య, నాగేశ్వరరావు, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

●**ఆత్మకూరు:** రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలులోకి తెచ్చినా ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండడం లేదని శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు పలువురు భవన నిర్మాణ కార్మికులు, సీపీఎం అనుబంధ విభాగాల కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఎం పట్టణ కార్యదర్శి కె డేవిడ్‌రాజు, సీఐటీయు నాయకుడు ఆత్మకూరు నాగయ్య మాట్లాడుతూ ఇసుకను ఉచితంగా ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పిం చాలని కోరారు. ఈమేరకు వారు ఇన్ చార్జ్ ఆర్డీవో ప్రేమసాగర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగేంద్ర, వాగాల శ్రీహరి, ఆవాజ్ రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి పి యస్దానీబాష, ఆటో యూనియన్ నాయకుడు దశయ్య తదితరులు పాల్గొన్నారు.

●**అనంతసాగరం:** స్థానిక బస్టాం డ్ సెంటర్‌లో శుక్రవారం భవన నిర్మా ణ కార్మికులు ఇసుక కొరత తీర్చాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దారు కార్యాలయం ఎదుట నినాదాలు చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని తహసీల్దారు వీరవసంతరావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు అన్వర్‌బాష, మీరామొహిద్దిన్, వెంకటేష్, బెజవాడ రంతుల్లా, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

శ్రీవారికి పెద్ద శేష వాహనసేవ


పెద్దశేషన వాహనంపై దేవేరులతో కలిసి శ్రీవారి వైభోగం

కావలి టౌన్, అక్టోబరు 4: స్థానిక బృందావనం కాలనీ శ్రీవెంకటేశ్వరస్వామికి శుక్రవారం పెద్ద శేష వాహన సేవలందిం చారు. ఆలయ వ్యవ స్థాపక అధ్యక్షులు శ్రీ రామ్‌మాల్యాద్రి పర్య వేక్షణలో ఈ ఉత్సవా లు జరుగుతున్నాయి. సాయంత్రం పెద్ద శేష వాహన గ్రామోత్సవంలో చిన్నారులు, మహిళల కోలాటాలతో ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

అంకమ్మకు స్వర్ణాభరణాలు


ఆలయ అధికారులకు ఆభరణాలను ఇస్తున్న కమిటీసభ్యులు

కందుకూరు, అక్టోబరు 4: గ్రామదేవత అంకమ్మకు ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు రూ.35లక్షలతో సమకూర్చిన ఆభరణాలను శుక్రవారం ఆలయ ఈఓ కృష్ణవేణికి అప్పగించారు. అందులో బంగారు తాపడంతో రూపొందించిన స్వర్ణ కిరీటం, స్వర్ణ మకర తోరణం, స్వర్ణ పద్మపీఠంలు ఉన్నాయి. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు తల్లపనేని వెంకటేశ్వర్లు, పిడికిటి వెంకటేశ్వర్లు, ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, మంచిరాజు మురళీమోహన్, గాండ్ల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

జాబ్‌మేళాలో 13 మందికి ఉద్యోగాలు

ఆత్మకూరు, అక్టోబరు 4: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీసు, సీడాప్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ జాబ్‌మేళాలో అమర్‌రాజ బ్యాటరీస్, గోల్డ్‌ఫీల్ప్, టీవీఎస్ తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు. 47 మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూకు హాజరుకాగా 13 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసరు అబుదల్ ఖయాం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జొన్న సాగుపై రైతులకు శిక్షణ

మర్రిపాడు, అక్టోబరు 4: కంపసముద్రంలో శుక్రవారం ఇఫ్కో ఆధ్వర్యంలో జొన్న సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల తెల్లజొన్న 5వ రకం, పొట్టిజొన్న 5వ రకం సాగుచేస్తే ఎకరాకు 18-20 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టరు జి శివనారాయణరెడ్డి, కృషి విజ్ఞాన శాస్త్ర వేత్త కె కిరణ్‌కుమార్, మండలం వ్యవసాయాధికారి రామ్మోహన్ పాల్గొన్నారు.

వంటగది నిర్మాణానికి రూ. లక్ష విరాళం

అనంతసాగరం, అక్టోబరు 4: స్థానిక టీజేఎస్ ఉన్నత పాఠశాలలో వంటశాల నిర్మాణానికి పూర్వ విద్యార్థి బట్రెడ్డి వెంకటకిష్టారెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు. శుక్రవారం చెక్కును హెచ్‌ఎం లక్ష్మీప్రసన్నకు అందించారు.

50 మద్యం సీసాల స్వాధీనం

కావలి రూరల్, అక్టోబరు 4: పెద్దపవని బస్టాండ్ సమీపంలో 50మద్యం బాటిళ్లతో ఆటోకోసం ఎదురుచూస్తున్న జంపాని వెంక టేశ్వర్లును శుక్రవారం 1వ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. పట్టణంలోని బాలక్రిష్టారెడ్డి నగర్‌కు చెందిన వెంకటేశ్వర్లు మద్యం దుకాణాల నుంచి వీటిని స్వీకరించి బెల్టు దుకాణంలో అమ్ముకునేందుకు తీసుకువెళ తున్నట్లు చెప్పారు. ఎస్‌ఐ సుమన్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కోతుల దాడిలో మహిళకి గాయాలు

సీతారామపురం, అక్టోబరు 4: కోతుల దాడిలో మహిళకు గాయాలైన సంఘటన శుక్రవారం సీతారామపురంలోని తోటవీధిలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు తోట లక్షుమ్మ ఇంటి బయట కూర్చుని ఉండగా అటువచ్చిన కోతుల గుంపు ఆమెపై దాడి చేసి గాయపరిచాయి. దీంతో ఆమెను పీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు.

వరికుంటపాడులో వర్షం

వరికుంటపాడు, అక్టోబరు 4: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మోస్తరు వర్షం కురిసింది. ఎండ, ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు ఉపసమనం పొందారు. ఈవర్షంతో ఉద్యాన, మెట్ట పంటలు సాగు చేసిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

కందుకూరు, అక్టోబరు 4: స్థానిక గాయత్రీ విద్యా సంస్థల ఆధ్వర్యంలోని డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థుల తల్లి దండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాలల చైర్మన్ సీహెచ్ రామకృష్ణారావు, డైరక్టర్ సీహెచ్ భరద్వాజ్, గీతాశ్రీనివాస్, సీహెచ్ ఉషాచంద్రిక, పాతూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చెరువు భూముల్లో సాగుచేస్తే చర్యలు

అల్లూరు, అక్టోబరు 4: స్థానిక చెరువు భూములను సాగు చేస్తే చ ర్యలు తప్పవని తహసీల్దారు లక్ష్మీ నారాయణ హెచ్చరించారు. శుక్రవారం ఆయన చెరువు భూములను పరిశీలించారు. గతంలో నార్తుఆములూరు వద్ద భూములకు కేటాయించినట్లు మరలా ఈ భూముల్లో సాగు చేప డితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ సుధీర్, వీర్వో రంతుల్లా సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

ఉదయగిరి రూరల్, అక్టోబరు 4: మండలంలోని గుడినరవ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శనివారం నుంచి మంగళ వారం వరకు పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. తొలిరోజు గణపతి పూజ, యాగశాలలు, కలశస్థాపన, ఆదివారం అమ్మవారి విగ్రహానికి అభిషేకం గ్రామోత్సవం, సోమవారం నూతన విగ్రహాల ప్రతిష్ఠ, మంగళవారం పొంగళ్ల కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం సాంస్కృతిక, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేశామన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

నేడు కావలిలో తాగునీటి సరఫరా బంద్

కావలి, అక్టోబరు 4: పట్టణానికి నీటిని సరఫరా చేసే ఎస్‌ఎస్ ట్యాంకు వద్ద పంపు చెడిపోవడంతో శనివారం పట్టణంలో కొన్ని ప్రాంతాలకు నీటి సరఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ జీ. శ్రావణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్లాటర్‌హౌస్, వివేకానంద పార్కు పరిధిలోని ఇస్లాంపేట, గాయిత్రీనగర్, పాతూరు, పుల్లారెడ్డినగర్, మద్దూరుపాడు, కోఆపరేటివ్ కాలనీ టిడ్కోగృహాల సముదాయం ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. యుద్ధప్రాతిపదికన పంపు మరమ్మతులు చేపట్టి నీటిని సరఫరా చేస్తామన్నారు.

నేడు ఉత్తర కాలువకు గంగా హారతులు

కలిగిరి, అక్టోబరు 4: జిర్రావారిపాలెం సమీపంలోని ఉత్తర కాలువకు సోమశిల జలాశయం నుండి నీరు విడుదల చేసిన సందర్భంగా శనివారం గంగా హారతి నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరవుతున్న దృష్ట్యా మండల రైతులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు

● ఎమ్మెల్యే కాకర్ల సురేష్


వినతులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

కొండాపురం, అక్టోబరు 4: రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఉప యోగపడే అభివృద్ధి పనులు చేస్తామని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. శుక్రవారం సాయిపేట పంచాయతీలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్‌లో ఆయన పాల్గొని వినతులు స్వీకరించారు. సుమారు 30వినతులు వివిధ సమస్యలపై ఎమ్మెల్యేకు అందజేశారు. గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్, పీహెచ్‌సీ, సాయిపేట మజరా గ్రామాలు మక్కెనవారిపాలెం, వెల్లటూరివారి పాలెం, ఇస్కపాలెంలను కలిపే రోడ్డు అభివృద్ధి చేయడం చేయాలని ప్రజలు కోరారు. చెరువుకు నీరు చేరే కాలువ బాగుచేస్తేనే వర్షపు నీరు వచ్చి చేరిందని గ్రామస్థులు సూచించారు. ఉపాధి పనులు చేపట్టేలా అధికారులతో చర్చిస్తా మన్నారు. అభివృద్ధికి నాయకులు, ప్రజలు కలసికట్టుగా రావాలని కోరారు. అంతకుముందు స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ప్రవీణ, కన్వీనర్ ఎమ్.ఓంకారం, నేతలు గంటా లక్ష్మీనరసింహులు, గుడవళ్లూరు సొసైటీమాజీ అధ్యక్షుడు కుంకు మోహనరావు, మాజీ జడ్పీటీసీ దామా మహేశ్వరారవు, వల్లూరు వెంకటేశ్వర్లు, కొమ్మి ప్రభాకర్, కుంకు రాజా, ఓరుగంటి సుమన్ పాల్గొన్నారు.

ఆత్మకూరు బ్యాక్ ఫీడింగ్‌ను పునరుద్ధరించండి

● విద్యుత్ వినియోగదారుల వినతి


వినియోగదారుల సమస్యలు తెలుసుకుంటున్న అదాలత్ సభ్యులు

కలువాయి, అక్టోబరు 4: మండల కేంద్రమైన కలువాయి విద్యుత్ సబ్‌స్టేషనుకు గతంలో ఉన్న ఆత్మకూరు బ్యాక్ ఫీడింగ్‌ను పునరుద్ధరించాలని పలువురు వినియోగదారులు కోరారు. శుక్రవారం స్థానిక విద్యుత్‌శాఖ కార్యాల యంలో నిర్వహించిన ప్రత్యేక విద్యుత్ అదాలత్‌లో చైర్‌పర్సన్ వి శ్రీనివాస ఆంజనేయ మూర్తి (రిటైర్డ్ జడ్జి), సభ్యులు కె రామమోహన్‌రావు, యస్‌ఎల్ అంజనీకుమార్, జీ ఈశ్వరమ్మ పాల్గొని వినియోగదారుల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. కలువాయికి గతంలో ఆత్మకూరు నుంచి విద్యుత్ బ్యాక్ ఫీడింగ్ ఉండగా మూడేళ్ల క్రితం వచ్చిన వర్షాలకు పెన్నానదిలో ఉన్న టవర్ దెబ్బతిని సరఫరా ఆగిపోయింది. అప్పటి నుంచి దీన్ని పునరుద్ధరించలేదు. దీంతో ప్రస్తు తం ఆదూరుపల్లి నుంచి మాత్రమే కలువాయి సబ్‌స్టేషన్‌కు సరఫరా ఉంది. ఎప్పుడైనా ఈదురుగాలులకు ఈ లైన్ దెబ్బతింటే దానికి మరమ్మతులు చేసేంత వరకు రోజుల తరబడి కలువాయికి విద్యుత్ సరఫరా ఉండటం లేదని, ఆత్మకూరు బ్యాక్‌ఫీడింగ్ పునరుద్ధరించాలని వినియోగదారులు కో రారు. అలాగే కలువాయి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు గత కొంతకాలంగా ఏఈ లేకపోవడంతో ఇబ్బందిగా ఉందని, మండలాన్ని నెల్లూరు రూరల్ డివిజన్, పొదలకూరు సబ్ డివిజన్‌లో ఉంచాలని, దాచూరుకు గతంలో మంజూరైన సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టాలని, కలువాయిలో ఇళ్లపై ఉన్న 33కేవీ, 11కేవీ విద్యుత్ లైన్లు మార్చాలని, చింతలాత్మకూరు, చీపినాపి, పర్లకొండ, తిరుమలపాడు గ్రామాలకు జూనియర్ లైన్‌మెన్‌ను నియమించాలని కో రుతూ వినతిపత్రం అందజేశారు.

సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలి

● ఆర్టీసీ డ్రైవర్లకు ఈడీ సూచన


గ్యారేజీ తనిఖీ చేస్తున్న ఈడీ

ఉదయగిరి రూరల్, అక్టోబరు 4: ఆర్టీసీ డ్రైవ ర్లు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని నెల్లూ రు జోన్-3 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంక టేశ్వరరావు సూచించారు. శుక్రవారం ఉదయగిరి ఆ ర్టీసీ డిపోను సందర్శించి అన్ని విభాగాలను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, డ్రైవర్లు ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలన్నారు. సీటుబెల్టు ధరించడం ద్వారా ప్రమాదం సంభవిస్తే చిన్న గాయాలతో బయటపడవచ్చన్నారు. ఆర్టీసీ కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. ఉదయగిరి డిపో నిర్వహణ బాగుందన్నారు. ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా ఉద్యోగులు, కార్మికులు పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా డిపో పరిధిలో అత్యధిక కేఎంపీఎల్, రాబడి సాధించిన డ్రైవర్లు, కండక్లర్లు, గ్యారేజీ సిబ్బందికి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి కార్మికుడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ మురళిబాబు, డిపో మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ నాగ భూషణం, గ్యారేజీ ఇన్‌చార్జి నాగరత్నం, సూపరిటెండెంట్ నారాయణరావు, ఏడీసీ ఎం.వెంకటేశ్వర్లు, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఉదయగిరి రూరల్, అక్టోబరు 4: పట్టణంలోని శ్రీనగర్‌కాలనీ, సినిమా హాలు సెంటర్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం వైద్యఆరోగ్య సిబ్బంది చేపడు తున్న ఇంటింటా లార్వా, జ్వరపీడితుల గుర్తింపు సర్వేను గండిపాళెం పీహెచ్‌సీ వైద్యాధికారి శివకల్పన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు కురుస్తుండడంతో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా జ్వరాలు ప్రబలే అస్కారం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సిబ్బంది ప్రతిరోజు గృహాలను సందర్శించాలన్నారు. అనంతరం వైద్యశిబిరాన్ని తనిఖీచేసి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈ వెంకటసుబ్బయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలి

సీతారామపురం, అక్టోబరు 4 : సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో భాస్కర్ సూచిం చారు. మండల పరిధిలోని బసినేనిపల్లి సచివాలయాన్ని శుక్రవారం ఎంపీడీవో భాస్కర్ ఆకస్మికంగా తనిఖీచేసి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. రికార్డులను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, గోపి, సచివాలయాల సిబ్బంది హాజరయ్యారు.

సెలవుల్లో తరగతులు నిర్వహించడం తగదు


నిరసన వ్యక్తం చేస్తున్న ఏపీఎస్ నాయకులు

ఆత్మకూరు, అక్టోబరు 4 : దసరా సెలవుల్లో విద్యాసంస్థల నిర్వాహకులు తరగతులు నిర్వహించవద్దని ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నా పలు ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు తరగతులు కొనసాగిస్తుండడం తగదని ఆంధ్రా విద్యార్థి సంఘం (ఏపీఎస్) నియోజకవర్గ ఇన్‌చార్జ్ మహంతరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ వద్దకు ఏపీఎస్ నాయకులు వెళ్లి తరగతులను అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. ఇకనైనా మండల విద్యాశాఖాధికారులు స్పందించి తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ నాయకులు శ్రీరామ్‌రెడ్డి, అరుణ్, పూర్ణేష్, తిరుమలేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.